# శ్రీ సాయి జ్ఞానేశ్వరి



మూలగ్రంథ రచయిత :

**రాకేష్ జునేజా**

తెలుగు అనువాదం :

**డా॥ ఓరుగంటి ప్రసాద్**

ప్రథమ ముద్రణ : ఫిబ్రవరి, 2020

పునర్ముద్రణ : జూన్, 2020

కాపీలు : 1000

© సర్వహక్కులు రచయితవి.

వెల : **రూ. 180/-**

ప్రచురణ & ప్రతులకు : **శ్రీ శిరిడి సాయిబాబా మందిరం**
రోడ్ నెం. 4, లక్ష్మీనగర్ కాలనీ,
సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణ.
ఫోన్ : 8019262315, 7702003403,
7660999338

డిటిపి : శ్రీ లక్ష్మీ గ్రాఫిక్స్, 9908846121

ప్రింటింగ్ : శ్రీ సాయిరాం ప్రింటర్స్, హైదరాబాద్
040-23232316

## నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు

# కృతజ్ఞతలు



**తండ్రి : ఓరుగంటి వెంకట్రావు**

**తల్లి : ఓరుగంటి సూర్యకాంతం**

**Dr. K.V. Ramana Chary,** IAS (Retd.)
Advisor to the Government
Government of Telangana
Secretariat, Hyderabad.

Door No. 314/A
II-Floor, D-Block
Telangana Secretariat
Hyderabad 500 022

18 ఫిబ్రవరి 2020


# నా'నుడి'

డాక్టర్ ఓరుగంటి ప్రసాద్ శ్రీ ప్రసాద్‌రావుతో ఎందుకు తనకొచ్చిన ఆలోచన పంచుకోవాలి? శ్రీ రాకేశ్‌జునేజానెందుకు సంప్రదించాలి? నవవిధభక్తికి ప్రతీకగా తొమ్మిది అధ్యాయాలతో విలసిల్లే పవిత్రగ్రంథం – శ్రీ సాయిజ్ఞానేశ్వరిని ఎందుకు తెలుగులో వెలువరించాలి? మలిసంధ్యలోని జీవితాన్ని అనుభవిస్తూన్న ఓరుగంటి ప్రసాద్‌కు ఇంతటి రచనాచణత ఎలా సాధ్యమయ్యింది? సామాన్యజీవితంలో ఈ అసామాన్య ధీశక్తి, ధైర్యం ఎలా కల్గినాయి? అన్న ప్రశ్నలే మామూలుగా ఆలోచించేవారికి. ఆలోచించేదీ, ఆచరించేదీ, వ్రాసేదీ, వ్రాయించేదీ, చదివేదీ, చదివించేదీ, కర్త, కారయిత – అంతా ఆ సాయినాథుడే. సద్గురు శ్రీ సాయినాథుని అనుగ్రహానికీ తాను పాత్రుడవడమేకాక, ఆ అనుగ్రహాన్ని ఆస్తిక లోకానికి డా. ప్రసాద్ పంచడానిక్కూడ కారణం ఆ సాయిభగవానుడే.

ఈ పవిత్రగ్రంథం చదివినవారికి మనస్సు పరిశుద్ధమవుతుంది. ఆధ్యాత్మిక శక్తి ఇనుమడిస్తుంది. ఈ పుస్తకాన్ని పఠిస్తే మన మస్తకంలోని మలినాలు – అజ్ఞానం, పగ, స్వార్థం, అసూయ, అహంకారం, ప్రతీకారంలాంటివన్నీ తొలగిపోయి, జ్ఞానం, కరుణ, శాంతి, సుఖం, ఆనందంలాంటి దైవీగుణాలు పొందుతాం. పరిమళభరితమైన కస్తూరి సాయినాథుడు. చల్లటినీడనిసస్తూ సేదదీర్చే పచ్చనివృక్షం సాయినాథుడు. రాజాధిరాజు, దేవాధిదేవుడు. హిందువులు, ముస్లిముల మధ్య స్నేహబంధాన్ని సాధించిన సద్గురువులు. మసీదులో నివసిస్తూ అగ్నిని ఆరాధించిన భగవత్స్వరూపులు. సాయినాథుని

విశేషాల్ని, అనుగ్రహపాత్రతను సరళంగా, సుందరంగా, సౌమ్యంగా, సరసంగా సోదాహరణంగా, సభక్తికంగా – మూలగ్రంథాలోకనం చేస్తూ – తెలుగువారికి ఆ సుధాధారనందించే ప్రయత్నం చేసిన డాక్టర్ ఓరుగంటి ప్రసాద్ ధన్యజీవి!!

తెలియనివాడిగా వుంటూనే తెలివిగా ఈ శ్రీ సాయిజ్ఞానేశ్వరిని ప్రపంచంలోని తెలుగువారికందరికీ అందించేలా ఓరుగంటి ప్రసాద్‌ను ఆశీర్వదించిన భగవాన్ సాయిబాబా ఈ పుస్తక చదువరులందర్నీ దీవిస్తారని నా ప్రగాఢ విశ్వాసం. సాయి దయ వుంటుందని నమ్మకం. మూలగ్రంథాన్ని చదివే అవకాశం నాకు లేకున్నా, డాక్టర్ ప్రసాద్‌గారి రచనాశిల్పం, శైలి పఠితల నాకర్షిస్తుందనడంలో అతిశయోక్తి లేదు. అనువాదం కాదేమో ఇది యన్నంత అనుభూతిని కల్గిస్తుంది కూడ. భగవాన్ సాయినాథుని అనుగ్రహపాత్రుడైన డాక్టర్ ఓరుగంటి ప్రసాద్‌గారికి శుభాకాంక్షలతో–



– డా॥ కె. వి. రమణాచారి

# శరణాగతి

## శ్రీ సద్గురు సాయినాథుని పాద చరణాలకు

నేను పుట్టింది, పెరిగింది చీకటి అజ్ఞానంలో నా యొక్క ఆధ్యాత్మిక గురువు సద్గురు సాయి. వారి దైవ సంబంధమైన దయతో, కారుణ్యంతో జ్ఞానము మరియు పాండిత్యము, తెలివి అనే స్పర్శతో నా కళ్ళు తెరిపించారు. నేను గౌరవంగా వందన సమర్పణ చేసుకుంటున్నాను. వారి పాదాల వద్ద వంగి వున్నాను. ఈ పవిత్రమైన గ్రంథాన్ని పవిత్రమైన విశ్వాసంతోను, భక్తితోను అంకితమిస్తున్నాను. శ్రీ సాయినాథుని ఉదార దయకు, కారుణ్యమునకు పాత్రుడను.

పవిత్రమైన మునిలాంటి శ్రీ దాసగణు మహారాజ్‌కి నేను గౌరవనీయమైన నమస్కారాలను సమర్పిస్తున్నాను. వారు రచించిన సాయినాథునికి సంబంధించిన అమూల్యమైన సాహిత్యం, భక్తి పాటలు మరియు ఆధ్యాత్మిక జ్ఞానసంబంధమైన గీతాలు చాలా అసాధారణమైనవి మరియు మానవజాతికి చాలా ఉపయోగకరమైనవి. నేను నా నమస్కారములను నా ఆధ్యాత్మిక గురువులు అందరికి, దేవతలకు, భక్తులకు మరియు నా మార్గదర్శకుడు, ధూప్‌ఖేరాకి చెందిన స్వామి బలదేవ్ భారత్‌కి, నా గౌరవనీయమైన తల్లితండ్రులకు, వినమ్రుడనై సమర్పిస్తున్నాను.

**జై శ్రీసాయి**

**జ్ఞానేశ్వరి**

# కోమలమైన ప్రార్థన

**ఓ** గణేశా ! దయగల దేవుడా, మొదటిగా కోమలమైన ప్రార్థనతో నిన్ను మేలుకొలుపుతున్నాను. దైవసంబంధమైన కార్యక్రమము గురించి, ఆశీర్వాదము గూర్చి ... నీ దయ, ఆశీర్వాదముతో నేను ఈ భక్తిమార్గంలోని అడ్డంకులను, ఆటంకాలను అధిగమించగలను. నేను గౌరవంతో వంగి నమస్కరిస్తున్నాను.

ఓ తల్లి ! శారదామాత ! దేవి ! నేను మీ పాదపద్మములకు వంగి నమస్కరిస్తున్నాను. మీ ఆశీర్వాదములు కోరుతున్నాను. ఈ ఆధ్యాత్మిక గ్రంథాన్ని వ్రాయడానికి కావలసిన జ్ఞానాన్ని ప్రసాదించమని వేడుకుంటున్నాను, ఎందుకంటే ఇది రాసే అర్హత నాకు లేదు. నేను సమర్థుడను కాను.

ఓ సాయినాథ ! మీరు ఈ ప్రపంచానికి చుక్కాని వంటి వారు. ప్రతి విషయము మీ చుట్టూ తిరుగుతుంది. మీరు ప్రతి చోట ఉంటారు. సర్వాంతర్యామి. మీరు పవిత్రమైన గ్రంథాలకు మరియు ఆ గ్రంథములకు సంబంధించిన విజ్ఞానము, మరియు తెలివికి ప్రతీకలు.

గురవర్యా! నేను మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను. నన్ను తెలివితేటలతోను, తెలిసికొనే శక్తితోను ఆశీర్వదించమని. అందువలన నేను మీ యొక్క కీర్తిని, అనంతమైన లీలలను, దయ, కరుణలను పొగుడుతూ, మీ గురించి రాయగలను. నేను మీ పాదాలకు వందన సమర్పణ చేస్తున్నాను. మమ్మల్ని అందర్నీ దయతో ఆశీర్వదించండి. మీ కరుణారసాన్ని మాపై కురిపించండి. అప్పుడు మేము భక్తి మార్గంలో ఎదుగుతాము.

**జై శ్రీసాయి**

జ్ఞానేశ్వరి

# ముందుమాట

*ఓం శ్రీ సాయి గణేశాయ నమః*

**ఈ** ఆధునిక యుగంలో అందరికంటే సాధు సంతులలో ముందు ఉన్న సాయినాథుడు, భారతదేశంలో, మహారాష్ట్రలోని షిర్డి గ్రామంలో 1918లో మహా సమాధి చెందినవరకు నివసించారు.

షిర్డిలో వేంచేసియున్న సాయినాథుని గురించి, వారి యొక్క దైవ సంబంధమైన మరియు ఆధ్యాత్మికమైన శక్తుల గురించి, వారు భక్తులతో కలిసి మెలిసిన విధానము మరియు ఈ మానవజాతి యొక్క బాధలు, దుఃఖముల గురించి వారు చూపిన ఆవేదన గురించి చాలా మంది పుస్తకాలు వ్రాశారు.

అన్నింటికంటే ప్రామాణికమైన పుస్తకం శ్రీ సాయి సచ్చరిత్ర. దీనిని గోవింద రఘునాథ్ దబోల్కర్ అలియాస్ హేమాద్రి పంత్ రచించారు. మరియు ఈ పుస్తకంలో బాబా లీలల గురించి వర్ణించబడియున్నది గాని వారి యొక్క నిజమైన వాస్తవ అవతారము గురించి ఎవరికి తెలియదు.

శ్రీ కృష్ణ భగవానుడు ఈ ప్రపంచాన్ని శ్రీమద్ భగవద్గీతతో మేలుకొలిపారు. తన భక్తుడైన అర్జునుని యొక్క ప్రశ్నలకు పూర్తిగా సమాధానమిచ్చి తృప్తిపరిచారు. జీవితం, బాంధవ్యాలు, మనిషి యొక్క మానసిక తత్త్వశాస్త్రము, ఆధ్యాత్మికత మరియు దైవసంబంధమైన విలువల గూర్చిన ప్రశ్నలకి సంతృప్తికరమైన సమాధానమిచ్చారు.

అదేవిధంగా శ్రీసాయినాథుడు విలువైన ఉపదేశాలు, బోధనలు నానా చందోర్కర్ మరియు ఇతర భక్తులకు ఇచ్చారు. ఇవన్నీ కూడా రచన రూపనలో

వ్రాసి, శ్రీ గణపతిరావు దత్తాత్రేయ సహస్రబద్దె, ప్రముఖంగా దాసగణు మహారాజుగా ప్రఖ్యాతి చెందారు. వారు ఆధ్యాత్మిక గ్రంథాలైన భక్తి లీలామృతము, సంత్ కథామృతము మరియు భక్తి సారామృతములు రచించారు.

ఈ మూడు సాహిత్య గ్రంథాలను దాసగణు మహారాజు ఏడు అధ్యాయములుగా విభజించి రచించారు. అందులో శ్రీ సాయినాథుని యొక్క దైవ సంబంధమైన లీలలు మరియు ఆధ్యాత్మికమైన ప్రబోధనలు వర్ణించారు. కానీ దురదృష్టవశాత్తు దాసగణు మహారాజు యొక్క కృషిని ఎవరు గుర్తించలేదు. భక్తులు సాయినాథుని యొక్క భక్తిపరమైన ఆధ్యాత్మిక సందేశాల యొక్క అమృతత్వాన్ని ఆస్వాదించలేకపోయారు.

భగవంతుడైన సాయినాథుని ఆశీర్వాదముతో పరమభక్తుడు రాకేష్ జునేజా సంకల్పం తీసుకుని దాసగణు యొక్క 7 అధ్యాయములు సేకరించి, చదివి పరిశీలన చేసి అనువదించి భగవద్గీత పుస్తకం మాదిరిగా సంకలనం చేసి ముద్రణ చేయించారు. ఈ పుస్తకం పేరు సాయి జ్ఞానేశ్వరి, ఈ తరం మరియు భావితరాల వారికి కూడా ఉపయుక్తంగా ఉంటుంది. వారికి శ్రీ సాయినాథుని యొక్క నిజమైన బోధనలు, సిద్ధాంతములు వారిని తెలుసుకోవడానికి, అర్థము చేసుకోవడానికి ఉపయోగపడుతుంది.

జ్ఞానేశ్వరి ద్వారా శ్రీ సాయినాథుడు ఒక గొప్ప ఫకీరు అనియు, ఆత్మ సాక్షాత్కారం పొంది దివ్యమైన శక్తులుగల సిద్ధపురుషుడని అని అర్థము అవుతుంది. చాలా నిస్సహాయ పరిస్థితిని కూడా అనుకూలంగా మార్చగల సమర్థులు. తన భక్తులను గాని, ప్రజలను గాని జీవించే విధానం అర్థం చేసుకునేటట్లు చేస్తారు. మోక్షాన్ని పొందుటకు (శాశ్వతమైన శాంతి), వారు చెప్పే చిన్న చిన్న సూచనలు అనుసరించడం ద్వారా సాధించవచ్చును.

ఈ విషయంలో శ్రీ సాయిజ్ఞానేశ్వరి సాయినాథునికి సంబంధించిన అమూల్యమైన సాహిత్యము మరియు 14వ శతాబ్దానికి చెందిన శ్రీ సంత్ జ్ఞానేశ్వర్ వ్రాసిన జ్ఞానేశ్వరి అంత గొప్పది, ప్రభావితమైనది. మనలో ఆధ్యాత్మికతను పెంపొందింప చెయ్యడానికి మరియు ఆత్మసాక్షాత్కారము పొందే మార్గమును సూచిస్తుంది.

నేను శ్రీ సాయిదాసుడను భక్తుడనైన శ్రీరాకేష్ జునేజాను, దీనిని వ్రాయడానికి చిత్తశుద్ధితో చేసిన విశిష్టమైన ప్రయత్నాన్ని కొనియాడుచున్నాను. ఆధ్యాత్మిక జ్ఞానము విస్తరించాలని సాయినాథుని ఎడల అంకిత భావముతో వ్రాసినందుకు అభినందిస్తున్నాను.

వారికి జయము కలగాలని కోరుకుంటూ, వారికి ఆశీర్వాదములు ఇవ్వమని, ఎప్పటికి సాయినాథుని సేవలో ఉండి తరించాలని శ్రీ గణేషుని ప్రార్థిస్తున్నాను.

**స్వామి బలదేవ్ జీ భారతి**
శ్రీ సాయిబాబా సేవా సాధన ఆశ్రమము
ధూప్‌ఖేడా, పైఠాని, ఔరంగాబాద్ జిల్లా,
మహారాష్ట్ర
మొబైల్ : 09881283070
ఇ–మెయిల్ : saiganesha@gmail.com

# ఉపోద్ఘాతము

శ్రీ సాయినాథుడు అనంతమైన కరుణ కలవారు. వారి దయ కరుణతో కూడిన వర్షం లాంటిది. మన మీద ఉన్న దుమ్ముతో కూడిన అజ్ఞానాన్ని మరియు మనలోని చీకటిని కడిగివేస్తుంది. ఈ బాహ్య ప్రపంచములోని శక్తివంతమైన భ్రమలను దూరం చేస్తుంది.

శ్రీ సాయి జ్ఞానేశ్వరి వారి అత్యంతమైన దయ మరియు కరుణతో కూడిన ఫలము. దీనిలో సత్యము, విజ్ఞానము మరియు తెలివి అనే కలగలుపు. ఇది ఎటువంటి జ్ఞానము అంటే ఒక మహా సముద్రాన్ని చిన్న కుండలో వుంచినట్లుగా చాలా క్లుప్తంగా, దైవ సంబంధమైన అనేక విశేషాలతో, భక్తులు కాని వారిని కూడా, ఆధ్యాత్మిక మార్గంలో నడిపించే మహత్తర శక్తి కలది.

శ్రీ సాయినాథుడు 19వ శతాబ్దంలో షిర్డిలో వేంచేసి 60 సంవత్సరాలు అందరిని ఆశీర్వదించారు. విశ్వమంతా ఆయన యొక్క దివ్యత్వాన్ని ప్రత్యక్షంగా అనుభవించారు. కఠినమైన మత సంబంధమైన కార్యక్రమముల కంటే కూడా, వారు ఎప్పుడు నిరాడంబరత మరియు పరిశుద్ధ మనసు వక్కాణించేవారు, గట్టిగా కోరేవారు.

ఇప్పటికి కూడా పూర్వము వలె వారు సజీవులే చాలా చురుకుగా వున్నారు మరియు కొన్ని కోట్ల మంది వారి దైవసంబంధమైన విజ్ఞానాన్ని అనుభవిస్తున్నారు.

చాలామంది నమ్మిక గల భక్తులు దూర ప్రదేశాల నుంచి వచ్చేవారు. వారిని కొద్ది మాటలతో విశేషమైన సూచనలతో ఆశీర్వదించేవారు. ఆ దైవ

సంబందమైన కృపతో వారి దగ్గరకు వచ్చిన వారంతా రెండింతలు ఆనందపడేవారు, తృప్తి చెందేవారు. వారు, వారి ప్రాపంచిక సంబంధమైన ఆధ్యాత్మిక కోరికలను నెరవేర్చేవారు. సంతానప్రాప్తికై ఆశీర్వదించేవారు. చాలా మంది భయంకరమైన వ్యాధులను నయం చేశారు. ఎవరైతే పరిపూర్ణమైన భక్తి మరియు జ్ఞానము కావాలని కోరుకునేవారో వారికి అంతులేని, వెలకట్టలేని దైవ సంబంధమైన జ్ఞానాన్ని ప్రసాదించేవారు.

సాయినాథుని యొక్క గొప్పభక్తుడు మరియు ఉత్సాహవంతమైన సంగీత కళాకారుడు అయిన దాసగణు మహారాజ్ సాయినాథునికి మరియు భక్తులకు మధ్య జరిగిన కొన్ని సంభాషణలను గమనించి, పరిశీలించి వాటిని పద్యరూపంలో సులభమైన సాధారణమైన మరాఠీ భాషలో వ్రాశారు. అది ప్రాంతీయ మరాఠీ వారి యొక్క ఆచారం. ఈ సాయి సాహిత్యం అనే నిధిలో ఆధ్యాత్మిక మరియు దైవసంబంధమైన జ్ఞానముతో నిండివుంది. సంక్షిప్తమైన సంభాషణలతో కూడిన వుంది. అది వారు ఏడు అధ్యాయాలలో మూడు గ్రంథాలను వ్రాశారు. అవి శ్రీ భక్తి లీలామృతము, శ్రీ సంత్ కథామృతము మరియు శ్రీ భక్తి సారామృతము.

ఇది పద్యరూపంలోని సాహిత్యము. శ్రీ సాయి మహారాజ్ తన భక్తులకు అందించిన మత సంబంధమైన, ఆధ్యాత్మిక విలువలకు సంబంధించిన గొప్ప విజ్ఞానఖని. ఈ ఆధునిక ప్రపంచానికి కనువిప్పులాంటిది. ఎవరైతే ఆధ్యాత్మికతను తమ జీవితంలో ఒక ప్రధానమైన విషయంగా ఆలోచించరో, పరిగణించరో (ఎవరికైతే) భగవంతుని ఉనికి మీద నమ్మకం లేదో, లేదా ఎవరైతే సంపూర్ణమైన నమ్మకంతో పాటిస్తారో అటువంటి వారికి ఈ పుస్తకం మార్గసూచిక లాంటిది.

శ్రీ సాయినాథుని ఆశీర్వాదముతో నాకు ఈ సాహిత్యాన్ని ఆమూలాగ్రంగా చదివే అవకాశం కలిగింది. నేను ఆకర్షితుడనయ్యాను. భగవంతుని దయతో ప్రేరేపింపబడ్డాను. ఈ జ్ఞానం అందరికి ఉపయోగపడాలని మరియు నేటితరం వారికి ఒక కొత్తరూపం లోని భగవద్గీతలా ఉండాలని భావించాను.

చాలా జాగ్రత్తగా చదివిన తరువాత, కొన్ని ముఖ్యమైన భాగాలు పాఠాల్ని ఎంచుకున్నాను. వాటన్నిటిని దగ్గరకి సమకూర్చాను. వాటిని తొమ్మిది అధ్యాయాలుగా కుదించాను. తొమ్మిది రకాలైన భక్తి మార్గాలను వర్ణిస్తూ, సూచిస్తూ (నవవిధా భక్తిమార్గాలు) తొమ్మిది అధ్యాయాలుగా రాసాను. ఈ తొమ్మిది అధ్యాయాలలోను 700 పాఠాలు వున్నాయి. అవి సాయినాథుడు ఈ ప్రపంచానికి ఇచ్చిన సందేశాలకు గుర్తుగా రూపొందించబడ్డాయి. ఈ అపూర్వమైన భావాతీత జ్ఞానమును శ్రీ సాయి జ్ఞానేశ్వరి అనే పేరుతో రాసిన ఈ పుస్తకాన్ని మీ ముందుకు తీసుకువచ్చాను.

ఈ మరాఠీ పద్యరూపములోని భాషను తర్జుమా చేయడం మరియు దాని నిజమైన అర్థము నాకు సవాలుగా నిలిచాయి. కాని శ్రీ సాయినాథుని దయ, కరుణతో ఈ పని చాలా జాగ్రత్తగా చేశాను.

శ్రీ సాయినాథుడే ఈ పుస్తకానికి మూలం, మూల కర్త, కారణం మరియు సృష్టికర్త. వారు అసాధారణమైన విషయాలను కూడా సాధారణంగా చేస్తారు. ఎప్పుడు ఎలా శ్రీ సాయినాథుడు తన యొక్క కరుణను ప్రసరిస్తారు అనేది నిర్ణయించలేము. అది నాకు కూడా ఒక రహస్యంగా మారింది మరియు నేను విశ్వసించేది, అనుకునేది ఏమిటంటే శ్రీ సాయినాథుని యొక్క కృపతో ఈ పుస్తకం సృష్టించబడినది మరియు ముద్రించబడింది.

బహుశా, ప్రస్తుతపు రోజులలో ఈ విజ్ఞానము యొక్క అవసరము ఎంతైనా ఉంది. మానవుని జీవితము, సమయము  చాలా తక్కువ అందువల్ల భగవంతుడు మనుషులకు సరియైన దారిని చూపించాలని కోరుకొని ఉంటారు. ఎందుకంటే వారు జీవితాన్ని సక్రమంగా మంచి మార్గంలో ఉపయోగించగలరు అని. బహుశా, విజ్ఞానాన్ని ఒక అమూల్యమైన బహుమతిగా ఇవ్వదలచుకున్నాడు. ఈ ప్రపంచ మంతా వున్న కోట్లాది మంది భక్తులకు, దైవికమైన ప్రోత్సాహం కలుగ చేయటానికి మొదటిగా ఈ పుస్తకం హిందీలో ప్రచురించబడి, ఒక సంవత్సరము తరువాత ఆంగ్ల భాషలోనికి అనువదించ బడింది. కారణం ఏమైనను తప్పకుండా, శ్రీ సాయి నాథుడు ఒక భక్తుడిని ప్రోత్సహించి, కొన్ని సందర్భాలను సృష్టిస్తారు. అది చివరికి అతడు కోరుకున్న విధంగా దారి చూపుతాయి. శ్రీ సాయి జ్ఞానేశ్వరి అనేది, శ్రీ సాయినాథుని కరుణ మరియు ఆశీర్వాదముల వలప వచ్చినది కాని వేరే కాదు.

ఈ పుస్తకంలో కర్మను ఎట్లా నెరవేర్చాలో విశదీకరింపబడింది మరియు బాహ్య ప్రపంచములో మన విధులను కర్తవ్యాలను ఎలా నిర్వహించాలో చెబుతుంది. బాధలు, దురదృష్టాలు మరియు దుఃఖము నుంచి ఎలాగ బయటపడాలో సూచిస్తుంది. జీవితచక్రంలో పుట్టుక, చావు మరియు గమ్యం, మాయ, భక్తి, మోక్షం మొదలగు ఆసక్తికరమైన విషయాలు ఆధ్యాత్మికంగా చాలా ఆసక్తి కలిగిస్తాయి. అవి ఏవో పుస్తకంలో వివరించబడినవి. ఈ పుస్తకం భగవంతుని యొక్క శక్తికి సంబంధించిన రహస్య విజ్ఞానము కూడా తెలియపరుస్తుంది.

ఈ చిన్న పుస్తకంలో శాస్త్రాలకు సంబంధించిన అసలైన విజ్ఞానం వుంది. మనలోని అజ్ఞానమనే చీకట్లను తొలగించే శక్తి వుంది.  మన జీవితానికి

సరియైన దారిని సూచిస్తుంది. మనిషి ఫలవంతమైన జీవన ప్రయాణం, సాగించడానికి ఉపయోగపడుతుంది.

శ్రీ సాయినాథుడు సృష్టించిన లీలలను ఈ రోజు వరకు కొనసాగుతూనే ఉన్నాయి. వారు చెప్పిన ప్రతి మాట కూడా సత్యం. అందులో చాలా లెక్కలేనన్ని అర్థాలు ఉన్నాయి. వారి మాటలు మనుష్యులలోని ఆధ్యాత్మిక కోరికలను ఉత్తేజపరుస్తాయి. వారి అనంతమైన లీలలు, మంచి మాటలు ఒక దగ్గరికి తీసుకురాలేము, వాటినన్నింటిని ఒక సాహిత్యము క్రింద మూట కట్టలేము.

నేను దాచబడిన ఈ అమూల్య సంపదను, నిధిని చూసినప్పుడు, నా నైతిక బాధ్యతగా, ఇది మానవాళియొక్క ఉపయోగార్థము బయటకు తీసుకు రావాలని ఆలోచించాను. ఈ సాహిత్యాన్ని పంచాలంటే, ఒక రచయిత తన యొక్క బాధ్యతలను, శక్తిని మించి పనిచెయ్యాలి. అతీతంగా వెళ్ళాలి. నాకు ఉన్న పరిమితమైన జ్ఞానంతో, ఈ చిన్ని పొత్తాన్ని వ్రాయడానికి ప్రయత్నించాను.

నేను షిర్డి యాత్ర వెళ్ళినప్పుడు, దాసగణు మహారాజు పుట్టిన స్థలము అయిన మహారాష్ట్రలోని అకుల్‌నేర్ వెళ్లే అవకాశము కలిగింది. నేను వారిని ఎంతో అభిమానముతో ఆరాధిస్తాను. ఎందుకంటే వారి యొక్క సాయి ఆరాధనతో కూడిన భక్తి, సేవ మరియు భవిష్యత్తు తరాలకు సంబంధించి వారు ప్రసాదించిన విలువ కట్టలేని జ్ఞాన సంపద వలన వారంటే అభిమానము.

ఆ సందర్శన తరువాత నాకు వారి సాహిత్యము గురించి తెలుసుకోవాలని ఎక్కువ కుతూహలము కలిగింది. వారు వ్రాసిన పుస్తకాలు సేకరించి చదవడం మొదలు పెట్టాను. వారి అమోఘమైన లోతైన జ్ఞాన సంపదను చూసి చాలా ఆశ్చర్య పోయాను. ఈ ఏడు అధ్యాయాలలోని దైవ సంబంధమైన జ్ఞానము,

శాస్త్రాలలోను, భగవద్గీత, జ్ఞానేశ్వరితో జ్ఞానము సరిపోల్చదగినది. మొత్తం అన్ని గ్రంథాలలోని మూల సారాంశము ఈ ఏడు అధ్యాయాలలోను వివరించబడినవి.

ఇది చాలా క్లుప్తంగా మరియు ఆచరణ సాధ్యంగాను, ప్రస్తుత పరిస్థితులలో ఉన్న సమాజం యొక్క కోరికలు నెరవేర్చే విధంగా రూపుదిద్దబడింది. ఇవి విజ్ఞానము, కథలు మరియు సంభాషణల రూపంలో ఉన్నాయి. అందువలన చదవరులకు అర్థము అవుతుంది మరియు భగవంతుని యొక్క సందేశముని జీవితాంతము గుర్తు పెట్టుకుంటారు.

ఈ విజ్ఞానాన్ని ప్రతివారి యొక్క ఉపయోగము కొరకు, వ్యాప్తి చెయ్యాలని నేను నిజాయితీగా నమ్ముతున్నాను, భావిస్తున్నాను. అనతి కాలంలోనే భగవంతుని దయవలన నా కోరిక కార్యరూపం దాల్చింది. కొంత పరిశోధన తరువాత, ఈ జ్ఞానము అనేది అనంతమైనది అని తెలుసుకొన్నాను. ఇది చాలా అరుదైనది మరియు విలువైనది. దీనిని సంకలనము చేసి ప్రజల ముందుకి తీసుకురావాలని నిర్ణయించుకొన్నాను.

ఈ దైవికమైన జ్ఞానము, సాయినాథుడు తన ప్రియభక్తుడైన నానా చందోర్కర్‌తో సంభాషణలు ద్వారా వచ్చినది. ఇది ఒక ఉపన్యాసము మరియు ఆదేశాల రూపంగా ఉంది. అచం ఎలాగంటే శ్రీకృష్ణ పరమాత్ముడు, అర్జునునికి భగవద్గీత ద్వారా దైవికమైన జ్ఞానాన్ని అందించినట్లుగా వుంది.

ఈ అప్పగించిన పని చాలా కష్టంగా వుంది మరియు నాలాంటి పరిమిత జ్ఞానము గల వ్యక్తికి అసాధ్యంగా వుంది. అందువలన నేను ఆధ్యాత్మిక గురువు శ్రీ సాయినాథుని యొక్క ఆశీస్సులు కోరుకున్నాను. వారి మార్గదర్శకత్వం,

ప్రేరణ కావాలని. వారి ఆశీర్వాదము, జోక్యం లేకపోతే ఈ పని పూర్తి కాదు అని భావించాను.

చాలా అనతి కాలంలోనే శ్రీ సాయినాథుని యొక్క దయతో అసాధ్యమైన పని సుసాధ్యమైంది. నాకు వ్రాయడంలో శిక్షణ లేకపోయినను, పురాతనమైన మరాఠీ భాషను చాలా కష్టంతో అర్థము చేసుకొన్నాను. ఇవన్నీ కూడా బాబా గారి మీద ఉన్న సంపూర్ణ విశ్వాసం వలన సుసాధ్యం అయింది. అందువలన ఇప్పుడు ఇదంతా జరిగినది. బాబాగారే ధ్యేయంగా పనిని నిర్వహించడం వల్ల ఇది సులభతరం అయింది.

అనువాదం తరువాత, కొన్ని నెలల్లోనే అవసరమైన పని అంతా పూర్తి అయినది. ఇంత త్వరగా ఎలా జరిగింది అన్నది అద్భుతం. శ్రీసాయినాథుడే స్వయంగా ప్రణాళిక చేసి మరియు అన్ని సమకూర్చారని నేను నిమిత్త మాత్రుడను మాత్రమేనని నా దృఢమైన అభిప్రాయము.

హిందిలోని ఈ గ్రంథము షిర్డీలోను మరియు భారతదేశంలోని చాలా షిర్డి సాయి మందిరములలో, మరియు యు.ఎస్.ఎ.లోని గ్రాండ్ రాపిడ్‌లోను 2016న పవిత్రమైన గురుపూర్ణిమ రోజున అధికారికంగా విడుదల చెయ్యబడ్డాయి. ఇంగ్లీషు అనువాదము 2017 గురుపూర్ణిమ నాడు విడుదల చేయుటకు అధికారికంగా నిర్ణయించడమైనది.

అన్ని విషయాలు చాలా సులభంగా జరిగాయి. శ్రీ సాయినాథుని యొక్క దైవానుగ్రహంతో, దారిలో ఎదురైన అడ్డంకులను, కష్టాలను సులువుగా అధిగమించాము. అంకితభావంతో పనిచేసిన నా బృందము మరియు నా కుటుంబము మొత్తము ఎప్పుడు శ్రీ సాయికి ఋణపడి వుంటాము. ఎందుకంటే

మా మీద సాయి కురిపించిన గొప్ప కరుణ, మాకు జన్మసాఫల్యతను ప్రసాదించింది.

సురేందర్ గాయి గారికి చాలా కృతజ్ఞతలు. ఎందుకంటే ఈ పుస్తకం రూపుదిద్దటంలోను, మరియు ముద్రించినందుకు. సాయి సేవకుడు అంజు టాండన్ గారికి, మాకు మాధ్యమముల ద్వారా బలపరిచినందుకు సంజీవ్ సారిన్‌జీకి, ఈ పుస్తకానికి సంపాదకత్వం వహించినందుకు మరియు నన్ను నైతికంగా బలపరిచినందుకు, నా కుటుంబానికి మరియు ఉత్సాహ వంతులైన సాయి భక్తులకు, ఎవరి సహాయము లేకపోతే, ఈ యొక్క కార్యక్రమము పూర్తికాదో వారందరికి నా కృతజ్ఞతలు.

ఆ సాయినాథుని యొక్క పాదపద్మములకు ప్రార్థిస్తున్నాను. నా యీ గ్రంథము ప్రతివారికి చేరాలని, వారి అంతరాత్మ మేల్కోవాలని మరియు దైవికమైన జ్ఞానముతో ఆశీర్వదింపబడాలని. ఆధ్యాత్మిక గ్రంథాలను తరచుగా చదవడం వలన భక్తులకు శాశ్వతమైన ఆనందానిక ద్వారాలు తెరుచు కుంటాయని దాసగణు మహారాజ్ హామీ ఇచ్చారు.

శ్రీ సద్గురు సాయి యొక్క ప్రోత్సాహము మరియు కోరిక ప్రకారము, నేను ఒక సేవకుడినిలాగా నా కర్తవ్యాన్ని నిర్వహించాను. ఈ నా సేవ ఎంతవరకు విజయవంతము అయ్యిందో, చదువరులు తెలుసుకుంటారు మరియు నిర్ణయించుకుంటారు. అన్ని స్తోత్రములు మరియు గౌరవములు శ్రీ సాయి నాథునికే చెందుతాయి, ఎందుకంటే వారు లేకుండా కార్యక్రమము చేయుట అసాధ్యము.

నేను ఈ పవిత్రమైన / విలువైన పనిని చాలా జాగ్రత్తగాను మరియు

అత్యంత బాధ్యతతోను చేసాను. కాని ఒక సామాన్య మనిషిగా నేను చాలా నిజాయితీగా క్షమాపణలు కోరుకుంటున్నాన. క్షమించమని వేడుకొంటున్నాను. ఎందుకంటే నేను పరిపూర్ణమైన వ్యక్తిని కాను మరియు జ్ఞానము లేకుండా జన్మించాను. నాకు తప్పకుండా తెలుసు నా యొక్క తప్పులను ఒప్పులను ఎంచరని మరియు లోపాలను ఎంచరని, దానికి బదులు శ్రీ సాయినాథునికి మరియు వారి యొక్క ఉత్సాహవంతులైన భక్తులకు మధ్య జరిగిన సంభాషణ చదివి ఆనందిస్తారని. దీని ద్వారా విజ్ఞానము మరియు దైవికమైన తెలివిని సంతరించుకుంటారని ఆశిస్తున్నాను.

**రాకేష్ జునేజా**

జై శ్రీసాయి

జ్ఞానేశ్వర్

గురుపూర్ణిమ 2017

మొబైల్ : 91 9711200830

ఇ–మెయిల్ : r.juneja@hotmail.com

# పరిచయము

శ్రీ జ్ఞానేశ్వరి అన్ని కాలాలకు సంబంధించిన పవిత్రమైన గ్రంథము. భగవంతుని యొక్క ఆశీర్వాదములు ఈ యుగములో ఉన్న మనందరి మీద కురిపిస్తున్నారు.

ఈ గ్రంథంలో ఉన్న విజ్ఞానము మన గురించి మరియు భగవంతుని గురించి చాలా స్పష్టముగా తెలియజేస్తుంది. ఈ దైవికమైన జ్ఞానము మనలోని సత్కర్మను పెంచుతుంది. భక్తిలో నమ్మకాన్ని విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. దీని ద్వారా మనిషి యొక్క ఆత్మను పవిత్రమైన స్థితిని పొందేటట్లు చేస్తుంది.

శ్రీ సద్గురు సాయినాథుడు ఈ ప్రపంచాన్ని రక్షించడానికి వచ్చిన గొప్ప రక్షకుడు, ఈ ప్రపంచానికి కావలసిన దైవికమైన జ్ఞానాన్ని ఇచ్చి ఆశీర్వదించారు విజ్ఞానాన్ని చాలా సరళంగా, సాధారణంగా, సులభమైన పద్ధతిలో అందించారు. ఈ అభివ్యక్తమైన ప్రపంచములో దాగి వున్న రహస్యాలను మరియు భగవంతుని గురించి కూడా విశదీకరించారు.

విజ్ఞానము అనేది ఒక తెలివి అది మనలో పాతుకుపోయిన చీకటిని, అపార్థాలను తొలగిస్తుంది. దాని ద్వారా తెలివితేటల్ని పెంచుతుంది. నిజానికి మరియు అబద్ధానికి, నైతికం మరియు అనైతికానికి గల వ్యత్యాసాన్ని తెలియపరుస్తుంది. ఆధ్యాత్మిక అభివృద్ధి చెందడానికి దోహదపడుతుంది.

మనలో చాలామందికి భావాతీతమైన జ్ఞానము లేదు. మన విద్యా విధానము మరియు సామాజిక పద్ధతులు ప్రాపంచిక విషయాల మీద ఎక్కువ కేంద్రీకరించ బడ్డాయి. పూర్వం గురుకులాలలో భావాతీతమైన జ్ఞానాన్ని వైదిక విద్యలో భాగంగా నేర్పేవారు. సరియైన జ్ఞానము లేక ఈ రోజుల్లో ప్రజలు

చాలా గందరగోళంగా వున్నారు. భ్రమ అనే ప్రభావంలో కొట్టుమిట్టాడుచున్నారు. ఈ అనిశ్చితమైన ప్రపంచములో అంతులేకుండా బాధపడుతున్నారు.

మానవులు అన్ని జీవుల కన్నా తెలివైనవాడు కాని అతనికి జీవితం యొక్క ఉద్దేశ్యము తెలియదు. నిజ జీవితము గురించి తెలియదు. నేను ఎవరిని, నేను ఎందుకు ఈ భూమి మీదకు వచ్చాను? ఉన్నాను? నేను మరణానంతరం ఎక్కడికి వెళ్తాను? ఈ ప్రశ్నలన్నీ కూడా ప్రతివారు చాలా తీవ్రంగా ఆలోచించవలసిన విషయం. కాని దురదృష్టవశాత్తు మన మనస్సు ఐహిక ప్రపంచంలోని విషయములపై ఆసక్తి ఎక్కువ అవడం వలన ఈ జీవితం యొక్క పరమార్థము తెలియటం లేదు.

ఇది అందరికి తెలిసిన విషయము. మానవజన్మ ఉత్కృష్టమైనదని. జంతువులకు మనుష్యుల ఇద్దరి శరీరానికి సంబంధించిన ఒకే విధమైన క్రియలు ఉన్నప్పటికీ అంటే తినడం, నిద్రపోవడం, మైధునం మరియు భయము. మనుష్యులకు భగవంతుని గూర్చి తెలుసుకోదగిన జ్ఞానం, తెలివి ఉంది. ఇవి జంతువులకు లేదు. ఈ తెలివి మరియు విజ్ఞానము మనుషులు వారి యొక్క రోజూ వారి కోర్కెలు, అవసరాలు తీర్చుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అందువలన జీవితం యొక్క పరమ ఉద్దేశ్యం మర్చిపోతున్నారు.

పుట్టిన ప్రతి మనిషి మరణించవలసిందే. “జాతస్య మరణం ధృవమ్” ఇది జగమెరిగిన సత్యము. కాని దురదృష్టవశాత్తు ఎవ్వరూ జీవితంలోని అంతులేని దుఃఖానికి కారణము కనుగొనలేకున్నారు. చావు అనేది తథ్యం అని తెలిసి కూడా ప్రతివారు తమ సంపదను వివిధ మార్గాల ద్వారా పెంచుకోవటానికి, మరియు పేరు ప్రఖ్యాతులను పెంపొందించుకోవటానికి తహతహలాడుచుంటారు.

ఈ శరీరము నశిస్తుంది. కానీ శరీరంలోని ఆత్మకు నాశనం లేదు. ఆత్మకు మరణం లేదు. మరో జన్మకు ప్రయాణము చేస్తుంది. మన అందరిలోను ఉన్న అసలైన జీవశక్తికి మూలాధారం ఆత్మ. ఈ ఆత్మ మన శరీరంలో ఉన్నంత కాలము, ఈ శరీరం సజీవంగా ఉంటుంది. శవానికి (చనిపోయిన తరువాత శరీరం), బ్రతికి వున్న శరీరానికి, అన్ని అవయవాలు ఒక్కటే. నిర్మాణం ఒక్కటే. కాని శవము అని ఎందుకు అంటున్నామంటే అందులో ఆత్మ యొక్క శక్తి లేదు (పోయింది) ప్రాణం లేదు. ఎప్పుడైతే ఆత్మ శరీరాన్ని వదిలివేస్తుందో అప్పుడు శరీరం పని చేయుట మానివేస్తుంది.

చాలా సంఘటనలు మరియు ప్రయోగాల ద్వారా ఆధారాల ద్వారా తెలిసినదేమిటంటే మన అందరిలోనూ దైవికమైన శక్తి వుంది. అది మన మనస్సును శరీరాన్ని ఉత్తేజపరుస్తుంది. దానినే మనము ఆత్మ అని పిలుస్తాము. ఈ ఆత్మ నిత్యమైనది మరియు నాశనం లేనిది. ఈ శరీరము సజీవముగా ఉండ డానికి కారణం ఆత్మ. ముఖ్యమైన మూలకారణం ఆత్మ. కాని అజ్ఞానం చేత మనము ఆత్మ అని గుర్తించటం లేదు. ఈ సరియైన అవగాహన మరియు అర్థం కాకపోవడం వలన మనము ఇది మన శరీరం అని మాత్రమే అనుకొంటున్నాము. ఇది మనలోని అహంకారాన్ని పెంచుతుంది.

అందువలన మనము నాశనం అయిపోయే ఈ శరీరాన్ని సేవిస్తున్నాము. ఆత్మజ్ఞానాన్ని విస్మరిస్తున్నాము.

ఆత్మ పరిశుద్ధమైనది. భగవంతునిలోని ఒక భాగము. అజ్ఞానం వలన, ఇది మన శరీరం అని అనుకోవడం వలన, మనము ఈ ప్రాథమిక విషయాన్ని విస్మరిస్తున్నాం. అంతులేని విధముగా బాధపడుతున్నాము. చావు పుట్టుక అనే చక్రములో నిరంతరము చిక్కుకుని పరిభ్రమిస్తున్నాము.

శ్రీ సాయి జ్ఞానేశ్వరి సాహిత్య గ్రంథము. అది మనకు మార్గదర్శి. మనలోని అజ్ఞానాన్ని, చీకటిని తొలగిస్తుంది మరియు ఐహికమైన శాంతిని ప్రసాదిస్తుంది.

శ్రీ సాయి జ్ఞానేశ్వరి అనేది చివరిది. ఇందులో చాలా జ్ఞానసంపత్తి ఉంది. అర్థము చేసుకోవడం సులభం హృదయంలోకి చొచ్చుకొని పోతుంది.

శ్రీ సాయినాథుడు ఈ దేవతలకు అధిదేవుడు. తన శిష్యులకు తన ప్రసంగాల మరియు ఉపన్యాసాల ద్వారా దైవికమైన జ్ఞానాన్ని అందించారు. ఇది జ్ఞానానికి సంబంధించిన ఒక గొప్ప ఉత్తమ రచన.

**జై శ్రీసాయి**
**జ్ఞానేశ్వరి**

# దాసగణు మహరాజ్

పుట్టినది 6 జనవరి 1868.

నిర్యాణము 25 నవంబరు 1962.

**సా**యి యొక్క ప్రియభక్తుడైన శ్రీ దాసగణు మహరాజ్, సాయినాథునిపై కీర్తనలు పాడడం, రాగాలకు బాణీలు కట్టి సమకూర్చడం మరియు వాటిని పాడడం ద్వారా సాయి సమర్థుని యొక్క మహత్యాన్ని ఈ ప్రపంచానికి తెలియచేసారు. తన జీవితాన్ని శ్రీ సాయినాథుని లీలలను వ్యాపింపచెయ్యడానికి అంకితం చేశాడు. అందువలన మొత్తం మహారాష్ట్ర అంతటా సాయి యొక్క మహత్యం తెలిసి కొన్నివేల మంది షిర్డి రావడానికి దోహదపడింది. సాయి యొక్క ఆశీర్వాదాలు పొందారు.

దాసగణు శ్రీ సాయినాథుని యొక్క ఆశీర్వాదముతో చాలా రచనలు చేసారు. వాటిలో గణనీయమైన ఆధ్యాత్మిక జ్ఞానము వుంది. పూర్తిగా భక్తిపూర్వకమైనది. అతని భక్తిపరమైన సేవలు వెలకట్టలేనంతవి. వారికి కొన్ని కోట్ల మంది భక్తులలో ఒక అసాధారణమైన స్థానం వుంది.

వారు శ్రీ సాయి స్తవన మంజరి వ్రాసారు. అందులో వారు శ్రీ సాయినాథుని కలియుగంలో భగవంతునిగా అంగీకరించారు, ఆరాధించారు మరియు ప్రార్థించారు.

వారి సాహిత్యం చాలా సంక్షిప్తంగా వుంటుంది. అవి సామాజిక, నైతిక మరియు మంచి ప్రవర్తన విలువలు ప్రదర్శిస్తాయి. అంతులేని ఆధ్యాత్మిక జ్ఞానం కలిగినవి. ఆధునిక సమాజానికి ఒక విలువైన మార్గదర్శకత్వాన్ని సూచిస్తాయి.

వారి యొక్క గొప్పదైన కవితా సాహిత్యము సమాజంలోని ప్రతి తరగతికి వర్గానికి చెందిన చదువరుల గుండెలలోకి సూటిగా దూసుకుపోతుంది. ఇందులోని ప్రతి పదం కూడా చాలా ఆలోచించి ఎంపిక చేసి వ్రాశారు. బాణీలు సమకూర్చారు.

శ్రీ సాయి జ్ఞానేశ్వరి వ్రాయడం, తర్జుమా మరియు వ్యాఖ్యానం అనేది వారి యొక్క మరాఠి ఆధ్యాత్మిక, సాహిత్య కవితల నుంచి తీసుకోవడం జరిగింది మరియు ఆంగ్లంలో విస్తారంగా రాయడం జరిగింది. శ్రీ సద్గురు సాయినాథుని యొక్క ఆశీర్వాదములతో, సాధ్యమైనంత వరకు విస్తరింపచేయడం జరిగింది. ఈ ప్రపంచానికి దాసగణు వ్రాసిన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రచారం చెయ్యడం ద్వారా ఉపయోగం పొందాలని శ్రీ సాయినాథుని యొక్క కోరిక.

**జై శ్రీసాయి**
**జ్ఞానేశ్వరి**

# రాకేష్ జునేజా

| | | |
|---|---|---|
| పుట్టినది | - | నవంబర్ 1961 |
| విద్య | - | బి.ఎస్.సి., ఎం.బి.ఎ. |
| ఉద్యోగము | - | తయారీదారు మరియు ఎగుమతిదారు |
| మొబైల్ నెంబర్ | - | 91 9711200530 |
| వెబ్‌సైట్ | - | www.srisaisumivan.com |

**రా**కేష్ జునేజా గారు ఢిల్లీలో పుట్టారు. గురుగాంలో స్థిరపడ్డారు. వీరు పరిణితి పొందిన వ్యక్తి. ఉత్పత్తి మరియు ఎగుమతికి సంబంధించిన వ్యాపారంలోని పనిలో నిమగ్నమై యున్నారు.

శ్రీ సాయినాథుని యొక్క ఆశీర్వాదముతో వీరు సాయినాథుని సేవలో తీసుకోబడ్డారు. వీరికి పేదవారు మరియు అణగద్రొక్కబడిన వారు అన్నా, వారి సంక్షేమం అన్నా ఇష్టం. వీరి చెప్పుకోదగిన విజయమునకు కారణం వారి నిర్మలమైన భక్తి మరియు వారి యొక్క గురువు, ఆధ్యాత్మిక బోధకుడు అయిన శ్రీసాయినాథుని యొక్క సూత్రాలు పాటించడమే.

2010లో జరిగిన ఘోరమైన ప్రమాదంలో వీరి భార్య చనిపోయింది. దీని తరువాత బాబా అతని జీవితాన్ని మరియు మానసిక స్థితిని ఈ బాహ్య ప్రపంచం నుంచి ఆధ్యాత్మిక ప్రపంచంలోనికి తీసుకువెళ్ళారు. వారికి ఈ పరిస్థితి ముందు సాయిబాబా అంటే ఎవరో తెలియదు. సాయిబాబా వీరిని రక్షించారు మరియు జీవితాన్ని కాపాడారు.

బాబా వారి గురించి వ్రాయాలనే భావనలు యాదృచ్ఛింగా కలిగాయి. గుర్తుంచుకోదగిన పుస్తకాలలో అంటే జైల్ మే శ్రీసాయి సాక్షాత్కార్ (కారాగారంలో

శ్రీ సాయినాథుని గుర్తించుట) అనేది ఒకటి. ఇది చాలా మందికి ప్రోత్సాహము మరియు ఉత్తేజాన్ని కలుగచేసాయి. ఎవరైతే ఈ జీవితం అనే యుద్ధం పోరాడుతున్నారో, ఎవరైతే సాయినాథుని భగవంతుడిగా స్వీకరించవచ్చో లేదో అనే సందిగ్ధంలో ఉన్న వారిలో చాలా మార్పులు తెచ్చింది. వారు సాయిబాబా కోరినంత కాలము, చాలా పుస్తకాలు వ్రాయాలని అనుకొంటున్నారు.

వీరి నమ్మకం ఏమిటంటే ఏ భక్తుడైతే తమ గురువుకు ఆత్మార్పణ చేసుకుంటారో వారి అన్ని రకాలైన ప్రయత్నాలు ఫలిస్తాయి. ఒక భక్తుడికి గురువే దైవము మరియు గురువు యొక్క ఆశీర్వాదము లేనిచో ఆ భక్తుని యొక్క జీవితము వ్యర్థం మరియు దానికి అర్థం లేదు.

శ్రీ సద్గురు సాయినాథుని యొక్క ఆశీర్వాదములతో శ్రీ రాకేష్ జునేజా, శ్రీ సాయి జ్ఞానేశ్వరిని హిందిలోను, ఇంగ్లీషులోను వ్రాసారు. దాసగణు యొక్క ఆధ్యాత్మిక సాహిత్యమును ఒక కొత్త పద్ధతిలో ప్రదర్శించారు. దీని పేరే శ్రీ సాయి జ్ఞానేశ్వరి.

# ముందుమాట

శ్రీ షిర్డి సాయిబాబావారిని గూర్చి అనేక పుస్తకములు వ్రాయబడినవి, ప్రచురింపబడినవి. అవి ఆయన దైవ లీలలను గూర్చి మరియు వారికి భక్తులతో గల బాంధవ్యములను, వారి సుఖదుఃఖములను, మానవులకు గల కష్టములను విశదపరచినవి.

దాసుగణు మహారాజ్‌వారు, బాబాగారు శ్రీ నానాసాహబ్ చందోర్కరు గారికి, ఇతర భక్తులకు చేసిన బోధలను మూడు గ్రంధములుగా వ్రాసినారు. అవి భక్తి లీలామృతం, సంత్‌కథామృతము మరియు భక్తిసారామృతము అనునవి. ఆ గ్రంధములలో దాసగణు మానవాళికి ముఖ్యమైన విషయములను ఏడు అధ్యాయములలో వ్రాసిరి. అయినను బాబావారి అమృతధారలతో గూడిన దైవ సందేశములు, వారి ప్రయత్నములు గమనింపబడక, భక్తులకు అందుబాటులోకి రాలేదు.

భగవంతుని కృప వలన, బాబావారి దీవనెలతో, శ్రీ రాకేష్ జునేజా అనే మహాభక్తులు మరాఠీ భాషలో గల ఆ ఏడు అధ్యాయములను బాగా చదివి, వాటిని శ్రీ సాయి సప్తమంజరిగా అనువదించినారు. ఆయన 700 ముఖ్యమైన పాఠములతో ఒక నూతన పుస్తకము ఆవిష్కరించినారు. దానిలో “నవవిధ భక్తి” అనే తొమ్మిది అధ్యాయములు కలవు.

ఆ గ్రంధము, “నిజజీవితము – భగవానుని” గూర్చిన ఆధ్యాత్మిక తత్త్వముతో కూడినది గావున దానికి “శ్రీసాయి జ్ఞానేశ్వరి” అని పేరు పెట్టినారు. ఆ గ్రంధమును మొదట హిందీ భాషలో తదుపరి 2017లో గురుపౌర్ణమినాడు ఆంగ్ల భాషలో ఆవిష్కరించిరి.

శ్రీసాయి జ్ఞానేశ్వరి ఒక జ్ఞానముతో కూడిన దివ్యగ్రంథము. దానివలన మెలికలతో కూడిన ప్రాపంచిక అజ్ఞానము నశించును. అదే ప్రస్తుత పరిస్థితులను చక్కపెట్టుటకు కావలసిన పరికరము. అసలైన జ్ఞానము కులమతములకు, ప్రాంతీయతకు, దేశకాలములకు అతీతము. అది ఆత్మజ్ఞానమునకు, జీవితమునకు కట్టకడపటి మెట్టు. ఈ గ్రంథము చదువుటకు అతి సులభము. ఇది మన హృదయకుహరములోనికి చొచ్చుకొనిపోయి, మన సందేహములను, సంశయములను పోగొట్టును.

నేను శ్రీ సాయి జ్ఞానేశ్వరి చదివిన తరువాత ఈ విజ్ఞానమ చాలా గొప్పదని, ప్రపంచములో విస్తరించిన తరువాత ప్రతివారికి సఫలత చేకూర్చుతుందని భావించి, ముఖ్యముగ తెలుగువారైన భక్తులకు తెలిపితిని. నాకు కలిగిన అనుభూతిని గ్రంథకర్తకు తెలియచేయగా, ఆయన సంతోషించి ఈ గ్రంథమును తెలుగులోనికి అనువదించుటకు అనుమతించారు.

అనతికాలములోనే, సాయిబాబావారి దయవలన నాకు వచ్చిన ప్రేరణ క్రియగా మారినది. శ్రీ బాబావారు, తన దివ్యజ్ఞానమును నా ద్వారా వ్యక్తీకరింప జేశారు. ఈ ప్రబోధ ప్రచారము ఒక గొప్ప సంకల్పము. అది ఒక గొప్ప సంతోషము, దానిని నిర్వహించుట ఒక విధి. శ్రీ సాయిబాబావారి దయవలన, వారివారి సేవకునివలె నా ధర్మము నిర్వహించుటకు ప్రయత్నించాను. పాఠకులే దాని యోగ్యతను నిర్ణయించాలి. అన్ని పొగడ్తలు, కీర్తి ప్రఖ్యాతులు శ్రీ బాబాగారికే చెందుతాయి. వారి దయ లేకున్నచో ఈ కార్యము అసాధ్యము.

ఇట్లు

**గ్రంథకర్త**

# వినమ్రనివేదన

అవిద్యుడనైన నేను ఈ గ్రంథ అనువాదానికి పూనుకోవడము శ్రీ సాయి ప్రేరణయే. వారు నా మనస్సులో ప్రవేశించి, నా చేయిపట్టి రాయిస్తున్నారు. ఇది రాయడం కేవలం నా పూర్వజన్మ సుకృతం. 14-11-2018 సాయంత్రం మా సాయిమందిరంలో హారతి అనంతరం బాబాగారి చరిత్ర పారాయణము చేశాను. తరువాత మా మిత్రులు ఎన్. ప్రసాదరావుగారితోను, బాలగంగాధర్ సాయిగారితోను సాయి సచ్చరిత్ర ఒక చిన్న గ్రంథ రూపములో రాయాలని తలంపు కలిగింది అని వారికి చెప్పగానే, చాలామంది అలాంటి పుస్తకాలు రాసారు కాబట్టి వినూత్నంగా 'శ్రీజ్ఞానేశ్వరి' తెలుగులోనికి అనువదించే ప్రయత్నం చెయ్యండి అని సలహా ఇచ్చారు. ముఖ్యముగా శ్రీ ఎన్. ప్రసాదరావుగారు నా వెన్ను తట్టి ఈ గ్రంథ రచనకు ప్రోత్సహించారు. ఆ సూచనను బాబావారి యొక్క ఆజ్ఞగా స్వీకరించి, ఈ గ్రంథ రచనకు పూనుకొన్నాను. మరునాడు శ్రీ జునేజా గారిని సంప్రదించగా వారు కూడా ప్రోత్సహించి సురేష్ అనే రచయిత కన్నడంలో అనువదిస్తున్నారు, వారిని సంప్రదించండి అన్నారు. వారిని కూడా సంప్రదించి ఈ గ్రంథ రచనకు పూనుకొన్నాను. చివరగా నా శ్రీమతి అనంతలక్ష్మి సత్యవతికి, శ్రీసాయిరాం ప్రింటర్స్ అధినేత నాగేశ్వరరావుగారికి కూడా కృతజ్ఞతలు. రాసేది, రాయించేది, చదివించేది, అన్ని ఆ సాయి భగవానుడే. ఈ దాసుడు శ్రీసాయి పాదాల చెంత వినమ్రంగా తలవంచి ఈ గ్రంథ రచనకు పూనుకొంటున్నాడు. బాబా ఆశీస్సులు అర్థిస్తూ...

ఇట్లు

**శ్రీసాయి పాదరేణువు**

# సంక్షిప్తంగా ఈ గ్రంథము గురించి

## 1. ఐహికపరమైన (వి)జ్ఞానము :

**జ్ఞా**నము అనేది మన మెదడును ఉత్తేజపరచి మనలో స్వచ్ఛమైన ఆలోచనలు రేకెత్తించి, మనల్ని నిర్దేశించిన జీవిత గమ్యము వైపు తీసుకు వెళ్తుంది. ఈ యొక్క అధ్యాయంలో చందోర్కరుగారికి, సాయినాథునికి మధ్య జరిగిన సంవాదము మనల్ని ఐహికపరమైన జ్ఞానము వైపు తీసుకువెళ్తుంది.

చందోర్కరు చాలా పరిజ్ఞానము గల వ్యక్తి. వీరు అహ్మద్‌నగర్ జిల్లాలో డిప్యూటీ కలెక్టరుగా పని చేసారు. బాబా గారి ప్రియమైన శిష్యులలో వీరు ఒకరు.

ఈ ప్రపంచమంతా బాధలు, నిస్పృహలతో నిండి ఉందని చందోర్కర్ భావించారు. తాను అనిత్యమైన, సత్యముకాని, నిరర్ధకమైన ఈ ప్రపంచములో బాధల సాగరంలో మునిగి ఉన్నట్లు గమనించాడు. అందుచేత మాయాజాలంతో, భ్రమలతో నిండి ఉండిన ఈ ప్రపంచం నుండి తనకు విముక్తి కలిగించమని సాయిని ప్రార్థించాడు.

తన శిష్యుని యొక్క అజ్ఞానమును, గుర్తించి సాయినాథుడు ఈ మిథ్యా ప్రపంచంలో ఏ విషయాలు బాధలకు, దుఃఖాలకు గురిచేస్తాయో, వివరంగా బోధిస్తారు. నిజమైన జీవిత విధానము గూర్చి బోధిస్తారు. ఈ యొక్క అవ్యక్తమైన ప్రపంచములో, ఒక్క జ్ఞానము ద్వారా అవివేకమును తొలగించుకోవచ్చని సాయి చెప్పారు.

ఒక మనిషి తన యొక్క కర్మల ద్వారా తన స్థితిని తాను సృష్టించు కొంటున్నాడు. ముఖ్యమైన దుశ్శత్రువుల ద్వారా – అవి మద, మాత్సర్యాలు,

అత్యాశ, కోరికలు, ఈర్ష్య, (కామక్రోధ మోహమదమాత్సర్యాలు) ప్రతీకారము మరియు కోపము అని సాయినాథుడు చెప్పారు.

మనిషి జన్మ చాలా ఉత్కృష్టమైనది. ఇది భగవంతుడు ఇచ్చిన వరము, బహుమతి. దీని ద్వారా మనల్ని మనము తెలుసుకోవాలి. కాని దురదృష్టవశాత్తు మనిషి తన లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాడు. దీనికి బదులు చెడు కర్మల వలన బంధాలలో చిక్కుకుపోతున్నాడు. తనలో దాగివున్న చెడు ఆలోచనలు, వాసనలు అనే శత్రువుల వల్ల చిక్కిశల్యమవుతున్నాడు.

మాయ అనేది మనిషి జీవితంలో ఒక కీలకపాత్ర పోషిస్తుంది. అది ఎంత శక్తివంతమైనదంటే గొప్ప జ్ఞానిని కూడా తప్పు త్రోవలోను, అయోమయంలోను పడవేస్తుంది.

పూర్వజన్మ కర్మవలన, మనకు సుఖము, దుఃఖము అనే ఫలితాలు లభిస్తాయి. పూర్వజన్మకర్మలు ఈ జన్మలోను వెంబడిస్తాయి. మనిషి పూర్వజన్మలోని కర్మల వలన ఈ జన్మలో సంతోషంగాను, బాధలతోను ఉంటాడు. అందువలన మనము ఒక మంచి నిధిని పొందాలంటే కర్మ గురించి తెలుసుకోవడం, జ్ఞానం సంపాదించడం ముఖ్యం.

పూర్వజన్మలోని కర్మల యొక్క ఫలితాలను అనుభవించడము తప్పనిసరి. ఆ కర్మఫలితాలు ఈ జన్మలోనూ వెంటాడుతుంటాయి. దాని నుంచి ఎవరూ తప్పించుకోలేరు. తన విధి ప్రకారము ప్రతి మనిషికి బాంధవ్యాలు, పరిస్థితుల ప్రభావాలు ఏర్పడతాయి.

కర్మ గురించి పరిజ్ఞానము ద్వారా మనము మరల మరల పుట్టుట చచ్చుట అనే కూపము నుండి తప్పించుకోవచ్చును. అందువలన చందోర్కరును మంచి వాళ్ళతో స్నేహము చెయ్యమని, చెడ్డవారికి దూరంగా ఉండమని, పేదవారికి

మరియు ఆధ్యాత్మిక, మత సంబంధమైన కార్యక్రమాలకు దానము చెయ్యమని సాయి ఉపదేశించారు.

ఈ యొక్క ధనము, ఐశ్వర్యము, అశాశ్వతమైనవి అని దాని మీద ఆధార పడవద్దని సాయి చెప్పారు. జీవితము గురించి చాలా ముఖ్యమైన విషయాలు, అంటే మానవ జీవితము గురించి, కర్మలు మనిషిపై ఎలా ప్రభావితము చేస్తాయో అనేవి సాయి, చందోర్కర్‌కి ఉద్భోదించారు.

ఈ జీవితము మరియు మిధ్యా ప్రపంచము అశాశ్వతమైనదని, దానిని మరువవద్దు అని సాయి మనకు గుర్తు చేస్తారు. మనము బ్రతికి ఉన్నంత కాలము, కుటుంబానికి మరియు ఇతరుల పట్ల మన బాధ్యతలు చక్కగా నిర్వహించాలని సాయి చెప్పారు. మన బంధువులు, భార్య, పిల్లలు, మిత్రులు అందరూ భగవంతునికి చెందుతారు, మనకు ఈ జన్మలోనే వారితో సంబంధం అనేది గుర్తుంచుకోవాలన్నారు.

ఈ శరీరము, పంచభూతాలతో నిర్మించబడినది అంటే గాలి, ఆకాశము, నీరు, భూమి, అగ్నితో (పృథివ్యాపతేజో వాయురాకాశాత్) నిర్మించబడిన అద్దె శరీరము. అది వెనుకకు వెళ్లి పోవలసినదే. అది అశాశ్వతము. ఈ ప్రపంచం లోనికి వచ్చినవారు ఎప్పుడో ఒకప్పుడు వెళ్ళిపోవలసినదే. ఇది సహజసిద్ధంగా జరిగే ప్రక్రియ మరియు తప్పించుకోలేనిది.

శ్రీసాయి మనకు అలౌకికమైన, సర్వోత్కృష్టమైన, సర్వోత్తమమైన జ్ఞానాన్ని ప్రసాదించారు. మనము చాలా శ్రద్ధగా భక్తిభావంతో ఈ యొక్క అధ్యాయాన్ని చదివితే, చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ యొక్క అధ్యాయము యొక్క సారాంశం (ఉత్కృష్టమైన జ్ఞానం నిండి ఉన్న) మనలో ఉన్న మాయ అనే పొరను తొలగించడానికి ఉపయోగపడుతుంది.

## 2. కర్మ

ప్రతిరోజు మనము చేసే పనులు మరియు బాధ్యతల వలన కర్మ అనేది పుడుతుంది. మన చేష్టలే కర్మ.  ఈ అధ్యాయంలో శ్రీ సాయినాథుడు కర్మ గురించి, దాని ప్రభావం మన జీవితంపై ఎలా పడుతుందో వివరించారు.. కర్మ అనేది మన పునర్జన్మకు మరియు మన భవిష్యతుకు దారి వేస్తుంది.

ప్రతి జీవి యొక్క ప్రవర్తన మీద కర్మ అనేది ఆధారపడి వుంటుంది, మరియు మనము చేసే మంచి చెడుల మీద కర్మ ఫలము ఆధారపడి ఉంటుంది, మరుజన్మలో మన శరీరము ఈ ఫలితాలను భరించవలసి ఉంటుంది. ఈ యొక్క కర్మల ఫలితాన్ని అనుభవించిన తరువాతే ఈ జీవికి, జీవన్ముక్తి లభిస్తుంది.

ఈ జన్మలో చేసిన మంచి గాని, చెడు గాని, (కర్మలు) ఈ జన్మలోనే మన ఖాతాలో పడతాయి. కొంతమంది పూర్వజన్మలోని కర్మలు ఈ జన్మలోనూ తీర్చుకోలేరు. కొంతమంది పూర్వజన్మల యొక్క ఫలితాల్ని ఈ జన్మలోనూ పొందలేరు. పైపెచ్చు కొత్త అప్పులు చేస్తున్నారు. అందువలన వారి యొక్క ప్రయాణం ఈ భూమి మీద ఎక్కువ కాలము కొనసాగించవలసి వుంటుంది. తదుపరి జన్మలో వారి యొక్క పరిస్థితి చాలా దీనంగా, హీనంగా వుంటుంది మరియు కర్మ వలన మరియొక జన్మ తీసుకోవలసి వుంటుంది.

పూర్వజన్మ కర్మ ఫలితాలు పేరుకుపోయి మనకు దశదిశ నిర్దేశము చేస్తాయి. తదనుగుణంగా మనిషి ఈ జన్మలో ఈ శరీరాన్ని, లింగమును, పదవి, గౌరవము, కుటుంబాన్ని, ఆనందాన్ని, బాధల్ని పొందుతాడు.

ఈ జన్మలో మనము పొందిన దానితో సంతోషపడాలే గాని, మన పరిస్థితులను చూసి తిట్టుకోకూడదు, నిందించకూడదు. ఎందుకంటే మనము

చేస్తున్న కర్మ వల్లే ఈ స్థితి కలిగింది.

భగవంతుని యొక్క ఈ సృష్టిని మనం గౌరవించాలి. ఎందుకంటే, భగవంతుని సృష్టిలో లోపాలు అనేవి వుండవు, అది చాలా సంపూర్ణమైన సృష్టి.

మనము మంచి కర్మ చెయ్యాలంటే, దుష్టుల నుండి దూరంగా, మంచి వారి సాంగత్యములో వుంటూ, తిట్లు, దూషణలకు, భగవంతుని ద్వేషించేవారికి దూరంగా వుండాలి. మరియు మిత ఆహారము తీసుకుంటూ సరళమైన జీవితము గడపాలి, డాంబికాలు వద్దు.

సాయి మనల్ని కర్మ గురించి హెచ్చరిస్తూ, శరీరము కోరుకొనే బాహ్యమైన కోరికలు చాలా ప్రమాదకరమని చెప్పారు. కాయము మీద మితిమీరిన కోరికలు మనిషిని పతనము చేస్తాయి. భార్యాభర్తలు ఇద్దరూ వైవాహిక బంధాన్ని గౌరవించి కలిసి మెలిసి వుండాలని ఉద్భోదించారు. కర్మ మన యొక్క ఆధ్యాత్మిక జీవితంలో పెద్ద ప్రతిబంధకము అవుతున్నది. ఇది మనిషి యొక్క ప్రధమ శత్రువు.

మోహము, కోరిక, కోపము, ఈర్ష్య, ద్వేషము, ప్రతీకారము, కామము ఇవన్నీ మనిషి మనస్సులో ప్రతికూల పవనాలు సృష్టిస్తాయి (అంతఃశత్రువులు).

జ్ఞానము మరియు తెలివితేటలతో మన మనస్సును విజయము వైపు మళ్లించ వచ్చును. నమ్మకము, విశ్వాసము మరియు భగవంతుని శరణాగతి ద్వారా ఈ యొక్క ప్రతికూల పరిస్థితుల నుంచి బయట పడవచ్చు.

ఈ అధ్యాయంలో మనయొక్క దైనందిన కార్యక్రమములు చేసుకుంటూ మన కుటుంబము అంటే భార్య, పిల్లలు, తల్లిదండ్రులు, అన్నా చెల్లెళ్ల పట్ల మన బాధ్యతలు నిర్వర్తించుకుంటూ ఒక సద్గుణ స్థితిని ఎట్లా చేరుకోవాలో సాయి మనకు విశదీకరించారు. మన యొక్క ప్రాధమిక బాధ్యతలు, విధులు

ఎట్లా నిర్వహించుకోవాలో అనేది మనకు సూచించబడింది.

ఈ అధ్యాయం మనకు శాస్త్రాల మీద పరిజ్ఞానము అవసరమని చెబుతుంది. ఆధ్యాత్మికత విజ్ఞానము తెలుసుకోవడానికి ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి. భగవత్ ప్రేరితమైన సేవ, మన మనస్సును కుదుట పరుస్తుంది. మన మనస్సును పతనావస్థ నుంచి తప్పిస్తుంది.

గౌరవము, అగౌరవము, విమర్శన, పొగడ్తలు, (గౌరవము, అగౌరవము) అనేవి మనము పట్టించుకోకూడదు. దానిమీద ధ్యాసే అనవసరము.

ఈ ఆత్మ భగవంతునిది. అందువలన ఆత్మ గురించి తెలుసుకోవడం, జాగురూకత అనేవి చాలా ముఖ్యమైనవి. భగవంతుడు ఆత్మ రూపంలో ప్రతి జీవిలోను జీవించుచున్నాడు. (ఆత్మవః సర్వభూతాని) నిరంతరము భగవంతుని ధ్యానము మరియు అనుభవము ద్వారా మాత్రమే ఈ ఆత్మ గురించి తెలుసుకోగలము. ఆత్మకు చావుపుట్టుకలు లేవు.

ఆధ్యాత్మిక జ్ఞానము అనే గుహలోకి ఒక వ్యక్తి ప్రవేశించాలంటే దాని అర్థము వారు కర్మలన్ని నిర్వహించడము ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానము సంపాదించారని మరియు శాశ్వతమైన ఆ జ్ఞానము నుండి తిరిగి బయటకు రారు అని అర్థము. ఆధ్యాత్మిక జ్ఞానము అనే గుహ, ఆనంద నివాసము మరియు దానిలోంచి ఈ బాహ్యప్రపంచంలోనికి ఎవరు బయటకు రారో, వారే మోక్షాన్ని (కైవల్యాన్ని) పొందుతారు.

## 3. సంపూర్ణ జ్ఞానము

చందోర్కర్‌కి వేదాంత విజ్ఞాన రహస్యాలు తెలుసుకోవాలన్న జిజ్ఞాసను తృప్తి పరచడానికి శ్రీ సాయి, సంపూర్ణ విజ్ఞానము యొక్క రహస్యాన్ని బోధిస్తారు. మనము ఎక్కడ నివసిస్తున్నాము? అతను ఎలా ఉంటాడు? అతనిని ఎలా

తెలుసుకోవాలి? అనే విషయాలను బోధిస్తారు.

భగవంతుడు ప్రతి చోట ఉంటాడు. కాని వారిని చూడడం వేరు అని సాయి చెప్పారు. వారి గురించి తెలుసుకోవడం కష్టం. మనము ఎన్ని తీర్థ యాత్రలు చేసినా, ఎన్ని పురాణాలు చదివినా వారి గురించి తెలుసుకోవడం కష్టం. అతను రహస్యంగా దాగి వుంటారు. ఏ రూపంలోనో, ప్రతి రూపంలోనో కనిపించరు. అవ్యక్తంగా వుంటారు.

అమితమైన భక్తి, విశ్వాసములతో మాత్రమే భగవంతుని చూడగలమని సాయి చెప్పారు. భగవంతుడు చాలా గొప్పవాడు. అధినేత, సర్వశక్తిమంతుడు మరియు అమితమైన తెలివి గలవారు. పరిశుద్ధమైన జ్ఞాని మరియు విశ్వాన్ని సృష్టించారు. మనుషులను కూడా సృష్టించింది భగవంతుడే. మన అందరిలోను ఆత్మను ప్రవేశపెట్టారు. అదే మనకు జీవన శక్తి. అదే ఈ శరీరాన్ని నడిపిస్తున్నది. జ్ఞానానికి ప్రతీక. మనలోని ఆత్మే పరమాత్మ.

మనుషులలో ఉండే ఆత్మ ఏకాత్మగా పరిశుద్ధమైన జ్ఞానంతో మమేకమవు తుంది, మరియు భగవంతుని యొక్క శాశ్వతమైన, అవ్యక్తము కాని ఆనందములో బ్రహ్మానందము లభిస్తుంది. లోనికివెళ్ళినవారు వెనుకకు మళ్ళరు, అంటే అందులోనే తదాత్మ్యము పొందుతారు.

భగవంతుని మనము చూడలేము. కాని వారి యొక్క కృప, కటాక్షము, మనము అనుభవించవచ్చును. ఎలాగంటే వారి యొక్క వివిధమైన శక్తులు మరియు పంచభూతములు – ఆకాశము, గాలి, నీరు, భూమి, అగ్ని ద్వారా చూడవచ్చును. ప్రతి ఒక్క జీవిలోను, ఈ యొక్క ప్రకాశము, మనస్సు, తెలివితేటలు, అహంభావము ద్వారా చూడవచ్చును. దీనిని అష్టాద ప్రకృతి అని అంటారు. (ఎనిమిది మూలకాలతో చేయబడ్డ సృష్టి).

భగవంతుడు సర్వత్రా ఉన్నాడు. సర్వశక్తిమంతుడు. అందువల్ల ఆయన మన వద్దనే ఉన్నారు. అందువల్లనే ఆయన అతి సున్నితమైన మన గుండె చప్పుడు కూడా వినగలడు. ఆయన సర్వజ్ఞుడు, సర్వసాక్షి. వారికి భూత, భవిష్యత్తు, వర్తమానాలు తెలుసు. మనము నిరంతరము పూజలు, ప్రార్థనలు ద్వారా ఈ ఒక్క అనంతాన్ని చేరుకోవచ్చును.

అనంత విశ్వం వారి యొక్క దయ, జ్ఞానం మరియు గొప్పతనము వలన నడిపించబడుతున్నది. ప్రతివారు వారికి జవాబుదారీ కావలసినదే. అలాగే మనము, మన యొక్క అనుకూలతను బట్టి, భగవంతుని అనుగ్రహమును ఈ ప్రకృతి నుండి పొందుతాము.

భగవంతుని మీద ఎవరికైతే నమ్మకము, విశ్వాసము కలదో వారే నిజమైన విజ్ఞానాన్ని, జ్ఞానోదయాన్ని పొందుతారు. మిగిలినవారు నది ప్రక్కన ఉన్నా దాహముతో బాధ పడతారు. భగవంతుడు ప్రజలను బేధభావముతో చూడడు. సమభావంతో ఉంటారు. ఒక వ్యక్తి యొక్క శక్తి మరియు అర్హత సామర్థ్యములు బట్టివారు భగవంతుని గూర్చిన విజ్ఞానము, మరియు వారిని అర్థము చేసుకోవడం ఉంటుంది.

ఈ ప్రపంచం మాయచేత కప్పబడి వుంది. భగవంతుని చేత సృష్టించబడిన ఈ మాయ బాహ్యంగా చాలా ఆకర్షణీయంగా వుంటుంది. పైకి కనబడిన దానికన్నా విభిన్నంగా వుంటుంది. మనకు కొన్ని భ్రాంతులు, నిజము కాని నమ్మకాలను ఆకర్షణలను సృష్టిస్తుంది. ఇవి ఒక ఎడారిలో ఉన్న ఎండమావి లాంటివి. అక్కడ ఎండ నీరు లాగ కనిపిస్తుంది. కాని నిజం కాదు. ఎవరైతే ఈ మాయలో పడిపోతారో వారు ఈ వలలో చిక్కుకున్నట్లే. మన యొక్క అజ్ఞానమే మాయ. మాయ భగవంతుని నేనే అని భ్రమింపచేస్తుంది. కాని

అసలు భగవంతుడు వేరు.

మాయ వలన, ఈ సృష్టిలో అన్ని జీవులు బాధింపబడుతున్నాయి. మాయ అనే భ్రమలో ఆ క్షణంలో తాత్కాలికమైన ఆనందం కనబడుతుంది. దానిలో చాలా బాధలు, భయాలు దాగి వున్నాయి. మాయ ఎంత శక్తివంతమైనది అంటే, ప్రతి జీవి తన యొక్క అసలు ఉనికిని, నిజమైన వ్యక్తిత్వాన్ని కోల్పోతాడు.

ఒక సద్గురువు మాత్రమే ఈ మాయ నుంచి మానవులను తప్పించగలడు. మాయ నుంచి విడిపోయిన తరువాత మాత్రమే, మనము ఈ సంపూర్ణ విశ్వాన్ని చూడగలము.

## 4. పరిశుద్ధమైన భక్తి

సద్గురువు మీద నమ్మకం, విశ్వాసం, భగవంతుని మీద భక్తికి తొలిమెట్టు. ఈ యొక్క అధ్యాయంలో సాయి భక్తి గురించి ప్రతిసారి నొక్కి వక్కాణించారు మరియు మనల్ని పరిశుద్ధమైన భక్తిమార్గంలో నడిపించడానికి ప్రోత్సహించారు.

ఒక గొప్ప ఫకీరు మనల్ని శుద్ధమైన భక్తిమార్గము వైపు నడపడానికి, ప్రోత్సహించడానికి అవతరించారు. వారు చాలా దయాళువు మరియు కనికరము కలవారు. మనుషుల మధ్య బేధాల్ని ఎంచకుండా మరియు మత మౌఢ్యాలకు అతీతంగా వారు మనలో పరిశుద్ధమైన భక్తిని ప్రేరేపించారు. ప్రతి మనిషి తన యొక్క మతము మరియు భక్తికి అనుగుణంగా నడిచే హక్కు ఉందని, వాళ్ళ మత ప్రకారం నడుచుకోవాలని సాయి చెప్పారు.

ఇక్కడ నాలుగు కథలలో, శ్రీ సాయినాథుడు తన నలుగురు భక్తులను వారి యొక్క సంభాషణ బట్టి వారిని భక్తిమార్గంలో నడిపించడానికి ఎంతగా ప్రోత్సాహించేవారో, ఆత్రుత కనిపించేవారో మనకు కనబడుతుంది.

## శ్రీసాయి – చాంద్‌పాటిల్ కథ

శ్రీ సాయినాథుడు తన భక్తులలో ఆత్మ విశ్వాసం నింపేవారు. అది వారిని భగవంతునిపైన నమ్మకము కలగటానికి దారితీసేది. అంతేగాక తనకు తానుగా ఆత్మార్పణము చేసికొనుటకు మరియు సద్గురుపై గౌరవము కలిగేటందుకు దానికి సుగమనం చేసేది.

బాహ్య ప్రపంచంపై కోరికలు త్యజించిన వారు భక్తిమార్గంలో ముందుకు వెళతారని సాయినాథుడు చెప్పారు. ఇవన్నీ మనసులో తొలగిననాడు మనము భగవంతుని యొక్క లీలలు చూడగలుగుతాము. మరియు పరిశుద్ధమైన భక్తి మొదలవుతుంది.

## శ్రీసాయి – మహల్సాపతి

ప్రజలు ప్రార్థించడానికి మసీదు, చర్చి, దేవాలయాలకు వెళతారు. అయితే మన అందరిలోను ఉన్న పరమాత్మ ఒక్కడే అని సాయి విశదీకరించారు. భగవంతుడు భక్తుడు ముస్లిమా, హిందువా, ఇతర మతస్తుడా అని చూడడని, ప్రతి మనిషికి తన యొక్క మతాన్ని అనుసరించే హక్కు వున్నదిగావున భగవంతుని మనము ఏ విధముగా ప్రార్థించినా అనుగ్రహిస్తాడు అని ప్రబోధించాడు.

## శ్రీసాయి – గంగాఘీర్

ప్రజలు మాయాఫకీర్లు వెంట తిరిగి తమ ధనము కాలము వ్యర్థము చేసుకుంటున్నారు. నిజమైన మరియు జ్ఞానవంతమైన సద్గురువును ఎంచుకోవాలి. మన అదృష్టము మరియు భగవంతుని యొక్క ఆశీర్వాదాలతో మాత్రమే ఒక మంచి సద్గురువును చేరుకోగల్గుతాము మరియు భక్తిమార్గంలో ఆశీర్వదింపబడతాము.

సద్గురువు ఎప్పుడు మనల్ని శాశ్వతము, నిత్యము అయిన పవిత్ర జలంతో ఆశీర్వదించడానికి సిద్ధంగా వుంటాడు. వారి యొక్క ప్రథమ కర్తవ్యము ఏమిటంటే, అజ్ఞానంలో ఉన్న ఆత్మని, సరియైన మార్గంలో పెట్టి భగవంతుని వైపు మళ్ళించడమే.

**శ్రీసాయి – వాసుదేవానంద – పుండలీక**

మనము ఇక్కడ నేర్చుకునేదేమిటంటే, సద్గురువు ఏ పని చెప్పినా అది ఒక భక్తిపరమైన సేవా మార్గము మాత్రమే. వారు మనకు చెప్పిన పని చిన్నదైనా, పెద్దదైనా నిజాయితీతోను, శ్రద్ధతోనూ చెయ్యాలని, సద్గురువుకు చేసే సేవ సమర్థవంతంగా నిర్వహించాలి. మనము చేసే పని సమర్థవంతముగా చేసామో లేదో అని సద్గురువుకు తెలిసిపోతుంది.

## 5. ఉన్నతస్థితిని పొందుట

భగవంతుని అత్యున్నతస్థితిని చేరుట చాలా కష్టమైనది మరియు అసాధ్యమైనది. నీకు నీ గురువు యొక్క ఆశీర్వాదము లభించనంత వరకు భగవంతుని గుర్తించలేము. గురువు నీ యొక్క అచంచలమైన భక్తికి మెచ్చినప్పుడు, అనేక సాదృశ్యాలను సృష్టించి భగవంతుని వైపు నిన్ను మళ్ళించేటట్లు చేస్తాడు. అది ఈ యొక్క అధ్యాయములో వివరించబడింది.

**శ్రీసాయి – హరిభావో**

సాయినాథుడు తన భక్తునిలోని భక్తిభావమును గ్రహించి అతనికి శ్రీహరి విఠలుని దర్శన భాగ్యము కల్గించారు. కాకాసాహబ్ దీక్షిత్, తెల్లవారుఝామున గాఢమైన ధ్యానములో ఉండగా, రెండు చేతులను అతని హృదయంపై పెట్టి ఆశీర్వదిస్తున్న విఠలుని దర్శన భాగ్యము కలిగింది. ఇది జరిగిన తరువాత ఈ

భక్తుడు సాయి పాదాలపై మోకరిల్లి అది సాయి లీల వల్ల మాత్రమే తాను భగవంతుని దర్శన భాగ్యానికి అర్హుడనయ్యానని చెప్పాడు.

**శ్రీసాయి - మేఘా**

ఈ భక్తుడు సాయిని త్ర్యంబకేశ్వరుడిగా గుర్తించి కొలిచేవాడు. సాయి ముందు నిరంతరము శివనామ స్మరణ అత్యంత భక్తితోను గౌరవంతోను చేసెడివాడు. శ్రీ సాయి ప్రీత్యర్థం అన్ని రకములైన భక్తిపరమైన ప్రయత్నాలు చేసేవాడు. అతని దృష్టిలో సాధారణ నీళ్ళు సాయినాథుని స్నానంకు పనికిరావని, ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి, ఎంతో కష్టంతో 10 మైళ్ళ దూరంలో ఉన్న గోదావరి నీళ్ళు తెచ్చి సాయినాథునికి అభిషేక స్నానం చేయించేవాడు.

సాయి సద్గురువు అతని సేవలకు మరియు భక్తికి చాలా సంతృప్తి చెందెడివారు. అతని అదృష్టం ఏమిటంటే, అతడు ఎల్లప్పుడు బాబా గారిలో శివుణ్ణి చూసెడివారు. శ్రీ సాయినాథుడు స్వయంగా తన హస్తాలతో మేఘాకు శివలింగాన్ని బహూకరించి అతనిలో ఉన్న భక్తిభావాన్ని మహోన్నతమైన స్థితికి తీసుకువెళ్ళాడు.

**శ్రీసాయి - నానా**

గురువు ఇచ్చే చిన్న వస్తువైన అది అమూల్యమైనదని, దానికి విలువ కట్టలేరని బాబా చెప్పారు. అది భక్తుడికి, భక్తుడికి, భగవంతుడు ఇచ్చే కానుక వంటిది. ఒక గురువు యొక్క ఆశీర్వాదంతోనే శిష్యుడి యొక్క గుర్తింపు వుంటుంది.

గురువు యొక్క ఆశీర్వాదానికి గుర్తుగా సాయినాథుని వద్ద ఒక ఇటుక వుండేది. దానిని ఉదాహరణగా తన భక్తులకు సాయి ఎప్పుడు చెబుతూ వుండేవారు. దాని ద్వారా వారికి గురువుకు దృఢ విశ్వాసము మరియు భక్తి

కలుగజేయుటకు ఉపకరించే ఉదాహరణగా చెప్పేవారు. ఈ భూమి మీద అత్యున్నతమైన భగవంతుని రూపంలో ఉండేవాడు సద్గురువు మాత్రమే అని చెప్పేవారు. గురువుకి భక్తిశ్రద్ధలతో చేసే సేవ భగవంతుని సేవతో సమానమైనది అని అనేవారు.

**శ్రీసాయి – మౌలాసాహెబ్ – రతన్‌జీ**

ఒక సద్గురువు యొక్క కలయిక చాలా కష్టముగా మరియు అరుదుగా దొరుకుతుంది. మన పూర్వజన్మ సుకృతం వలన మరియు భగవంతుని కృప వలన మాత్రమే సద్గురువులను చేరుకోగలుగుతాము.

గురువు, భక్తునికి గొప్ప అదృష్టం అనే తలుపులు తెరుస్తాడు. భక్తుడు తన గురువు యొక్క పాదాల చెంత అనన్య శరణాగతుడయ్యి, పాదాభివందనం చేసినట్లయితే, అతడు ఆధ్యాత్మికత వైపు పురోగమించడానికి, ఆశీర్వాదం లభించినట్లే అవుతుంది (సర్వస్యశరణాగతి).

సాధువులకు సంతువులకు గౌరవము, మర్యాద చేస్తే భగవంతుని సేవ చేసినట్లే. అది వృధా కాదు. పైపెచ్చు ఆ భగవంతుని చేరుకోవడానికి తలుపులు తెరుచుకొన్నట్లే.

## 6. భగవంతుని విలాసవంతమైన, అందమైన, విశిష్టమైన, అత్యున్నతమైన గొప్పదనం

ఈ అధ్యాయంలో భగవంతుని లీలావిలాసం తెలియబరచబడినది. ఎవరైతే పూర్తిగా శక్తి, పరిజ్ఞానం, పేరు, కీర్తి, యశస్సు, అందము, ధనం ఐశ్వర్యము మరియు త్యాగము గలవారో, వారే ఆ దివ్యమైన భగవంతుని మూర్తులు. నవవిధ భక్తులతో సాయి జరిపే సంభాషణల బట్టి భగవంతుని గొప్పతనము మరియు శ్రీ సాయినాథుని గొప్పతనము గురించి తెలుస్తుంది.

**శ్రీసాయి - శిర్డీవాసి**

శ్రీ సాయినాథుడు రూపాంతరహితుడు. శాశ్వతమైనవాడు, జనన మరణాలు అనే ఈ జీవన చక్రానికి అతీతుడు. వారికి స్వంత ఇల్లు అంటూ లేదు. ఈ విశ్వమంతా వారి నివాసమే. సమస్త జీవులు అంతా వారి కుటుంబమే. వారి దృష్టిలో అందరూ సమానులే. అంటే వారి సంతానంలాంటి వారు.

**శ్రీసాయి - దుకాణం యజమాని**

సాయినాథునికి పంచభూతాల మీద ఆధిపత్యం ఉండేది. అవి గాలి, భూమి, ఆకాశం, అగ్ని, నీరు. సాయి వద్ద భగవత్ సంబంధమైన శక్తి వుండేది. దాని వలన ఈ పంచభూతాలలోని ఒక శక్తిని మరో శక్తిలోకి మార్చకలిగేవారు.

**శ్రీసాయి - చందోర్కర్**

సాయి సర్వ వ్యాపకుడు. వారికి భూత, భవిష్యత్ వర్తమానాలు తెలుసు. వారికి ఈ ముల్లోకాలలో ఏం జరుగుతుందో తెలుసు.

**శ్రీసాయి - కులకర్ణి**

జీవితంలో మనకు అనుకోని దుర్ఘటనలు, భరించలేని బాధలు వచ్చినప్పుడు శ్రీ సాయినాథుడు తన భక్తులను ఆ పరిస్థితుల నుంచి రక్షిస్తాడు. తన భక్తుల యొక్క కోరికలను దయతో వింటారు. మనల్ని మధ్యలో పరిత్యజించరు.

**శ్రీసాయి - పెన్సె**

శ్రీసాయినాథుడు సర్వజ్ఞుడు. ప్రతివారి హృదయంలో ఉన్న బాధలు వారికి తెలుసు. ఎవరికి తన మీద విశ్వాసం ఉండునో, ఎవరికి లేదో వారు గ్రహించేవారు. తన దయాగుణమైన ఆకర్షణతో ఎంతో దూరంలో వున్న భక్తులను కూడా తన పాదాల చెంతకు లాగుకొనేవారు. నాస్తికులను కూడా పరిశు

ద్ధమైన భక్తులుగా మార్చేవారు.

**శ్రీసాయి - కులకర్ణి**

చావు తథ్యం. ఇది ఎవరూ కాదనని సత్యం. మన మృత్యువు ఎప్పుడు, ఎక్కడ అని ముందుగా నిర్ణయించబడినది. ఇది భగవంతుని మాయ (జాతస్య మరణం ధృవ).

మరణం అనే పరిస్థితి ద్వారా మన శరీరం పంచభూతాలలో కలిసి పోతుంది. కాని మనలోని ఆత్మకు నాశనం లేదు. అది ఒకప్పుడు ఉండి మరొకప్పుడు లేకుండా ఉండదు. ఈ శరీరం పడిన తరువాత దీనిలోని ఆత్మ మరో శరీరంలోకి ప్రవేశిస్తుంది. తన ప్రయాణం కొనసాగిస్తుంది. ఇక్కడ సాయినాథుడు తన భక్తులకు, భగవద్గీత రహస్యం ఉపదేశించేవారు. ఎందుకంటే జీవన్మరణాల గురించి వారికి అవగాహన కలిగించడానికి.

**శ్రీసాయి - కొండ్యాసుతార్**

ఒక్కొక్కసారి పంచభూతాలలోని ఒక మూలకము ఎంతో విధ్వంసాన్ని సృష్టిస్తాయి. అటువంటి పరిస్థితులలోనే భగవంతుడు తన శక్తిని ఉపయోగించి, పరిస్థితిని చక్కబరచి భక్తులను రక్షిస్తారు.

ఉదాహరణకు శ్రీకృష్ణభగవానుడు, భయంకరమైన వర్షం నుంచి తన భక్తులను గోవర్ధనగిరి ఎత్తి రక్షించారు. ఇక్కడ శ్రీ సాయినాథుడు పొలాల్లో వచ్చిన పెద్ద మంటలను కొంచెం నీళ్ళు చిలికి ఆపారు.

ఈ ప్రపంచంలోని ప్రతి వస్తువు భగవంతునికి చెందినదే. ఆయన దీని నిజమైన యజమాని. అతడి దయతోనే ఈ ప్రపంచంలోని అన్ని వస్తువులను మనము కొంతకాలం అనుభవిస్తున్నాం. అందువలన సుఖదుఃఖాలకు మనస్సు బాధపడకూడదు.

**శ్రీసాయి - హరిపంత్**

సాయినాథుడు దురదృష్టాన్ని అదృష్టంగాను, అసాధ్యాన్ని సుసాధ్యంగాను చేస్తారు. ఎండిన చెట్టు కూడా తిరిగి చిగురుస్తుంది మరియు ఆకులు రాలే కాలంలో పువ్వులు పూయిస్తారు.

## 7. శ్రీ సాయినాథుని యొక్క గొప్పతనము

ఈ అధ్యాయంలో బాబాగారి యొక్క గొప్పతనం గురించి, దాసగణు మహారాజ్ ఒక విధేయతత్వంతో విశదీకరించారు. సాయి దయ, జాలి, దాక్షిణ్యాలు మరియు వారి ఆశీర్వాదం గురించి వర్ణించారు. బాబాగారి యొక్క గొప్పతనాన్ని వర్ణించడానికి తనకు మాటలు లేవని, వారి గురించి వ్రాసే శక్తి తనకు లేదని అన్నారు. సాయితో వారి కున్న అనుభూతులు, అనుభవాలు, వారి చేత వీటిని వ్రాయడానికి ప్రేరేపించాయి. బాబాగారి శక్తి సామర్థ్యాలు మన ఊహకు అందనటువంటివి. ఎవరికైతే అతీతమైన శక్తులు ఉంటాయో వారిని భగవంతునిగా తలుస్తాము.

శ్రీసాయినాథుడు చాలా మృదువుగా, తీయగా మాటాడేవారు. వారి కళ్ళల్లో ఎదుటివారిని ఆనందంతో నింపే శక్తి వుంది. వారిలో దాగియున్న ఆకర్షణ, అయస్కాంత శక్తితో ప్రపంచం నలుమూలల నుంచి భక్తులను తన వద్దకు లాక్కొని వచ్చారు. వారు సూదంటి రాయిలాగ, (అయస్కాంత శక్తిలాగా) అందరిని ఆకర్షితులయ్యేటట్లు చేశారు. వారు కోరికలు తీర్చే కల్పవృక్షము లాంటివారు.

ప్రతి జీవి కూడా భగవంతుని నుంచి ఆశించేది జీవితంలో సుఖంగా జీవించుట మరియు ఆధ్యాత్మికంగా ఎదుగుట. తాను మహాసమాధి అయ్యి 100 ఏళ్ళు అయినను, బాబా ఇప్పటికి కోట్ల కొద్ది తన భక్తులను ఆశీర్వదిస్తూనే

వున్నారు.

భూమి మీద వారి అవతారము యొక్క ఉద్దేశ్యము ఆధ్యాత్మికంగా బలహీనమైన, వారిని ఆనందకరమైన, శాంతియుతమైన జీవితం వైపుకు తీసుకువెళ్ళడము, నడిపించడము. భక్తుడు ఎవరైనా తనవైపు ఒక అడుగు వేస్తే, బాబాగారు అతనివైపు పది అడుగులు వేస్తారు.

శ్రీ సాయినాథునికి అతీతమైన శక్తులు, మరియు విషయ పరిజ్ఞానము, కలదు. ఎంతో త్యాగబుద్ధి ఉన్నవారు. భగవంతునిలో ఉన్న గొప్పతనము, సామర్థ్యం అన్ని ఉన్న శ్రీసాయి ఒక సాధారణ ఫకీరువలే జీవించారు.

వారు చూపిన అద్భుతాలు వారి యొక్క విజ్ఞానాన్ని, వివేకాన్ని, శక్తి సామర్థ్యాల్ని తెలియపరుస్తాయి. వారు భక్తుల పాలిట కల్పతరువు మరియు కామధేనువు లాంటివారు. గంగాజలం వలె పరిశుద్ధమైనవారు. వారు ఒక తల్లి, తండ్రి, సాధువు, సంపూర్ణమైన ఆధ్యాత్మిక గురువు. బ్రహ్మానందానికి, సంతోషానికి నిలయము. వారు అనంతమైనవారు, కొలవలేనివారు, సర్వ వ్యాపకుడు, సర్వసాక్షి, భరించేవాడు, అంతము చేసేవాడు, సృష్టించేవాడు, మోక్షము కలిగించేవాడు, అన్ని ఇచ్చేవారు. శ్రీసాయి సచ్చిదానందుడు సంపూర్ణమైన సర్వశక్తియుతుడు. సాయి గురించి తెలిపే కొన్ని మహత్యాలు మాత్రమే ఇవి.

## 8. ప్రార్థన మరియు పూజ

ఎప్పుడైతే భక్తుడు బాబా యొక్క అతీతమైన గొప్పతనము, శక్తిని, అనుభవిస్తాడో, చవి చూస్తాడో అటువంటి వాడు భక్తితోను, ప్రేమతోను పులకించిపోతాడు. నాది అనే భావనకు ఆనందబాష్పాలు వస్తాయి. భక్తితో వారికి దాసోహం అనే భావనతో, తన హృదయం అనే సింహాసనంపై బాబా

గారిని భక్తుడు కూర్చోబెడతాడు, తన ఆధ్యాత్మిక ప్రయాణాన్ని సాగిస్తాడు.

శ్రీ సాయినాథుడు ప్రతిభక్తుని యొక్క మొరలను ఆలకించి, వారి ఆత్మకు స్వాంతన చేకూరుస్తాడు.

శ్రీ దాసగణు మహారాజు సాయినాథుని ప్రఖ్యాతి గురించి చాలా శక్తివంతమైన, సాఫల్యమైన మరియు అతి సున్నితమైన ప్రార్ధనలు వ్రాసారు. మనమంతా కూడా శ్రీ సాయినాథుని తప్పనిసరిగా ప్రార్ధించాలి, అర్ధించాలి, పూజలు చెయ్యాలి. సద్గురువు మరియు సర్వశక్తిమంతుడైన సాయిని, నమ్మకంతో అవధులు లేని ప్రేమతో మరియు భక్తితో ప్రార్ధించాలి.

## 9. పారాయణం వలన కలిగే ఫలము

మన కోరికలు తీర్చేవాడు, మరియు భగవంతుని అవతారము అయిన శ్రీ సాయినాథుని కృపావీక్షణలతోనే శ్రీసాయిజ్ఞానేశ్వరి సృష్టించబడినది.

ఈ గ్రంథము చదివేటప్పుడు శ్రీ సాయినాథుని యొక్క మూర్తి మన మనస్సులో నిలుస్తుంది. మరియు చదువరి, సాయినాథుని యొక్క పాద పద్మములకు అంకితము అయిపోయి, శ్రీ సాయినాథుని భక్తిపరమైన సేవలో పురోగమించి, తన జీవిత పరమార్ధాన్ని చేరుకుంటాడు.

భక్తుని భగవంతునిలో కలపడమో, లీనము చేయడమో, ఈ పవిత్ర గ్రంథము యొక్క ఉద్దేశ్యము మరియు పరమార్ధము. చదివేవాడు మరియు వినేవారు అంటే శ్రోతలు, సద్గురు సాయినాథుని అనుభూతి చెందుతారు. ఎలాగంటే శ్రీ సాయినాథుడే స్వయంగా భగవంతుని యొక్క సందేశాలు అతనికి చెప్పినట్లు అనిపిస్తుంది.

ఎవరైతే శ్రీ సాయినాథుని యొక్క పాదపద్మాలకు శరణాగతుడు అవుతాడో,

వారి యొక్క సరియైన, నిజాయితీయైన కోరికలు అన్నీ యాంత్రికంగా నెరవేరుతాయి. భక్తుడు ముక్తిమార్గంలో ప్రయాణిస్తాడు.

ఈ పారాయణం వల్ల శాంతి సాయి యొక్క ఆశీర్వచనాలు లభిస్తాయి.

ఈ అధ్యాయంలో పారాయణ యొక్క విధి విధానాలు వర్ణించబడ్డాయి. శ్రీ సాయినాథుని యొక్క ఆశీర్వచనములతో ఈ పారాయణము వలన వచ్చే లాభాలు అపారము.

**జై శ్రీసాయి జ్ఞానేశ్వరి**

# మొదటి అధ్యాయము

## ఉపోద్ఘాతము

ప్రాథమికమైన జ్ఞానము గురించి తెలిపరిచేదే ఉత్కృష్టమైన జ్ఞానము. మూలాధార నిర్మాణము గురించి వివరించి, వర్ణించి జ్ఞానమనే వెలుగును ప్రసాదించే దానిని – ఉత్కృష్టమైన జ్ఞానము అని అంటారు.

ఆనందమనేది ఈ ప్రపంచంలో చాలా అరుదు మరియు తాత్కాలికము. కాని బాధలు అనే విత్తనాలు ప్రపంచమంతా ఉన్నాయి. అన్ని స్థలాల్లోనూ ఉన్నాయి.

సుఖదుఃఖాలు అనేవి మన విధి వ్రాతను బట్టే ఉంటాయి.

జీవితము చాలా మార్పులు చెందుతూ, వివిధ రకములైన దశలు, అనుభవాలు, బాధలు, దుఃఖాల ద్వారా ప్రయాణిస్తుంది. శాశ్వతమైన ఆనందము మరియు శాంతి కలగాలనే కల ఈ భౌతికమైన ప్రపంచములో అసాధ్యమైనది.

జీవితం అనేది ఒక సంఘర్షణ. మనము ఆనందము గురించి రోజూ చేసే ఒక పోట్లాట యుద్ధం లాంటి కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుడు, అయోమయ స్థితిలో ఉండి ఒక యోధుడిగా యుద్ధంలో తన విద్యుక్త ధర్మాన్ని, కర్తవ్యాన్ని నిర్వహించలేకపోయాడు.

అర్జునుణ్ణి తృప్తి పరుచుటకు మరియు అతనిలోని అజ్ఞానాన్ని పోగొట్టుటకు, శ్రీకృష్ణభగవానుడు భగవద్గీత ఉపదేశించాడు. గీత ద్వారా అతని యొక్క బాధ్యతలు, కర్తవ్యం తెలిపేటట్లు చేసాడు.

ఇదే విధంగా చందోర్కర్ కూడా అయోమయస్థితిలో జీవితంలోని బాధలు, పోరాటాలు తట్టుకోలేక తన కర్తవ్యాన్ని మర్చిపోయి ఈ ప్రపంచాన్ని విడిచిపెట్టి పోవాలని అనుకున్నాడు. అతనిని తృప్తిపరుచుటకు మరియు అతని అజ్ఞానాన్ని తొలగించేటందుకు శ్రీ సాయినాథుడు శ్రీజ్ఞానేశ్వరి ద్వారా భగవత్ స్వరూపమైన జ్ఞానాన్ని ఉపదేశించి, అతని యొక్క బాధ్యతలు, కర్తవ్యాలు మరియు విధులు అతనికి ఎరుకపరచి సుఖదుఃఖాలకి గల కారణం చెప్పారు.

ఈ అధ్యాయంలోని ముఖ్యమైన విషయము – సర్వోత్కృష్టమైన జ్ఞానాన్ని వివరిస్తూ, అది మనకు ఈ ప్రపంచములో ఎదురయ్యే ప్రశ్నలకి, సందేహాలకు సమాధానాల్ని ప్రసాదిస్తూ, పునర్జన్మకి గల కారణం – బాధలకూ, దుఃఖాలకు గల కారణాలను వాటి నుంచి విముక్తిపొందే మార్గాలను సూచించారు.

మనమంతా ఆ భగవత్ స్వరూపుడైన శ్రీసాయినాథుని ప్రార్థిస్తూ వారి ఆశీస్సులు మన మీద సదా ఉండాలని, ఈ అధ్యాయంలో ఉన్న భగవంతుని సందేశాన్ని చదివే శక్తి మరియు అర్థము చేసుకొనే శక్తిని ప్రసాదించాలని కోరుకొందాము.

**జై శ్రీసాయి జ్ఞానేశ్వరి**

# సర్వోత్కృష్టమైన జ్ఞానము

*అవఘీ శాస్త్రే సంసారాశీ । నిఃసార ఆహే మ్హణతీ ఐశీ ।*
*మ్హా ప్రపంచ రూప శృంఖలేసీ । తోడీ సత్వర దీనబంధో ॥*

*జో జో సుఖాచీ హవా ధరావీ । తో తో దుఖాచీ స్వారీ వ్హావీ ।*
*ఆశా సటవీ నాచవీ । రాయీ రాయీ ఆమ్హాలా ॥*

*శోధూ జాతా సంసారాత్ । సుఖాచా న లేశమాత్ర్ ॥*
*మీ కంటాలలో త్యాప్రత్ । నకో సంబంధ తయాచా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 7-9)

తన శిరస్సు శ్రీ సాయినాథుని పాదపద్మముల వదిలిపెట్టి తనకు తాను దాసోహము అయినప్పుడు శ్రీ చందోర్కర్ ఈ విధంగా చెప్పారు. శాస్త్రాలు ఈ యొక్క ప్రపంచానికి అర్థము తెలీదని చెప్పాయి. చాలారకాల ఆకర్షణలు ఈ ప్రపంచములో ఒక బంధములాగ, గొలుసులాగ ఏర్పడి ఈ ప్రపంచముతో కట్టి పడివేస్తాయి.

ఓ దయ గల సాయి నన్ను ఆకర్షణలనే సంకెళ్ళ నుంచి బంధాల నుంచి విముక్తుణ్ణి చెయ్యి. ఎవరైతే సుఖాన్ని వెతుక్కుంటూ వెళతారో వారికి దుఃఖమే ఎదురవుతుంది. ఈ ప్రపంచమంతా సుఖము గురించి వెతికాను. కాని నాకు బాధలు, దుఃఖాలు ఎదరు అయ్యాయి.

ఈ ప్రపంచములో అసలు సుఖము అనేది లేదు. దుఃఖము, కష్టము అనే ముళ్ళు, తప్ప నాకు వాటితో సహవాసము చెయ్యాలని పించటం లేదు. ఈ బాహ్యప్రపంచం యొక్క ఆకర్షణ నుంచి నేను బయట పడాలనుకుంటున్నాను.

*ఐసే ఐకతా త్యాంచే భాషణ్ । బాబా బోలలే హాసూన్ ।*
*హే భలతేచ వేఢ్యా మోహక్ జ్ఞాన్ । కోఠూన తుజ్ ఉదేలే ॥*

*తుఝే ఆహే సత్య గిరా । పరి చుకతోస్ వేఢ్యా జరా ।*
*యావద్దేహ్ తావత్ ఖరా । ఆహే సంసార పాఠీశీ ॥*

*తో న చుకలా కోణాసీ । మగ్ తూ త్యా కౌసా సోడిసీ ।*
*తో తోడితా నయే మశీ । మీ హీ త్యాత్ గుంతలో ॥*

*సంసారాచీ రూపే అనేక్ । తీ మీ సాంగతో తుజ్ దేఖ్ ।*
*దేహావరీ ఆహే జ్ఞాక్ । పహా తయా సంసారాచీ ॥*

(శ్రీ భక్తి లీలామృతము, అధ్యా. 32, శ్లోకము 10-13)

తన భక్తుని యొక్క ఉన్నతమైన ఆలోచనలు విని, బాబాగారు నవ్వి, ఈ విధంగా అన్నారు. ఓ నానా! నువ్వెందుకు పరిశుద్ధమైన జ్ఞానాన్ని గురించి వినవు, అది నీలో అభివృద్ధి చెందిన అమాయకత్వాన్ని, అజ్ఞానాన్ని తొలగిస్తుంది.

నీవు చెప్పేది వింటుంటే, నీలో ఇంకా అజ్ఞానమేగాని సరియైన జ్ఞానం లేదనిపిస్తుంది. నువ్వు భగవంతుని యొక్క జ్ఞానమును తెలుసుకుంటే నీలో చీకటితో అజ్ఞానాన్ని తొలగిస్తుంది.

నువ్వు ఈ ప్రపంచములో చూస్తున్నది కొంచెం ఆనందం, సంతోషం మాత్రమే. దుఃఖానికి, బాధలకు అంతం లేదు. నీకు ఈ శరీరం వున్నంతవరకు ఈ బాధలు తప్పవు. దుఃఖాలు తప్పవు అవి కొనసాగుతూనే వుంటాయి. ఇవన్నీ ఈ శరీరముతో ముడిపెట్టుకొని ఉన్నాయి.

ఈ బాధలు, కష్టాలు చాలా లోతైనవి. వీటి మూలాలు చాలా లోతైనవి. ఈ ప్రపంచంలో ఎవ్వరూ వాటి నుంచి తప్పించుకోలేరు. నీవు మాత్రము ఎలా తప్పించుకుంటావు? అవి రకరకాల మార్గాలలో వచ్చి ప్రతివారి మీద

ప్రభావం చూపుతాయి. నేను కూడా వీటి నుంచి తప్పించుకోలేను. నీ దగ్గర అవి వేరే రూపంలో వుంటే నా వద్ద వేరే రూపంలో వుంటాయి. వాటిని నువ్వు పరిశీలించి వుంటావు, గమనించి వుంటావు. అవి ఈ ప్రపంచములో పుట్టిన ప్రతి జీవి మీద ప్రభావం చూపెడతాయి.

*కామ మోహ మద మత్సర్ । యాంచా జో కా పరస్పర్ ।*
*సంబంధ తోహీ సంసార్ । ఆహే బాపా శిష్యోత్తమా ॥*

*డోలే పదార్థ పాహతీ । కర్ణ్ ధ్వనీతే గ్రహణ్ కరితీ ।*
*రసనా రసాతే సేవితీ । యాచేహీ నావ్ సంసార్ ॥*

*మనాచే జే జే వ్యాపార్ । త్యాచేహీ నావ్ సంసార్ ।*
*శరీర ధర్మ సాచార్ । అవఘే సంసార్ రూపీ బా ॥*

*స్వరూప్ యా సంసారాచే । మిశ్రణ్ దోన్ వస్తూంచే ।*
*తే హీ సంసార్ బంధన్ సాచే । తుటలే నాహీ కోణాస్ ॥*

*దారా పుత్ర్ కన్యాదికాసీ । సంసార్ మ్హణతీ నిశ్చయేసీ ।*
*తో మాత్ర్ వోఖటా తుశీ । వాటూ లాగలా సంప్రాత్ ॥*

*దారా పుత్ర్ కన్యా జాణ్ । బంధూ భాచే పుతణే స్వజన్ ।*
*యాంచ్యా త్రాసే సేవిలే రాన్ । పరీ న సుటే సంసార్ హా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 14-19)

కోరికలు, శతృత్వం, అత్యాశ, అసూయ ఇవి ఒకదాని వెనుక ఒకటి బంధించబడి ఉంటాయి. అవి మన బాహ్య జీవితంతో ముడి వేసుకొంటాయి, సంబంధాలు ఏర్పరచుకొంటాయి. క్రమంగా అవి మనల్ని విధేయులైన భక్తులుగా మార్చుకొంటాయి. ఈ వ్యతిరేకమైన తత్వాలు, భావనలు మన దైనందిన జీవితంపైన ప్రభావం చూపెడతాయి.

అవి (కోరిక, అత్యాశ, మొదలైనవి) ప్రవాహం వలె ప్రవహిస్తాయి. గాలి వలె ప్రతిచోట విస్తరిస్తాయి. మన చెవులు శబ్దాలుగా వింటాయి. మన నాలిక వాటి రుచిగా గ్రహిస్తుంది. ఈ గ్రహణ శక్తి మీద మన జీవితము అనే నావ ప్రయాణిస్తుంది. మన మనస్సు గుండా వీటిని గ్రహిస్తుంది. నెమ్మదిగా శరీరం దానికి అనుగుణంగా పని చేస్తుంది.

ఈ మానసిక గ్రహణ శక్తులు (కోరిక, దురాశ మొదలైనవి) వివిధ రూపాలలో ఉన్నాయి. ఈ ప్రపంచము అనే జీవితంలో తప్పు, ఒప్పులు కలగలసి ఉంటాయి. ఈ రెంటింటి కలయిక వలన ఈ ప్రపంచములో మనకు బంధాలు, బాంధవ్యాలు ఏర్పడతాయి. ఎవరైనా వీటిని ఛేదించలేరు.

నీకు కొడుకు, కూతురు, భార్య ఇతర బంధువులు వుండవచ్చు. వారితో నీవు సహ జీవనం చేస్తుండవచ్చు ఈ బంధుత్వాలలో చాలా కష్టాలు ఎదుర్కొని ఉండవచ్చును. ఒకసారి ఈ బంధాలు, అనుబంధాలు సృష్టించబడిన తరువాత అవి తెగిపోవు. వాటిని తెగతెంపులు చేసుకోలేము. ఈ ప్రపంచము నుండి విడిపోయి స్వాతంత్ర్యము పొందలేము.

*ఐసే వదతా గురువర్ । కాయ బోలతీ చాందోర్కర్ ।*
*హో శేవటలా సంసార్ । నకో బాబా మాత్ర మశీ ॥*

*యా శేవటల్యా సంసారీ । దుఖ్ హెూతే నానాపరీ ।*
*వరలే సంసార్ నిర్ధరీ । అవఘే ఈశ్వర్ నిర్మిత్ ॥*

*త్యా న కోణాంచా ఉపాయ చాలే । తే పాహిజేత్ అవఘే కేలే ।*
*శేవటల్యాస మాత్ర్ విటలే । మన్ సోడీవ త్యాపాసూన్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 20-22)

చందోర్కర్ బాబాతో ఓ గురువర్యా! నాకు ఈ జీవితము పరి సమాప్తి

చేసుకోవాలని కోరికగా వున్నది. ఇక కొనసాగించాలని కోరికలేదు. ఈ ఒక్క ఐహికమైన ప్రపంచంలో రకరకాలైన బాధలు తప్ప ఇంక ఏవి లేవు.

ఈ ఐహిక ప్రపంచము ముందుగా నిర్ణయించబడినది మరియు ఇది భగవంతుని ఆధీనములో వుంది. ఎవరికి కూడా తన సొంతంగా తన విధిని నిర్ణయించుకొనే అవకాశము లేదు. జీవితము అనేది అనిశ్చితమైనది, శాశ్వతము కాదు మరియు మనిషి యొక్క అధీనములో లేదు.

ప్రతివారు ఈ యొక్క ప్రపంచములోని జీవితంలో విస్తరించుకుపోయారు. అందువలన ఈ జీవితాన్ని ముగించడమే ఒక మంచి పరిష్కారము. నాకు ఈ జీవితానికి అర్థం అనేది ఏమీ కనిపించడం లేదు. అందువలన నాకు మార్గనిర్దేశము చెయ్యి. నన్ను ఆజ్ఞాపించి, జ్ఞానము ప్రసాదించి, ఈ బాధల నుంచి బయటపడే మార్గము చూపించు అని వేడుకొన్నాడు.

*తయీా బాబా మ్హణతీ హాసత్ । తో తుఝూ తూచ్ కేలా నిర్మిత్ ।*
*మగ్ ఆతా త్యాప్రత్ । కంటాలూన్ కాయ్ హెూతే ॥*

*సంచిత్ క్రియమాణ్ పూర్వీచే । దేహ్ ప్రారబ్ధ ఫల్ త్యాచే ।*
*హేచ్ దేహ్ ప్రారబ్ధ్ జన్మాచే । ఆహే మూల్ కారణ్ ॥*

*తే దేహ్ ప్రారబ్ధ్ భోగల్యావిన్ । న సుటే కవణాలాగూన్ ।*
*తే భోగణ్యా కారన్ । ప్రాణీ జన్మ పావతీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 23-25)

శ్రీ సాయినాథుడు నవ్వి ఇలా చెప్పారు. ఈ ప్రస్తుత పరిస్థితికి నీవే కారణభూతుడవు. నువ్వు నీ యొక్క కోరికల ద్వారా, నీ యొక్క ఇచ్ఛా మార్గాల ద్వారా ఈ స్థితికి చేరుకొన్నావు. అందువలన ఎందుకు బాధపడుతున్నావు. నిజానికి ఇది నువ్వు సృష్టించుకున్నదే కదా?

పూర్వ జన్మలో పేరుకుపోయిన కర్మలే ఈ జన్మలో నీ యొక్క విధిని నిర్దేశిస్తాయి. దాని యొక్క ఫలమే ఈ జన్మ. నీ విధి రాత ప్రకారము ఈ శరీరము మరియు పరిస్థితులు సృష్టించబడ్డాయి. విధి కారణము గానే నువ్వు ఈ శరీరాన్ని ధరించావు అదే కారణానికి హేతువు. ఈ శరీరం ద్వారా, నువ్వు నీ జీవితాన్ని విధి ప్రకారం సాగించాలి. ఎన్ని ప్రయత్నాలు చేసినా దీని నుంచి తప్పించుకోలేవు. నువ్వు పూర్వ జన్మలో చేసిన కర్మల ఫలితాలను ఈ జన్మలో తీర్చుకోవాలి. దానినుంచి తప్పించుకునే మార్గం లేదు.

*గరీబ్ మాధ్యమ్ శ్రీమాన్ । ప్రాపంచిక్ బ్రహ్మచారీ జాణ్ ।*
*వానప్రస్థ్ సంన్యాసీ పూర్ణ్ । ఉచ్ఛ్ నీచ్ అవఘే ॥*

*ఘోఢా బైల్ లోల్హా మోర్ । వ్యాఘ్ర్ గేండా, తరస్ ఘూర్ ।*
*శ్వాన్ బిడాల్ సూకర్ । వించూ సర్ప్ మృంగ్యా పిసా ॥*

*యా అవఘ్యాంచ్యా అస్తిత్వాసీ । ప్రాణ్ కారణ్ నిశ్చయేసీ ।*
*తో ప్రాణ్ అవఘ్యాపాశీ । ఆహే ఏక్‌సారఖా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 26–28)

పేద, మధ్య, ఉన్నత పండితుడు, చదువుకున్నవారు, ఉపాధ్యాయులు, నిపుణులు – తెలుపు, నలుపు, ఏ రంగైనా, – జాతి లేక కులము, – గుర్రము, నక్క, తోడేలు, నెమలి, కుక్క, పిల్లి, పంది, తేలు, పాము, క్రిమి కీటకాలు, గ్రద్ద – వీందరిలో సాధారణంగా ఒక్కటే గుర్తింపదగినది. అందరిలోను వున్నది ఒకే శక్తి. దానినే జీవిత జీవనాధారము అని పిలుస్తాము. ఈ జీవము (ఆత్మ) అన్ని జీవరాశులలోను ఒకేలా వుంటుంది.

*మగ్ బాహ్యా స్వరూపీ భిన్నత్వ్ । కా దిసావే జగతాత్ ।*
*యాచా విచార మనాత్ । కేలాస్ కా త్యా కధీ తరీ ॥*

*యాచా విచార కరూ జాతా । ఐసే కలో యేయీల తత్వాతా ।*
*కీ హే సంచిత్ క్రియమాణ్ సత్తా । మ్హణోన ప్రాణీ భిన్న్-భిన్న్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 29-30)

ఈ ప్రపంచములోని ప్రతి జీవరాశి ఒకటి ఇంకొకదానికి విభిన్నంగా కనిపిస్తుంది. ఈ యొక్క ప్రాణులు ఎందువల్ల విభిన్నంగా కనబడుతున్నాయో ఆలోచించావా? వాటిలో నిక్షిప్తమై ఉన్న, జీవం ఒకటే అయి వున్నప్పుడు ఎందుకు విభిన్నంగా వున్నాయి?

ఓ నానా! నువ్వు లోతుగా ఈ విషయం గురించి ఆలోచించునప్పుడు, దీని వెనుక ఉన్న రహస్యం అర్థమవుతుంది మరియు పూర్వజన్మలో పేరుకు పోయిన కర్మవలన, నీకు తెలుస్తుంది. అది చాలా శక్తివంతమైనదని, దాని కారణంగా ఈ జీవరాశులు అన్నీ ఒకదానికి ఇంకొకటి విభిన్నంగా కనపడు తున్నాయని.

*హే ఝూలే వర్గీకరణ్ । జైసా వర్గ్ తైసే లక్షణ్ ।*
*మగ్ త్యా స్థితీస్ కంటాలూన్ । కాయ్ హెూతే శిష్యోత్తమా ॥*

*వ్యాఘ్ర్ సేవితీ మాంస్ । సూకర సేవితీ విష్ఠేస్ ।*
*తరస్ పురలోల్యా ప్రేతాస్ । దేహ్ స్వభావే ఉకరితసే ॥*

*కోవల్యా కమలపత్రాస్ । సేవితాతీ రాజహంస్ ।*
*ఘూరీ గిధాడే సడక్యాస్ । దేహ్ స్వభావే సేవితీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 31-33)

ఈ జీవరాశులు వివిధ రకాలుగా విభజించబడ్డాయి ఆ వర్గీకరణము (జాతులు) ప్రకారము వాటి యొక్క ప్రవర్తన లక్షణాలు, గుణగణాలు కలిగి వుంటాయి. కొన్ని వాటి స్వభావము ప్రకారము చాలా క్రూరంగా ఉంటాయి

మరియు కొన్నిటి యొక్క పరిస్థితి చాలా దయనీయంగా ఉంటుంది. కొన్ని చాలా సమన్వయంగా వుంటాయి. వాటి పరిస్థితి చాలా మెరుగ్గా ఉంటుంది.

సింహాలు, పులులు మాంసాన్ని తింటాయి. పందులు మురికిని, అశుద్ధాన్ని తింటాయి. హంసలు తామర పువ్వుల యొక్క మృదువైన తూళ్ళను తింటాయి. ప్రతివారు తాము ధరించిన శరీరాన్ని బట్టి ప్రవర్తిస్తుంటారు. వారి లోపల వున్న లక్షణాలను బట్టి, వారు వివిధ రకాలుగా భుజిస్తారు.

*జైసీ యోని తైసీ కృతి । హీ జగాచీ రీత్ నిశ్చితీ ।*
*త్యాతచీ దేహప్రారబ్ధ్ భోగితీ । కమీ జాస్త్ మానానే ॥*

*పహా కిత్యేక పంచానన్ । స్వేచ్ఛే సేవితీ కానన్ ।*
*కిత్యేకాస్ దరవేశీ బంధూన్ । దారోదార్ హిండవితీ ॥*

*ధనికాశ్రిత్ జే కా శ్వాన్ । తే బైసతీ గాద్యాంవరూన్ ।*
*కిత్యేక్ గావాత్ భటకూన్ । తుకడ్యాసాఠీ ఘోటాలతీ ॥*

*కిత్యేక్ గాయీస్ ఘాస్ దాణా । అంబోణ పేడ్ ప్రకార్ నానా ।*
*త్రుణహీన్ మిలే కిత్యేకీనా । కిత్యేక్ ఉకీరడా ఫుంకితీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 34-37)

ప్రస్తుతం వారు చేసే పనులు (కర్మలు) జన్యు సంబంధంగా అంటే వారసత్వంగా వచ్చినవి. ఇది ప్రకృతి యొక్క సూత్రం. ఈ శరీరం విధి నిర్ణయం ప్రకారం పూర్వజన్మలో చేసుకొన్న కర్మల వలన ఫలాలు పొందుతాయి. అలాగే ప్రవర్తిస్తాయి కూడా. ఇందులో ఎక్కువ తక్కువ అనేది ఏమి లేదు.

ధనవంతుల యొక్క కుక్కలు మెత్తటి పరుపుల మీద పడుకొని మంచి ఆహారాన్ని తీసుకుంటాయి. కాని చాలా కుక్కలు వీధిలో తిరిగి రొట్టె ముక్కల కొరకు ఘోరంగా దెబ్బలు తింటాయి.

కొన్ని ఆవులు మంచి గడ్డి, గింజలు, ధ్యాన్యాలు తింటాయి. మరికొన్ని ఎండిపోయిన ఆకులు తింటాయి మరియు ఒక స్థలము నుంచి ఇంకొక స్థలానికి ఆహారము గురించి తిరుగుతూ పడవేసిన ఇంటి చెత్తని, వ్యర్థ పదార్థాలని తింటాయి.

*యా అధిక ఉణ్యాచే కారణ్ । ఏక్ దేహ్ ప్రారబ్ధ్ జాణ్ ।*
*తే అవఘే భౌగిల్యావిణ్ । కాలత్రయీ సుటేనా ॥*

*తోచ్ న్యాయ్ మానవాత్ । ఏక్ గరీబ్ ఏక్ శ్రీమంత్ ।*
*ఏక్ సభాగ్య ఏక్ అనాథ్ । ఏక్ భిక్షా మాగితసే ॥*

*ఏక్ ఉడవీ ఘోడే గాడ్యా । ఏకచ్యా తా మహాల్ మాడ్యా ।*
*ఏక్ జాగేవరీ ఉఘడ్యా । దిగంబర్ నిజతసే ॥*

*కిత్యేకాస ములే హెూతీ । కిత్యకాంచీ హెూఊన జాతీ ।*
*కిత్యేక్ వాంఝ్ రాహతీ । కిత్యేక్ త్రాసతీ సంతలీలా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 38-41)

ఒక మనిషి జీవితంలోని ఎక్కువ తక్కువలు, వారి విధి వ్రాత బట్టి ఆధారపడి వుంటుంది. ఇది నువ్వు తప్పక అర్థం చేసుకోవాలి. దీని నుంచి తప్పించుకొనే దారి, గ్రహముల మీద లేదు. ఇది విధి అనే సిద్ధాంతము ప్రకారము జరుగుతుంది.

కొంతమంది పేదవారుగా, కొంతమంది ధనికులుగా ఉన్నత స్థితిలో ఉంటారు. కొంతమంది అదృష్టవంతులవుతారు, మరికొంతమంది కారు. కొంతమంది రోజంతా భోజనం గురించి భిక్షమెత్తుకుంటారు.

ఒక మనిషికి చాలా వేగంగా వెళ్లే వాహనం వుంటుంది మరియు అతనికి మంచి భవంతి వుంటుంది. మరికొంతమందికి శరీరం అంతా కప్పుకోవడానికి

సరియైన బట్టలు ఉండవు, చలికాలంలో కూడా బట్టలు లేకుండా దిగంబరంగా తిరుగుతుంటారు.

కొంతమందికి పిల్లలు ఉంటారు. మరికొంతమందికి ఉండరు. కొంతమందికి పిల్లలు ఉంటారు కాని వారు చిన్నప్పుడే చనిపోతారు. కొంతమందికి పిల్లలు ఉంటారు, కాని వారి వలన బాధలు పొందుతారు.

*ఐసే ఏకతా సమర్థవచన్ । చాందోర్కర్ కర్ జోడూన్ ।*
*మ్హాణతీ హే కబూల్ మజ్‌కారణ్ । పరీ సుఖ్‌దుఃఖ్ వ్హావే కా ॥*

*సౌఖ్య హెూతా హర్ష్ వాటే । దుఃఖ్ హెూతా హృదయ్ ఫాటే ।*
*సుఖ్‌దుఃఖ్ హే భేటే । క్షణ్‌క్షణా సంసారీ ॥*

*మ్హణూన్ హీ సుఖ్‌దుఖాచీ । ఖనీ ఆహే ప్రపంచ్ సాచీ ।*
*తీచ్ త్యాగితా దుఃఖాచీ । నోహే బాబా కదా బాధా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 42-44)

శ్రీ సాయినాథుని యొక్క ఉపన్యాసము విని చందోర్కర్ నమ్రతతో రెండు చేతులు జోడించి అన్నాడు. "సాయీ! మీతో నేను అంగీకరిస్తున్నాను. బాబా, మనకు ఎందువల్ల సుఖము మరియు దుఃఖాలు, ఒకసారి విరిగిన మనస్సు వస్తాయో తెలియజేయండి. సంతోషము, బాధలు, దుఃఖాలు, భ్రమలు, మాయలు జీవితంలో ప్రతి క్షణం వస్తుంటాయి. మనము ఈ శరీరాన్ని వదిలేస్తే, ఈ బాధలు ఆగిపోతాయా? ఈ జీవితంలో అడ్డంకులు వుండవా?" అని అడిగాడు.

*ఐసే ఏకతా శిష్యాచే । భాషణ్ బాబా బోల్‌లే సాచే ।*
*అరే సుక్‌దుఃఖ్ హేచ్ భ్రాంతీచే । ఆహే పటల్ కేవల్ ॥*

*ప్రపంచాతీల్ జే సుఖ్ । తే తే నస్తే ఖరే దేఖ్ ।*

*బలేచీ త్యాలా ప్రాపంచిక్ । సత్య్ ఘేతీ మానూనీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 45-46)

ప్రియభక్తుడైన చందోర్కర్ మాటలు విని శ్రీ సాయి నిజమైన సత్యమైన వాక్యాలు, పదాలు ఇలా చెప్పారు.

సుఖము, సంతోషము మరియు బాధలు, భ్రమలు మాత్రమే కాని ఇంకొకటి కాదు. ఈ భ్రమలు చాలా శక్తివంతమైనవి. నిజమే అన్నట్లు భ్రమింపచేసి, అవి ప్రతి మనిషి జీవితంతో ప్రతి క్షణం ఆడుకొంటాయి. ఎందుకంటే, ఈ భౌతిక ప్రపంచంలో మాయ వలన బంధాలు ఏర్పడతాయి. అదే మనము నిజమని అనుకుంటాము.

*పహా దేహ్ ప్రారబ్ధే ఏకాత్రత్ । ఖాయా మిలే పంచామృత్ ।*
*ఏకాస్ వాల్లే తుకడే సత్య్ । ఏకాస్ మిలే కలణా కోండా ॥*

*తుకడే కలణా కోండేవాలా । దుఃఖీ సమజే ఆపణాలా ।*
*పంచామృతాచా ధనీ మలా । మ్హణే కాహీ కమీ నసే ॥*

*సేవిలీయా మధుర్ పక్వాన్న్ । అథవా కలణా కోండా జాణ్ ।*
*యా దోహెూంచే అధీష్ఠాన్ । తృప్తి జఠరస్థ అగ్నీచీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 47-49)

ముందుగా నిర్ణయించబడిన విధి ప్రకారము, మనిషి నిర్ణయించబడిన శరీరంలో ప్రవేశిస్తాడు. అలాగే నిర్ణయించబడిన పరిస్థితులు, విధానాలు, ప్రభావాలలో ప్రవేశిస్తాడు.

కొంతమంది, అప్పుడే వండిన తాజా అన్నం, ఆహారం తింటే, మరికొందరు చల్లని, పాచిపోయిన ఆహారం తింటారు.

ఎవడైతే ఈ పాచిపోయిన, వదిలివేయబడిన ఆహారము తింటారో తను ఒక పేదవానిని అని అనుకొంటాడు, మంచి ఆహారం తినేవాడు తాను భాగ్యవంతుడిని, స్థితిమంతుడిని అని అనుకొంటాడు. అన్ని సౌకర్యాలు వచ్చాయని జీవిస్తూ ఆనందపడుతుంటాడు.

నువ్వు మంచి ఆహారము తిన్న, మిఠాయిలు తిన్నా వదిలివేయబడిన ఆహారము తిన్నా అది కడుపు నింపుకోవడానికే. ఆహారము యొక్క విలువ ఏమి లేదు. క్షుద్బాధ తొలిగించుకొంటానికి మాత్రమే.

*శాలా దుశాలా జరతారీ । ఘేఊన్ కోణీ నానాపరీ ।*
*భూషవితీ తను సాజిరీ । కోణీ పాంఘరతీ వల్కలే ॥*

*శాల్ దుశాల్ వల్కలాంచే । ఆహే ప్రయోజన్ ఏకచి సాచే ।*
*రక్షణ్ కారణే తనూచే । కాహీ న యా పలీకడే ॥*

*మగ్ యా సుఖ్‌దుఃఖాచా । ఉపయోగ్ కేవల్ మానణ్యాచా ।*
*హే మానణే తిమిర్ సాచా । ఆహే ఘాతక్ మానవాంశీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 50-52)

కొంతమందికి ఖరీదైన దుస్తులు ధరించే అదృష్టం వుంటుంది. చాలా రకమైన బట్టలు ఉంటాయి. వాటిని చక్కగా ధరిస్తారు. మనము చిరిగిన బట్టలు వేసుకొన్నా, పాతబట్టలు వేసుకొన్నా, దాని యొక్క పరమార్థము, ఉద్దేశ్యము శరీరాన్ని రక్షించుకోవడానికి మినహా ఏ ప్రయోజనం లేదు. ఆనందము, ఉల్లాసము, ఆనందం, బాధలు, దుఃఖాలు, ఇవన్నీ మనము ఊహించుకొనే లేక చూసే దానిని బట్టి వుంటాయి. మన ఆలోచన మీదే వుంటుందే కాని వేరే కాదు.

వాస్తవానికి ఆనందం మరియు బాధలు అనేవి మనకు జ్ఞానం లోపించడం

వల్ల మాత్రమే చాలా ప్రమాదకరంగా మారుతాయి.

*యా సుఖ్‌దుఃఖాచే తరంగ్ ఉఠాతీ । జే జే కాహీ ఆపుల్యా చిత్తీ ।*
*తీ అవఘీ హెూయ్ భ్రాంతీ । మోహ్ తిచా వాహు నకో ॥*

*లహరీ నసతీ జలావిణ్ । ప్రకాశ్ న దీపావాచూన్ ।*
*తేసే యా తరంగా కారణ్ । కోణీ తరీ పాహిజే ॥*

*లోభ్ మోహాది షడ్రిపు దేఖ్ । హే తరంగాసీ ఉత్పాదక్ ।*
*తే తరంగ్ స్వరూప్ మోహక్ । అసత్యా సత్స్ భాసవీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 55-56)

ఆనందము మరియు బాధ, దుఃఖము, తరంగాలుగా వచ్చి మన మనస్సు బుద్ధిని పాడు చేస్తాయి. మన బుద్ధిని గందరగోళంలో పడేస్తాయి. తెలివితేటల్ని మరుగుపరుస్తాయి. అందుకే మనసు సరిగ్గా ఆలోచించలేకపోతాము. వాటిని గురించి పట్టించుకోవద్దు (ఆనందము మరియు బాధ).

తరంగాలు నీళ్ళు కావు కాని నీళ్ళలో తరంగాలు ఉంటాయి. వెలుతురు దీపము కాదు. కాని దీపములో వెలుతురు ఉంటుంది. అదే విధంగా ఈ తరంగాలు నిజంగా ఆనందము మరియు బాధ కావు, అయితే ఈ ఆనందము మరియు దుఃఖము అనేవి మన భ్రమ నుంచి వచ్చే తరంగాలు మాత్రమే వీటి వలన ప్రతివారు బాధ పడతారు.

నీవు అర్థము చేసుకో, కోరికలు, ధనకాంక్ష ఇవన్నీ ఈ భ్రమలు అనే తరంగాల వలన సృష్టించబడతాయి. ఈ తరంగాలు చాలా నిజమైనవిగా భ్రమ కలిగిస్తాయి. అవి నిజమైనవిగా, సత్యమైనవిగా వాస్తవమైనవిగా కనపడతాయి.

*ధనిత్ హోతి సువర్ణ్ కడే । పాహూన్ దరిద్రీ చర్‌ఫడే ।*
*హే చర్‌ఫడణే రోకడే । తరంగ్ ఉఠవీ మత్సర్ ॥*

*తే అసావే మజ్‌పాశీ । ఐసే జే వాటే మానసీ ।*
*హ్యాం తరంగాచే ఉఠావణీసీ । ఝూలా లోభ్ కారణ్ ॥*

*ఐశాచ్ పరీ అవఘే హెూతే । తే కోరవరీ సాంగూ తూతే ।*
*మ్హణూన్ ఆధీ షడ్రిపూతే । జింకిలే పాహిజే శిష్యవరా ॥*

*మగ్ త్యా షడ్రిపూ శక్తీంచా । నాయనాట్ హెూతా సాచా ।*
*లాగ్ న సాధే తయాంచా । తరంగ్ ఉషవిణ్యా మానసీ ॥*

*పరీ యా షడ్రిపూచీ । సమూల్ శక్తి న హరితా సాచీ ।*
*గులామత్వచ్యా జాగీ త్యాంచీ । కరీ అవఘ్యాంచీ యోజనా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 57-61)

ఒక బీదవానికి, ఒక ధనవంతుని చేతికి ఉన్న బంగారు కడియము చూసి, అతని హృదయం స్పందిస్తుంది. దానికి ఆకర్షింపబడి అతని మనస్సు దీనిని ఎలాగైనా పొందాలని తహతహలాడుతుంది. అతని హృదయము ఈర్ష్యా ద్వేషాలను మనస్సుకు చేరుస్తుంది. మనస్సులోని ఆలోచనలతో, ఇంకొక దురాశ మొలకెత్తుతుంది. ఈ విధంగా మనసులో మొలకెత్తిన ఆలోచనలు, ఇంకొక ఆలోచనలకు దారి తీస్తాయి. అంటే ఒక కోరికల వలయం సృష్టించబడుతుంది. ఈ విధంగా మనస్సు మరియు శరీరంలో ప్రతికూలతలు ఏర్పడుతాయి. ఈ క్రమంలో సరియైన ఆలోచనలు  చేసే శక్తి కోల్పోతారు.

శాస్త్రాలలో చెప్పిన విధంగా ఆరు శత్రువులు చాలా శక్తివంతమైనవి అవి మనస్సులోను, శరీరంలోనూ, హృదయంలోనూ, చాలా ఒత్తిడి చేస్తాయి, శక్తివంతమైనవి. బంగారు కడియం కొరకు గందరగోళం మరియు తీవ్రమైన ఒత్తిడిని సృష్టిస్తాయి. ఈ వ్యతిరేకమైన శక్తులను అదుపులో పెట్టలేకపోతే, ఈ తరంగాలు మన మనస్సును గందరగోళంలో పడేస్తాయి. (కామ - క్రోధ -

లోభ - మోహ - మద - మాత్సర్యాలు అనేవి ఆరు అంతఃశత్రువులు).

మనకు అందుబాటులో ఉన్న అన్ని ప్రయత్నాలు చేసి ఈ వ్యతిరేక శక్తులను పూర్తిగా అదుపులో పెట్టుకోవాలి మనస్సులోంచి తొలగించు కోవాలి. వాటిని నిర్మూలించుకోవడం సాధ్యం కాకపోతే కనీసము వాటిని మన ఆధీనంలో పెట్టుకోవాలి. అందువల్ల వాటికి బానిస కాకుండా చూసుకోవాలి.

ఈ ఎడతెగని వ్యతిరేక భావనలను విసర్జించాలి అంటే మనస్సులోనికి రాకుండా నిరాకరించాలి, పూర్తిగా తిరస్కరించాలి, వాటిని తిరస్కరించటానికి ప్రణాళికలు వేసుకోవాలి. అవి ఎప్పుడు నీ మనస్సులోకి వస్తాయో, అప్పుడు వాటికి అభ్యంతరము చెబుతూ తిరస్కరించాలి.

*మగ్ యా సహా గులామాంవర్ । జ్ఞానాస్ కరీ జడాదార్ ।*
*త్యాచ్యాహీ వరీ అధికార్ । సద్విచార్ శక్తీచా ॥*

*మగ్ యా ఖోట్యా సుఖదుఃఖాచీ । బాధా న హోూయ్ తుజ్ సాచీ ।*
*ఖన్యా సుఖదుఃఖాచీ । వ్యాఖ్యా ఏక్ సాంగతో ॥*

*ముక్తి హేచ్ ఖరే సుఖ్ । జన్మ్ మరణ్ ఫేరా హేచీ దుఃఖ్ ।*
*యా వ్యతిరిక్త్ దుసరీ భ్రామక్ । ఆహేత్ బాపా సుఖ్‌దుఃఖే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 62-64)

మంచి ప్రయత్నం చెయ్యడం వలన ఈ శత్రువులకు బానిసలము కాము. అందువలన మన తెలివితేటలను మరియు విజ్ఞానాన్ని రక్షణ కవచంగా ఉపయోగించుకోవాలి. సరియైన జ్ఞానము మాత్రమే వాటిని కళ్ళెంలా అదుపులో ఉంచుతాయి మరియు అంతం చేస్తాయి. ఎందుకంటే జ్ఞానము యొక్క గొప్ప శక్తి వాటిని అదుపులోకి తీసుకుంటుంది.

ఈ ప్రాపంచిక జీవనము అనే మార్గంలో మనము నిత్యము చూసే ఆనందము మరియు బాధలు భ్రమలు మాత్రమే. ఎవరికైతే సంపూర్ణమైన జ్ఞానము వుంటుందో, ఇవి వారిని బాధ పెట్టవు, మరియు జీవితంలో అడ్డంకులు సృష్టించవు.

ఓ నానా! నేను నీకు ఏది నిజమైన సుఖము మరియు నిజమైన బాధ అనేవి వర్ణిస్తాను. ముక్తి అనేది నిజమైన ఆనందము. జననం మరణం అనే భ్రమలో ఇరుక్కుపోవడం అనేది నిజమైన నిజము మరియు నిజమైన బాధ.

ఇది మినహాయిస్తే, మిగిలినదంతా మాయ.

భ్రమలు అనేవి ప్రతి చోట మనిషి జీవితంలో ఆనందము మరియు బాధలు అనే రూపంలో ఉంటాయి. ఈ ప్రపంచము లోనికి వచ్చిన ప్రతి వ్యక్తి, ప్రతి క్షణం వీటిని ఎదుర్కోవలసిందే.

*అసో ఆతా యా సంసారీ । తువా వాగావే కైశాపరీ ।*
*హే మీ సాంగతో నిర్ధారీ । తికడే అవధాన్ ధ్యావే తువా ॥*

*దేహ్ ప్రారబ్ధానురోధే । ప్రాప్త్ స్థితీ తిచ్యామధ్యే ।*
*ఆనంద్ మానూనీ రహావే బుధే । ఖోటీ తల్మల్ కరూ నయే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 65–66)

నానా! నీకు శాస్త్రాలు ఏమి చెబుతున్నాయో విశదీకరిస్తున్నాను. మనసు పెట్టి జాగ్రత్తగా విను. విధి నిర్ణయం ప్రకారము శరీరముపై పరిస్థితులు యొక్క ప్రభావాలు ఉంటాయి.

అందువలన ప్రతి మనిషి మనకు ప్రసాదించిన దానిలోనే ఆనందం వెతుక్కోవాలి.

ప్రతి మనిషి నమ్రతతోనూ, మర్యాదతోనూ, భగవంతుడు ఈ జీవితంలో ప్రసాదించిన అన్ని పరిస్థితుల్లోనూ, ఆనందము పొందడానికి ప్రయత్నించాలి. అనవసరంగా నిరాశా నిస్పృహలకు లోను కాకూడదు. అయితే నిజంగా ఇవి ఉపయోగము లేనివి, మనకు అవి ఏ విధంగానూ ఉపయోగపడవు, ఎందుకంటే ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాలి విధి వ్రాత, దీనిని ఎవ్వరూ తప్పించుకోలేరు. అందువలన ఏ రకమైన అత్యుత్సాహము, ఉద్రేకము మరియు నిరుత్సాహము, వ్యర్థమైనవి.

*ఘరీ ఆలియా సంపత్తి । ఆపణ్ హ్వావే నమ్ర అతి ।*
*ఫలే యేతా లీన్ హెూతీ । వృక్ష్ జైసే శిష్యోత్తమా ॥*

*హే నమ్ర్ హెూణే చాంగలే । పరీ న సర్వాఠాయీ భలే ।*
*దుష్ట్ దుర్జన్ ఓలఖిలే । పాహిజేత్ పురే యా జగతీ ॥*

*కా కీ ధనిక్ నమ్ర్ హెూతా । యాంనా ఫావే తత్త్వతా ।*
*మ్హణూన్ దుష్టీ కఠోరతా । ధరిలీ పాహిజే మానసీ ॥*

*సాధూ సంత్ సజ్జన్ । యాంచా సదైవ్ రాఖణే మాన్ ।*
*లీన్ హ్వావే లహ్వాల్యాహూన్ । త్యాంచే ఠాయీ సర్వదా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 67-70)

విధి వ్రాత ప్రకారము ఎవరికైతే ఆస్తులు, ఇల్లు, అదృష్టం, సంపద కలుగుతాయో, వారు ఆశీర్వదింపబడిన వారు, ఎక్కువ నమ్రత మరియు దయతో మెలగాలి అంటే ఒక చెట్టు, తన యొక్క అధికమైన ఫలాలతో, భూమి వైపు కాండము, కొమ్మలు వంచి ఉంటుంది. అదే విధంగా మనము కూడా వినమ్రులమై ఉండాలి.

దయతోను, వినయముతోను ఉండటము మంచిదే. అది మంచి గుణము. కాని ప్రతివారి విషయంలోను వినయముతోను దయతోను ఉండనవసరము లేదు. దుర్మార్గులు మరియు నిజాయితీ లేని వ్యక్తుల, మోసపూరితమైన వ్యక్తుల విషయంలో జాగ్రత్తగా వుండాలి. ఇటువంటి వారిని గురించి తెలుసుకోవడం, కనిపెట్టడం జీవితంలో ముఖ్యం. ఎవరైతే భగవంతుని దయవలన ధనవంతులు, భాగ్యశీలురుగా ఉంటారో, వారు ఇటువంటి వ్యక్తుల మీద దయ, దాక్షిణ్యాలు చూపించనవసరం లేదు. అట్టివారు ఎదుటివారి మంచితనాన్ని, దయని వేరే రకంగా, అసహజ ధోరణిలో ఉపయోగించుకుంటారు. వారి సొంత లాభానికి ప్రయోజనాలకి మాత్రమే వినియోగించుకుంటారు.

శాస్త్రాలు ఏమి చెబుతున్నాయంటే ఇటువంటి వారి విషయాలలో కఠినంగా వుండాలని చెబుతున్నాయి. ఈ విషయాన్ని నీ మనసులో జాగ్రత్తగా గుర్తు పెట్టుకో. అటువంటి వారి విషయంలో ఎటువంటి దయతో ఎక్కువ అనువుగా, మృదువుగా వుండవద్దు. నీవు ఎప్పుడు సాధువులు మరియు ఆధ్యాత్మికపరమైన వ్యక్తుల పట్ల గౌరవము మరియు నమ్రతతో ఉండు. వారి ముందు చాలా మర్యాదపూర్వకంగాను, విధేయంగాను ఉండాలి. ఎందుకంటే గడ్డిభూమి మీద ఎలా వంగి వుంటుందో అంత విధేయులై ఉండాలి.

*శ్రీమంతీ దుపారచీ ఛాయా । హే న జావే విసరూనియా ।*
*ధన్ మద్ అంగీ ఆణూనియా । న ఛలీ కోణా నిరర్థక్ ॥*

*ఆపులీ ప్రాప్తి పాహూన్ । దాన్ ధర్మ్ కరావా జాణ్ ।*
*ఉగీచ్ కర్జ్ కాఢూన్ । ఉధలేపాణా కరూ నయే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 71-72)

భోగభాగ్యాలు, శ్రేయస్సు, మధ్యాహ్నం ఎండలోని నీడవంటివి (ఎండ

మావులు) అని గుర్తు పెట్టుకో. అవి ఎంతో తొందరగా అదృశ్యమవుతాయి, మరియు నీవు కూడా అదేవిధంగా అన్నీ కోల్పోతావు. అందువలన నీవు వాటి మీద ఆధారపడలేవు. ఈ అశాశ్వతమైన, ఆధారపడలేని వస్తువులు చూసి గర్వించవద్దు. ఈ విషయమై ఇతరులను బాధపెట్టవద్దు. నువ్వు భగవంతుని దయ వలన ఆశీర్వదించబడ్డావు. నీ ధనాన్ని, దైవ సంబంధమైన కార్యక్రమాలకు మరియు దానాలకు వెచ్చించు.

నీ యొక్క శక్తి సామర్థ్యాలు మరియు ఆదాయాన్ని బట్టి విరాళాలు ఇవ్వు. విరాళాలు ఇవ్వడానికి డబ్బు అప్పుగా గాని బదులుగాని తీసుకోవద్దు. ప్రతి కార్యక్రమాన్ని నీ శక్తిమేరకే చెయ్యి.

*ప్రపంచ జరీ అశాశ్వత్ । పరీ తే దేహ్ ప్రారబ్ధ్ సత్య్ ।*
*తో ప్రపంచ్ కరణ్యాప్రాప్త్ । ద్రవ్య్ అవశ్య్ పాహిజే ॥*

*శరీరీ జైసీ ఆవశ్యకతా । ఆహే పిత్తాచీ తత్వతా ।*
*తైసీ ప్రపంచీ జ్ఞానవంతా । ఆహే యా ధానాచీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 73-74)

నీ యొక్క పని, తత్సంబంధమైన విషయాలు కొద్ది కాలము మాత్రమే. నీ విధి వలన ఈ శరీరాన్ని ధరించావు. ఈ దేహం ఉన్నంతవరకు మాత్రమే నువ్వు ఏ పనినైనా, ఏ విషయాన్ని అయినా చేయగలుగుతావు.

నువ్వు ఏ పని నిర్వహించదలుచుకున్నా ధనం కావాలి. నీ దగ్గర ధనం లేకపోతే ఏ పనిచెయ్యలేవు. తిన్న అన్నం అరగటానికి, రసాయన ద్రవ్యాలు ఎంత అవసరమో నీ దైనందిన కార్యక్రమాలు మరియు అనుకున్న పనులు పూర్తి చేయడానికి డబ్బు కూడా అంతే అవసరం. ధనం అనేది నీ జీవితంలో

ఒక ముఖ్యపాత్ర వహిస్తుంది. ధనం మూలం ఇదం జగత్. ఏ కార్యక్రమానికైనా డబ్బు అవసరం.

*అవశ్య్ వస్తు జరీ హే ధన్ । పరీ త్యాతచీ న గోవీ మన్ ।*
*రాహూ నకో కదా కృపాణ్ । ఉదార్ బుద్ధి అసావీ ॥*

*పరీ ఫాజీల్ ఉదారతా । నాహీ కామాచీ సర్వథా ।*
*ద్రవ్య్ అవఘే సంపూన్ జాతా । కోణీ న విచారీ మాగునీ ॥*

*ఉదారపణ్ ఉధలేపణ్ । యా దోఘాంచీ సాంగడ్ జాణ్ ।*
*ఏకే రికాణీ ఘూతల్యా పూర్ణ్ । హెూయీల్ బాపా అనర్థ్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 75-77)

డబ్బు చాలా ఉపయోగమైనది. అది కార్యక్రమాల సామర్థ్యాన్ని పెంచుతుంది. కానీ నీ మనస్సు ధనము మీద కేంద్రీకరించడం మంచిది కాదు. ధనవంతులు దయ, కరుణ కలిగి ఉండాలి. కాని అధిక దయ, జాలి వల్ల ఉపయోగం లేదు.

నీ దగ్గర డబ్బు హరించిపోయాక, నీకు డబ్బులు ఇవ్వడానికి ఎవ్వరూ ముందుకు రారు. నీవు దానిని అడిగినా, ఇవ్వటానికి ఎవ్వరూ సహాయము చెయ్యటానికి ముందుకు రారు. నువ్వు మితిమీరి ఎక్కువగా ఖర్చు పెట్టినట్టయితే ఎక్కువ దయతో ఉన్నట్లయితే అది నీకు చాలా హాని చెయ్యవచ్చు. (ఎక్కువ దయ, అధిక ఖర్చు) ఈ రెండు కలిసినట్లయితే అవి నిన్ను నాశనం చేస్తాయి.

*ద్రవ్య దానీ పహాణే యోగ్యతా । తేసీచ్ త్యాచీ ఆవశ్యకతా ।*
*యాచా విచార్ తత్వతా । కరూని హాత్ సడల్ కరీ ॥*

*పంగు అనాథ్ రోగగ్రస్త్ । పోరకీ మూలే సమస్త్ ।*
*ఏఖాదే సార్వజనిక్ కృత్య్ । యోగ్య్ ద్రవ్య్ దానాసీ ॥*

*తైసీచ్ యోగ్య విద్వానా । పాహూన్ కరీ సంభావనా ।*
*అనాథ్ స్త్రీచ్యా బాలంతపణా । యథాశక్తి మదత్ కరీ ॥*
(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 78-80)

నువ్వు దానం చేసే ముందు పాత్ర ఎరిగి దానం చెయ్యి. ఒకనికి నిజంగా దానం అవసర ముందనిపిస్తే తప్పకుండా నీ స్వహస్తాలతో డబ్బులు ఇచ్చి దానం చెయ్యి.

వికలాంగులు, అనాథలు, రోగగ్రస్తులు వారు నీ దయ మరియు జాలికి అర్హులు. అందువలన నీకు తోచినంత సాయం వారికి చెయ్యి. సాంస్కృతిక, సామాజిక సమావేశాలకు, సామాన్య ప్రజల సంక్షేమము కొరకు, మత సంబంధమైన కార్యక్రమాలకు డబ్బులు ఇవ్వడం సరియైనది మరియు సక్రమమైనది.

వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు, అనాథలకు మరియు తెలివైనవారికి, బీద విద్యార్థులకు, అర్హులైన విద్యార్థులకు, నిస్సహాయులైన గర్భవతులకు (నిజమైన పురుటి బాధతో వున్నవారు), ఒంటరి మరియు అనాథ మహిళలు లేక విధవరాండ్రు, వారికి సహాయము చెయ్యడం సక్రమమైనది / వారు అర్హులు నీకు వీలైనంత సహాయం వారికి చెయ్యి.

*అన్నదానాచే ప్రకార్ తీన్ । విశేష్ నిత్య్ కార్యా కారణ్ ।*
*విశేష్ జే కా అన్నదాన్ । తే కేన్హా కరావే ॥*

*ఘరీ సంపత్తి బహు ఆలియా । కాల్ అనుకూల్ అసలియా ।*
*సదిచ్ఛా మనీ ఝూలియా । సహస్రభోజన్ ఘూలావే ॥*

*తేథే ఉచ్చనీచ్ భేద్ నాహీ । తే చహూ వర్ణీ శ్రేష్ఠ్ పాహీ ।*
*సుష్ట్ దుష్ట్ అవఘేహీ । యోగ్య న అన్నదానాతే ॥*

*భండారా అథవా ప్రయోజన్ । హే యాచేచ్ భేద్ పూర్ణ్ ।*
*పరీ హే కర్జ్ కాఢూన్ । కరూ నయే కదాహీ ॥*

*ఆతా నిత్య్ అన్నదానాసీ । యోగ్య్ కోణ్ సంగతో తుశీ ।*
*పాంథిక్ తాపసీ సంన్యాసీ । తడీ తాపడీ భుకేలేలా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 81-85)

మూడు రకాలైన అన్నదానాలు ఉన్నాయి. ఒక పెద్ద సముదాయానికి, మతపరమైన కార్యక్రమాలకు, ఆచారకాండకు, మరేదైనా సస్సాంప్రదాయ కార్యక్రమాలకు, నిర్ణితమైన సందర్భాలలో జరిపించడానికి అన్నదానము చెయ్యవచ్చును.

అన్నదానము భండార రూపములో ఉండవచ్చు. అన్నదానము గాని భండార కాని నీ ఒక్క కోరిక మరియు అభీష్టము మేరకు నిర్వహించవచ్చును. అది ఒక దైవ సంబంధమైన కార్యక్రమము కావచ్చు. నూతన గృహము కొన్నప్పుడు, ఏదైనా ప్రత్యేక సందర్భంలో, నీ కోరిక ఏదైనా తీరినప్పుడు, అనుకూలమైన సమయంలో నిర్వహించుకొనవచ్చును. కొన్ని వేల మందికి అన్నదానం చేయవచ్చు. కాని వారి మధ్య వైరుధ్యం అంటే కులము, జాతి, మతము మరియేదైనా కారణంలో వైరుధ్యంగా చూడవద్దు. ప్రతి ఒక్కరు అంటే బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, అన్ని రకాల కులాలు మరియు మతాల వారు అర్హులు. పిచ్చివారు మరియు దుర్మార్గులు, ఎవరికైతే గౌరవం వుండదో మరియు భోజనాన్ని ఆదరించరో. వారు భండారానికి అర్హులు కారు.

ఈ ముఖ్యమైన సూత్రాలను అన్నదానానికి ముందు పాటించాలి. ఈ పవిత్రమైన కార్యము చెయ్యడానికి ఎవ్వరి వద్ద నుంచి డబ్బులు అప్పు తీసుకోకూడదు. నీ హద్దులలోనే, పరిమితులలోనే చెయ్యి. ఈ అన్నదానము అప్పులతో చెయ్యడం నిషిద్ధం.

మాగునియా కోరాన్న । జే కరితి విద్యార్జన్ ।
ఐశా మాధుకన్యా లాగూన్ । నిత్యాన్న ఘాలావే ॥
లగ్న మౌంజీ ఋతుశాంతి । సణ్ వ్రతోద్యాపన్ నిశ్చితీ ।
యా అవధ్యా ప్రసంగా ప్రతీ । కార్యా కారణ్ మ్హణావే ॥
యా కార్యా కారణ్ ప్రసంగాస్ । బాహణే ఇష్ట మిత్రాస్ ।
ఆప్త్ సఖే సోయన్యాస్ । ఆదరే ద్యావే అన్న్ బాపా ॥
హే అన్నదానాచే ప్రకార్ । తుజ్ కథిలే సాచార్ ।
యోగ్యాయోగ్య్ విచార్ । తోహీ పై కథన్ కేలా ॥

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 86–89)

సన్యాసులు, పూజ్యనీయులైన వ్యక్తులు, వికలాంగులు, బిచ్చ గాళ్ళు మరియు ఆకలితో బాధపడే ప్రజలు, వారే దానధర్మాలకు, అన్నానికి చివరికి చిరు ధాన్యాలకు అర్హులు. పేద విద్యార్థులు, ఎవరైతే రోజూ బిచ్చ మెత్తుకొని జీవిస్తారో వారికి నిత్యమూ లేక రోజూ అన్నదానము లేక ధాన్యాలు ఇవ్వవచ్చు.

వివాహ సమయంలో, ఒక ప్రత్యేకమైన సందర్భాలలో కుటుంబాలలో జరిగే కార్యక్రమాలలో లేక మనము ఉపవాసము అయిన పిదప, ఈ అన్ని సందర్భాలలోను భక్తులను, మిత్రులను, బంధువులను మరియు శాంతమైన ప్రజలను ఆహ్వానించు, వారికి గౌరవంగా అన్నము పెట్టు.

అన్నదానం చెయ్యడానికి ఇవి కొన్ని విధమైన పద్ధతులు, దారులు మాత్రమే. నీవు ముందుగా అన్నదానానికి ఎవరు అర్హులో తెలుసుకొని, అన్నదానం ప్రారంభించు.

వస్త్రదానాచీ హీచ్ స్థితీ । హే విసరూ నకో కల్పాంతీ ।
అపుల్యా అంగీ అసల్యా శక్తి । పర్ పీడా నివారావీ ॥

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 90)

వస్త్రదానం కూడా మంచిదే. కాని అది కూడా పూర్వం చెప్పిన విధంగా అర్హులకు దానం చెయ్యి. నీ యొక్క శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా దానం చెయ్యి. పేదలకు సాయం చెయ్యి. వారికి కొంత స్వాంతనం చేకూర్చు.

*హోతీ కాహీ అసలియా సత్తా । తిచా దురుపయోగ్ న కరణే సర్వథా ।*
*న్యాయాసనీ బైసతా । లాచలుచపత్ ఘేవూ నకో ॥*

*జ్యా కార్యాచీ జబాబదారీ । నేమిలీ అసేల్ ఆపుల్యా శిరీ ।*
*తే కార్య్ ఉత్తమ్ కరీ । వాహున్ కాలజీ తయాచీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 91-92)

నీకు ఏదైనా రాజకీయంగా గానీ, ఏదైన శక్తివంతమైన పదవి లభించినచో దానిని నువ్వు వ్యర్థపరచకూడదు మరియు తప్పుడు నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల వద్ద, డబ్బు అడుగుట మరియు స్వార్థమైన కారణాలు ఉండకూడదు. నీ నిర్ణయాలు, తీర్పులు పక్షపాత ధోరణిలో వుండకూడదు మరియ నీ సొంత లాభము కొరకు ఎవ్వరికి అన్యాయము చేయవద్దు.

నీవు నిజాయితీతో ప్రవర్తించాలి. సరియైన మార్గంలో నడవాలి. నీ విద్యుక్త ధర్మాన్ని మనస్ఫూర్తిగా నిర్వహించాలి. నీకు ఏ పని అప్పగించినా అది మనస్ఫూర్తిగా మరియు నిజాయితీతో పూర్తి చెయ్యి. నీకు అప్పగించిన పనిని సాధ్యమైనంత మంచిగా చెయ్యి. నీ హృదయాన్ని, మనస్సును అందులో పెట్టి పని చెయ్యి. సగము మనస్సుతో చేసే పని వ్యర్థం, శ్రమైకం.

*వాజవీపేక్షా ఫాజీల్ దేఖ్ । న కరావా పోశాఖ్ ।*
*అహంపణాచీ ఝూక్ । ఆణూన్ తోరా దావూ నకో ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 93)

నువ్వు ధరించే వస్త్రాలు సామాన్యంగా వుండాలి. ధాంబికమైన విభిన్నమైన

వస్త్రాలు ధరించి అందరూ నిన్ను చూసే విధంగా ఉండరాదు. అవి నీకు, నువ్వు గర్వించే విధంగా వుండాలి, మరియు నువ్వు నీ యొక్క నిజమైన గుర్తింపు మరిచిపో. వస్త్రాలు, నీ శరీరము మీద తాత్కాలికం మాత్రమే. బాహ్యంగా మాత్రమే అవి బాగున్నట్లు కనపడతాయి. అవి నీలో అనవసరమైన అహంభావం సృష్టిస్తాయి.

*కాహీ నసతా కారణ్ । కోణాచా న కరీ అప్‌మాన్ ।*
*శఠ్ దుష్ట్ యా ఓలఖూన్ । సదా అసావే అంతరీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 94)

ఎవ్వరినీ అకారణంగా నిందించకు. మోసపూరితమైన దుర్మార్గులు, నిజాయితీ లేని వ్యక్తుల నుంచి చాలా జాగ్రత్తగా వుండు. వారికి దూరంగా వుండు. ఎందుకంటే ఒక రోజు నీ హృదయాన్ని వారు గాయపరుస్తారు, మలినపరుస్తారు.

*కన్యా పుత్ర్ దాస్ దాసీ । హ్యా దేహ్ ప్రారబ్ధే ప్రాప్త్ తుశీ ।*
*ఝూల్యా అసతీ తయాశీ । వాగవావే ప్రీతీనే ॥*

*దారా పుత్ర్ కన్యా స్వజన్ । యా మాఝే మాఝేచి మ్హణూన్ ।*
*మనీ వాహతా అభిమాన్ । కారణ్ జన్మ్ మరణాసీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 95-96)

నీ యొక్క విధి ప్రకారమే భార్యపిల్లలు, కొడుకు, కూతురు, దాసదాసీలు, మిగతా బంధుత్వాలు ఏర్పడతాయి. వారిని చాలా ఆప్యాయతతో చూస్తూ ప్రేమించు, కాని మనస్సులో గుర్తించుకో ఈ శరీరం వున్నంతవరకే వారు నీతో వుంటారని, అనవసరంగా వారు నావారు అనుకోవడం, గర్వపడడం మానివెయ్యి. ఎందుకంటే ఇవి మరల పునర్జన్మకు కారణం అవుతాయి.

*కా కీ హే దేహ్ ప్రారబ్ధ్ సకల్ । యేథేచి అవఘే సరేల్ ।*
*త్యాచా లేశహి న ఉరేల్ । అంతీ సంగతీ యావయా ॥*

*యా అవఘ్యాంచీ మహతి । ఆహే యాచ్ జన్మా పురతీ ।*
*మాగల్యా జన్మీచే నిశ్చితీ । కోఠే ఆహే గణగోత్ ॥*

*తే జ్యా త్యా జన్మీచ్ సరూన్ జాతే । వాస్‌నా మాత్ర్ బద్ధ్ కర్‌తే ।*
*తీచ్ వాస్‌నా కారణ్ హేతే । పుఢ్‌లియా జన్మాసీ ॥*

*మ్హణూన్ యా స్వకీయాంచా । ఖోటా మోహ్ న వాహీ సాచా ।*
*తరీచ్ అక్షయ్ సుఖాచా । లాభ్ హెూయీల్ తుజ్‌లాగీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 97-100)

ప్రతివాడు వాడి విధి ప్రకారము ఈ శరీరాన్ని పొందుతాడు. అందువలన గత జన్మ అప్పులు అన్ని ఈ జన్మలోనే తీర్చుకోవాలి. కర్తవ్యాన్ని బాధ్యతను నిర్వహించాలి. ఈ జన్మలోనే అన్ని కార్యక్రమాలు పరిపూర్ణంగా చెయ్యాలి. లేకుంటే వేరే జన్మ ఎత్తవలసి వుంటుంది. (ఈ జన్మ చాలా పవిత్రమైనది మరియు దీనికి చాలా ప్రాముఖ్యత సంతరించుకొని వుంది).

జీవితం ముగిసే లోపలే నీ యొక్క బాధ్యతలు మరియు అప్పులు తీర్చుకోవాలి. లేనియెడల జననం మరణం అనే చక్రం నుంచి విముక్తి పొందలేవు. ఏ బాధ్యత కూడా అసంపూర్ణంగా వదిలి వెయ్యకూడదు. లేకపోతే మరొక జన్మ ఎత్తవలసి వుంటుంది.

ఈ శరీరం, కుటుంబము మరియు బంధుత్వాలు ఈ జన్మలో మాత్రమే. ఇవి నీ పాతకర్మలను బట్టి వస్తాయి. ఈ అప్పులను బంధాలను నీవు ఎంత మాత్రము కొనసాగించరాదు. సాధ్యమైనంత త్వరగా ఈ బాధ్యతలు తీర్చుకోవాలి. అందువలన మరొక జన్మ ఎత్తే అవకాశము నుంచి తప్పించుకొనవచ్చును.

కోరిక, దురాశ మరియు ఈ బాహ్య ప్రపంచముతో అనుబంధము, బాంధవ్యాలు నిన్ను కట్టి పడేసి, మరలా ఈ ప్రపంచములోకి తిరిగి వచ్చేటట్టు చేస్తాయి. ఈ శరీరం పతనం అవడానికి ముందే ఈ బంధాలు, బాంధవ్యాలు నుంచి విముక్తుడివి కమ్ము.

శాస్త్రాలు ఏమి చెబుతున్నాయంటే, ఏ ఒక్కడు కూడా దురాశ, కోరికల వెంట అత్యాశతో ఈ ప్రపంచంతో సంబంధాలు పెట్టుకోవద్దు. అవి నిజమైనవి కావు. అవన్నీ అబద్ధాలు. మాయచే సృష్టించబడిన భ్రమలు. అందువలన తప్పు దారిలో పోవద్దు. వాటి నుంచి నువ్వు నిజంగా దూరంగా వుంటే నిజమైన ఆనందము లభిస్తుంది. నిజమైన ఆనందం ఒక వరం. బ్రహ్మానందం ఇది చాలా ఉత్సాహమైనది మరియు స్వర్గ సమానమైనది.

*జైసే ఆపణ్ ధర్మ్‌శాలేత్ । జాతో క్షణైక్ కహాణ్యాప్రత్ ।*
*తాత్పురతీ సోయ్ యేథ్ । ఘేతో ఆపణ్ కరూని ॥*

*మ్హణూన్ త్యా ధర్మ్‌శాలేచా । మోహ్ నా ఆప్‌ణా ఉపజే సాచా ।*
*తోచ్ ప్రకార్ యేథీచా । ప్రపంచ్ హీ ధర్మ్‌శాలా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 101-102)

కొన్ని రోజులు నిమిత్తము ఒక వ్యక్తి ఏదైనా పట్టణము లేక నగరానికి వెళ్ళినప్పుడు, తను వుండటానికి ఏదైనా స్థలము లేక వసతిగృహం అద్దె కొరకు తీసుకుంటాడు. అక్కడ తన పని అయిపోయిన వెంటనే వెనక్కి తిరిగి వస్తాడు. అక్కడ ఆయన ఎక్కువ కాలం వుండడు మరియు అది అతని గృహముగా కూడ చేసుకోడు. అది తాత్కాలిక నివాసము మాత్రమే. ఆ స్థలం ఆకర్షణీయంగా వున్నను వెనక్కి తిరిగి వచ్చేస్తాడు.

ఈ ప్రపంచంలో మన పరిస్థితి కూడా అంతే. అర్థం చేసుకో. ఈ

ప్రపంచము ఒక సత్రములాంటిదని, ఇదొక తాత్కాలికమైన ప్రదేశమని ఏ ప్రయాణీకుడు కూడా శాశ్వతంగా ఇక్కడ వుండలేడని. అందువలన ఇక్కడే శాశ్వతంగా జీవించి ఉండాలని అనుకోవడం ఓ కోరిక, దురాశ మాత్రమే. అది తెలివైనది కూడా కాదు. ఒకటి గుర్తుంచుకోవాలి. అదేమిటంటే ఈ ప్రపంచం వేరే రకమైన గృహము అని. అది కూడా ఈ జన్మ వరకు మాత్రమే అని.

*ఐసే ప్రత్యేకానే వాగావే । కర్తవ్య్ ఆపులే కరావే ।*
*తే కరీత్ అస్తా ఓలఖావే । సచ్చిదానంద్ ఈశ్వరా ॥*

*పుత్ర్ ఆపులా ఆణి పరాచా । నిర్మాణ్ కర్తా ఏకచి సాచా ।*
*పరీ ఆపుల్యా పుత్రాచా । భార్ స్థాపిలా ఆపుల్యా శిరీ ॥*

*మ్హణూన్ త్యాచే సంగోపన్ । కరోనీ ఉత్తమ్ శిక్షణ్ ।*
*ద్యావే థోడే బహుత్ ధన్ । త్యాసాఠీ ఠేవావే ॥*

*పరంతు మీచ్ పుత్రాశీ పోశిలే । మీచ్ త్యాస్ శిక్షణ్ దిలే ।*
*మీచ్ త్యాసాఠీ ఠేవిలే । ధన్ ఐసే మానూ నకో ॥*

*కర్తవ్య్ ఆపణ్ కరావే । కర్తృత్వ్ ఈశ్వరా ద్యాచే ।*
*ఫల్‌హీ త్యాసీచ్ సమర్పావే । అలిప్త్ ఆపణ్ రాహావయా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 103-107)

ప్రతి వ్యక్తి తన ప్రవర్తనలో సమన్వయం అనే రీతిగా ఉంటూ, తన బాధ్యతలను, విధులను సరియైన హుందాతనముతోను నిర్వర్తించాలి. దీనితో పాటే, ఆ భగవంతుని నిరంతరం స్మరించుకోవాలి. ఎవరైతే సచ్చిదానంద స్వరూపులో వారినే నిత్యము స్మరించాలి. అంటే భగవన్నామ స్మరణ చెయ్యాలి (నిజము, దైవము సచ్చిదానందం). వారు సర్వాంతర్యామి మరియు అందరి

గుండెలలోను ఉంటారు. ఎలాగంటే ఒక ఆనందము మరియు బ్రహ్మానందము తరంగాలుగా ఉంటాయి. వారు ఈ సృష్టి మూలకారకులు. ప్రతి వస్తువు, ప్రతివారు వారు సృష్టించినదే. వారే తన పిల్లలను ఈ భూలోకంలోకి పంపించారు.

కొడుకు అంటే వారి ఆశీర్వాదముతో నీకు కొడుకుగా ఉంటాడు. నీ భుజాల మీద ఆయన బాధ్యతలను పెట్టాడు. అతడి యోగక్షేమాలు చూసుకోవాలి, వాడిని జాగ్రత్తగా చూసుకోవాలి. నీ కొడుకు పెరిగి పెద్దవాడు అవుతున్నప్పుడు, అతనికి మంచి చదువు చెప్పించు, అతను పెద్దవాడు అయ్యే కొద్దీ అతనికి కొంత ధనము ఇయ్యి. అందువలన అతను ఏదో ఒక వ్యవసాయం చేసుకొంటూ తన జీవనాధారాన్ని సాగిస్తాడు. అతని కోరికల మరియు అభిలాషల మేరకు తన కాళ్ళ మీద తాను నిలబడటానికి ప్రయత్నిస్తాడు. నీవు అన్ని రకాల ప్రయత్నాల ద్వారా అతనికి సాయము చేస్తూ ఊతము ఇవ్వు.

బాగా పెంచడం ద్వారా, మంచి చదువు ద్వారా అతను ఎప్పుడైతే జీవితంలో స్థిరపడాలనుకుంటాడో అప్పుడు అతనికి ధనము ఇచ్చి సహాయము చెయ్యి. ఏ గర్వం లేకుండా, ఇదంతా ఆ భగవంతుని గొప్పదనము అని భావించు. నీవు చేసే ప్రతి పని, ఆ భగవంతుని యొక్క కృప, దయ అని ఆ భగవంతుని కీర్తించు. ఆ గొప్పతనము వారికి ఆపాదించు. ఏ ఫలితము వచ్చినా అది భగవంతుడికే ఆపాదించు. నీ బాధ్యతలను నిర్వహిస్తున్నప్పుడు, ఫలితాలు ఎంచక వాటికి దూరంగా ఉండు. ఎందుకంటే అవి నీ చేతుల్లో లేవు కనుక. అన్ని ఫలితాలు భగవంతునికి వదిలెయ్యి. ఎందుకంటే నీవు నిమిత్త మాత్రుడవు మాత్రమే.

నీ కొడుకు శక్తి సామర్థ్యములతోనే అతనికి ఫలితాలు ఉంటాయి. అలాగే విజయాలు కూడా, అందువలన నీవు అనవసర ఆందోళన చెందవద్దు. ఏది

అతి ముఖ్యమైనదో ఆ విధిని నీవు నిర్వర్తించాలి.

*జ్ఞానాచా కరూన్ ఉపయోగ్ । బరే వాయిాట్ జాణే సాంగ్ ।*
*జే జే బరే త్యాసీ అంగ్ । దేవూనీ వాయిాట్ టాకావే ॥*

*ఉత్తమ్ కార్య్ హాతీ ధ్యావే । తే తే నానా ప్రయత్న్ శేవటాస్ న్యావే ।*
*కీర్తి రూపే ఉరావే । మాగే మరూన్ గేల్యావర్ ॥*

*అంగీ అసావే కర్తృత్వ్ । న రహావే నిర్మాల్యవత్ ।*
*హాచ్ పురూషాచా పురూషార్థ్ । కితీ సాంగూ తుజ్‌ప్రతీ ॥*

*కర్తృత్వ్ కరితా అభిమాన్ । వహావా బాపా మనీ జాణ్ ।*
*ఫల్ యేతాచి హ్వావే లీన్ । అభిమాన్ తో ఝుగారోని ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 108-111)

నీ యొక్క తెలివితేటలు జ్ఞానము ఉపయోగించి మంచి, చెడు వ్యక్తుల మధ్య తేడా గుర్తించు, వారి గురించి బాగా తెలుసుకో. మంచి వారికి దగ్గరగా వుండు, చెడు వారికి దూరంగా ఉండు. మంచి వారి నుంచి లాభము పొందుతావు, చెడువారి నుంచి నష్టపోతావు.

సవాలుగా ఏదైనా విషయాన్ని స్వీకరించు, ఫలితాల గురించి బాగా కష్టపడు. నీ యొక్క శక్తి సామర్థ్యాలని ఉపయోగించి మరియు ఏకాగ్రతతో ఆ పనిని సఫలీకృతము చెయ్యి. నీ యొక్క విజయముతో నువ్వు పేరు ప్రఖ్యాతులు సంపాదించు. వెనక్కి తిరిగి చూడకు, ముందు చూపుతో నువ్వు నీ ప్రయత్నాలు చెయ్యి. నీ లక్ష్యాన్ని చేరుకో. నీకు ఏ పనైనా, బాధ్యతనైనా అప్పగించినట్లయితే, అది హృదయపూర్వకంగా చెయ్యి మనసు పెట్టి పూర్తి చెయ్యడానికి అధిక ప్రాధాన్యత ఇయ్యి.

నువ్వు చెయ్యగలిగితే ఎంత ఎక్కువ పనినైనా ఆనందంగా స్వీకరించు, కాని దానిని మధ్యలో వదిలి వెయ్యకు. నీ బాధ్యతలను ఎప్పుడు పూర్తిగా నిర్వర్తించు. వ్యక్తులు యొక్క కీర్తి, వారి యొక్క ప్రయత్నాలు, గంభీరమైన ప్రవర్తన వారి విజయాల మీద ఆధారపడి వుంటాయి. చాలా ఆత్మ విశ్వాసంతో నీ పని పూర్తి చెయ్యి. అదే సమయంలో నీ యొక్క శక్తి సామర్థ్యాలు, పేరు ప్రఖ్యాతులు మరియు నీవు సాధించిన విజయాలు చూసి గర్వానికి లోను కావద్దు. దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు ప్రదర్శించకు.

నీవు నీ యొక్క విజయాన్ని చూసి గర్వపడుతున్నట్లయితే అప్పుడు నువ్వు నీ విజయానికి ప్రాముఖ్యతనివ్వనవసరం లేదు. అహంకారాన్ని గూర్చి ఆలోచనలు వదిలిపెట్టు. నీ ప్రయత్నాలలో నువ్వు నిరంతరము నీ పనిలో నిమగ్నమై ఉండు. కఠినమైన నిరంతర శ్రమ వలన నువ్వు విజయం సాధిస్తావు.

*జో వరీ జివాచే అస్తిత్వ్ । తో వరీ త్యా జపణే సత్య్ ।*
*మరణ్ ఘడతా వ్యర్థ్ । శోక్ త్యాచా కరూ నయే ॥*

*కా కీ శోక్ కరణ్యా పాహీ । తేథే జాగా ఉరలీచ్ నాహీ ।*
*సూజ్ఞాస్ న త్యాచే వాటే కాహీ । మూర్ఖ్ మాత్ర్ కరితీ శోక్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 112-113)

ఈ ప్రాణము ఉన్నంత కాలము వరకు ఈ ప్రపంచములో ప్రతివారు జీవిస్తూ - తమ పనులు నిర్వహిస్తారు. నీవు జీవించి ఉన్నంత కాలము మాత్రమే నువ్వు పని చెయ్యగలవు. అందువలన నువ్వు నీ శరీరం గురించి మరియు ఆరోగ్యం గురించి చాలా శ్రద్ధ వహించాలి. ఈ సాధనం ద్వారా మాత్రమే ఆత్మ పని చెయ్యగలదు.

మరణం అనేది ఒక రోజు వస్తుంది. అది తథ్యం. అది ఎవరిని

వదిలిపెట్టదు. అందువలన దానిని పట్టించుకోవద్దు మరియు ఆ చావు రాక ముందే ఆందోళన చెందవద్దు. దాని గురించి అసలు ఆలోచన వద్దు. అది నీ చేతులలో లేదు. అది ఎప్పుడు వస్తుందో నీకు తెలియదు. అందువలన అది భగవంతునికి వదిలేసి నీ కర్తవ్యము నీవు నిర్వహించు ఏ ఆందోళన లేకుండా.

మృత్యువు ఎవరినీ వదలదు. భవిష్యత్తులో కూడా ఎవరిని వదిలిపెట్టదు. తెలివైన మరియు లోకజ్ఞానం గల వ్యక్తులు దీని గురించి బాధపడరు. ఎందుకంటే ఇది సహజ సిద్ధంగా జరిగే ప్రక్రియ కాబట్టి. మూర్ఖులు మరియు తెలివి తక్కువవారు మాత్రమే దీని గురించి ఆలోచిస్తుంటారు. అది రాక ముందే దానిని గురించి ఆలోచిస్తూ దుఃఖిస్తూ ఉంటారు.

*పహా పాచాచీ ఉస్‌నవారీ । ఆణిలీ హెూతీ ఆజ్‌వరీ ।*
*తీ త్యాంచీ త్యాంనా నిర్ధారీ । పరత్ కేలీ ప్రాణానే ॥*

*వాయూ వాయూత్ మిలాలా । తేజ్ మిలాలే తేజాలా ।*
*ఐసీ ఆప్‌ఆప్‌లే ఠికాణాలా । గేలీ నిఘూన్ పంచ్‌భూతే ॥*

*శరీర్ భాగ్ పృథ్వీచా । తో తిజ్‌సమ్ దృశ్య్ సాచా ।*
*మ్హణోన్ తో శోక్ కరణ్యాచా । నాహీ విషయ్ శిష్యోత్తమా ॥*

*తేసేచ్ హెూతా ములాచే జనన్ । హర్ష్‌కరీ న ద్యావే మన్ ।*
*తో సృష్టీచా వ్యవహార్ సమ్‌జూన్ । స్వస్థ్ రహావే నారాయణా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 114–117)

ఈ శరీరము పంచభూతములతో (పంచమూలకాలు) (పృథివ్యాపత్యేజో వాయురాకాశాత్) నిర్మితమై ఉంది (ఆకాశము, గాలి, నీరు, అగ్ని, భూమి). మన శరీరము నిజానికి ఈ పంచ భూతాలతో, ఏవైతే శరీరానికి మూలము అయినవో, అవి ఈ ప్రకృతి నుంచి అప్పు తెచ్చుకొన్నవే. ఒకరోజు ఈ శరీరము

ఈ ప్రకృతి నుంచి వచ్చిన ఈ పంచభూతములలో కలిసిపోతుంది. ఇది నిశ్చయము.

జీవితము (ఆత్మ) యొక్క అప్పును ఒక రోజు తీర్చి వేయవలసినదే. ఎందుకంటే శరీర నిర్మాణానికి ఈ ప్రకృతి నుంచి తీసుకొన్న అప్పును, ఒకప్పుడు తీర్చివేయవలసినదే. ఈ శరీరం గాలిలో కలిసిపోతుంది, శక్తి (అగ్ని) అగ్నిలో కలిసిపోతుంది. ఈ పంచభూతాలు ఈ శరీరం నుండి ఒకదాని తర్వాత ఒకటి వెనక్కి వెళ్లిపోతాయి. ఎక్కడి నుంచి వచ్చాయో అక్కడికి అంటే ప్రకృతిలో కలిసిపోతాయి. ఇది శరీరానికి సంబంధించిన సత్యం. అందువలన చావు గురించి బాధపడడం, దుఃఖించడం, విచారించుట అనవసరం.

అదే విధంగా పిల్లలు పుట్టిన వెంటనే ఎక్కువగా ఆనందపడకూడదు. ఎవరైనా ఈ విషయంలో నెమ్మదిగా వుండి నిశ్చింతగా వుండాలి. అంతే గాని పది రకాలుగా నృత్యాలు చేయరాదు. ఇది ప్రకృతికి విరుద్ధం. ఎవరైతే ఈ ప్రపంచంలోకి వచ్చారో ఒక రోజు తిరిగి వెళ్లక తప్పదు. అది భగవంతుని యొక్క సిద్ధాంతం అర్థం చేసుకొని, జీవితంలో ఏ పరిస్థితులలోనైనా సుఖంగా ఉండు.

*పహా పృథ్వీ బీజా ధారణ్ కరీ । ఘన్‌వృష్టీ కరితీ వరీ ।*
*మగ్ తో సూర్య్ ఆపుల్యా కరీ । మోడాలాగే నిపజవితో ॥*

*త్యా మోడాచే హెూతా జనన్ । పృథ్వీ సూర్య్ ఆణి ఘన్ ।*
*కాయ్ ఆనంద్ మానూన్ । నాచూ లాగతీ దశ్‌దిశా ॥*

*త్యాచా మోతా వృక్ష్ హెూవో । అథవా అజి జలూన్ జావో ।*
*పరీ హర్ష్ శోక్ రిఘూవో । న కరీ త్యాంచ్యా మాన్‌సీ ॥*

*తేసే రహావే ఆపణ్ । మగ్ శోక్ దుఃఖ్ కోఠూన్ ।*
*శోక్ దుఃఖాచ్యా అభావీ జాణ్ । ముక్త్ స్థితి చాందోర్కరా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 32, శ్లోకము 118-121)

ఈ భూగర్భంలో ఏదైనా విత్తనం పడినప్పుడు భూమి దానికి సరిపడా ఆహారము ఇస్తుంది. అప్పుడు ఆ విత్తనం మొలకెత్తుతుంది. ఆకాశము వర్షం ద్వారా నీటిని ఇస్తుంది. మరియు సూర్యుడు వెలుతురు, శక్తిని ఇస్తున్నాడు. కొంతకాలం తర్వాత ఆ యొక్క విత్తనం మొలకెత్తి ఒక చెట్టుగా లేక మొక్కగా మారుతుంది లేకపోతే ఎండిపోతుంది మరియు చచ్చిపోతుంది.

భూమి, ఆకాశము లేక సూర్యుడు – ఈ విత్తనము మొలకెత్తడం మరియు జన్మించడం చూస్తారు. అలాగని వారు ఎక్కువ సంతోషాలతో, ఆనంద పడతారా మరియు పది రకాలుగా నృత్యాలు చేస్తారా? ఈ విత్తనం మొక్కగా గాని వృక్షముగా గాని మారుతుంది. తరువాత కొంతకాలానికి చనిపోతుంది. దానికి వారు చింతిస్తారా? వారు దుఃఖించరు మరియు ఆనందము చెందరు. ఈ విధంగా వారి ముందు ఏం జరిగినా అంటే చావు, పుట్టుకలు జరిగినా నిశ్చింతగా మరియు స్థిమితంగా వుంటారు. వారి ముందు ఏమి జరిగినా అది వారిని ఏ విధంగానూ చలింపచేయదు.

ఇదే విధంగా అంటే, ఆకాశము, సూర్యుడు మరియు భూమి లాగ మనము కూడా చాలా నిశ్చింతగా, నిర్భయంగా ఉండాలి. ప్రశాంతంగా ఉండాలి. అందువలన మనము అసహనము మరియు తొందరపడకూడదు. అప్పుడు మాత్రమే ఈ బాధలు మరియు దుఃఖాలు, ఆనందము మరియు ఉల్లాసం మనల్ని బాధించవు మరియు మనల్ని ప్రభావితం చెయ్యవు. ఇవి అన్ని కూడా సహజసిద్ధంగా జరిగేవని గుర్తుంచుకో. ఈ విషయాలు ప్రభావితము చేస్తున్నాయని తెలుసుకో. అందువలన మనము అసహనం పడుతున్నాము.

ఇందులో నిమగ్నమైపోయి ఎలా ఆలోచిస్తామంటే ఇవి అన్ని నా సొంతము లేక నేను కలిగి ఉన్నానని ఆలోచిస్తాము. ఈ ప్రపంచములోని వస్తువులు భగవంతునికి చెందుతాయి. మనది ఏది కాదు. భగవంతుడు ఒక చేత్తో మనకు ఇచ్చి ఇంకో చేత్తో వెనక్కి తీసుకొంటాడు. వారు వెనక్కి తీసుకొంటున్నప్పుడు మనము చాలా దుఃఖపడతాము. మనము స్థిరముగా ఉన్నట్లయితే మరియు సహనం పాటించితే, సూర్యుడు మరియు ఆకాశం వలే ఉంటే మనల్ని ఏ దుఃఖాలు మరియు బాధలు మనమీద ప్రభావం చూపెట్టవు మరియు ఒక అమితమైన ఆనందంలో ఉంటాము. ఇది నిజము.

చందోర్కర్, నీ యొక్క మనసును స్వేచ్ఛగాను, స్వతంత్రముగాను వుంచితే, అదే ముక్తికి మార్గము.

**శ్రీ సద్గురు సాయినాథార్పణమస్తు । శుభం భవతు**

**జై శ్రీసాయి జ్ఞానేశ్వరి**

# రెండవ అధ్యాయము

## ఉపోద్ఘాతము

**క**ర్మ అనేది పని (నటించడం), క్రియ లేక పనులు ఇది ఒక వ్యక్తి యొక్క భవిష్యత్తుని ప్రభావితము చేస్తాయి. కర్మ ఆనందాన్ని, బాధని నడిపిస్తుంది. కొన్ని కర్మలు చాలా చెడ్డవి మరియు పాపాత్మకమైనవి. మరికొన్ని చాలా మంచివి మరియు సద్గుణాలతో కూడి వుంటాయి. ఈ కర్మల గురించిన జ్ఞానము చాలా అవసరము. ఎందుకంటే మనము సరియైన వాటిని ఎంచుకొనవచ్చును. లేకపోతే తెలియకుండా మనము చెడు కర్మలను చెయ్యవచ్చు.

కర్మలు భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయి. అందువలన మనము ఈ కర్మలు ఎంచుకోవడంలో చాలా జాగ్రత్తగా వుండాలి, లేకపోతే అవి మనల్ని ఈ యొక్క ప్రపంచంలో కట్టి పడేస్తాయి. మరలా పునర్జన్మకు కారణాలు అవుతాయి. పూర్వజన్మలోని కర్మల ఫలితాలను అనుభవించడానికే, ఈ భూమి మీద మనము పుట్టడానికి అసలు కారణం.

ఒక మనిషి ఈ యొక్క జన్మ నుంచి విముక్తి పొందాలంటే పూర్వజన్మలోని కర్మలు అన్ని పూర్తిగా అనుభవించి ఖాళీ అయ్యి, పూర్తి అయిపోయినప్పుడు మాత్రమే.

దురదృష్టవశాత్తు, కర్మల గురించి జ్ఞానము లేకపోవడం వలన, చందోర్కర్‌కి

శ్రీ సాయినాథుడు కావాల్సిన విజ్ఞానాన్ని సమూలంగా సోదాహరణంగా ఉపదేశించారు. ఈ కర్మకు సంబంధించిన అధ్యాయాన్ని చదివి అర్థం చేసుకోవడం వలన, ఎవరైనా తన కర్మను అభివృద్ధి చేసుకోగలుగుతారు మరియు మంచి భవిష్యత్తును తయారు చేసుకోగలుగుతారు.

సాయినాథుని పాద పద్మాలకు మన యొక్క నమస్కారములు పెట్టి, వారి యొక్క దయ మరియు కరుణ మన మీద వుండేటట్లుగా ప్రార్థించి, ఈ అధ్యాయాన్ని మనకు చదివేశక్తి, అర్థం చేసుకొనే శక్తి మరియు విజ్ఞానాన్ని అందించమని వేడుకొందాం.

**జై శ్రీసాయి జ్ఞానేశ్వరి**

# కర్మ జ్ఞానము

*కరూన్ పదాంచే వందన్ । బోల్తే ఝాలే నారాయణ్ ।*
*బాబా ఆతా పుఢీల్ కథన్ । మజ్లాగీ కథన్ కరా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 5)

బాబా యొక్క పాదపద్మములను పూజించి, చందోర్కర్ వినమ్రంగా బాబాను కోరాడు. తనకు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించమని, ఉపదేశము చెయ్యమని మరియు తనకు మంచిది ఏదని తోస్తే ఆ మార్గంలో నడిపించమని కోరాడు.

*సుఖ్దుఃఖాచియే అంతీ । జరీ ఆహే ముక్తస్థితి ।*
*తీ స్థితి యేణ్యాప్రత్తీ । వాగణే కైసే సాంగతో తే ॥*

*దేహ్ ప్రారబ్ధ్ భోగితా । సద్సద్విచార్శక్తి సత్తా ।*
*జాగృత్ ఠేవావీ సర్వథా । తిశీ ఘాటా దేఊ నయే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 7-8)

తన ప్రియశిష్యుని యొక్క విన్నపములు విని బాబా ఇట్లా చెప్పారు. ఈ శరీరము నీ యొక్క పూర్వార్జిత కర్మ ఫలితము ప్రకారము వచ్చినది, ప్రారబ్ధించినది. ఈ శరీరము ఆ యొక్క ఫలాలు అనుభవించవలసినదే మరియు విధి యొక్క సూత్రాల ప్రకారము నడవవలసినదే.

అందువలన కర్మ అనేది చాలా శక్తివంతమైనదని గుర్తించు. అవి రేపటి యొక్క విధిని నిర్ణయిస్తాయి మరియు తయారు చేస్తాయి. అందువలన వాటి గురించి చాలా జాగ్రత్తగా వుండాలి. అవి మరల జన్మకు కారణం అవుతాయి.

ఎప్పుడైతే శరీరం పూర్తిగా పూర్వార్జిత కర్మ ఫలాలు అనుభవించి, వాటిని సమూలంగా పూర్తి చేయతామో అప్పుడు నువ్వు ముక్తి అనే మార్గాన్ని చేరతావు. నేను నీకు ఆ ముక్తిమార్గాన్ని చేరే వివిధ మార్గాలు చెబుతాను.

*సహజ్ గతీనే జే జే ఘడే । తే తే దేహ్‌ప్రారబ్ధ్ రోకడే ।*
*కర్మ్ కరూనీ జే జే ఘడే । తే న దేహ్‌ప్రారబ్ధ్ ॥*

*పకా కిత్యేక్ చోర్యా కరవతీ । కృత్కర్మే శిక్షా భోగితీ ।*
*హే శిక్షా భోగణే నిశ్చితీ । నోహే దేహ్‌ప్రారబ్ధ్ ॥*

*జహర్ పీతా ఘడే మరణ్ । హే నోహే దేహ్‌ప్రారబ్ధ్ జాణ్ ।*
*హే కృతీచే ఫల్ పూర్ణ్ । కర్త్యాలాగే మిల్‌తసే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 9–11)

మన విధి నిర్ణయానుసారం, సహజమైన, మామూలు పద్దతిలో ఏమి జరగాలో అది జరుగుతుంది. మనము చేస్తున్న పనులు మరియు కర్మలు, మన గమ్యం కాదు.

ఒక వ్యక్తి తన ఉద్యోగంలో దొంగతనం చేస్తున్నాడంటే అది అతని విధి, గమ్యం కాదు. దొంగతనము అనేది ఈ జన్మలో శాపగ్రస్తమైన కర్మ మరియు అతడు భవిష్యత్తులో దీనికి కారణమైన శిక్షను పొందుతాడు.

*నాయ్‌నాటకరూన్ ధన్యాచా । కారకూన్ హోఊయ్ మాలక్ సాచా ।*
*హోహీ దేహ్‌ప్రారబ్ధాచా । నోహే భాగ్ శిష్యోత్తమా ॥*

*మగ్ తో కారకూన్ ఝూల్యా ధనీ । రాహే సదా చైనీనీ ।*
*గాడ్యా ఘోడే ఉడ్‌వోనీ । మ్హణే మీ సుఖీ ఝూలో ॥*

*త్యానే జో ధన్యాచా కేలా ఘాత్ । తే జోడిలే పాప్ సత్య్ ।*
*హేచ్ పుఢీల్ జనాపత్ర్ । సంచిత్ క్రియమాణ్‌హోఊయీల్ ॥*

*సంచిత్ క్రియ్మాణాప్రమాణే । జన్మ్ హోఊయీల్ త్యాకారణే ।*
*హే జాణతీ శహాణే । నాహీ కామ్ మూర్ఖాచే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 12–15)

ధనవంతుడైన తన యజమానిని, దోచుకోవడం ద్వారా లేక చంపడం ద్వారా పనివాడు తన నికృష్టమైన, హేయమైన పనుల ద్వారా ఆ ఆస్తికి వారసుడుతాడు. ఈ యొక్క ప్రస్తుత పాపకర్మల ద్వారా అతని యొక్క విధి భవిష్యత్తులో నిర్ణయించబడుతుంది. ఒక పేద సేవకుడు, గొప్ప ధనవంతుడు అవుతాడు. తన యజమాని యొక్క ఆస్తికి యజమాని, హక్కుదారుడు అవుతాడు. అతడు ఎక్కడకు వెళ్ళాలన్నా ఒక వాహనం మీద వెళతాడు. అతను తన యజమాని యొక్క ఆస్తిని మరియు ఇతర సౌకర్యాలను అనుభవించి, అనుభవిస్తూ, ఒక ఆనందమైన వ్యక్తిగా ఇప్పుడు కనపడతాడు.

తన యజమానిని చంపడం ద్వారా అతడు చాలా నీచమైన, హేయమైన పనిచేసాడు. ఈ పాపకర్మలు అతని యొక్క పేరుకు పోయిన కర్మలని పెంచుతాయి. మరి వీటి ఫలితాలు వచ్చే జన్మలో కనపడతాయి.

ఈ పేరుకుపోయిన కర్మలు, అతనిని మరొక జన్మ తీసుకొనేటట్లు చేస్తాయి. జ్ఞానులు మరియు తెలివైన ప్రజలు దీని గురించి తెలుసుకొంటారు మరియు అర్థము చేసుకొంటారు. ఇతరులు ఎవరైతే మూర్ఖులో, వారు ఈ కర్మ యొక్క మూల సిద్ధాంతాన్ని అర్థం చేసుకోలేరు.

*శివాయ్ దేహప్రారబ్ధేకరూన్ । జే లాధలే హెూతే కారకూనపణ్ ।*
*తే త్యానే శిల్లక్ జాణ్ । ఠేవిలే పుఢీలే జన్మాసీ ॥*

*ఏవంచ్ పుఢీల్ జన్మాచీ । కేలీ తయారీ త్యానే సాచీ ।*
*జన్మమరణ్ యాత్రా అశాచీ । కోఠూన్ సాంగ్ చుకేల్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 16-17)

పూర్వము అతను చేసిన పనుల వలన విధి నిర్ణయించబడింది. దాని వలన ఈ శరీరము బహుకరించబడినది మరియు బంట్రోతు అనే స్థితి పొందాడు

ఇది పూర్తి కాబడలేదు అంటే అసంపూర్తిగా ఉంది. దీని గురించి అతను మరియొక జన్మ ఎత్తవలసి ఉంటుంది.

*పహా కితీఏక్ పద్వీధర్ । ఆరూఢతీ అధికారావర్ ।*
*కిత్యేక్ హిండూన్ జగ్భర్ । దేతీ నుస్తీ వ్యాఖ్యానే ॥*

*కిత్యేక్ యోగీ హెూతీ । కిత్యేక్ దుకానే ఘూలితీ ।*
*కిత్యేక్ పోరే పడవితీ । హెూవూనీ శిక్షక్ శాలేమధ్యే ॥*

*యోగీ శిక్షక్ దుకాన్దార్ । వ్యాఖ్యాతా అధికారీ నర్ ।*
*అవఘే ఆహేత్ పదవీధర్ । ప్రయత్న్ అవఘ్యాంచా సారఖా ॥*

*హా భిన్న్-భిన్న్ వ్యవసాయ్ మగ్ । కా వాహవా మశీ సాంగ్ ।*
*అరే హా దేహ్ప్రారబ్ధ్ యోగ్ । నాహీ ఫల్ ప్రయత్నాంచే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 18-21)

తమ చదువులు పూర్తి అయ్యాక చాలా మంది విద్యావంతులు, పండితులు అయ్యి మంచి ఉద్యోగాలు చేస్తారు. వారు తమకు వచ్చిన ఉద్యోగాల ప్రకారం పని చేస్తారు. కొంతమంది ప్రపంచమంతా తిరుగుతూ, ఉపదేశాలు చేస్తుంటారు, ప్రసంగాలు ఇస్తుంటారు.

మరికొంతమంది చదువులు పూర్తయిన తరువాత దుకాణాలు పెడతారు మరియు వ్యాపారంలో నిమగ్నమైపోతారు. కొంతమంది ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు, ఆచార్యులు అయి పిల్లలకు, పెద్దలకు పాఠాలు చెబుతారు.

పండితులు, ఆచార్యులు, దుకాణదారులు, లెక్చరర్లు, వృత్తి విద్యా ప్రవీణులు వీళ్లు ఒకే విధమైన విద్యను అభ్యసించినను మరియు ఎక్కువ కష్టపడినను వాళ్ళు వివిధ రకమైన ఉద్యోగాలలోను మరియు వివిధ రంగాలలోను నిపుణతతో పనిచేస్తారు.

అందరూ ఒకే విధంగా, సమానంగా పనిచేస్తే, వారు వివిధ రకములైన వృత్తులు ఇప్పుడు ఎందుకు చేస్తున్నారు? ఇది వారి యొక్క శక్తి సామర్థ్యాలు కాదు, వారి యొక్క విధి ప్రకారము నడుస్తుంది

*ఐసే వదతా గురువర్ । కాయ్ బోల్తీ చాందోర్కర్ ।*
*చోరీ కరూన్ హెూతా చోర్ । మాత్ర్ మ్హణావే కర్మ్‌ఫల్ ॥*

*అణి దేహ్‌ప్రారబ్ధ్ యేథే మాత్ర్ । మ్హణావే కా సాంగా త్వరిత్ ।*
*హేహీ కర్మజన్య్ ఫల్ సత్య్ । కా బాబా మ్హణా నయే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 22–23)

శ్రీ సాయినాథుని యొక్క ప్రసంగాలు విని చందోర్కర్ అత్యంత ప్రభావితుడై, ఉత్సాహంతో, మరింత తెలుసుకోవలెనని ఇలా అడిగాడు. ఒక వ్యక్తి దొంగ అయినప్పుడు దొంగతనాలు, దోపిడీలు అతని యొక్క వృత్తి అవుతుంది మరియు డబ్బు సంపాదించు మార్గము అవుతుంది.

అది అతని యొక్క విధి నిర్ణయము కాదని మనము ఎందుకు అనుకోకూడదు? అర్థం చేసుకోకూడదు? ఈ ప్రస్తుత పాపాత్మకమైన పనుల బట్టి దొంగ అని ఎందుకు అనాలి?

*ఐసే వదతా తో ప్రేమల్ భక్త్ । బోలతే ఝూలే సాయినాథ్ ।*
*తే ఐకా హెూ సావచిత్త్ । శ్రోతే వేల్ దవడూ నకా ॥*

*హే చాందోర్కర్ కుల్‌భూషణా । మహాసజ్జనా నారాయణా ।*
*హ్మా భలత్యాచ్ వేద్యా కల్పనా । కాఢూన్ మజ్ విచారిశీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 24–25)

తన యొక్క ప్రియమైన మరియు అజ్ఞానంతో వున్న భక్తుని మాటలు విని బాబా ఈ విధంగా చెప్పారు. నీవు స్థిరమైన మనస్సుతో ప్రశాంతంగా వుండి

నా మాటలు జాగ్రత్తగా విను.

ఓ కులభూషణ చందోర్కర్ నీవు చాలా గొప్ప వ్యక్తిత్వం, తెలివిగల వ్యక్తివి. చాలా సాధు స్వభావం గల వ్యక్తివి, కాని చాలా చిన్నపిల్లాడిలా మాట్లాడుతున్నావు. ఈ చిన్నపిల్లల మనస్తత్వం వదిలిపెట్టి నేను చెప్పేది జాగ్రత్తగా విను.

*పహా కిత్యేక్ ఖరే చోర్ । అసూన్ సుటతీ సత్వర్ ।*
*పురావా న హెూత్ త్యాంచేవర్ । హే దేహ్ ప్రారబ్ధ్ తయాచే ॥*

*ఏక్ చోర్ తురూంగాంతరీ । ఏక్ చోర్ అసూనీ సావాపరీ ।*
*మగ్ యేథ కృత్యఫల్ నిర్ధారీ । కోఠే గేల్ సాంగ్ పా ॥*

*దోఘాంచే ఏక్ కృత్య్ । ఏక్ సుటే ఏక్ శిక్షా భోగిత్ ।*
*మ్హణోని ఆహే కృత్యాతీత్ । దేహ్‌ప్రారబ్ధ్ నారాయణా ॥*

*పరవ త్యా సుటలేల్యా చోరాచే । పాప్ న జాయ్ కధీ సాచే ।*
*తే పుఢలియా జన్మాచే । హెూఈల్ సత్య్ కారణ్ ॥*

*మ్హణూన్ ఆతా సాంగణే తుశీ । భోగితా దేహ్‌ప్రారబ్ధాశీ ।*
*జాగృత్ రేవావే నీతీసీ । మ్హణజే కార్య్ హెూఈల్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 26–30)

కొంతమంది నిజమైన దొంగలుంటారు కాని వారు జైలులో ఉండరు. వారు ఒకవేళ పట్టుబడినను, సరియైన ఆధారాలు లేక విడవబడతారు మరియు చాలా స్వేచ్ఛగా తిరుగుతారు. ఇది వారి మంచి విధి ప్రకారము జరుగుతుంది. వారు ఏదో విధంగా తప్పించుకుని చాలా స్వేచ్ఛగా తిరుగుతారు. వేరొకరకమైన దొంగలు ఉంటారు. వారు పట్టుబడతారు మరియు చట్ట ప్రకారము శిక్షించబడతారు.

ఈ ప్రపంచములోని ప్రతి వ్యక్తి చట్టము ప్రకారము తను చేసే తప్పుల యొక్క తీవ్రతను బట్టి శిక్షింపబడతాడు.

కాని ఎందువల్ల ఒక వ్యక్తి జైలులో వుంటాడు మరియొకడు ఎందుకు స్వేచ్ఛగా ఉంటాడు? ఎందువలన మొదటి వ్యక్తి అతని నేరము ప్రకారము శిక్షింపబడడు? ఇద్దరు సమానమైన నేరము చేసినప్పుడు మరియు చట్టము ఇద్దరికి సమానమైనదేగదా?

ఇది కేవలం వారి యొక్క విధి ప్రకారము ఒకడు చాలా తేలికగా తప్పించుకొన్నాడు, వేరొకడు తప్పించుకోలేకపోయాడు. అదే విధంగా విధి ప్రకారము ఒకరు తప్పించుకొని చాలా స్వేచ్ఛగా తిరుగుతున్నారు కాని అతను చేసే పాపాత్మకమైన పనులు అతనిని వదిలిపెట్టవు. ఈ ప్రతి చర్య అతనిని వెంబడిస్తూనే వుంటుంది. ఒక సరియైన సమయంలో అతనిని శిక్షిస్తుంది.

మొదటి వ్యక్తి మంచి విధి ప్రకారము ఈ జన్మలో సరియైన శిక్ష అనుభవించకపోయినట్లయితే, అతను మరుజన్మలో ఈ యొక్క శిక్షను అనుభవించవలసిందే. అందువలన అతను మరియొక జన్మను ఎత్తి, ఈ జన్మలో ఆయన చేసిన కర్మ శేషాల అప్పులు తీర్చుకోవలసిందే.

ప్రస్తుత జన్మలోని పాపాత్మకమైన పనులు మరొక జన్మ ఎత్తడానికి కారణం అవుతాయి. నువ్వు నా మాటలు నమ్ము. విశ్వాసము వుంచు. నీ కర్మల ప్రకారము విధి నిర్ణయించబడినది మరియు విధి ప్రకారము నీ శరీరము పని చేస్తుంది. నేను చెప్పేది నిజము మరియు నువ్వు చాలా తీవ్రముగా నీ కర్మ గురించి ఆలోచించు.

*సజ్జనాంచీ కరణే సంగత్ । బసావే త్యాంచ్యా మండలీత్ ।*
*దుష్ట్ దుర్జన్ అభక్త్ । హ్యాంచీ సాఉలీ నసావీ ॥*

*అభక్ష్యాభక్ష్ కరూ నయే । వితండవాదీ పదూ నయే ।*
*ఖోటే వచన్ దేఊ నయే । కవణాసహీ కదాకాలీ ॥*

*ఏకదా వచన్ దిల్యావరీ । నిమూటపణే ఖరే కరీ ।*
*వచనభంగీ శ్రీహరీ । దురావలే నారాయణా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 31-33)

మంచి ప్రజలతో కలిసి మెలిసి తిరుగు సాధు స్వభావం గల ప్రజల సాంగత్యంతో జీవించు, సజ్జన సాంగత్యంతో జీవించు. చెడ్డవారు, దుర్మార్గులు, దుష్టులు మరియు నాస్తికుల నీడ నీ మీద పడకుండా జాగ్రత్తగా ఉండు.

తామసికమైన ఆహారము తీసుకోవద్దు. అనవసరమైన వాగ్యుద్ధాలు వద్దు. మరియు ఇతరుల పట్ల దురుసుగా ప్రవర్తించవద్దు.

నువ్వు ఎవరికైనా వాగ్ధానం చేసినప్పుడు అది పూర్తి చెయ్యటానికి ఎటువంటి సంకోచము, అయిష్టం, అసహనం, అసంతృప్తి లేకుండా పూర్తి చెయ్యి. నువ్వు నీ వాగ్దానాలు నిలబెట్టుకొంటే భగవంతుడు సంతృప్తి చెందుతాడు. ఎవరైతే ఇతరులకిచ్చిన వాగ్దానాలు, పనులు చేస్తానని హామీ ఇచ్చి నిలుపుకోలేరో వారి వద్ద భగవంతుడు ఉండడు.

*కామ్ శరీరీ సంచరతా । రమావే స్వస్త్రీశీ సర్వథా ।*
*పాహూన్ పరాచీ సుందర్ కాంతా । వికార్‌కరీ న ధ్యావే మన్ ॥*

*కామ్ శుద్ధ్ స్వస్త్రీశీ । పరి సదా న సేవీ తయాసీ ।*
*కామలోలూప్ మానవాసీ । ముక్తి మిల్‌ణే అశక్య్ ॥*

*హా కామ్ మోఠా రే ఖంబీర్ । న హోఊ దేత్ చివత్త్ స్థిర్ ।*
*షడ్రిపూత్ యాచా జోర్ । సర్వాహూన్ ఆగలా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 34-36)

నీ శారీరకమైన కోర్కెలు (కామము మొ॥లు) ప్రతి వ్యక్తి, తన భార్యతోనే తీర్చుకోవాలి. అదే విధంగా భార్య తన కామమునకు సంబంధించిన కామ కోరికలు భర్త వద్దనే తీర్చుకోవాలి.

ఇది ఒక గౌరవమైన పనిగా భావించి, ఒకరికి ఒకరు మంచి సత్సంబంధాలు, అర్థవంతమైన జ్ఞానము కలిగి, ఒకరిని ఒకరు అర్థము చేసుకొంటూ, స్వచ్ఛమైన ప్రేమతో మరియు భక్తితో, సంతృప్తికరమైన జీవితం సాగించాలి.

ఎవరైనా ఒక అందమైన అమ్మాయిని చూసి ఉవ్విళ్ళూరకూడదు, ఆకర్షింపబడకూడదు. కోరికలు పెంచుకోవద్దు మరియు ధనవంతుడైన వ్యక్తిని కూడా చూసి స్త్రీలు కోరికలు పెంచుకోవద్దు. విపరీతమైన శృంగారము గురించి, కోరికలు పెంచుకోవద్దు. అది చాలా ప్రమాదమైనది మరియు మనశ్శాంతిని పోగొడుతుంది. ఇది మొత్తం నీ శరీరములోని ప్రతి వ్యవస్థని దెబ్బ తీస్తుంది. మరియు నీ ఆలోచనా శక్తిని, సరిగా ప్రవర్తించే శక్తిని కోల్పోతావు.

అటువంటి వ్యక్తులు ఎప్పుడూ స్వాతంత్ర్యమును పొందలేరు. ఎవరైతే నిత్యము శృంగారము గురించి ఆలోచిస్తారో అతనికి మనస్సు ప్రశాంతంగా ఉండదు విముక్తి, స్వాతంత్ర్యము అనేది అసంభవము. కామము అనేది చాలా శక్తివంతమైనది, అది ఎవరిని స్థిరంగా ప్రశాంతంగా ఉండనివ్వదు. మనకు ఉన్న ఆరు శత్రువులలో (అరిషడ్వర్గాలు) ఇది చాలా ప్రమాదకరమైనది మరియు ఇతర వాటికన్నా చాలా భిన్నమైనది.

*మ్హణూన్ తేవూన్ ప్రమాణ్ । కరావే కామాచే సేవన్ ।*
*వివేకాచే లోథణే జాణ్ । కంఠీ త్యాచ్యా బాంథావే ॥*

*కామాస్ వాగ్‌వావే ఆజ్ఞేత్ । ఆపణ్ న జావే త్యాచ్యా కహ్యేత్ ।*
*ఐసే జో వాగే సత్య్ । తోచ్ సూఝ్ సమ్‌జావా ॥*

*దేహ్‌ప్రారబ్ధ్ భోగణ్యాప్రత్ । షడ్రిపూచీ జేవడీ గరజ్ సత్య్ ।*
*తితుక్యాపురతా తయాప్రత్ । మాన్ ద్యావే శిష్యోత్తమా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 37-39)

కామమును అదుపులో పెట్టుకో. అది ఎప్పుడు అవసరమో అప్పుడే ఉపయోగించు. నీ తెలివితేటలను ఉపయోగించి దానిని అదుపులో పెట్టుకో. నీ విచక్షణా జ్ఞానంతో నియంత్రించు. అంతే కాని నీవు దాని చేతిలోకి జారిపోవద్దు. దానికి బానిస కావద్దు.

కామము అనేది పెద్ద శత్రువు అని నీవు తెలుసుకుని ఆలోచించు. సరియైన విజ్ఞానము మనిషిని తెలివిగల వాడిగా చేస్తుంది. ఏ వ్యక్తి అయినా తెలివి తేటలను ఉపయోగించి తన కోరికలకు కళ్ళెం వేయవచ్చు మరియు మంచి చెడు కర్మల మధ్య తేడాను చాలా తేలికగా, సులభంగా గుర్తించవచ్చు.

ఈ జీవితము యొక్క ముఖ్య ఉద్దేశ్యం నీతిగా మరియు జ్ఞాన మార్గం అంటే భగవంతుని భక్తిమార్గంలో నడవడమే. ఈ శత్రువులు మన ఎదుగుదలకు ప్రతిబంధకముగా నిలుస్తాయి. ప్రజలు సరియైన విజ్ఞానము లేక బాహ్యమైన, భౌతికమైన మరియు నిజముగా భ్రమింపచేసే విషయాలకు ఎర కాబడతాడు. ఎవరైతే ఈ విషయాన్ని (పదాలను / వాక్యాలను) అర్థము చేసుకొని పాటిస్తారో వారే నిజమైన జ్ఞానవంతులు మరియు తెలివైన వారు అవుతారు.

*హరినామాచా లోభ్ ధరీ । అనీతీవిషయీ క్రోధ్ వరీ ।*
*ఆశా మోక్షాచీ అంతరీ । మోహ్ వహావా పరమార్థాచా ॥*

*దుష్కృత్యాచా కరీ మత్సర్ । భక్తిభావే పరమేశ్వర్ ।*
*ఆపలా కరీ సాచార్ । జాగా మదా దేఊ నకో ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 41-41)

నువ్వు అత్యాశపరుడుగా వుండాలంటే, భగవంతుని కొరకు అత్యాశ పరుడుగా మారు. నువ్వు కోపంగా వుండదలచుకొంటే, నీవు రోజూ చూసే నైతిక మరియు నిజాయితీ లేని విషయముల మీద చూపించు. నీకు మోహము, కామము వుంటే విముక్తి కొరకు, మోక్షం గురించి కోరుకో. దానిని మించినది లేదు. తీవ్రమైన కోరిక మరియు ఆకర్షణ కావాలనుకొంటే, నిస్వార్థమైన సేవ వైపుకు ఆకర్షింపబడు. నీవు ఏదైనా ద్వేషించాలనుకొంటే, మలినమైన పనులను, దుశ్చర్యలను ద్వేషించు. నీవు ప్రేమించాలుకొంటే భగవంతుని పూజించే భక్తిమార్గాన్ని ప్రేమించు. నువ్వు ఎవరికైనా శరణాగతుడవు కావాలనుకుంటే మంచి పనులు చేయుటకు శరణాగతుడవు కమ్ము.

నేను చెప్పినవన్నీ నీవు ఏ విధమైన అహంభావం లేకుండా చెయ్యి. నీవు మంచి పనులు, కార్యాలు చేస్తున్నప్పుడు ఏ విధమైన అహంకారము అణు మాత్రమైనా నీ మనస్సులోకి రానివ్వకు.

*సత్పురుషాంచ్యా ఐకణే కథా । చిత్తాచీ లేవీ శుద్ధతా ।*
*మాన్ రాఖణే జ్ఞానవంతా । ఆపుల్యా జనక్ జననీచా ॥*

*సహస్త్ర్ తీర్థాచే ఠికాణీ । ఏక్ మానావీ నిజ్ జననీ ।*
*పితా ఆరాధ్య దైవత్ మ్హణూనీ । వందన్ త్యాచే కరావే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 42-43)

సద్గురువుల సత్పురుషుల యొక్క చరిత్ర విను. అది నీలో పరిశుద్ధమైన మనస్సుని ప్రేరేపిస్తుంది. నిజమైన భక్తులను మరియు సాధువులను గౌరవించు.

మరియు వారిని సత్కరించు.

నీ తల్లిదండ్రులను గౌరవించడం అనేది వెయ్యి పుణ్యక్షేత్రాలు తిరిగిన దానితో సమానము.

నీ తల్లిని, దేవతగా పూజించు. తండ్రిని దైవంగా పూజించు. వారి ముందు శిరస్సు వంచి నమస్కరించి వారి యొక్క ఆశీర్వాదము తీసుకో. వారు దైవానికి ప్రతినిధులు మరియు వారే నిన్ను ఈ ప్రపంచములోకి అంటే ఈ భూమి మీదకు తీసుకువచ్చారు.

*ఆపులే జే కా సహెూదర్ । ప్రేమ్ ఠేవీ తయాంవర్ ।*
*భగినీంనా అంతర్ । శక్తి అసల్యా దేఊ నకో ॥*

*పత్నీస్ ప్రేమే వాగ్‌వావే । పరి స్త్రైణ్ కదా న వాహ్‌వే ।*
*తిచే అనుమోదన్ ధ్యావే । ఫక్త్ గృహకార్యాత్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 44–45)

నీ అన్నదమ్ములతో సఖ్యతతో, సహృదయంతో ఉండు. వారిని ప్రేమించు మరియు వారికి అండగా వుండు. ఆర్థికమైన శక్తి వుంటే నీ యొక్క సోదరీ మణులకు, తప్పకుండా సహాయము చెయ్యి.

నీ సోదరీమణులకు అండగా, మద్దతుగా నిలబడు. వారు నిన్ను చూసి గర్వపడేలా చెయ్యి.

ఎల్లప్పుడు నీ భార్య యోగక్షేమాలు చూడు. ఆవిడను ప్రేమించు మరియు చాలా సున్నితంగా చక్కగా ఆవిడతో ప్రవర్తించు. ఆవిడ కోరిన విధంగా గౌరవించు. అలాగని నీవు ఆవిడకు బానిస కావద్దు. కుటుంబ వ్యవహారంలోను, ఇంటి విషయంలోను ఆమె యొక్క సలహా తీసుకో.

ఆపుల్యా పుత్ర్ స్నుషేత్ । విపట్ పాడూ నయే సత్య్ ।
తీ అసతా ఏకాంతాత్ । తేథే ఆపణ్ జాఊ నయే ॥

అపత్యాసీ న థట్టా కరణే । తీ మిత్రాచీ లక్షణే ।
నౌకరాసీ న సలగీ కరణే । కన్యావిక్రయ్ కరూ నకో ॥

ద్రవ్య్ అథవా పాహూన్ వతన్ । జరఠాస్ న కరీ కన్యాదాన్ ।
అసావా జామాత్ సులక్షణ్ । కన్యేస్ ఆపుల్యా శోభేలసా ॥

హే పురుష్ధర్మ్ కథిలే తుశీ । ఐసా జో వాగే తయాశీ ।
బద్ధస్థితి న బాధే వివశీ । సదాచారీ వర్తల్యా ॥

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 46-49)

అనవసరంగా నీ అంతట నువ్వు నీ కొడుకు మరియు అతని భార్య యొక్క విషయాలలో జోక్యం చేసుకోవద్దు. వారి మధ్య అనవసరంగా గొడవలు పెంచవద్దు. వారి విషయాలు వారికే వదిలిపెట్టు అనవసరంగా వారి వ్యక్తిగత విషయాలను పట్టించుకోవద్దు. వారి జీవితాలతో వారిని ఇష్టానుసారంగా ముందుకు సాగనివ్వు.

నీ పిల్లలతో స్నేహంగా వుండు. కాని అనవసరమైన, వ్యర్థమైన మాటలు, హాస్యాన్ని తగ్గించు. గౌరవంగా ఉండు. నీ వ్యక్తిత్వాన్ని హుందాను కాపాడుకో. నీ పనివాళ్ళతో అధికమైన మిత్రత్వము వద్దు.

నీ కూతురుని పెద్ద వయస్సు వానికి, ముసలివానికి ఇచ్చి పెళ్లి చెయ్యవద్దు. డబ్బులు గురించి కూడా నీవు పెళ్ళి చేసుకోవద్దు. నీ కూతురుకి మంచి సాధు స్వభావం గల మరియు మంచి అర్హతలు గల పెళ్ళికొడుకుని ఇచ్చి పెళ్ళి చెయ్యి. నీ కూతురుని అన్ని విధాల సమర్ధుడైన వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేయడం మంచి విషయము.

ఒక మనిషి యొక్క బాధ్యతలు మరియు కర్తవ్యము, శాస్త్రాలలో చెప్పిన విధంగా నీకు విశదీకరించడమైనది. నీవు శాస్త్రాలలో చెప్పిన అంశాల ప్రకారము నిన్ను నువ్వు తీర్చిదిద్దుకుని, ఆ విధంగా నడిచినట్లయితే, నీ మార్గంలో ఏ విధమైన అడ్డంకులు ఉండవు. కుటుంబం పట్ల, నీ బాధ్యతలు, పనులు, కార్యక్రమాలు సక్రమంగా జరగాలంటే ఈ సరళమైన, సాధారణమైన సులభమైన, చిన్నవైన సూత్రాలను నిజాయితీగా పాటించు.

*నిజ్ పతీచీ కరణే సేవా । హా స్త్రియాంచా ధర్మ్ బర్వా ।*
*తోచ్ త్యాంనీ ఆదరావా । అన్య ధర్మ్ నసే త్యా ॥*

*పతీ హాచ్ స్త్రీచా దేవ్ । తోచ్ తిచా పండరీరావ్ ।*
*పతీపదీ శుద్ధ భావ్ । ఠేవూనీ రహావే ఆనందే ॥*

*పతీ కోపీ నమ్రతా ధరీ । ప్రపంచాత్ సాహ్యా కరీ ।*
*తీచ్ హెూయ్ ధన్య్ నారీ । గృహలక్ష్మీ జాణావీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 50-52)

స్త్రీ యొక్క అన్నిటికంటే ముఖ్యమైన ప్రథమ కర్తవ్యం ఏమిటంటే తన భర్తను సేవించడం మరియు గౌరవించడం. ఇది తప్ప స్త్రీకి వేరొక విధి, కర్తవ్యం, బాధ్యత లేదు.

తన భర్తే తనకు ప్రతినిధి, తన భర్తే తనకు సర్వస్వం. ఆమెకు అతను దేవుడు లాంటివాడు మరియు ఆమె తన భర్తకు తప్పకుండా సేవ చేయాలి. తనకు తాను పవిత్రమైన హృదయంతో అర్పించుకోవాలి. భర్తే తనకు ప్రత్యక్ష దైవం. ఇదే ప్రతి స్త్రీ సంతోషానికి మూలకారణం అవుతుంది.

ఏ స్త్రీ అయితే తన భర్తతో సర్దుకుపోతుందో, రాజీ పడుతుందో వారు చాలా అదృష్టవంతులు. మరియు ఏ స్త్రీలు అయితే వారి భర్తలకు సహకరిస్తారో,

తమ ప్రతి దైనందిన పనిలోను, కార్యాచరణలోను భర్తలకు సహకరిస్తూ, అంటే భర్త కోప్పడినప్పుడు కూడా చాలా ప్రశాంతంగా, చల్లటి మనసుతో ఉంటూ ఉంటారో అటువంటి స్త్రీలు లక్ష్మీదేవితో సమానము. (లక్ష్మీదేవి అంటే ధనము, భాగ్యము, సమస్త భోగములకు మూలము).

*తేవూనీ పతీశీ దుశ్చిత్ । జీ ఆచరే నానావ్రత్ ।*
*తీ పాపిణీ కులటా సత్య్ । తోండ్ తిచే పాహూ నయే ॥*

*స్త్రియాంనీ వినయ్ సోడూ నయే । ఛఛోర్ చాలే కరూ నయే ।*
*పర్‌పురుషాశీ బోలూ నయే । కోణీ నస్‌తా త్యా ఠాయీ ॥*

*జరీ ఆపులా సహెూదర్ । తరీ తో పురుష్ ఆహే పర్ ।*
*మ్హణూనీ త్యాశీ సాచార్ । ఏకాంత్ స్త్రీనే కరూ నయే ॥*

*యా స్త్రీ దేహాచీ విచిత్ర్ స్థితి । తో అనీతీచా భక్ష్య్ నిశ్చితీ ।*
*మ్హణూన్ సావధగిరీ అతీ । ఠేవిలీ పాహిజే శిష్యోత్తమా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 53-56)

ఏ స్త్రీలు తమ భర్తను బాధిస్తారో, బాధ పెడుతుంటారో, అనుమానప్రదమైన రీతిలోను మరియు భిన్నమైన విధంగా ప్రవర్తిస్తారో వారు ఆదర్శవంతమైన స్త్రీలు కారు. వారు గౌరవానికి మరియు బంధుత్వానికి అర్హులు కారు. ఆడవారు ఎప్పుడు కూడా తమ స్నేహపూర్వకమైన ప్రవర్తన వదిలి పెట్టరాదు. మంచి ప్రవర్తన అనేది ఒక స్త్రీకి స్వాభావిక సిద్ధమైనగుణంగా ఉండాలి.

ఆవిడ గుణం స్థిరమైన గుణంగా వుండాలి. చిత్తంలో చంచల స్వభావం ఉండకూడదు. పురుషుడిని చూసిన వెంటనే ఆకర్షింపబడకూడదు మరియు ఆకర్షణ మోహంలో పడరాదు. వారితో రహస్యంగా ఏకాంతంగా మాట్లాడరాదు మరియు వారితో ఏ సంబంధాలు, కార్యక్రమాలు పెట్టుకోరాదు. స్త్రీలు తమ

కుటుంబము యొక్క గౌరవము నిలబెట్టాలి మరియు ఆ కుటుంబము యొక్క సిద్ధాంతాలను గౌరవించాలి. తమ సొంత అన్నదమ్ములు మరియు బంధువులతో దూరపుచుట్టమైన అన్నదమ్ములతో కూడా తన గౌరవాన్ని, హుందాతనాన్ని, తమ స్థానాన్ని కాపాడుకోవాలి.

ఆడవారు తమ శారీరక స్వభావాన్ని బట్టి చాలా ప్రమాదకరమైన పరిస్థితిలో ఉంటారు. వారి శరీర స్వభావాన్ని బట్టి ఇతరుల ఎరలో చాలా సులభంగా పడిపోతారు. అందువలన వారు ఎప్పుడు చాలా జాగ్రత్తగా, తమ యొక్క రక్షణ మరియు భద్రతలొ ఉండాలి. ఈ విషయంలో జాగురూకత అవసరము. స్త్రీలు తమ యొక్క సొంతరక్షణ గురించి మరియు తమకు కావాల్సిన వారి పట్ల చాలా జాగ్రత్తగా మరియు నిత్య పర్యవేక్షణలో ఉండాలి.

*శేలీ భక్ష్య లాండగ్యాచే । వ్హాణూన్ తిలా కుంపణ సాచే ।*
*కరూన తేవితీ కాట్యాంచే । రక్షణ్ తిచే కరావయా ॥*

*తోచ ఆహే న్యాయ్ యేథే । స్త్రీదేహరూప శేలీతే ।*
*తీవ్ర వ్రత్ కృంపణాతే । బాంధూన రక్షణ్ కరావే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 57-58)

తోడేళ్ళ నుంచి గొర్రెలకు రక్షణలేదు, అందువలన మనము ముళ్ళతో కూడిన కంచె, ఒక ప్రహారీ గోడ లాగ పెట్టి అందులో గొర్రెలను వుంచుతాము. అందువలన తోడేళ్ళు అందులోకి ప్రవేశించి వాటి మీద దాడి చెయ్యవు.

అదే విధంగా స్త్రీలకు కూడా మతపరంగా, కుటుంబపరంగా, నియమ నిబంధనలు అనే గోడను సృష్టించడం ద్వారా ప్రతి స్త్రీ కూడా సురక్షితంగా మరియు భద్రతగా వుంటుంది.

*ములే ఆపులీ సన్మార్గ్‌రత్ । హెూతీల్ ఐసే శిక్షణ్ సత్య్ ।*
*దేణే ఆపుల్యా ములాప్రత్ । నానా గోష్టీ సాంగోనీ ॥*

*సాసూ శ్వశుర్ దీర్ జావా । యాంచా న ద్వేష్ కరావా ।*
*సవత్ ఆసల్యా ప్రేమ్‌భావా । తిచ్యావిషయీ ధరణే మనీ ॥*

*చార్ చౌఘాంనీ గుణ్ ధ్యావే । ఐసే వర్తన్ అసావే ।*
*పత్యాజ్ఞేనే ఆచరావే । వ్రత్ ఏఖాదే ఆల్యా మనీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 59-62)

*హీ సాధారణ్ పురుషస్త్రీనీతి । కథన కేలీ తుజప్రతీ ।*
*ఐసే వాగతా బద్ధస్థితి । అనాయాసే హెూయ్ దూర్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 68)

స్త్రీలు తమ భర్త యొక్క సరియైన ప్రాపంచిక కోర్కెలు తీర్చుటకు ఆత్రుతగా వుండాలి. దానితోపాటు తమ పిల్లలను పెంచుటకు స్త్రీలు సరియైన శ్రద్ధ తీసుకోవాలి. వారి పిల్లలను సత్ప్రవర్తన వాతావరణంలో దైవభక్తిగల వాతావరణంలో పెరిగేటట్లు చూడాలి. అందువలన వారు మంచి మార్గంలో నడిచేదారి ఏర్పాటు అవుతుంది. స్త్రీలు తమ పిల్లలు ఒక సత్ప్రవర్తన గల మనుషులుగా ఎదిగేందుకు దోహదపడే విద్యను నేర్పాలి. వారు పిల్లలకు మంచి స్వభావాల అలవాట్లు, గుణాలు అలవర్చుకొనే తంత్రాలు నేర్పాలి. మరియు వారికి పురాణాల నుంచి మంచి కథలు చెప్పి, స్ఫూర్తిని నింపాలి. భగవంతుని గురించిన కథలు చెబుతూ వారిలో బలమైన నీతివంతమైన గుణము ఏర్పడేటట్లు చెయ్యాలి. ఇది వారికి ఆధ్యాత్మిక మరియు దైవసంబంధమైన మార్గములో ప్రయాణము చేయుటకు ఉపయోగపడుతుంది.

స్త్రీలు తన భర్తకు సంబంధించిన బంధువులను, అత్తమామలు, అన్నదమ్ములు, అక్కచెల్లెల్లు మరియు తన భర్తకు సంబంధించిన ఇతర కుటుంబ సభ్యులతో వ్యతిరేక భావములతో ఉండకూడదు. దానికి బదులు వారు చాలా ప్రేమగా, ఆత్మీయంగా, స్నేహపూర్వకంగా ప్రతివారితోనూ మెలగాలి.

ఆడవారికి ఉన్న మంచి గుణగణములతో ఆమె కాంతివంతముగా ప్రకాశవంతంగా మెరవాలి. జ్ఞానము మరియు నైపుణ్యాలు, పుణ్యం ఆమెలో పెరగాలి మరియు ఆమె ప్రవర్తన వైఖరిలో ఇవి ప్రతిబింబించాలి. ఏ స్త్రీ అయినను, తన భర్త యొక్క కుటుంబాన్ని గౌరవించాలి. వారిని అంగీకరించాలి మరియు భర్త యొక్క సలహాని పాటించాలి మరియు ఒక చక్కటి కుటుంబ వాతావరణాన్ని ఆమె సృష్టించాలి. తన రోజు వారి దైనందిన జీవితములో ఆమె దైవసంబంధమైన కార్యక్రమాలు చెయ్యాలి. ఇవి స్త్రీ పురుషులు ఆచరణలో పెట్టవలసిన కొన్ని సాధారణమైన నియమాలు మరియు నిబంధనలు మాత్రమే. ఎవరైతే వీటిని సక్రమంగా పాటిస్తారో వారు ఈ బాహ్య ప్రపంచములోని కోరికలు, బంధాల నుంచి నెమ్మదిగా విముక్తులు అయ్యే మార్గంలో పురోగమిస్తారు.

*ఆతా బద్ధస్థితీచీ లక్షణే । సాంగతో మీ తుజ్‌కారణే ।*
*తికడే ఆపులే అవధాన్ దేణే । కరూనీ మన్ ఏకాగ్ర్ ॥*

*ధర్మాధర్మ్ జాణేనా । ఈశ్వర్ కోణ్ హే ఓల్ఖేనా ।*
*మనీ న ఉపజే సద్వాసనా । త్యాశీ బద్ధ్ మ్హాణావే ॥*

*జో కేవల్ కపటపటూ । జ్యాచే వచన్ సదా కటూ ।*
*జ్యాచీ పాపే అచాటూ । తోహీ బద్ధ్ జాణావా ॥*

*సాధుసంత్ సజ్జన్ । యాతే నోలఖీ జ్యాచే మన్ ।*
*ప్రపంచీ జో తల్లీన్ । తోహీ బద్ధ్ జాణావా ॥*

*దాన్‌ధర్మీ న జ్యాచీ మతీ । పోకల్ వితండవాదీ అతీ ।*
*తోహీ బద్ధ్ నిశ్చితీ । శిష్యోత్తమా జాణావా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 69-73)

నేను నీకు ఇప్పుడు దాస్యానికి సంబంధించిన లక్షణాలు చెబుతాను. నేను చెప్పేది జాగ్రత్తగా విను. అది నీకు ఉపయోగపడుతుంది. నేను చెప్పేదాని మీద మనస్సు పెట్టు, శ్రద్ధ పెట్టు, ఏకాగ్రతతో ఆలకించు.

ఎవరికైతే మతము, ఆచారము లేక అనాచారము గురించి తెలియదో, ఎవరికైతే వారికున్న అద్భుతశక్తుల గురించి తెలియదో, ఎవరైతే వారి గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించరో, ఎవరికైతే పరిశుద్ధమైన హృదయము వుండదో, ఎవరి ఆలోచనలు మరియు భావనలు పవిత్రముగా ఉండకుండా, కర్మఫలంగా వుంటాయో వారు ఈ దాస్యము అనే బంధము నుండి విముక్తి కాలేరు.

ఎవరైతే గౌరవనీయులైన పెద్దవారికి, భక్తులకు లేక సాధువులకు, గౌరవము ఇవ్వరో వారిపై శ్రద్ధపెట్టరో, మరి ఎవరైతే అనైతికమైన, అగౌరవమైన, దుర్మార్గ పనులు చేస్తుంటారో అటువంటివారు ఈ ప్రపంచములోని బంధాలకు చిక్కుకొని పోతారు. ఆ బంధాలతో కట్టివేయబడతారు.

ఎవరికైతే దయాదాక్షిణ్యాలుండవో, ఎవరికైతే మానవత్వము వుండదో, దానము చేసే హృదయము ఉండదో, ఎవరైతే ఎల్లప్పుడు ఇతరులను విమర్శిస్తుంటారో, వాగ్యుద్ధాలకు, వ్యతిరేకంగా మాట్లాడుతూ, దెబ్బలాటలకు దిగుతూ, ఎల్లప్పుడూ అధిక ప్రసంగంతో అదే పనిలో ఉంటారో, వారు

నిస్సందేహంగా ఈ ప్రపంచము యొక్క బంధాలలో చిక్కుకొని వుంటారు. మరియు వారికి ఎప్పటికీ స్వేచ్ఛ లభించదు. నా ప్రియమైన చందోర్కర్ ఈ విషయాన్ని చాలా స్పష్టంగా అర్థం చేసుకో.

*పరాంచ్యా లేవీ బుడవీత్ అసే । ఆప్‌లా సవరాత్ కరీత్ అసే ।*
*సాధుసంతా నిందితసే । తోహీ బద్ధ్ జాణావా ॥*

*ఆపులీ బాడ్‌విణ్యా థోరీ । ఉగీచ్ దుసన్యాంచీ నిందా కరీ ।*
*సోంగ్ సాధూచే ఘేఊన్ వరీ । కరీ అనీతి తో బద్ధ్ ॥*

*ప్రపంచ్ జ్యాచా పరమార్థ్ । ప్రపంచ్ జ్యాచా పురుషార్థ్ ।*
*సదా ప్రపంచీ జ్యాచే చిత్త్ । తోహి బద్ధ్ జాణావా ॥*

*జో మిత్రాచాద్రోహ్ కరీ । జో గురుశీ వైర్ ధరీ ।*
*విశ్వాస్ హావాక్యావరీ । జ్యాచా నసే తో బద్ధ్ ॥*

*నానాగ్రంథ్ భరాభర్ । కరూనియా పాఠాంతర్ ।*
*జ్యాచే న హెూయ్ శుద్ధ్ అంతర్ । తోహీ బద్ధ్ జాణావా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 74-78)

ఎవరైతే అప్పు తీసుకొన్న డబ్బు తిరిగి తీర్చకుండా తన సొంత లాభాలకు వాడుకుంటారో, తమ ఆస్తిని పెంచుకుంటారో, ఎవరైతే తమకు తాము ప్రశంసించుకుంటారో, తిట్టుకుంటారో ఎవరైతే ఎప్పుడు కోపంతో, పెద్దల్ని, గొప్పవారిని, మంచి మనుషులను, సాధువులను, భక్తులను నిందిస్తుంటారో, అటువంటి వ్యక్తులు, తమకు తామే ఇక్కడ ఈ ప్రపంచంలో బంధాలు సృష్టించు కుంటున్నారు. అందువలన మరలా ఇక్కడ మరొక జన్మ తీసుకోవలసివస్తుంది.

ఎవరైతే ఇతరులను నిందిస్తూ, విమర్శిస్తూ సాధు సంతువులకు వ్యతిరేకంగా మాట్లాడుతూ, తనకు తాను పెద్ద సాధువుగా ప్రదర్శించుకోవటము వంటి

పనుల వలన వారికి మరల పునర్జన్మ వుంటుంది. ఎవరైతే మానవత్వంతో చేసే పనులలో స్వార్థభావాలతో తనకు పేరు ప్రతిష్ఠలు మరి హెూదా గురించి ఆలోచిస్తారో, అటువంటి పనులలో నిమగ్నమై వుంటారో, అటువంటి వారు మరలా పునర్జన్మ ఎత్తవలసి వుంటుంది. పునర్జన్మకి దారి తీస్తారు.

ఎవరైతే తమ మిత్రులకు అన్యాయం చేస్తారో, వారి కష్టకాలంలో వారికి అండగా నిలబడరో, తమ స్వార్థం గురించి తమ మిత్రులను వ్యతిరేకిస్తారో, తమ ఆధ్యాత్మిక గురువు పట్ల ఈర్ష్య, అసూయలు మరియు శతృత్వంను పెంచుకుంటారో, వేదాల మీద, శాస్త్రాల మీద నమ్మకం మరియు విశ్వాసం ఉండదో, అటువంటి వారు తమల్ని తాము నాశనం చేసుకొంటూ పునర్జన్మ అనే బంధంలోకి చిక్కుకుంటారు. వారు బంధాలకు గురి కాబడతారు.

ఎవరైతే పవిత్ర గ్రంథాలు బాహ్యాలంకారంగా చదువుతూ, అందులోని ఉపదేశాలు పాటించరో వారి హృదయము అపవిత్రంగా వుంటుంది, ఎవరైతే పవిత్రమైన గ్రంథాలు చదివిన తరువాత కూడా అపవిత్రంగా వుంటారో అటువంటి వ్యక్తి మరుజన్మ తీసుకోవలసి వుంటుంది. ఎవరైతే తమ అనైతికమైన చర్యల ద్వారా ఈ బాహ్య ప్రపంచంలో బంధాలు పెంచుకుంటారో అటువంటి వారు ఎప్పుడు ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు వెళ్ళలేరు, సద్గతి పొందలేరు.

*బద్ధాసీ న మిలే సద్గతీ । బద్ధాసీ న ఘడే సత్సంగతీ ।*
*తో జాయ్ యమలోకాప్రతీ । యాతనా అమిత్ భోగావయా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 79)

ఎవరైతే పాపముతో కూడిన పనులు చేస్తారో వారు ఎప్పుడు మోక్షము పొందలేరు. వారు దీనికి బదులుగా వారు జీవులలో తక్కువ స్థాయిలో అంటే నీచమైన జన్మ తీసుకోవలసి ఉంటుంది. వారు అక్కడ గురువు యొక్క వాక్యం,

మాటలు, ఉపదేశాలు వినలేరు. ఆధ్యాత్మికంగా ఎదుగుదలకు ఉపయోపడే మాటలు వినలేరు. గురువు యొక్క మాటలు వినలేరు. ఆ విధంగా ఆ ప్రజలు చాలా ఎత్తైన చీకటి నరకము అనే గుహలోకి వెళ్ళిపోతారు. అక్కడ వారు లెక్కలేనన్ని బాధలకు లోను కావలసి వుంటుంది. ఇది సంవత్సరాల తరబడి వుంటుంది.

*ఆతా ముముక్షులక్షణ్ । కరితో మీ తుజ్ కథన్ ।*
*తీ కరావీ తువా శ్రవణ్ । సద్భావ్ ఠేవూనియా ॥*

*జో బద్ధస్థితీస్ కంటాలలా । జాణే సద్‌సద్విచారాలా ।*
*మ్హణే కధీ భేటేల్ మలా । దేవ్ తు ముముక్షు ॥*

*సత్సంగాచీ కరీ ఆస్ । నిఃసార్ మానీ జగతాస్ ।*
*జో విటలా ప్రపంచాస్ । తో ముముక్షు జాణావా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 80-82)

నేను ఇప్పుడు నీకు ఒక ముముక్షువు అనే వ్యక్తి యొక్క నడక మరియు లక్షణాలు చెబుతాను. నువ్వు ఇది చాలా జాగ్రత్తగా విను. నా మీద నమ్మకం ఉంచు.

ఏ వ్యక్తి అయితే ఈ యొక్క ప్రపంచములోని రుచిని పూర్తిగా అనుభవిస్తాడో మరియు భగవంతుడు ఒక్కడే నిజము అని నిర్ధారణకు వస్తాడో మరియు భౌతిక ప్రపంచంలో జరిగే కార్యక్రమములు, వ్యవహారములు అన్ని భ్రమ అని, అవి నిజము కావని, ఎవరి మనసాక్షి మేల్కొంటుందో గుర్తిస్తుందో, భగవంతుడుని మించిన వస్తువు లేదని గుర్తిస్తాడు. అతడే ముముక్షువు అనే వ్యక్తి.

ఎవరైతే పరిశుద్ధమైన దైవ సంబంధమైన భక్తికి సంబంధించిన కార్యక్రమాలు కోరుకుంటాడో, భక్తులతో కలసి వుంటాడో, ఎవరికైతే ఈ మెరిసే

కాంతివంతమైన ప్రపంచము అర్థరహితంగా వుంటుందో, ఎవరైతే ఈ బాహ్య ప్రపంచములోని వివిధ విషయాలతో అలసిపోయి, నిస్పృహలో వుంటారో, ఆత్రుతగాను విముక్తిని కోరుకుంటాడో, వారే ముముక్షువు.

*దేహ్ ప్రారబ్ధే జీ స్థితీ । ప్రాప్త్ ఝూలీ తయాప్రతీ ।*
*త్యాతచి మానీ చిత్తీ । సమాధాన్ తో ముముక్షు ॥*

*జయాశీ పాప్ కరణ్యాచే । వాటతసే భయ్ సాచే ।*
*అసత్య్ న బోలే కదా వాచే । తో ముముక్షు జాణావా ॥*

*కృత్‌కర్మాచా పశ్చాతాప । జ్యాస్ ఝూలా అసేల్ సత్య్ ।*
*తో జరీ అసలా పతిత్ । తరీ తో ముముక్షు జాణావా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 83, 84, 86)

ఎవరికైతే, తన ప్రారబ్ధం ప్రకారము ఈ శరీరాన్ని స్వీకరిస్తారో, సంతృప్తికరంగా ఉంటారో అటువంటి వారిని ముముక్షువు అంటారు.

ఎవరైతే పవిత్రంగా వుంటూ, ఎటువంటి పాపపు పనులు చెయ్యటానికి భయపడతారో మరియు ఎవరైతే అబద్ధాలు మాట్లాడడానికి సందేహిస్తారో వారే ముముక్షువు. ఎవరైతే తనయొక్క పాపాత్మకమైన కర్మలు గుర్తించి పశ్చాత్తాప పడతాడో మరియు తన హృదయంలో, స్వరంలోను తప్పు చేసినట్టు బాధపడతాడో, అటువంటి వాడు ఒకప్పుడు పూర్తిగా పాపాలతో ఉండవచ్చు గాక, అపరాధిగా వుండవచ్చు గాక, కాని ఇప్పుడు అతను ముముక్షువుగా గుర్తింపబడతాడు, పరిగణింపబడతాడు.

*జో క్షణేక్ సత్సంగ్ సోడీనా । జ్యాచీ అఖండ్ రతలీ రసనా ।*
*శ్రీహరీచ్యా నామీ జాణా । తో సాధక్ మ్హణావా ॥*

*విష్ వాటే విషయ్ జ్యాసీ । జో అధ్యాత్మవిద్యేసీ ।*
*సాధావయా ప్రతిదివశీ । యత్న కరీ జో సాధక్ బా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 87-88)

ఎవరైతే సత్సంగానికి దూరంగా వుండాలని కోరుకోరో (భక్త బృందము), ఎవరైతే ఎల్లప్పుడు పరిశుభ్రమైన భగవంతుని నామస్మరణంలో భగవంతుని స్మరిస్తూ వుంటారో, ఎవరికైతే ఈ శరీరానికి సంబంధించిన కోరికలు మరియు బాహ్యామైన భౌతికమైన విషయాలు, విషతుల్యంగా వుంటాయో, ప్రతిరోజూ భక్తికి, దైవసంబంధమైన సాధన చేస్తుంటారో, అటువంటి భక్తులను సాధకులు అని అంటారు.

*జో ధ్యాన్ కరీ ఈశ్వరాచే । గ్రహణ్ కరూన్ ఏకాంతాచే ।*
*త్యానే పద్ సాధకాచే । ఘేతలే ఐసే మ్హణావే ॥*

*జో హరీచే గుణానువాద్ । ఐకతా మానీ ఆనంద్ ।*
*కంఠ్ హెూతసే సద్గద్ । తో సాధక్ మ్హణావా ॥*

*లౌకికాచీ న కరితా పర్వా । కరీ సదా సంత్‌సేవా ।*
*చిత్తాతూన్ రమాధానా । జాఊ న దే తో సాధక్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 89-91)

ఎవరైతే గురిపెట్టి ధ్యాసపెట్టి నిశ్శబ్దములో ధ్యానము చేసుకుంటారో, ఎవరైతే తన జీవితాన్ని భగవంతునికి అర్పితం చేస్తారో, భగవంతుని గురించి పాటలు పాడతారో, ఎవరైతే గర్వపడతారో, ఎల్లప్పుడు భగవంతుని యొక్క దివ్య లీలలులో తృప్తి, ఆనందంగా ఉంటారో, కృతజ్ఞతలు చెబుతారో అటువంటి వారిని సాధకులు అని అంటారు.

అటువంటి భక్తులు బాహ్యప్రపంచంలో సంబంధించిన విషయాలలో ఎటువంటి ఆసక్తి చూపరు, అలాగే జీవితంలో వచ్చే ఒడిదుడుకులను గురించి ఆందోళన చెందరు, మరియు వారు ఎప్పుడు కూడా సాధువులకు, సద్గురువులకు సేవ చేసే విషయంలో ఆత్రుతగా, ముందుగా వుంటారు.

ఈ పవిత్రమైన మనస్సు గల భక్తులు ఎల్లప్పుడు భగవంతుని పట్ల నిండైన ప్రేమతోను మరియు భగవంతుని పట్ల కృతజ్ఞతా భావంతో వుంటారు, అటువంటి వారిని సాధకులు అని అంటారు.

*నిందా స్తుతీ జ్యా సమాన్ । తేసాచ్ మానాపమాన్ ।*
*జన్ ఆణి జనార్ధన్ । ఏక్ జయా సిద్ధ్ తో ॥*

*షడ్రిపూచే వికార్ । జ్యాసీ న హెూతీ తిలభార్ ।*
*సంకల్ప్ నిమాలే సాచార్ । అవఘే జయాచే సిద్ధ్ తో ॥*

*సంకల్ప్ అథవా వికల్పాసీ । జాగా న మురీచ్ జయాపాశీ ।*
*మీ తూ యా భావనేశీ । న జాణే తో సిద్ధ్ ॥*

*దేహాచీ న జ్యాంనా క్షితి । జే మీచ్ బ్రహ్మ అసే లేఖితీ ।*
*సుఖ్‌దుఃఖాచా అభావ్ చిత్తీ । జ్యాంచ్యా అసే తే సిద్ధ్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 92-95)

ఎవరైతే ఏమి పట్టించుకోకుండా విమర్శలు మరియు పొగడ్తలకు మధ్య తేడా లేకుండా వుంటారో, గౌరవము మరియు అగౌరవము, పేరు మరియు అప్రతిష్ఠ ఈ రెండు కూడా సమానముగా, ఒకేలా ఒకే మాదిరిగా వుంటాయో వాడే సాధకుడు.

ఎవరైతే ప్రతి వస్తువులోను, ప్రతి వారిలోనూ భగవంతుని చూస్తారో, ఎవరైతే ఈ ఆరు శత్రువులతో జీవింపబడరో (అరిషడ్వర్గాలు) (1. కామ, 2.

క్రోధ, 3. లోభ, 4. మోహ, 5. మద, 6. మాత్సర్యాలు) (అహం, అసూయ, కోపం, కోరిక, కామము, దురాశ) ఎవరైతే మనసా వాచా ధర్మపథంలో నడుస్తారో, మంచి సూత్రాలు నియమావళి పాటిస్తారో, అటువంటి భక్తులను సిద్ధులని పిలుస్తారు (చివరది, అంతిమము).

ఎవరికైతే స్థిరమైన మనస్సు వుంటుందో, గందరగోళం పడకుండా వుంటారో, ఎవరైతే నేను, నువ్వు అనే తారతమ్యాల నుంచి దూరంగా స్వేచ్ఛగా వుంటారో, అందరిని ఎవరైతే సమభావంతో చూస్తారో, ఎవరైతే తన శరీరాన్ని గురించి పట్టించుకోకుండా ఉంటారో, శ్రద్ధ వహించరో, ఎవరైతే ఈ శరీరాన్ని భగవంతుని యొక్క సాధనంగా భావిస్తారో, ఎవరైతే తన సుఖ దుఃఖాలను లెక్కచెయ్యరో, అటువంటి అత్యున్నతమైన భావాలు గల భక్తుని సిద్ధుడు అని అంటారు.

*ఈశ్వర్ ఆహే అవఘ్యా ఠాయీ । త్యావిణ్ రితా ఠావ్ నాహీ ।*
*పరి మాయేనే ఠక్‌విలే పాహీ । ఉమగూ న దే త్యా ఈశ్వరా ॥*

*మీ తూ ఆణి మాధవ్ సత్య్ । తైసా మారూతీ పంఢరీనాథ్ ।*
*మ్హాలసాపతీ కాశీనాథ్ । ఆడకర్ సాఠే హరిపంత్ ॥*

*కాకా తాత్యా గణేశ్ బేరే । తైశీచ్ వేణూ పహా రే ।*
*భాగచందాది లోక్ సారే । ఆహేత్ అంశ్ ప్రభూచే ॥*

*మ్హణూన్ కోణీ కోణాచా । ద్వేష్ కరూ నయే సాచా ।*
*అవఘ్యా ఠికాణీ ఈశ్వరాచా । వాస్ హే విసరూ నయే ॥*

*మ్హణజే అంగీ నిర్వైరతా । ఆపోఆప్ నిపజే తత్త్వతా ।*
*నిర్వైరతేచా ఉదయ్ హెూతా । సాధేల్ అవఘే హలుహలు ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 97-101)

భగవంతుడు సర్వవ్యాపకుడు. భగంతుడు లేని ప్రదేశము అంటూ లేదు. మాయ ప్రభావము వలన మరియు సరియైన జ్ఞానం లేక తెలివి తేటలు తగ్గిపోతుంటాయి. మరియు అమాయకులు ఈ ప్రాపంచిక వ్యామోహాలకు, విషయాలకు ఆకర్షితులవుతారు.

వారు భగవంతుని గురించి తెలుసుకొనే శక్తిని, భగవంతుని అర్థము చేసుకొనే శక్తిని కోల్పోతారు. ఈ అమాయకత్వం వలన, మనిషికి, భగవంతుని మీద, భగవంతుని స్థితి మీద నమ్మకము వుండదు.

నేను, నువ్వు, మాధవరావు, మహల్సాపతి, కాశీనాథ్, అడకర్, హరిపంత్, సాఠే, కాక, తాత్య, గణేష్ బేరి, బాగ్‌చంద్ మరియు ఇతరులు అందరూ భక్తులు. ప్రతి ఒక్కరు కూడా మారుతి (ఆంజనేయుని) మరియు పండరినాథ్ (కృష్ణభగవానుడు) వంటివారే. వారి అందరి హృదయాలలో ఈ ఉత్కృష్టమైన భగవంతునికి స్థానము ఉంది.

అందువలన మనలో ఉన్న చెడు భావాల్ని తొలగించి, భగవంతుడు అందరిలోనూ వున్నాడు అనేది మనము గుర్తించుకోవాలి.

ఇది నువ్వు అర్థము చేసుకొన్ననాడు, ఆ మహోన్నతమైన భగవంతుడు, అందరిలోను అన్ని చోట్ల ఉన్నాడని తెలుసుకొంటావు. ప్రతి వ్యక్తి నీలాగె అని భావిస్తావు మరియు నీకు ఇతరులకు మధ్య భేదము కలుగదు. పగవాళ్ళు, శత్రువులు, విరోధులుకూడా నీకు మిత్రులుగా కనిపిస్తారు.

*చిత్త్ జాణ్ మాన్‌వాచే । ఆహే ఉచ్ఛృంఖల్ సాచే ।*
*తే స్థిర్ కరణ్యాచే । ప్రయత్న్ కేలే పాహిజేత్ ॥*

*జైసీ మక్షికా అవఘ్యావర్ । బైసే పై వైశ్వానర్ ।*
*పాహతా ఫిరే సత్వర్ । తేథూనియా మాఘారీ ॥*

*తైసేచ్ హే రంగోల్ మన్ । సర్వాతాయీ రమే పూర్ణ్ ।*
*పరి ఏక్ బ్రహ్మ పాహూన్ । తోండ్ ఆపులే ఫిర్‌వితసే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 102-104)

ఈ రకమైన ఆలోచనలు, భావాలు, భావోద్వేగాలు, పెంచు కోవడానికి ప్రయత్నించు. మనిషి యొక్క మనస్సు చాలా అనిశ్చితమైనది మరియు విరామము లేనిది. కావున, నీవు మనస్సుకు స్థిరత్వము మరియు శాంతిని చేకూర్చుటకు ప్రయత్నాలు చెయ్యి.

మనస్సు ఒక కీటకము వంటిది, ఎందుకంటే ఆ కీటకము ఒక ప్రదేశము నుంచి ఇంకొక  ప్రదేశమునకు ఎగురుతూ వుంటుంది. కొంతసేపు ఒక స్థలంలో కూర్చుంటుంది. ఇంకొంతసేపు వేరే స్థలంలో కూర్చుంటుంది. ఎప్పుడైతే నిప్పు దగ్గరికి వస్తుందో ఆ అగ్ని యొక్క వేడిని గ్రహిస్తుందో, అది తొందరగా అక్కడి నుంచి కదలుతుంది మరియు చాలా వేగంగా వేరే చోటుకి, వ్యతిరేకదిశలో ఎగిరిపోతుంది.

అదే విధంగా ఒక వ్యక్తి ఈ బాహ్య ప్రపంచం యొక్క తళుకులు, బెళుకులు, మెరుపులు చూసి ఆడంబరాలు యొక్క వ్యామోహంలో చిక్కుకొని ఇక్కడికి అక్కడికి తిరుగుతాడు. కాని అతను ఎప్పుడు అయితే భగవంతుని దగ్గరకు వెళతాడో, అతను అక్కడనుంచి పరిగెట్టుకొని వెళ్ళిపోతాడు. ఎందుకంటే ఈ బాహ్య ప్రపంచము యొక్క సాధనలకు, అతడు ఆకర్షింపబడి వున్నాడు మరి అది అతడిని బాగా ప్రభావితుడిని చేస్తుంది.

*ఐసే హే ఓఢాల్ మన్ । బ్రహ్మీ న ఝూల్యా సంలగ్న్ ।*
*జన్మమరణ్ యాత్రా జాణ్ । నాహీ చుకణార్ నారాయణా ॥*

*తీ తో చుకవిలీ పాహిజే ఆధీ । యేఊనియా నర్ జన్మామధీ ।*
*యా జన్మాపరీ సంధీ । నాహీ దుసరీ అమోలిక్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 105-106)

ఇక్కడ అక్కడ తిరిగే బదులు ఒకవేళ మనస్సు మరియు దాని యొక్క ఆలోచనల ప్రక్రియను భగవంతుడు వైపు మళ్ళించకపోయినట్లయితే, జన్మ మరియు మరణము యొక్క చక్రములో పడిపోవలసినదే. అది కొనసాగ వలసినదే.

ఓ నానా.. ఈ ప్రపంచంలోని చిక్కుముడుల నుంచి, నువ్వు దూరంగా ఉండాలంటే వాటిని అంతం చెయ్యాలనుకుంటే, నీ యొక్క ఆత్మ ఆ పరమాత్మలో లీనము అయినప్పుడే అది సంభవిస్తుంది.

ఈ ప్రపంచము యొక్క బంధాలు తెంచుకోవాలంటే, ఈ మానవ శరీరాన్ని, అన్ని జన్మలలోను ఉత్కృష్టమైన ఈ జీవితంలో, ఈ ఒక్క అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. నీ యొక్క గమ్యము పూర్తి చేసుకోవడానికి, సాధించడానికి మళ్ళీ మానవజన్మ తిరిగి ఎప్పుడు ఎత్తుతామో అనేది అనుమానాస్పదము మరియు అనిశ్చితము.

*మ్హణునీ డన్ కారణ్యా స్థిర్ । హా మూర్తిపూజేచా ప్రకార్ ।*
*ముర్తీతహీ పరమేశ్వర్ । నాహీ పరీ తీ కరావీ ॥*

*మూర్తిపూజా భావే కరితా । చిత్తాచీ హోయ్ ఏకాగ్రతా ।*
*ఏకాగ్రతేవిణ్ తత్త్వతా । నయే స్థిరత్వ మనాసీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 107-108)

నీ మనస్సుని నిశ్చలంగా వుంచుకో. మనము ఒక విగ్రహాన్ని పూజిస్తున్నప్పుడు, మన యొక్క ఇంద్రియాలు, మానసిక శక్తి, ఒక స్థలంలో

కేంద్రీకృతమై వుంటాయి. ఆ విగ్రహము భక్తికి మరియు పూజలకు అది మూలము మరియు కేంద్ర బిందువు అవుతుంది. అదే విధంగా నీ యొక్క అనిశ్చితమైన మనస్సును ఆ యొక్క గొప్పవాడైన పరమాత్మునిపై నిశ్చలంగా లగ్నము చెయ్యి. నీ మనస్సులో ఉన్న ఆ భగవంతునిపై లగ్నము చెయ్యి. ఆయన అక్కడే ఉన్నారు. స్థిరంగా వున్నారు.

నీ మనస్సుని ప్రశాంతంగా వుంచి, ఆ భగవంతుణ్ణి ప్రార్థించండి. ఇది నీ మనస్సుని ప్రశాంతంగా వుంచడానికి దోహదపడుతుంది. మనస్సులో ప్రశాంతత మరియు స్థిరత్వము లేకుండా నువ్వు భగవంతుణ్ణి గుర్తించడము అసాధ్యము. మానసిక ప్రశాంతత లేకుండా, ఈ యొక్క బాహ్య భౌతిక ప్రపంచము నుండి నీకు విముక్తి స్వేచ్ఛ లభించదు.

*పుఢే కరావే మనన ధ్యాన్ । అధ్యాత్మ గ్రంథావలోకన్ ।*
*తైసే వాగణ్యాచా ఆపణ్ । ప్రయత్న్ కరావా నిశ్చయే ॥*

*సర్వ విద్యేత ప్రధాన్ । హీ ఆత్మవిద్యా జాణ్ ।*
*దివౌకసీ పంచవదన్ । వా పోర్వతీ మేరూ జైసా ॥*

*ఆత్మవిద్యా సాధిల్యావరీ । ముక్తి చాలూన్ యేతే ఘరీ ।*
*బందా గులామ్ శ్రీహరీ । హెూతో త్యాచా అంకిత్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 109-111)

ప్రతి ఒక్కరు, ఆధ్యాత్మిక మరియు పవిత్రమైన, మతపరమైన గ్రంధాలు తప్పక చదివి, మన దైనందిన జీవితంలో వాటిని ఆచరించాలి.

మనం చదివే అన్ని విషయాలకంటే, ఆధ్యాత్మికమైన జ్ఞాన మార్గమునకు సంబంధించిన జ్ఞానము చాలా ముఖ్యమైన విషయము. ఇది ఎటువంటిది అంటే బ్రహ్మ (మహెూన్నత భగవంతుడు) అంతటా వున్నాడు మరియు సుమేరు

పర్వతం, అన్ని పర్వతాల కంటే ఎలా పెద్దదో, (స్వర్గంలో వున్న అతిపెద్దదైన పర్వతం) అలాగే ఈ ఆధ్యాత్మిక జ్ఞానము చాలా ఉత్కృష్టమైనది.

ఎవరైతే తన హృదయంలో ఈ యొక్క ఆధ్యాత్మిక జ్ఞానము పొందాలని తహతహలాడుతాడో ఆ యొక్క స్వేచ్ఛ అనేది తనంతట తాను అతని వద్దకు వస్తుంది మరియు భగవంతుడే అతనికి తల వంచుతాడు మరియు వారి ఇచ్ఛతోనే అతని యొక్క ఆధ్యాత్మికమైన కోరికలు తీరుతాయి.

*హీ అధ్యాత్మవిద్యేచీ పాయరీ । తుమ్హా అవఘడ్ చఢ్ణ్యా జరీ ।*
*పరి సులభ్ యుక్తి ఖరీ । సాంగతో మోక్షా జావయా ॥*

*తూ మారుతీ హరీపంత్ । బేరే కాకా తాత్యాది భక్త్ ।*
*యాంనీ అనుసరణే హీచ్ రీత్ । మోక్షాలాగీ జావయా ॥*

*నిత్య ఘ్యావే సిద్ధ్ దర్శన్ । నీతి జాగృత్ ఠేవూన్ ।*
*యా పుణ్యేకరూన్ । అంతసమయీ రాహేల్ శుద్ధీ ॥*

*మాత్ర్ తయా అంతసమయీ । ఆస్ కోణాచీ కరూ నాహీ ।*
*మన్ ఏకాగ్ర్ లవలాహీ । కరూన్ ప్రభూ ఆఠవావా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 112,113,115,116)

కొందరికి వేదాంతపరమైన జ్ఞానము సరియైన శిక్షణ, నైపుణ్యము, సమయము, చదువలేకపోవడం వలన ఇది చాలా కష్టతరంగా వుంటుంది మరియు ఈ వేదాంతపరమైన జ్ఞానము పొందడానికి చాలా శ్రమ కావాలి. జ్ఞానము గురించి చదవడానికి మరియు అర్థము చేసుకోవడానికి శ్రమ పడితేనే వేదాంతపరమైన జ్ఞానములో ప్రగతి సాధిస్తాము.

నీకు ఈ యొక్క బంధము నుండి మోక్షము పొందటానికి చాలా సులభమైన

మార్గము చెబుతాను విను. నీవు, మారుతి, హరిపంత్, బేరి, కాక, తాత్య మరియు అందరు భక్తులు మోక్షము పొందడానికి సులువైన మార్గము తెలుసుకోవాలి.

ప్రతిరోజూ సిద్ధపురుషుడు (ఆత్మజ్ఞానం తెలుసుకున్న సాధువు)ని దర్శించి వారి యొక్క ఆశీస్సులు పొంది వారు చెప్పే మార్గంలో నడు. నిన్ను సరియైన మార్గంలో నడిపించి, నువ్వు అభివృద్ధి చెందడానికి నడిపిస్తారు మరియు నీ మీద ఒక దృష్టి పెట్టి జాగురూకతతో చూస్తుంటారు. వారి వద్ద నుంచి చాలా విజ్ఞానాన్ని, సద్గుణాలు పొందుతావు.

నీ జీవిత మార్గంలో నీయొక్క అంతరాత్మ మేల్కొంటుంది మరియు పరిశుద్ధము అవుతుంది. నీ జీవిత చరమాంకంలో ఎటువంటి కోరికలు వుండవు.

నిన్ను నువ్వు ఆ భగవంతుని పాద పద్మములకు అర్పణ చేసుకో. వారి మీద నిరంతరము ఏకాగ్రతతో దృష్టిపెట్టి ధ్యానము చెయ్యి. మనస్సులో ఏ విధమైన ఆలోచనలు లేకుండా వారిని ధ్యానించు.

*జే ఆపలే ఆరాధ్య దైవత । త్యాచే కరావే ధ్యాన్ సత్య్ ।*
*త్యా ధ్యానాత్ ఘడతా అంత్ । సమీపతా ముక్తి మిలేల్ ॥*

*జైసీ నుకచీత్ గేలీ బన్నూ । బోధేగావాత్ సులక్షణు ।*
*తైసేచ్ అడకర్ ఆణి వేణూ । ముక్త్ హేతీల్ ఆత్మజ్ఞానే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 117-118)

నీ భగవంతుడు లేక ఆధ్యాత్మిక గురువు ఎవరైనను వారిని గుర్తు చేసుకో. నువ్వు నీ శరీరాన్ని భక్తితో వదిలిపెట్టినట్లయితే, మోక్షము అనేది నీకు తప్పక లభిస్తుంది. ఇది హామీగా లభిస్తుంది.

ఈ మధ్యనే బోధ్‌గావ్ నివాసి బన్నుకి ఈ విధంగా విముక్తి లభించింది. అదే విధంగా అంబేద్కర్ మరియు బేనుకి కూడా విముక్తి లభిస్తుంది. ఎందుకంటే వారు ఆధ్యాత్మికమైన జ్ఞానాన్ని పొందడానికి చాలా శ్రమించారు (ఆత్మజ్ఞానము) కనుక. మీరు నా పిల్లలు కనుక, నేను మిమ్మల్ని ఎప్పుడు రక్షిస్తాను మరియు మార్గనిర్దేశము చేస్తాను. ఎప్పుడు మీ క్షేమ సమాచారాల విషయంలో నేను మార్గనిర్దేశకుడిగా వుంటాను.

*ఐసీ నీతి చాందోర్కరాంనీ । ఐకూన్ ద్వయ్ జోడిలే పాణి ।*
*లీన్ హెూఉఊన్ సాయీచరణీ । బోలూ లాగలే సద్భావే ॥*

*హే పరబ్రహ్మమూర్తే గుణగంభీరా । హే మహాసిద్ధ్ కరుణాకరా ।*
*మాయబాపా పరమ ఉదారా । భవనదీచా తారు తూ ॥*

*హేఉఊన్ ఆమ్హా అజ్ఞజనాసీ । నేలేస్ పైలతటాసీ ।*
*సాంగూన్ దివ్య జ్ఞానాసీ । ఐసీచ్ కృపా అసూ దే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 33, శ్లోకము 120–122)

సద్గురు శ్రీ సాయినాథుని యొక్క నిజమైన, సత్యమైన న్యాయానుసారమైన, తర్కమైన జ్ఞానము ఆలకించిన చందోర్కర్ తన రెండు చేతులను వినమ్రంగా జోడించి, తన తలను శ్రీ సాయినాథుని పాదాల చెంత వంచి ఈ విధంగా అడిగాడు.

ఓ పరబ్రహ్మ మూర్తీ! ఓ గుణగంభీర! ఓ మహాసిద్ధ యోగిరాజ! ఓ కరుణాకర! నీవు మాయొక్క తల్లివి మరియు తండ్రివి. నీవు చాలా దయ గలవాడివి. నీవు ఒక్కడివే ఈ యొక్క భవసాగర సముద్రము నుంచి బాహ్యా ప్రపంచము నుంచి దాటించగలవు.

మేము చాలా అజ్ఞానులము, నీవు మా యొక్క చేతిని పట్టుకొని సరియైన మార్గంలో నడిపించు. కర్మ గురించి, దైవ సంబంధమైన జ్ఞానాన్ని ఈ రోజు మీరు మాకు ప్రసాదించారు. ఈ జ్ఞానజ్యోతి చాలామందిని ప్రభావితము చేస్తుంది. మేము మిమ్మల్ని వేడుకొనేది ఏమిటంటే, ఈ జ్ఞానాన్ని మరింత ప్రసాదించి, మీ యొక్క దయతోను, కరుణతోను మమ్మల్ని ఆశీర్వదించండి.

**శ్రీ సద్గురు సాయినాధార్పణమస్తు । శుభం భవతు**

# మూడవ అధ్యాయము

## ఉపోద్ఘాతము

**జ్ఞా**నం అనే విద్య మనల్ని వివేకవంతుల్ని, చేసి మన మెదడును మనస్సును సుసంపన్నవంతుల్ని చేస్తుంది. మరియు మనుషులు సరియైన మార్గంలో నడుచుటకు, తెలివిగా ప్రవర్తించుటకు దోహదపడుతుంది. భగవంతుడే జ్ఞానాన్ని ప్రసాదిస్తే, అది చాలా శుద్ధముగా దైవ సంబంధముగా మరియు అంతము లేనిదిగా, చివరిదిగా, ఎటువంటి అనుమానము లేక దిగులు భయం లేనిదిగా వుంటుంది. తన భక్తుడైన చందోర్కర్ యొక్క కుతూహలం చూసి ఆయనను సంతృప్తి పరచడానికి మరియు ఆయన కోరిక తీర్చడానికి సాయినాథుడు సంపూర్ణమైన దైవసంబంధమైన జ్ఞానాన్ని ఉపదేశించారు.

భగవంతుడు ఎవరు, అతను ఎలా వుంటాడు? – ఆయన ఎక్కడ సంచరిస్తుంటాడు?

మోక్షానికి మరియు స్వర్గానికి తేడా ఏమిటి?

అనంతము – సంపూర్ణము గురించి తెలుసుకోవడానికి అర్హతలు ఏమిటి?

ఈ యొక్క విశ్వము, సృష్ఠి ఎలా జీవిస్తుంది?

ఈ యొక్క భగవంతుని అంశమైన మనము – ఆ భగవంతుని యొక్క మంచి లక్షణాలు ఎందుకు పొందలేకపోతున్నాము.

ఈ యొక్క ఆత్మలు ఒకే భగవంతుడి నుంచి వచ్చినప్పుడు వాటి యొక్క ఆకారములోను, ప్రవర్తనలోను, గుణంలోను తేడాలు ఎందుకు?

ఈ ఆధ్యాత్మిక సంబంధమైన జ్ఞానానికి సంబంధించిన గుహ ఏమిటి?

సర్వాంతర్యామి అయిన ఆ భగవంతుడు - ప్రతి వ్యక్తి లోను ఎందుకు వుండుటలేదు.

మనిషికి సంబంధించిన మూడు గుణాలు ఏమిటి?

ఆ భగవంతుని యొక్క ఉనికికి ఎవరు దాస్తున్నారు.

మాయ అంటే ఏమిటి అది అందరిని ఎలా బాధ పెడుతుంది?

ఈ విధమైన అనేక ఆధ్యాత్మిక ప్రశ్నలు, ఆక్షేపణలు ప్రతివారి మనస్సులో మెదులుతూ వుంటాయి మరియు వాటికి సరియైన సమాధానం అరుదుగా దొరుకుతుంది. ప్రజలు అయోమయ స్థితిలో పడుతుంటారు మరియు మాయలో పడిపోతుంటారు. శ్రీసాయినాథుని యొక్క ఆ పరమాత్ముని దైవసంబంధమైన జ్ఞానము, చాలా చక్కగా మనము కోరుకునే సంపూర్ణము అనే విషయానికి సమాధానము ఇస్తుంది. మనము సంపూర్ణము కాకుండా, సంపూర్ణము అనే విషయములో దాగి ఉన్న రహస్యాలు ఎవ్వరూ చెప్పలేరు.

ఈ అధ్యాయాన్ని అర్థము చేసుకోవడానికి మరియు భగవంతుని గురించి తెలుసుకోవడానికి వారిని గుర్తించడానికి, ఆ సాయినాథుని పాదపద్మాలకు నమస్కరించి, మనకు బలము, భక్తి మరియు జ్ఞానము ఇవ్వమని కోరుకుందాము.

**జై శ్రీసాయి జ్ఞానేశ్వరి**

## సంపూర్ణము గురించిన జ్ఞానము / పూర్ణత్వము గురించిన జ్ఞానము

*తై మ్హణతీ చాందోర్కర్ । జోడూన్ ఆపులే దోన్హీ కర్ ।*
*యాసకట్ త్రివార్ । ప్రశ్న్ ఆమ్హీ కేలా తుమ్హా ॥*

*త్యాచే న దిఖలే ఉత్తర్ । కా ఇతుకా రాగ్ ఆముచేవర్ ।*
*ఆజ్ సాంగా పరమేశ్వర్ । కోణ్ కైసా కోఠే అసే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 21,22)

చందోర్కర్ రెండు చేతులు జోడించి మనసులో నిండైన, ఉప్పొంగిన ప్రేమ మరియు గౌరవంతో ఈ విధంగా ప్రార్థించాడు. సద్గురు శ్రీ సాయినాథ్! నేను మిమ్మల్ని చాలా కాలం క్రితం ఒక ప్రశ్న అడిగాను. దానికి మీరు సమాధానం అప్పుడు ఇవ్వలేదు.

ఓ! సద్గురువా! మేమంటే మీరు చిరాకుపడ్డారా? అసహ్యపడ్డారా? మేము ఏమైనా తప్పు చేశామా, మీరు మమ్మల్ని ఆశీర్వదించి దయచేసి చెప్పండి. భగవంతుడు ఎవరు? వారు ఏ రూపంలో ఉంటారు? వారు ఎక్కడ సంచరిస్తుంటారు?

*మహారాజ్ మ్హణతీ త్యావరీ । నానా రాగ్ న మాఝ్యా అంతరీ ।*
*తుమ్హీ మాఝే ములే సారీ । మీ కోపూ కోణావర్ ॥*

*తీ సాధనే ఆహేత్ చార్ । నామే ఏక్ క్రమవార్ ।*
*చిత్త కరూనియా స్థిర్ । ఆహే విషయ్ గహన్ హా ॥*

*నిత్యానిత్య వస్తు వివేక్ । దుసరే తే వైరాగ్య్ దేఖ్ ।*
*తిసరే శమదమాది షట్క్ । చౌథే జాణ్ ముముక్షుత్వ్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 23,29,30)

శ్రీ సాయి మహారాజ్ ఈ విధంగా చెప్పారు. ఓ నానా.. ఆ విధంగా మాట్లాడవద్దు. నీ మీద నాకు ఎటువంటి వ్యతిరేకభావము కాని, అసహనము కాని లేదు. మీరంతా నా పిల్లలవంటి వారు. మీ మీద నాకు ఏహ్యాభావము ఎందుకు వుంటుంది.

ఓ నానా! నువ్వు అడిగిన ప్రశ్నలో చాలా భావగర్భితమైన లోతైన అర్థము మరియు నిగూఢమైన రహస్యము ఉంది. సంపూర్ణత్వం గురించి తెలుసుకోవడము చాలా కష్టము. దానిని తెలుసుకోవడానికి కొంతమంది తమ జీవితాలు మొత్తము అర్పించారు. నీవు మనస్సుని స్థిరపరుచుకోవడం అవసరము మరియు దానిని అంటే పూర్ణత్వం గురించి తెలుసుకోవడానికి సహనము అవసరము. వాటిని తెలుసుకోవడానికి నాలుగు ముఖ్య లక్షణాలు కావాలి, అవి నీకు ఒక దాని తరువాత ఒకటి చెబుతాను.

మొట్టమొదటిగా నీకు సరిపడ తెలివితేటలు వుండాలి. ఎందుకంటే అనంతము అపరిమితము మరియు పరిమితము మధ్య తేడా తెలుసుకోవడానికి, నిత్యము మరియు అశాశ్వితము, నశించబడేది మరియు నశింపబడనిది, ధ్వంసము మరియు ధ్వంసం కానిది ఏదో తెలుసుకోవాలి. రెండోది నీవు వైరాగ్యము గురించి అర్థము చేసుకో. అంటే నిరాసక్తత, విడిపోవుట, వేరుగా వుండుట అని అర్థము. మూడోది నీవు తప్పక తెలుసుకోవలసినది, నిన్ను నీవు క్రమపరుచుకోవడము, సహనం, మరియు ఇతరములు – ఆరు మంచి గుణాలు. నాలుగోది నీవు ముముక్షుతత్వం గురించి తెలుసుకోవాలి. అంటే అది తెలుసుకోవడానికి ఆతృత మరియు వాటిని వెదకడానికి ఆర్ద్రత కావాలి.

*నిత్యానిత్యవస్తువివేకాచీ । వ్యాఖ్యా ఏక్ ఆతా సాచీ ।*
*పాహిజే భావనా మనీచీ । కీ బ్రహ్మ సత్య జగ్ మిథ్యా ॥*

*నిత్యానిత్యవస్తువివేక్ । బాణలా మనీ హే దావణ్యా దేఖ్ ।*
*నానా ఖటపటీ దాంభీక్ । కరూన్ జనా భోందితీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 31,32)

ఈ ప్రపంచం నిజము కానిది, అనిత్యము మరియు అబద్ధము అని, భగవంతుడు ఒక్కడే నిజమైనవాడు, అనంతుడు మరియు నిత్యుడు అని తెలుసుకోవడం బుద్ధికి సంబంధించిన జ్ఞానము. అది మనము లోలోపల తెలుసుకోవడం, గుర్తించుకోవడం తెలివి అని అంటారు.

ఈ విషయం చాలా లోతైనది మరియు దీనిని అర్థం చేసుకోవడానికి తెలివితేటలు, దీర్ఘమైన అనుభవము (సహనం) అవసరము. కొంతమంది ప్రజలు వారికి అనంతము, పరిమితము గురించి తెలుసునని మరియు వాటిని అర్థం చేసుకొన్నామని చెబుతారు. కాని కొంచెం తెలుసుకోవడం మాత్రమున మనకు ఉపయోగము లేదు. ఇంకా దానిని ఆమోదించడం కూడా సరియైంది కాదు. దీనిని హృదయం అంచుల లోపల అనుభవించాలి. అప్పుడు మాత్రమే ఎవరైనా తెలుసుకోగలుగుతారు మరియు అర్థము చేసుకొంటారు. అనంతము – గూర్చి అర్థము చేసుకుంటారు. అటువంటి వారు తెలివైన వారిగా గుర్తింప బడతారు.

*కోణీ హేఊన్ వారకరీ । ఖేపా ఘాలితీ పండరపురీ ।*
*పరీ ఏక్‌హీ న జాణే హరీ । కోణ్ కైసా కోఠే అసే ॥*

*తీ హీ న వారీ శ్రద్ధాయుక్త్ । కేవల్ మాన్ మిలావా జగ్‌తాత్ ॥*
*హాచ్ హేతు అసే సత్య్ । త్యా వారీచ్యా ములాశీ ॥*

*నానా గ్రంథ్ భారాభార్ । కరూనియా పాఠాంతర్ ।*
*పరీ స్వతః చే న శుద్ధ్ అంతర్ । ఉపదేశ్ మాత్ర్ కరితీ పరా ॥*

*తే జ్ఞానరూపీ సరోవరాత్ । దర్దుర్ జాణ్ నిశ్చితీ ।*
*వాదరూపీ చిఖలాప్రత్ । సేవూన్ టాకితీ మకరందా ॥*

*పరనిందా జ్యాచే ముఖీ । ఆపలీచ్ మిరవితీ శేఖీ ।*
*తే న మ్హాణావే వివేకీ । అయోగ్య బ్రహ్మజ్ఞానాతే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 33–37)

ఏ వ్యక్తి అయినా పండరీపురం దర్శనానికి వెళ్లినప్పుడు (విశ్వాసం, భక్తి లేకుండా) భగవంతుని గురించి తెలుసుకోవడానికి ఎటువంటి ప్రయత్నం చెయ్యడు. కాని సమాజంలో గౌరవం మరియు పేరు సంపాదించవలెనని మాత్రమే ప్రయత్నం చేస్తుంటాడు.

అతను చాలా తీర్థయాత్రలు చేసి వుండవచ్చుగాక, కాని భగవంతుని గురించి అర్థం చేసుకోలేడు. ఇది అతను తెలివైన వాడిగా మారడానికి సహాయపడదు.

కొంతమంది వ్యక్తులు, ప్రజలు దైవ సంబంధమైన మరియు పవిత్రమైన గ్రంథాలు చాలాసార్లు చదువుతారు, ఆలోచిస్తారు. కాని అందులో ఉన్న ఉపన్యాసాలు, సందేశాలు అర్థం చేసుకోరు మరియు వాటిని పాటించరు. ఈ పుస్తకాలలో ఉన్న విషయాలు పాటించరు. వారి యొక్క హృదయాలు అపవిత్రంగాను, అసంపూర్ణంగాను ఉంటాయి. వారు భగవంతుని గురించి ప్రజలకు ఉపన్యాసాలు ఇస్తారు. తమనితాము చాలా తెలిసినవారుగాను, పెద్ద సాధువుగాను, మహాత్ములుగాను చిత్రీకరించుకుంటారు. ఆ విధంగా చేస్తూ మంచి ప్రాచుర్యం పొందుతారు.

అటువంటి వారు మురికి చెరువులోని కప్పలాంటివారు. వారికి సరియైన పవిత్రమైన మరియు దైవసంబంధమైన జ్ఞానము ఉండదు. వారు అక్కడకు

ఇక్కడకు కప్పగంతులు వేస్తారు మరియు అపవిత్రమైన మురికిని మరియు అసంపూర్ణమైన జ్ఞానాన్ని అక్కడ ఇక్కడ అంటిస్తారు.

ఎవరైతే తనకి తాను పొగుడుకుంటాడో, ఇతరులను విమర్శించుతూ ఉంటాడు. అటువంటి వారు పవిత్రమైన జ్ఞానాన్ని పొందలేరు మరియు తెలివైన వారిగా వుండలేరు. అందువలన అటువంటివారు బ్రహ్మజ్ఞానానికి సరిపడరు మరియు అర్హత కూడా వుండదు. (అనంతము గురించిన జ్ఞానము), ఒక వ్యక్తికి ఇది సాధించలంటే అసాధారణమైన తెలివితేటలు ఉండాలి.

*ఇహపరలోకీచ్యా విషయాచీ । ఆశా న జ్యాస్ ఉరలీ సాచీ ।*
*తీచ్ మూర్తి వైరాగ్యాచీ । నానా జాణ్ నిశ్చయే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 38)

ఓ నానా! ఎవరికైతే ఈ యొక్క భౌతిక (బాహ్య) ప్రపంచము మీద ఎటువంటి కోరికలు వుండవో మరియు స్వర్గము గురించి కోరిక వుండదో అటువంటి వ్యక్తులను వైరాగ్యానికి సంబంధించిన అత్యుత్తమమైన / అసాధారణమైన వ్యక్తులుగా ఉదాహరణగా పేర్కొనవచ్చును (మునివృత్తి).

*శమ్ దమ్ తితిక్షా ఉపరాతీ । శ్రద్ధా సమాధాన్ యా ప్రతీ ।*
*శమాది షట్క బోల్‌తీ । జ్ఞాతే పురుష్ చందోర్కరా ॥*

*మనోనిగ్రహ్ విషయాతాయీ । యాచే నావ్ శమ్ పాహీ ।*
*ఐకే దమాచీ వ్యాఖ్యాహీ । సావధాన్ చిత్తానే ॥*

*విషయీ గేలీయా వాసనా । బలాత్కారే ఆవరతీ మనా ।*
*త్యా ఆవరణ్యాప్రతీ నానా । దమ్ ఐసే మ్హణావే ॥*

*నిజ్ ప్రారబ్ధేకరూన్ । ప్రాప్త్ ఝూలీయా దుఃఖ్ జాణ్ ।*
*తే ఆక్రోశావాచూన్ । సహన్ కరణే తీ తితిక్షా ॥*

మాయాజాలీ న గుంతే చిత్త । కనక్ కాంతా సుత్ ఆప్త్ ।
హే మానణే మిథ్యాభూత్ । యాచే నాంవ ఉపరాతి ॥

విశ్వాసయుక్త్ అసణే మన్ । యాచేచ్ నాంవ శ్రద్ధా జాణ్ ।
ఆతా రాహిలే సమాధాన్ । త్యాచే వివరణ్ ఐకావే ॥

సమాన సుఖ్‌దుఃఖ్ మానీ సారీ । తల్‌మల్ ములీ న అంతరీ ।
స్థిర చిత్త శైలాపరీ । యాచే నావ్ సమాధాన్ ॥

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 39-45)

ఓ చందోర్కరా! సర్వము తెలిసిన జ్ఞాని యొక్క లక్షణాలు ఏమిటంటే, శమము, దయ, త్రీతక్ష, ఉపరతి, శ్రద్ధ మరియు సమాధాన్ ఇవన్నీ కూడా శమాదిషట్కము (శమదమాలు = ఓర్పు శాంతము, షట్కాలు=ఆరు) అని కూడా అంటారు.

మన మనస్సులో తరంగాలుగాలేచే ఆలోచనలను అదుపులో పెట్టు కోవడము శమము (ఓర్పు) అని అంటారు. కామము ద్వారా కలిగే అనుభూతులు నిన్ను శత్రువుగా మార్చకుండా, అదుపులో పెట్టుకొనేది దమ అని అంటారు. శరీరానికి వచ్చే బాధలు మరియు సుఖాలు విధి యొక్క బహుమతి అని తలుస్తూ దాని వలన బాధింపబడనప్పుడు, దానిని త్రితక్ష అని అంటారు.

ఈ బాహ్య ప్రపంచములోని సంబంధాలు అంటే భార్య, పిల్లలు, బంధువులు, మిత్రులు ఇంకా సంపద, భోగభాగ్యాలు మొదలైనవి అశాశ్వతము అని వీటి బంధంలో చిక్కుకొనక పోవడము, అర్థము చేసుకోవడము అనేది ఉ పరతి అని అంటారు.

భగవంతుని మీద నమ్మకం మరియు విశ్వాసమును శ్రద్ధ అని అంటారు. ఎవరైతే సుఖములోను, దుఃఖములోను పట్టించుకోరో పర్వతము లాగా స్థిరముగా

వుంటారో అన్ని పరిస్థితులలోను అటువంటి స్థితిని సమాధాన్ (సమాధానపరచుకుంటారు) (అంటే తనలో తాను పరిష్కరించుకొని ఒక మంచి నిర్ణయానికి రావటం) అని అంటారు.

*మనీ మోక్ష్ ఇచ్ఛా బలకట్ । త్యావ్యతిరిక్త్ మానీ వీట్ ।*
*అపరోక్ష్ జ్ఞానాచీ జో వాట్ । హుడకితసే తో ముముక్షు ॥*

*ముముక్షుపణాచీ పాత్రతా । అంగీ అసణే తత్వతా ।*
*యాచే నావ్ ముముక్షుతా । నిశ్చయేకరూన్ జాణావే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 46, 47)

ఎవరైతే మోక్షము కోరుకుంటారో అది తప్ప ఇతర కోరికలకు స్థానము లేదు. నిరంతరము ఆధ్యాత్మిక పరమైన జ్ఞానమును సంపాదించడానికి ప్రయత్నము చేస్తూ, మోక్షము గురించి వెదుకుతుంటాడో అటువంటి లక్షణాన్ని ముముక్షువు లక్షణం అని అంటారు.

*ఆతా మోక్ష్ మ్హణజే న వైకుంఠ్ । మోక్ష్ మ్హణజే న కైలాస్ పేఠ్ ।*
*ఆహే ఫార్ అవఘడ్ వాట్ । చాందోర్కరా యా మోక్షాచీ ॥*

*జగాచే జే ఆదికరణ్ । జే అవినాశ్ శుద్ధ చైతన్య్ ।*
*త్యా వస్తుసీ తాదాత్మ్య హెూణే । యాచే నావ్ మోక్ష్ పహా ॥*

*త్యా అవినాశ్ మోక్షపదాసీ । జాణే హోచ్ పురుషాచీ ।*
*పురుషార్థ్ నానా నిశ్చయేసీ । త్యావిణ్ అవఘే ఓఖటే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 48–50)

ఓ చందోర్కరా! వైకుంఠము (విష్ణు సాన్నిహిత్యం) అనేది ఆఖరి మజిలి, పవిత్ర ఆత్మలకు కాదు. వైకుంఠము కంటే ముందుగా నిత్యము లేక శాశ్వతము

అయినది కోరుకోవడం ముఖ్యం. వైకుంఠము కంటె (శాశ్వతమైనది) మోక్షము సంపాదించడం చాలా కష్టం. నువ్వు కనుక కైలాస పర్వతం మోక్షము అని అనుకుంటే అప్పుడు వైకుంఠం అనేది దానిని చేరటానికి ఒక దారి లేక మార్గము అవుతుంది.

ఈ మూలశక్తి (ఆదిశక్తి) అయిన ఉత్కృష్టమైన ఆ భగవంతుడు పురాతన కాలము నుంచి ఉన్నారు. వారు చిరంజీవులు, అనంతము మరియు విశ్వానికి సంబంధించినవారు. ఈ ఆత్మను భగవంతునితో అనుసంధానము చెయ్యడమే, ప్రతి మనిషి యొక్క ప్రథమ కర్తవ్యం. ఆ భగవంతుని యొక్క దివ్యసన్నిధికి చేరడమంటే మనకు మోక్షము లభించినట్లే, అంటే దాస్యం నుంచి విముక్తి లభించినట్లే.

ప్రతి పరిశుద్ధమైన, పవిత్రమైన ఆత్మ మొదటిగా ఒక విధమైన నిబద్ధతతో ఉండి అన్ని రకాల ప్రయత్నాలు చెయ్యాలి మరియు ఒక పవిత్రమైన, పరిశు ద్ధమైన మరియు అమూల్యమైన ఆలోచనలతో ప్రయత్నించాలి. ఈ స్వాతంత్ర్యము అనే దిశలో ముందుకు వెళ్లడానికి ప్రయత్నించాలి. అప్పుడు మాత్రమే ఈ ఆత్మకు మోక్షము అనేది సాధ్యము. దాస్యం నుంచి విముక్తి. దీనికి మినహా ఎటువంటి ప్రయత్నం కూడా వ్యర్థం మరియు అనవసరం.

*ఐసా ఐకితా సమర్థవాణీ । చాందోర్కర్ జోడోనీ పాణి ।*
*బోలతే ఝూలే లీన వచనీ । తే శుద్ధ్ చైతన్యే కైసే అసే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 51)

శ్రీ సాయినాథుని యొక్క భగవత్ ప్రేరితమైన మాటలు (దైవ సంబంధమైన) విని చందోర్కర్ తన రెండు చేతులను జోడిస్తూ వినమ్రంగా నమస్కరిస్తూ అడిగారు: ఎవరు ఈ యొక్క స్వచ్ఛమైన స్మారక స్థితి మరియు ఆది శక్తి?

*జే జగాచే జగదాధార్ । జే వ్యాపూన్ ఉరలే చరాచర్ ।*
*జ్యాచేచ్ ఠాయీ అఖేర్ । లయ్ హెూణార్ జగతాచా ॥*

*ఐసే జే కా ఆద్య్ మూల్ । తేచ్ చైతన్య్ సోజ్జ్వల్ ।*
*జగత్ జే దిసతే నివల్ । తో భాస్ జాణ్ నారాయణా ॥*

*తే చైతన్య్ ఆహే ఐసే । హా నిశ్చయ్ నా కరవతసే ।*
*మాత్ర్ క్షణక్షణా యేతసే । సాక్ష్ అసణేపణాచీ ॥*

*జేథే న వ్యాపక్ చైతన్య్ । ఐసే న మూలీ జగీ స్థాన్ ।*
*ఏకహి వస్తు త్యావిణ్ । గవసే న శోధూ గేలియా ॥*

*వస్తునిర్దేశ్ హెూణ్యాసీ । చైతన్య్ మాత్ర్ మ్హణావే త్యాసీ ।*
*బాకీ వత్సా తయాసీ । నామరూప్ కాహీ నసే ॥*

*జైసా కా హా ప్రభంజన్ । రంగ్‌రూపాతీత్ జాణ్ ।*
*తైసేచ ఆహే చైతన్య్ । హే కదాహి విసరూ నకో ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 52–57)

శ్రీ సాయినాథుడు చందోర్కర్‌తో ఈ విధంగా అన్నారు. ఎవరైతే పురాతనమైన శక్తో వారే ఈ యొక్క సృష్టికి మూల కారకుడు మరియ కారణ కర్త.

పురాతనమైన శక్తి అనేది సర్వవ్యాపకం అయినది. అంటే దాని అర్థం అన్ని చోట్ల, అన్నిట ఉన్నది అని అర్థం. ఈ ప్రపంచం అంతటా వ్యాపించి ఉన్నది. సర్వవ్యాపకుడు. ఈ సృష్టికి మూల కారకుడు, పురాతనమైన శక్తి, ఎవరో ఆతడే భగవంతుడు. దైవ సంబంధమైన పరిశుద్ధమైన స్పృహ (శుద్ధ చైతన్యం) అతడే. పూర్ణపురుషుడు ఎవరో అతడే దేవుడు, భగవంతుడు. అతడే సర్వజ్ఞుడు.

ఓ చందోర్కరా! ఈ చైతన్యం (భగవంతుడు) ఎంత పెద్దదో, ఎంత గొప్పదో, నువ్వు నమ్మవు. ఆ భగవంతుని గొప్ప శక్తి నిన్ను ఆశ్చర్యచకితుడిని చేస్తుంది. మనము అందరం ఆయన యొక్క గొప్పతనాన్ని అనుభవిస్తున్నాం. ప్రతిరోజు ఏదో ఒక విషయంలో మన జీవితంలో మనము చూస్తూనే వున్నాము.

ఈ యొక్క విశ్వంలో అతను లేని స్థలము అంటూ లేదు. చైతన్యం (పరి శుద్ధమైన) అంతరాత్మ అనేది ప్రతి చోట వుంటుంది. కాని అతనిని ఎవరూ కనుగొనలేరు మరియు అతనిని తెలుసుకోవడం చాలా కష్టం.

ఓ! నా పుత్రుడా! చందోర్కరా! అతనికి పేరు, రంగు, శరీరము కాని, ఆకారము గాని లేవు. కాని అతను తప్పకుండా ఒక తెలియని వస్తువు. అందువలన అతనిని శుద్ధ చైతన్యమని తెలుసుకో (పరిశుద్ధమైన ఆత్మ).

మనము గాలిని చూడలేము (దానికి రంగుగాని, రూపముకాని లేవు). కాని అది వీస్తున్నప్పుడు మనము దానిని అనుభవిస్తాము. అలాగే మనము పవిత్రమైన, పరిశుద్ధమైన ఆత్మను చూడలేము. దాని యొక్క ఉనికిని మాత్రమే మనము అనుభవించగలము. అతని ఎప్పుడు మరిచిపోకు. మరియు అతనిని నిర్లక్ష్యము చేయవద్దు. పట్టించుకోకుండా వుండవద్దు.

*త్యా చైతన్య్ బ్రహ్మ మ్హణతీ । తదుపాసనా జ్ఞాతే కరితీ ।*
*ఐశా ఉపాసకా యా జగతీ । బ్రహ్మవేత్తే మ్హణతాత్ ॥*

*వృక్షకోటీ ప్రాణీకోటీ । జీవకోటీ జంతుకోటీ ।*
*ఏక్ చైతన్యాచ్యా పోటీ । అవఘే జాణ్ సామావే ॥*

*దృశ్య్ జ్ఞేయ్ భాసమాన్ । యా అవఘ్యాచీ ఆద్య కారణ్ ।*
*నానా ఏక్ చైతన్య్ । కితీ సాంగూ తుజప్రతీ ॥*

తే చైతన్య్ సర్వవ్యాపక్ । చైతన్య్ క్లేశరహిత్ దేఖ్ ।
తే సత్యజ్ఞానరూప్ ఏక్ । ఆనందరూప్ తేచ కీ ॥

హే అవఘేఆపణ్ । త్యాపాసూన్ నాహీత్ భిన్న్ ।
త్యా చైతన్యాలాగూన్ । బ్రహ్మ ఐసే మ్హణావే ॥

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 58–62)

పవిత్రమైన ఆత్మ (స్మారక స్థితి) భగవంతుడు (బ్రహ్మ) ఆది పూజ్యకి, మరియు భక్తికి అర్హమైనది. ఎవరైతే పవిత్రమైన బ్రహ్మని పూజిస్తారో వారిని బ్రహ్మవేత్త అని అంటారు.

ఆత్మ లేక స్మారకస్థితి లేక భగవంతుడు అనేది చాలా పెద్దది. మరియు అదే పెద్ద స్థితి ఎత్తైనది. విశాలమైనది. అది దానిలో కొన్ని కోట్ల చెట్లును, కొన్ని కోట్ల మనుషులును, ప్రాణ జీవులును, ఇతర కొన్ని కోట్ల జంతువులు, జీవరాశులు, నక్షత్ర మండలము, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు అన్నీ అంటే మనము చూసేవి, ఊహించుకోలేనివి, చూడలేనివి అన్ని వారిలోనే ఉన్నాయని గ్రహించు. నీవు చూసే ప్రతి వస్తువు నువ్వు అనుభవించేది, వినేది అతనేనని తెలుసుకో. ఆయన ప్రధమ కారకుడు మరియు మూల కారకుడు. ప్రతి వస్తువుకు మూలాధారము. గొప్ప శక్తి. ఇదే ప్రతి విషయమునకు మూలాధారము.

ఓ నానా! ఈ యొక్క స్మారక స్థితి గురించి నీకు ఇంతకన్నా ఏకాంతంగా ఏమని చెప్పను. అతడు వర్ణింపలేనివాడు మరియు ఊహించలేనివాడు. అతడు అవ్యయుడు, అనంతుడు, అచ్యుతుడు. ఈ స్థితి ప్రతి చోట వుంటుంది. అన్ని కర్మల నుంచి స్వేచ్ఛగా ఉంటుంది. పూర్తిగా అమాయకత్వంగా వుంటుంది. పవిత్రమైనది. సంపూర్ణమైన నిజము, జ్ఞానవంతమైనది మరియు పూర్తిగా పరమానందకరమైనది. సముద్రము వంటి విశాలమైనది. దీనినే మనము

సచ్చిదానందము అని పిలుస్తాము. అది సంపూర్ణమైనది నిజమైనది భగవంతుని యొక్క జ్ఞానము శాశ్వతమైన ఆనందము.

సమస్త జీవరాశులు ఆయనకు చెందినవే అవి వారికి అభిన్నమైనవి కావు. అంతా ఆయనలోనివే. ఈ అతి పెద్దదైన స్పృహలో మనము చాలా చిన్నవారము అంటే అణువు వంటి వారము. అది ప్రధానమైన కారణము, మూలము మరియు ఈ యొక్క సర్వసృష్టికి మూల కారణము మరియు సర్వవ్యాపకత్వము చెందిన స్మారకస్థితి, స్పృహని భగవంతుడు అని అంటారు (బ్రహ్మ).

*తై చాందోర్కర్ జోడూనీ హాత్ । మ్హణతీ హే సద్గురునాథ్ ।*
*బ్రహ్మ సర్వవ్యాపక్ క్లేశరహిత్ । ఆనందరూప్ ఏక్ మ్హణంతా ॥*

*ఆణి తేచ్ బ్రహ్మ సర్వాఠాయీ । నటలే మ్హణతా మోక్ష్ ఆయీ ।*
*యేథే మజలా శంకా యేఈ । త్యాచే కరా నిరసన్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 63-64)

దైవపరమైన జ్ఞానము విన్న తరువాత నానా తన చేతులు జోడించి, బాబా గారిని చాలా వినయంగా అడిగాడు. సాయినాథ్ మహారాజ్, మీరు భగవంతుడు, సర్వాంతర్యామి, సర్వవ్యాపకుడు అని చెప్పారు. తప్పులు లేనివాడు, సర్వత్రా నిండినవాడు, ఆనందము మరియు సంతోషము కలవాడు మరియు ప్రతిచోట ఉండెడివాడు అని అన్నారు.

అయ్యా! నేను మీరు చెప్పినది విన్నాక, చాలా అయోమయ స్థితిలో ఉన్నాను. మీరు చెప్పిన వచనముల అసలు అర్థము కావడం లేదు. దయచేసి, నా యొక్క అనుమానాలు నివృత్తి చేయండి మరియు నాకు అర్థము అయ్యేటట్టు విశదీకరించండి.

*జగ్ అవఘే క్లేశయుక్త్ । తైసేచ్ ఆహే అనంత్ ।*
*చైతన్యాచే గుణ్ త్యాత్ । కాహీ న యేతీ ప్రత్యయా ॥*

*జో అంధ్ జన్మాపాసూన్ । తో కైసా పాహిల్ లావణ్య్ ।*
*తైసే సత్య్ చైతన్య్ । మిథ్యామాజీ రాహే కైసే ॥*

*ఆత్మాచ చైతన్య్ లేఖితా । తదైకత్వ గురునాథా ।*
*నష్ట్ హెూఈల్ సర్వథా । కా కీ ఆత్మే అనేక్ ॥*

*ఆత్మ్యాచే సుఖ్దుఃఖ్భాన్ । న హెూయ్ అన్యోన్యలాగూన్ ।*
*మగ్ అవఘ్యాత్ ఏక్ చైతన్య్ । ఆహే కైసే మ్హణావే ॥*

*జైసీ శరీరే భిన్న్ భిన్న్ । తైసేచ్ ఆత్మే భిన్న్ భిన్న్ ।*
*ఆత్మా చైతన్యాపాసూన్ । వాటే అసావా నిరాలా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 65-69)

ప్రతి జీవి కూడ ఒక పవిత్రమైన, పరిశుద్ధమైన స్థితి నుంచి వచ్చినప్పుడు మనమంతా భగవంతుని యొక్క గుణాలు, శీలము, గుణగణములు కలిగి ఉండాలి. స్థిరస్థితి చాలా కళంకము లేనిది, తప్పులు లేనిది మరియు శుద్ధమైనది. కాని మనలో చాలా జీవులు అపవిత్రులు చాలా తప్పులతో కూడినవారై, నిరాశ, నిస్పృహ, వ్యాధులు, చెడు ఆలోచనలు (వర్రీస్), బాధలతోను మరియు చెడు మనస్సుతోను ఉంటారు. ఒక స్థిరమైన ఆత్మ యొక్క స్మారకస్థితి, మంచి గుణాలు, కల్మషమైన ఈ జీవులలో ఎక్కడ ఉన్నాయి.

ఎవరైతే పుట్టుక నుంచి గుడ్డిగా వుంటారో అతడు ప్రపంచాన్ని తన దృష్టితో చూస్తాడు మరియు అనుభవిస్తాడు. ఈ ప్రపంచములోని ప్రజలందరూ ఈ భౌతికమైన ప్రపంచంలో ఎప్పుడైతే బాంధవ్యాలు ఏర్పరచుకుంటారో అప్పుడు

గుడ్డివాళ్ళు అయిపోతారు. అప్పుడు వారు ఏ విధంగా భగవంతుని చూడగలరు మరియు భగవంతుని గూర్చి నిజాన్ని తెలుసుకోగలరు.

మీరు చెప్పారు, మన యొక్క ఆత్మ పవిత్రమైన స్పృహలోనిది అని. భగవంతుని నుంచి వేరుకాదు అని. కాని అందరిలోను సమానమైన సహజ లక్షణాలు, గుణాలు చూడలేకపోతున్నాము. నాకు ఏమనిపిస్తుంది అంటే ఈ ప్రపంచములోని జీవులు అందరూ, ఈ స్పృహలోని మంచి గుణాలు కోల్పోయారని అనిపిస్తుంది.

ఒకవేళ ఆత్మ స్పృహలోని భాగము అయితే, ఈ యొక్క ఆత్మలు అన్ని ఒకలాగానే వుండాలి. కానీ పరిశీలించితే, ఒక ఆత్మ వేరొక ఆత్మ నుంచి వేరుగా వుంటున్నది. ప్రతి ఆత్మకి వేరువేరు గుణాలు వుంటాయి. ప్రతి ఆత్మకి రకరకాల ఆనందాలు మరియు బాధలు ఉంటాయి. కొంతమందికి ఎక్కువగా మరికొంతమందికి తక్కువగా ఉంటాయి, అవి అన్ని ఒకలాగ ఎప్పటికిని కనిపించవు. అన్ని ఆత్మలు ఒకే స్మారకస్థితి నుంచి వచ్చినట్లయితే కనీసము వారందరూ ఒకే సుఖము మరియు ఒకే దుఃఖము పంచుకోవాలి లేక అనుభవించాలి కాని, అవి ఎందుకు తేడాగా వివిధ రకాలుగా వుంటున్నాయి, ఓ సద్గురు సాయి! అని అడిగాడు.

ఈ ప్రపంచంలో ప్రతి ఆత్మకు ఒక శరీరము వుంటుంది. వివిధ రకములైన వ్యత్యాసమైన శరీరాలు వుంటాయి. ప్రతి జీవికి తమ స్వంతమైన ప్రత్యేకమైన గుణాలు వుంటాయి. ఈ యొక్క ఆత్మలు అన్ని ఒకే స్థితి నుంచి వచ్చినట్లయితే వారు ఎందుకు ఒకరికి మరొకరు భిన్నంగా వుంటారు? ఓ సాయినాథ! వీటికి అన్నిటికి సంబంధించిన వెనుక వున్న కారణం ఏమిటి? నాకు ఏమి అర్థం కావటం లేదు. దయచేసి నాకు సహాయము చెయ్యి మరియు నాకు బోధించు.

*తై మ్హణతీ సాయినాథ్ । చుకతోస్ తూ నానా యేథ్ ।*
*ఆతా కరూన్ స్వస్థ్ చిత్త్ । అవధాన్ ద్యావే మద్బోలా ॥*

*పహా తామ్ర్ శుభ్ర్ ఆణి కాలా । మిశ్ర్ రంగ్ నిలా పివలా ।*
*కిరమీజీ హిరవా జాంభులా । పృథక్ టాకిలే పాణ్యాత్ ॥*

*మగ్ త్యాచే భరూన్ పేలే । ఠేవిలే వేగవేగలాలే ।*
*మ్హణూన్ కా హెూతే నిరాలే । ఉదక్ వాడ్యా తే ఠాయీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 70-72)

నానా యొక్క సందేహాలు మరియు ప్రశ్నలను విని బాబా ఈ విధంగా చెప్పారు. ఓ నానా! నీ యొక్క సందేహాలన్నీ ఇప్పుడే నివృత్తి చేస్తాను. నేను చెప్పే విషయాల మీద మనస్సు పెట్టి జాగ్రత్తగా విను మరియు చెప్పేదాని మీద తదేక ధ్యానంతో విను.

మనము నీళ్ళల్లో రకరకాల రంగుల్ని అంటే ఎరుపు, నీలము, ఆకుపచ్చ, నలుపు మొదలైనవి కలిపినట్లయితే మరియు వాటిని వివిధ రకాలైన పాత్రలలో వుంచితే, అవి వేరు వేరుగా కనపడతాయి. ఎరుపు ఎరుపులాగా, నీలంరంగు నీలంలాగా, ఆకుపచ్చరంగు ఆకుపచ్చలాగ, అదే విధంగా అన్నినూ, కాని వీటి అన్నిటిలో ఉన్న నీరు మాత్రము ఒక్కటే.

*తామ్ర్ సంగే తామ్ర్ జాణ్ । బైసలే తామ్ర్ హేఊన్ ।*
*పివల్యాసంగే పీతపణ్ । ఆలే నానా ఉదకాంసీ ॥*

*మగ్ తే ఘేఊన్ మిశ్రణ్ । కేలియా త్యాచే పృథక్కరణ్ ।*
*పివలేపణ్ హిరవేపణ్ । నష్ట్ హెూఈల్ ఉదకాంచే ॥*

*తైసే ఆత్మా హృదయ్ హెూతా ఏక్ । ప్రతీతీస్ యేతీ సుఖ్‌దుఃఖే ।*
*హృదయ్ మాత్ర్ అనేక్ । ఆహేత్ నానా మానవాంచీ ॥*

పరీ ఆత్మ్యాచా న భేద్ తేథ్ । తో అవఘ్యాంచా ఏకచీ సత్య్ ।
సుఖ్‌దుఃఖే హీ తో ఖచిత్ । ఆహే ధర్మ్ హృదయాచా ॥

పరి హృదయాస్ యేణ్యా హృదయపణ్ । ఆహే ఆత్మ్యాచీ అపేక్షా జాణ్।
ఆత్మా తోచ్ చైతన్య్ । వోలఖ్ వత్సా తయాసీ ॥

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 73-77)

మనము నీళ్ళల్లో ఏ రంగు కలుపుతామో, నీళ్ళు అదే రంగుకి మారుతాయి. నీళ్ళకి అసలు రంగు లేకపోయినా రకరకాల రంగులు కలపడం వలన అది అంటే నీరు వేరువేరుగా కనపబడుతుంది. మనము అందులోంచి రంగులు తీసివేసినట్లయితే నీరు తన సహజమైన రంగులోకి, రూపంలోకి మారిపోతుంది.

అదే విధంగా ఒక ఆత్మ శరీరంలోకి ప్రవేశించినట్లయితే, అది ఆ శరీరము యొక్క రూపాన్ని ఆకృతిని, ఆకారాన్ని పొందుతుంది మరియు ప్రతి శరీరము వివిధ రకాలుగా నటిస్తుంది మరియు అనుభవాన్ని పొందుతుంది. కాని శరీరము ఆనందానికి మరియు బాధకి వాహనం లాంటిది. కాబట్టి ఆత్మ శరీరములో కలిసినట్లయితే, ఆనందాన్ని మరియు బాధని అనుభవిస్తుంది. రకరకాల మార్గాలలో, వివిధ రకాలైన మార్గాలలో ఏ శరీరము ఉన్నదో అది ఆత్మ అనుభవిస్తుంది.

ఓ నానా! ఈ విధంగా ప్రతి వ్యక్తి బాధలు మరియు సంతోషాలు అనుభవిస్తాడు తను ధరించే శరీరం ఆధారంగా. ప్రతి జీవిలోను ఉన్న ఆత్మ ఒక్కటే. అయితే ఆత్మల మధ్య వ్యత్యాసం లేదు. ఆత్మ అనేది పవిత్రమైనది మరియు భగవంతుని యొక్క స్వభావాలు, గుణాలు అన్నీ కలిగి ఉంటుంది. ఎప్పుడైతే అది శరీరంలో కలిసిపోతుందో అది కల్మషమై, వివిధ రకములైన అనుభవాలు పొందుతుంది.

విధి ప్రకారము ఈ ఆత్మ తప్పనిసరిగా శరీరాన్ని భరించవలసినదే. అందువలన అన్ని జీవులు కూడా ఈ శరీరము యొక్క సుఖ దుఃఖాలు అనుభవించవలసినదే. అదే విధంగా, అందరూ కూడా విభిన్న రకాలుగా కనిపిస్తారు మరియు ఒకరికొకరు వివిధ రకాలుగా ప్రవర్తిస్తారు.

ఆత్మ పరిశుద్ధమైనదైనను, పవిత్రమైనదైనను, మరియు శాశ్వతమైన మరియు స్మారకస్థితి భాగమైనను శరీరం వలనను మరియు కర్మ యొక్క ప్రభావం వలన అది ప్రభావితము అవుతుంది మరియు అపవిత్రమవుతుంది. మరియు లోపం కలిగి ఉంటుంది. ఆత్మకు పుట్టుట, గిట్టుట లేదు. ఒక శరీరాన్ని విడిచి మరొక శరీరంలో చేరుతుంది.

నువ్వు తప్పక తెలుసుకోవలసినది మరియు అర్థం చేసుకోవలసినది ఏమిటంటే ఈ ఆత్మ చాలా పవిత్రమైనది మరియు శాశ్వతమైనది మరియు స్మారకస్థితిలో ఒక భాగము అని.

*ఆతా నానా తుమచీ । కరావయా సమజ సాచీ ।*
*ఫోడ్ కరూన్ విషయాంచీ । సాంగతో తే ఐకావే ॥*

*చైతన్య ఆహే త్రిగుణాత్మక్ । పారమార్థిక్ వ్యవహారీక్ ।*
*ఆణిక్ పహా ప్రతిభాసిక్ । హే వత్సా నారాయణ్ ॥*

*జైసా ఏకచీ దేహ జాణ్ । భోగితో అవస్థా తీన్ ।*
*వృద్ధ్ తారూణ్య బాలపణ్ । తోచ్ ప్రకార్ యేథీచా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 78–80)

ఓ నానా! ఇప్పుడు నీకు నిజము మరియు అబద్ధము గురించి విశదీకరిస్తాను. అందువలన నువ్వు అబద్ధము, అసత్యము, కానిది, గుర్తుపట్టవచ్చును. అందువలన నువ్వు నిజముకాని కామము, అత్యాశ అనేవి

తొలగించుకొనవచ్చును. మరియు ఈ యొక్క ఐహిక ప్రపంచం నుంచి అసత్యమైన వస్తువులను తొలగించుకోవచ్చును.

ఆత్మకు స్మారకస్థితి, తెలివి, వివేకము అనే మూడు రకాలైన ముఖ్యమైన గుణాలు ఉన్నాయి మరియు అన్ని ఆత్మలకు ఈ మూడు రకాలైన గుణాలు వుంటాయి. అవి పరమార్థికము (భగవంతుని వైపు) వ్యవహారికము (అనుభవము) మరియు ప్రతిభ (స్వయంప్రతిపత్తి).

ఈ మూడు లక్షణాలు, మనిషి శరీరము యొక్క 3 స్థితులు... అవి - బాల్యం, యవ్వనం మరియు వృద్ధాప్యం. ఈ శరీరం ఈ మూడు స్థితులలోంచి వెళుతుంది. అదే విధంగా ఈ ఆత్మకు కూడా మూడు గుణాలు వుంటాయి. ఓ నా పుత్రుడైన, నానా! ఇది చాలా జాగ్రత్తగా అర్థము చేసుకో.

*పారమార్థిక్ చైతన్యాచీ । జ్యా ఆత్మ్యా ఆలీ సాచీ ।*
*యోగ్యతా నానా తయాచీ । హెూత్ గణనా సాధూత్ ॥*

*జే సశాస్త్ర్ కరితీ వర్తన్ । త్యాజ్యాత్యాజ్య జాణూన్ ।*
*జ్యా ఆత్మ్యాలాగూన్ । వ్యావహారీక్ మ్హణావే ॥*

*జే అసత్యా సత్య్ మానితీ । జే అజ్ఞానపటలా ఝాంకలే అసతీ ।*
*నానా ఐశా ఆత్మ్యాప్రతీ । ప్రతిభాసిక్ మ్హణావే ॥*

*ప్రతిభాసిక్ తే అజ్ఞాన్ । వ్యవహారిక్ తే సజ్జన్ ।*
*పారమార్థిక్ తే సంత్ జాణ్ । పరి ఆత్మాచ కారణ్ అవఘ్యాసీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 81-84)

మనిషి యొక్క ఆత్మ, స్మారక స్థితి యొక్క నిజమైన గుణాలను కలిగి వుంటుంది. సాధువులు, మునులు ఆ శాస్త్రాలలో వున్న నియమాలు మరియు ఆధ్యాత్మికముగా ఉన్న నియమ నిబంధనలను, మార్గదర్శకాలను పాటిస్తారు.

చాలా జాగ్రత్తగా అనుసరిస్తారు. ఈ రకమైన ఆత్మలను పరమాత్మకమైన ఆత్మలు అని పిలుస్తారు. సాధారణంగా సాత్వికమైన ఆత్మ అని తెలుసుకుంటారు.

ప్రపంచ విషయాల మీద ఎక్కువ పరిజ్ఞానము ఉన్న ఆత్మ. తన ఆచరణీయమైన అవసరాల నిమిత్తము కొన్ని విషయాలు స్వీకరిస్తూ కొన్ని త్యజించే ఆత్మని వ్యవహారిక ఆత్మ అని, రాజసిక ఆత్మ అని పిలుస్తారు.

ఏ ఆత్మ అయితే, అబద్ధాన్ని నిజంగా తలుస్తుందో, ఎవరి ఆత్మ అయితే ఆధ్యాత్మికత భగంతుడి వైపు మళ్లదో, నిజాన్ని ఎవరు చూడలేరో ఎవరైతే బాహ్యప్రపంచంలోని వస్తువులపై ఆసక్తి చూపుతారో మరియు వాటితో మమేకమౌతారో అది ప్రతిభాసిక్ (ప్రభావితమైన) ఆత్మ, దానినే తామసిక ఆత్మ అని కూడా అంటారు.

ఓ నానా! ఏ ఆత్మకి అయితే ప్రతిభాసిక్ (తామసిక) గుణాలు కలిగి ఉంటుందో అది ఏమి తెలియని దానిగా అమాయకంగా ఉంటుంది మరియు జ్ఞానము ఉండదు.

ఏ ఆత్మ అయితే వ్యవహారికమైన గుణాలు కలిగి వుంటుందో (రాజసిక). అది సాధువైన ఆత్మ. సున్నితమైన ఆత్మ. ఏ ఆత్మ అయితే పరమార్థిక గుణాలు కలిగి వుంటుందో (సాత్విక) అది చాలా శుద్ధమైన ఆత్మ. ప్రతివారి యొక్క ఆత్మలు ఒకటే కాని ఆత్మలో నిభిడీకృతమైన గుణాల వల్ల, వాటిని మనము వివిధ రకాలుగా చూస్తున్నాము.

*పహా రాజా అధికారీ రాజ్‌దూత్ । యా అవఘ్యా తిఘాంప్రత్ ।*
*కారణ్ రాజ్‌సత్తా సత్య్ । పరి భిన్నత్వ్ తిఘాంంతాయీ ॥*

*రాజన్ బసాయా సింహాసన్ । గజ్‌పాలఖీ నానా యాన్ ।*
*రాజా స్వయిచ్ఛే కరూన్ । అవఘ్యాలాగీ వాగవితో ॥*

*రాజాజ్ఞేస్ అనుసరూన్ । అధికారీ వర్గ్ వర్తే జాణ్ ।*
*త్యాచ్యా ఇచ్ఛేస్ అవలంబూన్ । రాహోవే లాగతే రాజావరీ ॥*

*బజావణీ రాజాజ్ఞేసీ । రాజదూత్ కరితీ సాచీ ।*
*పరి త్యాంచ్యా ఇచ్ఛేచీ । గతి యేథే కుంఠీత్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 85–88)

ఓ నానా! పరిమార్థిక ఆత్మగా వుండడం వలన వచ్చే లాభాలు చెబుతాను విను. రాజు, మంత్రులు మరియు రాజ్యంలోని సేవకులు, నీకు తెలుసు. వారికి వివిధ రకములైన విధులు, హెూదాలు వుంటాయి. ఈ యొక్క తేడాకు కారణం పరిపాలించే శక్తి. ఆ కారణంగానే వారు ఈ మూడు రకాలైన స్థానాలలో ఉన్నారు.

రాజుగారు సింహాసనము మీద చక్కగా అధిష్టానుడై వుంటారు. వారు ఎక్కడికి వెళ్లాలన్నా ఏనుగు మీద, లేక రథము మీద లేక పల్లకి (మేన) మీద వెళతారు. రాజ్యం కూడా వారి యొక్క కోరుకున్న కోరిక మరియు ఆజ్ఞల మీద నడుస్తుంది. మంత్రులు అందరూ వారి ఆజ్ఞలు శిరసా వహిస్తూ దానిని అమలు చేస్తారు. ఇక ఆ రాజ్యంలోని సేవకులు, రాజు యొక్క దూతలు మాత్రమే. వారు రాజుగారి యొక్క ఆజ్ఞలు పాటించుట మాత్రమే వారి వంతు. అంతే కాని వారి యొక్క అభిప్రాయాలు, ఆజ్ఞలకు లోబడే ఉంటాయి.

*రాజసత్తేచ్యా ఆవరణాత్ । హీ వాగతే అవఘీ రయత్ ।*
*పరీ కారణ్ అవఘ్యాంప్రత్ । ఆహే ఏక్ రాజ్‌సత్తా ॥*

*రాజేపణ్ సచివపణ్ । దూత్‌పణ్ రయతపణ్ ।*
*హే అవఘే అవలంబూన్ । ఆహే రాజ్‌సత్తేవరీ ॥*

*రాజా అధికారీ రాజ్‌దూత్ । తైసేచ్ హీ అవఘీ రయత్ ।*
*యా సర్వాపాసూన్ ఖచిత్ । ఆహే భిన్న్ రాజ్‌సత్తా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 89-91)

రాజ్యములో ఉండే ప్రజలు ఆ రాజ్యాలలో ప్రభుత్వంచే విధించబడిన ఆదేశాలు మాత్రమే పాటిస్తారు. ఈ దొరతనానికి మూల కారణము, ఆ రాజ్యాన్ని నడిపే శక్తి మాత్రమే (రాజస శక్తి). రాజు, మంత్రి, సేవకులు అందరూ ఈ శక్తి మీద ఆధారపడి వుంటారు. ఈ ముగ్గురు అంటే రాజు, మంత్రి మరియు సేవకులు రాజ్యము యొక్క క్షేమము గురించి పని చేస్తున్నారు. కాని వారి కర్తవ్య నిర్వహణలో తేడాలు ఎందుకంటే రాజ్యములో వారికి ఇచ్చిన హక్కులు, అధికారాలు, విధులు మరియు పెత్తనం వారి యొక్క శాఖలు, విధులు లేక పాత్రలను బట్టి కర్తవ్య నిర్వహణ చేస్తుంటారు.

*ఏక్ రాజా మృత్ హెూతా । నష్ట్ న హెూయ్ రాజసత్తా ।*
*మ్హణూన్ తిచీ భిన్నకతా । ఉఘడ్ ఉఘడ్ దిసతే కీ ॥*

*పరీ తాదాత్మ్య రాజసత్తేసీ । జో హెూతీ నిశ్చయేసీ ।*
*రాజేపణ్ తయాసీ । లాధతే హా న్యాయ్ ఉసే ॥*

*స్వతః తీ రాజసత్తా । అవిక్రియ్ ఆహే సర్వథా ।*
*మాత్ర్ త్రిచా ఆధార్ పాహెూచతా । సర్వ్ కాహీ ఘడతసే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 92-94)

ఏదైనా కారణం వల్ల రాజు చనిపోయినను, ఆ రాజ్యము యొక్క అధికారము కొనసాగుతూనే వుంటుంది. ఆ రాజు మరణం వలన ఆ అధికారము ఆగిపోదు మరియు ఎవడైతే అందరితోను మమేకమై పోతాడో, ఆ రాజ్యాధికారములో ఒకడు అయిపోతాడో అతడు రాజు అవుతాడు. ఆ రాజ్యం

యొక్క రాజ్యాధికారము, తగ్గిపోదు, నశించిపోదు, శిధిలమైపోదు, కళంకంరాదు మరియు ప్రతివారు ఈ యొక్క అధికారము మీద ఆధారపడి ఉంటారు.

మరియు వారికి అప్పజెప్పిన విధులు మరియు వారి యొక్క పరిమితులకు లోబడి పనిచేస్తారు.

*తూ జో బైసతోస్ గాదీవర్ । తో రాజసత్తేచ్యా జోరావర్ ।*
*జో పంఖా వారీ తుజ్‌వర్ । తవ శిపాయీ నారాయణ్ ॥*

*తోహీ రాజసత్తేనే । పంఖా వారీ తుజవర జాణీ ।*
*తుమ్హా ఉభయతాలాగూనీ । కారణ సత్తా ఏకచీ ॥*

*పూర్ణ్ రాజసత్తేచా । అనుభవ్ రాజా ఘేత్ సాచా ।*
*తిచ్యా కాహీ అంశాచా । అనుభవ్ ఘేత్ అధికారీ ॥*

*త్యాహీ పేక్షా కమీ అంశ్ । లాధలాసే శిపాయాస్ ।*
*నుసత్యా తిచ్యా ఆశ్రయాంస । రాహూన్ రయత్ వర్తతే ॥*

*తైసే ఆత్మే పారమార్థిక్ । బ్రహ్మాసీ తాదాత్మ్య హోతీ దేఖ్ ।*
*మ్హణూన్ త్యాంనా బ్రహ్మసుఖ్ । పూర్ణ్ లాధే నారాయణ్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 95-99)

ఓ నానా! నీ యొక్క అధికారము కుర్చీ ఏదైతే నీవు ఇవ్వబడినదో, దేని మీద అయితే నువ్వు కూర్చుంటున్నావో (డిప్యూటీ కలెక్టరుగా) ఆ కుర్చీ యొక్క అధికారము, రాష్ట్రానికి చెందినది. దాని వలన నీ సేవకుడు, కానిస్టేబుల్, నీకు సేవ చేస్తుంటారు. నీ దగ్గర విధేయుడిగా ఉంటున్నాడు. నీకు విసురుతున్నాడు. నీవు పొందిన దొరతనము, నీవు ఎంత శక్తి మంతుడవో చెబుతుంది. నీకు వున్న అధికారము చెబుతుంది.

నీ దగ్గర ఉన్న కానిస్టేబుల్ కూడా దొరతనము ఉంటుంది. కాని వాడు ఒక పరిమితికి లోబడి అధికారము మరియు శక్తి కలిగి ఉంటాడు. మీ ఇద్దరికి కూడా అధికారము, శక్తులు ఉన్నాయి. కాని అధికారాలలో ఉన్న తేడాల వల్ల ఒకరు ఆ కుర్చీలో కూర్చున్నాడు మరియు అనుభవిస్తున్నాడు. ఇంకొకడు నుంచుని వారి అధికారి యొక్క ఆజ్ఞలు పాటిస్తున్నారు.

రాజు చాలా శక్తిమంతుడు తన యొక్క సంపూర్ణ అధికారానికి వాడే అధికారి. మంత్రులు మరియు ఇతర అధికారులు ఆ అధికారములో కొంత భాగము కలిగి వున్నారు. మరియు సేవకులు లాంటి భటులకు చాలా చిన్న అధికారాలు వుంటాయి. మామూలు ప్రజలు, వాటిని విధేయతతో స్వీకరించి ఆ అధికారాన్ని పాటించడం, నిర్వహించడమే వారి కర్తవ్యం.

రాజు తన రాష్ట్రము యొక్క అధికారంతో అందరిలోను మమేకమయి తన రాజ్యత్వాన్ని అనుభవిస్తాడు. అదే విధంగా పారమార్థిక (సాత్విక) ఆత్మ భగవంతునితో మమేకమై (శుద్ధమైన స్మారక స్థితి) ఐహిక, నిత్యమైన, శాశ్వతమైన ఆనందము మరియు సంతోషము పొందుతుంది.

*ఐసే ఐకతా గురుభాషణ్ । తో గోవిందాత్మజ్ నారాయణ్ ।*
*బోలతా ఝాలా కర్ జోడూన్ । త్యా సాయీ సమర్థాసీ ॥*

*నిరవయవ్ రాజసత్తేచే । అంశ్ కైసే పడతీల్ సాచే ।*
*అంశ్ పడతా తియేచే । నిరవయత్వ్ జాయీల్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 100-101)

శ్రీ సాయినాథుని యొక్క మాటలు వింటూ నానాచందోర్కర్ తన రెండు చేతులను జోడించి ఇలా అన్నాడు. ఓ సాయి సమర్థా!

ఆ దొరతనము యొక్క శక్తి నిరాకారము (రూపం లేనిది) మరియు నిర్వాయము (వస్తువు కానిది). అప్పుడు అది చిన్న భాగాలుగా ఎలా విభజించబడుతుంది? ఈ యొక్క పాలన అనేక భాగాలుగా విభజించితే ఆ నిరాకారం యొక్క మంచి గుణాలు పోతాయా?

*రాజసత్తా అభేద్ ఖచిత్ । పరీ విభాగాచీ యేతే ప్రచిత్ ।*
*తోచ్ న్యాయ్ చైతన్యాత్ । అనంతరూప్ దిసే జే ॥*

*త్యా సత్తేచే న అంశ్ పడతీ । పరి గ్రాహక్ భాగ్ పాడూన్ ఘేతీ ।*
*జైసీ త్యాచీ అసే శక్తీ । తో తితుకే ఘేతసే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 103-104)

సాయి ఈ విధంగా చెప్పారు. రాజ్యము యొక్క సార్వభౌమాధికారము విభజింపబడనిది. ఈ పరిపాలన అనేది పగలగొట్టలేనిది / విడగొట్టలేనిది. దానిని విభజించలేరు లేదా విడగొట్టలేరు. కాని దాని భాగాలు మరియు విభాగాలను కొంత మంది ప్రజలు గుర్తిస్తారు.

పరిశుద్ధమైన స్పృహ అంతులేనిది. దీనిని అర్థం చేసుకోవడం అనేది ఒక వ్యక్తి యొక్క శక్తి మీద ఆధారపడి ఉంటుంది. అతను ఎంత వరకు తెలుసుకుంటాడో మరియు పరిశీలిస్తాడో, అది అతని యొక్క జ్ఞానము మరియు గ్రహించే శక్తి మీద ఆధారపడి ఉంటుంది.

*ఘట్ బోల్కే రాంజణ్ । డేరా గేలా మాథణీ జాణ్ ।*
*యా అవఘ్యాత్ భరూన్ । ఆకాశ్ రాహిలే నారాయణా ॥*

*ఆకాశ్ జేవఢే నాందిత్ । త్యాపేక్షా థోడే కించీత్ ।*
*సామావలే రాంజణాంత్ । త్యాపేక్షీ ఘటాత్ కమీ ॥*

*గేల్యా బోలకీమాజీ జాణ్ । కమీ అసే త్యాహూన్ ।*
*ఆకాశాచే కా మ్హణూన్ । భాగ్ యేథే పడలే బా ॥*

*తీచ్ ఆహే యేథే స్థితీ । హే నానా ఆణ్ చిత్తీ ।*
*హే ఆత్మ్యాచే రూప్ నిశ్చితీ । తుజ్‌లాగే నివేదిలే ॥*

*హే జే అవఘే దిసతే జగత్ । తో మాయేచా ఖేల్ సత్య్ ।*
*మాయా బ్రహ్మ ఏక్ చిత్త్ । హేవూన్ బ్రహ్మాండ్ రచియేలే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 105-109)

ఒక పాత్ర గాని, కుండగాని విశాలమైన ఆకాశం క్రింద పెట్టినప్పుడు కాని, ఒక పెద్ద గుడారం ఏర్పాటు చేసినప్పుడు కాని, ఆకాశము ఇద్దరికి సమానంగానే వుంటుంది. అంటే దాని అర్థము ఆ పెద్ద గుడారానికి ఆకాశము మంచిగా ఉంటుందని, మరి ఆ చిన్న పాత్రకు మంచిగా ఉండదని కాదు. దీనికి అర్థము ఆకాశము ముక్కలు ముక్కలుగా అయిపోయిందని, అది ఎవరికైనను పక్షపాతము చూపిస్తుందని అర్థము కాదు.

ఆకాశము ఇద్దరిని సమానంగానే కప్పుతుంది. అట్లే స్వీకరించే వ్యక్తి యొక్క శక్తి సామర్థ్యాలు మరియు పరిమాణశక్తి, అది అతని శక్తి సామర్థ్యాల మీద ఆధారపడి ఉంటుంది.

ఓ నారాయణ! ఆకాశము మాదిరిగానే పరిశుద్ధమైన స్పృహ యొక్క ప్రవర్తన కూడా వుంటుంది. అది విడగొట్టబడలేదని, మరియు ఎవరి ఎడ కూడా పక్షపాతము లేనిది, అని నువ్వు అర్థం చేసుకో.

దేవుడు ఒక్కడే. ఇది అంతా మన అజ్ఞానము వలన రకరకాలుగా ఆలోచిస్తున్నాము మరియు ఈ అజ్ఞానము మాయ వలన ఏర్పడినదే. నువ్వు చూసే ఈ ప్రపంచము మాయ వలన ఏర్పడినది (భ్రమ). మాయ బ్రహ్మ

యొక్క శక్తి / అధికారముతో సమస్త విశ్వాన్ని సృష్టించింది.

*తే మ్హణే తో నారాయణ్ । సమర్థా హీ మాయా కోణ్ ।*
*కథీ కోణీ నిర్మాణ్ । కేలే ఇస్ తీ ఆహే కశీ ॥*

*జగాచే ఆద్య్ కారణ్ । ఆపణ్ కథిలే చైతన్య్ ।*
*జగ్ త్యాహూన్ నసే భిన్న్ । మగ్ హీ మాయా ఆలీ కశీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 110-111)

ఓ శ్రీ సాయినాథ! తమరు ఇంతకు ముందు చైతన్యం (భగవంతుడు) అనేది సమస్త సృష్టికి, ప్రపంచానికి, విశ్వానికి మూల కారణం మరియు చైతన్యం ఎక్కడ చూసినా వుంటుంది అది అన్ని చోట్లా వుంటుంది అని చెప్పారు.

చైతన్యం మరియు ప్రకృతి అనే ఈ రెండు ఒక్కటే. అవి వేరు వేరు కావు. మీరు ఇప్పుడు మాయను గురించి ప్రస్తావన ఎందుకు తీసుకువచ్చారు? ఈ మాయ అనేది ఎక్కడ నుంచి వచ్చింది? మాయ ఎవరు?

*మహారాజ్ బోలలే త్యావరీ । మాయా ఉదేలీ కైశాపరీ ।*
*తే మీ సాంగతో నిర్ధారీ । ఐక్ ఆతా ఏక్ చిత్తే ॥*

*త్యా చైతన్యాచీ జీ శక్తీ । తీచ్ మాయా నిశ్చితీ ।*
*తినే యా చైతన్యాప్రతీ । ఠాయీ ఠాయీ నటవిలే ॥*

*పరి నివడ్ కరూ జాతా । వేగలీ న హెూతీ సర్వథా ।*
*గలూ గోడీ నివడితా । జైసీ నానా నయే కీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 112-114)

శ్రీ సాయినాథుడు ఇలా చెప్పారు. ఓ నానా! మాయ అనేది ఏమిటి అనే దాని మీద శ్రద్ధగా విను. అది ఏ విధంగా ఏర్పడినది మరియు అది ఎందుకు

శక్తివంతంగా వుంటుంది అనే విషయాలు వివరిస్తాను వాటిని జాగ్రత్తగా విను.

మాయ అనేది చైతన్యంలో వుండే శక్తులలో ఒకటి. అది చాలా శక్తివంతమైనది మరియు మనకు ఈ బాహ్య ప్రపంచము మీద అవాస్తవమైన దృశ్యాలను సృష్టించి అది నిజము మరియు వాస్తవము, సత్యము, యదార్థమైనది అనే భ్రమను కలిగిస్తుంది.

మాయ భగవంతుడ్ని కూడా కప్పివేసి ఒక విధమైన నమ్మకాన్ని మనకు కలగజేస్తుంది. మాయే దేవుడు అనే భ్రమని, నమ్మకాన్ని మనకు కలిగిస్తుంది. మాయ చైతన్యంతో కలిసిపోతుంది. మనము పంచదార నుంచి తియ్యదనాన్ని ఎలా విడదీయలేమో, అదే విధంగా, మనము మాయను చైతన్యము నుంచి విడదీయలేము.

*వా సూర్య్ ఆణి ప్రభా త్యాచీ । పృథక్ కరితా న యే సాచీ ।*
*తీచ్ బ్రహ్మ ఆణి మాయేచీ । ఆహే స్థితీ చాందోర్కరా ॥*

*సూర్య్ ఆణి ప్రభా జాణ్ । శబ్ద్ జరీ భిన్న్ దోన్ ।*
*పరి ప్రభా సూర్య్ మిలోన్ । సూర్య్ ఆలా ఆకారా ॥*

*సూర్య్ ఆపుల్యా ప్రభేకరూన్ । ఆపులేచ్ జగా కరవితో జ్ఞాన్ ।*
*మాయా బ్రహ్మేత్ తోచ్ జాణ్ । ప్రకార్ ఆహే నారాయణా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 115-117)

ఏ విధంగా సూర్యుని యొక్క తేజోవంతమైన కాంతి కిరణాలు ఎట్లా కలిసి వుంటాయో అవి ఎట్లా విడదీయలేమో, అదే విధంగా మాయ మరియు భగవంతుడు ఒకరితో ఒకరు కలిసి వుంటారు. భగవంతుడు మరియు మాయను వేరు వేరుగా చూడలేము.

ఈ యొక్క కాంతిపుంజాలకు సూర్యుడు మూలాధారం. సూర్యుడు మరియు

వారి యొక్క శక్తివంతమైన కాంతి కిరణాలు అనేవి రెండు విడి అర్థాలు, పదాలు కావచ్చు, కాని వాటిని విడివిడిగా చూడలేము. ఒకటి కాకుండా రెండోది చూడలేము.

ఓ చందోర్కర్! సూర్యుడు తన స్థితిని వదన స్వరూపాన్ని, తన యొక్క కిరణాల ద్వారా ప్రపంచానికి ప్రదర్శిస్తున్నాడు. అదే విధంగా భగవంతుడు తన యొక్క ఉనికిని మరియు తన స్వరూపాన్ని మాయ ద్వారా ప్రదర్శిస్తున్నాడు. మాయ భగవంతునితో కలిసి వుంది. అందువలన మాయ కూడా ఉనికిలో ఉంది.

*పరి మాయా ఆహే సాంత్ । చైతన్య్ తే అంతాతీత్ ।*
*పరీ దోహేచే అనాదిత్వ్ । కాయమ్ ఆహే సర్వథా ॥*

*మాయా తీ ప్రకృతీ । చైతన్య్ పురుష్ నిశ్చితీ ।*
*యా దోహెూపాసూన్ ఉత్పత్తీ । ఝాలీ జగాచీ యా వత్సా ॥*

*ప్రకృతి పురుషాచే వివరణ్ । గేలా జ్ఞాన్‌రాజా కరూన్ ।*
*అమృతానుభవామాజీ జాణ్ । మోహనీ రాజప్రసాదే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 118–120)

చైతన్యము, మాయ అనేవి కూడా పూర్వకాలము నుంచి వస్తునవే కాని అవి అనంతమైనవి కాదు.

మాయ అనేది ప్రకృతి (సృష్టి) మరియు చైతన్యము అనేది పురుషాకారంలో వుంది (అంతరిక్షపు మనిషి). ఈ రెంటింటి యొక్క కలయికతోనే ఈ ప్రపంచము సృష్టించబడినది లేక ఏర్పడచబడినది.

ప్రకృతి మరియు పురుషుడు గురించి సంత్ జ్ఞానేశ్వరి వ్రాసిన అమృతానుభవము అనే పుస్తకంలో చాలా వివరంగా వివరించారు (భగవంతుని

గురించిన జ్ఞానము లేక జ్ఞానేశ్వరి) వారు మాయ గురించి చైతన్యం గురించి చాలా చక్కగా వివరించారు. జ్ఞానేశ్వరి యొక్క గ్రంథాన్ని నేవాస గ్రామంలోని మోహని రాజ్ (శ్రీవిష్ణు) గుడిలో రచించారు.

*మ్హణూన్ ఆతా తయాచీ । పునరుక్తి న మీ కరీ సాచీ ।*
*ఫక్త్ త్యా ఆత్మజ్ఞానగుహేచీ । ఓలఖ్ దేతో కరూన్ ॥*

*జే జే త్యా గుహేత్ । గేలే గే న యేతీ పరత్ ।*
*తే గుహాచ్ హేవూనియా తేథ్ । ఆనందానే రాహతీ ॥*

*పురుష్ అవఘ్యాచా కారణ్ । మాయా హే కార్య్ జాణ్ ।*
*యా మాయేచే మహిమాన్ । అగాధ ఆహే నారాయణా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 121-123)

నేను ప్రకృతి మరియు పురుషుడి గురించి మళ్ళీ మళ్ళీ ప్రస్తావించను. నేను నీకు ఆత్మజ్ఞానమనే గుహని మాత్రమే చూపిస్తాను (ఆధ్యాత్మిక జ్ఞానము). ఎవరైతే ఆధ్యాత్మిక జ్ఞానము అనే గుహలో ప్రవేశిస్తారో వారు ఈ ప్రపంచంలో వెనక్కి తిరిగి రారు. ఈ ఆధ్యాత్మిక జ్ఞానము అనే గుహలో ఆనందము మరియు సంతోషము ఉంది.

పురుషుడు (దైవము) ఈ యొక్క ఐహికమైన ఆనందమునకు మరియు సంతోషానికి మూల కారకుడు. ప్రకృతి అనేది ఈ బాధలకు మరియు విచారానికి కారణము. ఓ చందోర్కర్! భగవంతుని యొక్క మాయ చాలా ప్రభావితమైనది. మార్చే శక్తి కలిగి వుండేది. అది నిజమైనదిగా కనబడుతుంది. అది అందరిని ప్రభావితము చేస్తుంది.

*మీ గోమ్యా తిమ్యా అమకా కోణీ । హే జే వాటతీ నానా మనీ ।*
*తే మాయేచ్యా యోగానే । అసత్యాభాస్ హెూతసే ॥*

*మాయేనే వేధిల్యా పూర్ణ్ । సత్యాచే న రాహే భాన్ ।*
*మాయేమాజీ దోన్ గుణ్ । ఆహేత్ తే ఐకా ఆతా ॥*

*జే ఆహే త్యా ఝూకణే । జే నాహీ తే భాసవిణే ।*
*త్యా మాయేచ్యా యేగానే । భ్రమిత్ హెూతో జీవ్ హా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 124-126)

మాయ వలన ఒక వ్యక్తిలో ఇది నాది, ఇది నేను, అది నీది, ఇది నాది కాదు.. ఇటువంటి రకరకాలైన ఆలోచనలు భావాలు మదిలో పుడతాయి. మనస్సులో ఉద్భవిస్తాయి. మాయ అనేది అసత్యమైన వస్తువులను కూడా అంటే అక్కడ లేనివాటిని కూడా నిజము మరియు సత్యము, అనే భ్రమని కలిగిస్తాయి. మాయ అనేది తన వలలో ప్రతి వ్యక్తిని కట్టిపడేస్తుంది. మరియు అతనిని గుడ్డివాడిగా చేస్తుంది. అందువలన ఆ వ్యక్తి, తన ఆలోచనా శక్తిని కోల్పోతాడు మరియు నిజాన్ని చూడలేడు.

మాయకి రెండు గుణాలు ఉన్నాయి. మొదటిగా అది మనస్సుని చీకటితో కప్పివేస్తుంది మరియు ఆ వ్యక్తి అసలైన నిజాన్ని చూడలేడు మరియు గుర్తించలేడు. ఆ వ్యక్తి తాను అన్నీ చేయగలవాడినని, తాను చాలా శక్తివంతుడినని ఆలోచిస్తుంటాడు. రెండవది, అది ఒక వ్యక్తిని, నిజాన్ని గురించి తికమక పెడుతుంది. అది తప్పుడు విషయాలను నిజమైనవిగా చూపిస్తుంది. అక్కడ లేని వస్తువులను ఉన్నట్టుగా భ్రమింపజేస్తుంది. మాయ వలన ఈ యొక్క జీవరాశులు తికమకపడతాయి మరియు అపార్థము చేసుకొంటాయి. ఈ మెరిసే ప్రపంచము నిజమైనది గాను, భగవంతుడు నిజము కాని వాడుగాను కనపడతాడు.

ఏక్యా మజురాస్ పడలే స్వప్న్ । కీం మీ రాజా ఝూలో మ్హణూన్ ।
యేథే ప్రథమతః మజూరపణ్ । త్యాచే ఝూకితే మాయేనే ॥

వాస్తవిక్ నసతా రాజేపణ్ । తే త్యా మాయేనే భాసవిలే జాణ్ ।
తైసే బ్రహ్మాస్ ఝూకూన్ । జగాత్ మాయా దావితసే ॥

వస్తుతః హే నోహే జగత్ । ఏక్ చైతన్య్ వస్తు సత్ ।
పరి మాయేములే ఆలే ప్రతీత్ । జగత్ ఆహే మ్హణూనీ ॥

జగతాసహ్ జగతాచే । విషయ్ అవఘే అసత్య్ సాచే ।
పరి తే సత్య్ వాటూన్ జగతాచే । అకల్యాణ్ కరితాత్ ॥

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 127-130)

ఒక కూలి వాడు తాను రాజునని కలకంటాడు. కాని వాస్తవంలో అతను ఒక కూలివాడు మాత్రమే. భ్రమ (కల) అనేది వాస్తవాన్ని అతని నుంచి కప్పి పుచ్చుతుంది. ఎలాగంటే అతను రాజు అని కూలివాడు కాదని. కాని నిజానికి అతడు రాజు కాడు. అదే విధంగా మాయ అనేది తను రాజు అనే అబద్ధమైన కృత్రిమ భ్రమను కలిగిస్తుంది. అది నిజమైనది కాదు.

మాయ అనేది భగవంతుణ్ణి కూడా కప్పివేస్తుంది. దాచివేస్తుంది మరియు ప్రపంచానికి తనకుతాను మెరుపుకాంతులతోను ఇతరులను ఆకర్షించే అందంతోను తానే భగవంతుడిగా చూపిస్తుంది.

ఈ ప్రపంచము నిజమైనది కాదు. సత్యమైనది కాదు. భగవంతుడు (చైతన్యం) మాత్రమే నిజమైనది, మరియు సత్యమైనది. మాయ వలన (భ్రమ) ఈ ప్రపంచము నిత్యమైనది మరియు సత్యమైనదిగాను, నిజమైనదిగాను కనిపిస్తుంది.

ఈ ప్రపంచము మనకు కనపడే రూపానికి వేరుగా వుంది. కనపడే దానికి అసలు ప్రపంచానికి తేడా వుంది. ఈ ప్రపంచంతో పాటు ఈ ప్రపంచంలో జరిగే వ్యవహారాలు, కార్యక్రమాలు అన్ని కూడా అసత్యమైనవి. ఈ ప్రపంచము సత్యమైనదిగా, నిజమైనదిగా ప్రజలకు కనిపించవచ్చును. కాని అది నిజము కాదు. అది పూర్తిగా అబద్ధము. ఈ తప్పుడు నమ్మకము అనేది మనిషి ఆత్మకు మంచిది కాదు.

*యాసాఠీచ్ ఆవరణ్ । టాక్ మాయేచే జ్ఞానేకరూన్ ।*
*మగ్ దిసేల్ శుద్ధ్ చైతన్య్ । తూచ్ అవఘా మ్హణోనీ ॥*

*పాణ్యాచే గేల్యా గఢూలపణ్ । జైసే దిసతే శుద్ధ్ జీవన్ ।*
*తైసే మాయేచే గఢూలపణ్ । టాకిత్ చైతన్య్ దిసేల్ కీ ॥*

*త్యా సద్వస్తుచీ ఉపాసనా । తువా కరావీ నారాయణా ।*
*హేచ్ మాఝే అవఘ్యాంనా । ఆహే ఆతా సాంగణే ॥*

*ఆత్మా తీచ్ సద్వస్తు । హా అధ్యాత్మాచా మెహాయ్ హేతు ।*
*తో ఆత్మా జాణూన్ తూ । హ్యాచ్ జన్మీ ముక్త్ వాహావే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 57, శ్లోకము 131-134)

ఓ చందోర్కరా! తెలివిగా వుండు, నిజమైన జ్ఞానాన్ని గురించి నిన్ను నువ్వు తెలుసుకో, అర్థము చేసుకో, చదువుకో, మాయ అనే అజ్ఞానము అనే పొరని తొలగించుకో. భగవంతుని యొక్క జ్ఞానము మరియు పవిత్రమైన, పరిపూర్ణమైన, పరిశుద్ధమైన, జ్ఞానంతో, ఈ అజ్ఞానమనే మాయ పొరలు తొలగించుకో. అప్పుడు మాత్రమే నువ్వు దేవుడిని కనుగొనగలవు మరియు భగవంతుని చూడగలుగుతావు.

అపరిశుభ్రమైన మట్టి నీళ్ళలోంచి తొలగించినప్పుడే, మనము నీళ్ళను చాలా శుద్ధముగా, స్పష్టముగా చూడగలుగుతాము. అదే విధంగా మాయ అనే మురికిని తొలగించినట్లయితే (మాయ) పరిశుద్ధమైన స్మారకస్థితి స్వచ్ఛముగా స్పష్టంగా కనపడగలదు. ఈ యొక్క స్వచ్ఛమైన స్మారకస్థితి అనేది ముఖ్యమైన కారణం, భగవంతుడు సర్వశక్తివంతుడు, అసలైన అర్హమైన, నిజమైనవాడు. మనము చేసే పూజలకు అర్హమైనవారు.

ఓ చందోర్కర్! నేను చెప్పేది జాగ్రత్తగా విను, అందరు కూడా ఆ యొక్క మూల శక్తిని ప్రార్థించాలి, అతడే సర్వశక్తివంతుడైన భగవంతుడు. ఆత్మ అనేది మూలము, అత్యుత్తమ స్థితి భాగములోని ఒక చిన్న భాగము మాత్రమే. మరియు ఈ ఆత్మ యొక్క ముఖ్యమైన పని భగవంతుని గురించి తెలుసుకోవడమే. సరియైన మరియు నిర్మాణాత్మకమైన ప్రయత్నాలు శరీరము చేయడం వలన, ఈ ఆత్మకు ఆ భగవంతుని గురించి తెలుసుకోవడానికి సహాయము చెయ్యగలదు. అందువలన అజ్ఞానము అనే పొరను తొలగొంచు మరియు నీ ప్రయత్నము కొనసాగిస్తూ, ఆత్మ పరిజ్ఞానం గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించు.

ఇప్పుడు నువ్వు నా మాటలు వినినట్లయితే అమలుపరిచినట్లయితే, నువ్వు తప్పక ముక్తిని సాధించగలవు. నీ హృదయములో ఆ భగవంతుని గురించి జ్ఞానాన్ని పదిలపరుచుకో, ఎప్పుడు భగవంతుని గుర్తుంచుకో మరియు నా సూచనలు ప్రతి నిమిషము పాటించుము.

**శ్రీ సద్గురు సాయినాథార్పణమస్తు । శుభం భవతు**

# నాలుగవ అధ్యాయము

## ఉపోద్ఘాతము

**భ**గవంతుని పట్ల ప్రేమ, విశ్వాసం, విధేయత, నిబద్ధత మరియు అంకితము అనేవి కలిగినట్లయిన దానిని భక్తిగా భావించవచ్చును. సద్గురువులు బోధిస్తారు, నేర్పిస్తారు మరియు పవిత్రమైన, పరిశుద్ధమైన పూర్ణ భక్తిమార్గము వైపు మనల్ని ప్రోత్సహిస్తారు. వారి దృష్టిలో భగవంతునితో సంబంధము ఏర్పరచుకొనుటకు భక్తి ఒక్కటే మార్గము. ఎక్కడైతే భక్తిలో పరిపూర్ణత, స్వచ్ఛత మరియు అంకితభావము వుంటుందో, అక్కడ భగవంతుని యొక్క ఆశీర్వచనములు మన మీద అనుకోకుండా, స్వయంచాలకంగా కురుస్తుంది.

భక్తికి సంబంధించిన సేవలు భగవంతుని యొక్క ఆశీర్వచనములు అందు కోవడానికి మార్గాలు. సద్గురువు యొక్క ఆశీర్వచనములు లేకుండా మనము స్వచ్ఛమైన భగవంతుని సేవలు చెయ్యలేము. సద్గురువులు తమకు తాము ఆత్మానుభవము పొందినవారు. తమను తాము తెలుసుకున్నవారు మరియు ఈ భూమి మీద వీరు ప్రజలను పరిశుద్ధులను చెయ్యుటకు మరియు ఆశీర్వదించడానికి వచ్చారు.

నిత్య జీవితంలో, మనము బాహ్యమైన, ఐహికమైన వస్తువుల గురించి వెదుకుతుంటాము. మనకు కావలసిన దానికంటే ఎక్కువగా వెతుకుతుంటాము.

భగవంతుడు మనకు  కావలసినవి అన్ని సృష్టించి ఇస్తున్నాడు.

పుండలీకరావు, శ్రీ సాయినాథుని ఎప్పుడైతే తను చేసిన తప్పుకు క్షమాపణ అడిగాడో, శ్రీ సాయినాథుడు వెంటనే దయతలచి ప్రేమతో మరియు కరుణతో పుండలీకరావును క్షమించారు మరియు వారిని ఆశీర్వదించారు.

సద్గురువులు భక్తులలోని పవిత్రమైన, పరిశుద్ధమైన ప్రేమను చూస్తారు. అంతేకాని వారిని కులము, మతము, జాతి, ప్రాతిపదిక మీద వేరు వేరుగా చూడరు. వారు భగవంతుడు అన్ని మతములలోను ఉన్నారని, అన్ని మతాలు భగవంతుని వైపు తీసుకెళతాయని, ఆ భగవంతుడు ఒకడేనని వారి విశ్వాసం. వారి యొక్క ఉద్దేశ్యము మరియు విషయము ఒక్కటే. భక్తులలో భక్తిభావము కలిగించి వారిని పవిత్రమైన, స్వచ్ఛమైన, భక్తి మార్గములో నడిపించుటయే వారి ధ్యేయము.

మనమంతా రెండు చేతులు జోడించి ఆ సాయినాథుని మన తప్పులను క్షమించమని మరియు వారి చల్లని కరుణాకటాక్షాలు మన మీద వుండాలని, మనల్ని పవిత్రమైన భక్తిమార్గంలో నడిపించడానికి ఆశీర్వదించమని, ప్రార్థిస్తూ ఈ నాలుగవ అధ్యాయము యొక్క పారాయణం మొదలు పెడదాము. ఇందులో నాలుగు రకాలైన కథలు, అనేక సంభాషణలు ఉన్నాయి. అవి స్వచ్ఛమైన భగవంతుని సేవకు గురించినవి.

**జై శ్రీసాయి**

**జ్ఞానేశ్వరి**

# స్వచ్ఛమైన భగవత్‌భక్తి

## శ్రీ సాయి - చాంద్‌పాటిల్ కథ

*అసో ఏకే దివశీం ఏక్ యవన్ । చాంద్‌భాయీా మ్హణూన్ ।*
*ఆలా కాననాలాగూన్ । శోధ్ అశ్వాచా కరావయా ॥*

*తో ఏకా వృక్షాతలీం । హీ అనాథాంచీ మావులీ ।*
*చాంద్‌భాయీానేం పాహిలీ । పరి మానసీం దచ్‌కలా ॥*

*త్యాస వాటలేం ఐశా రీతీం । కీం హా మానవ్ నసావా నిశ్చితీ ।*
*యక్ష్ వా వనదేవ నిగుతీం । వా భూత్ పిశాచ రాక్షస ॥*

*యా నిబిడ కాంతారా । మనుష్యాచా కోఠూన్ వారా ।*
*దుర్దైవానేం ఘాలా ఖరా । ఘాతిలా హా మజవర్ ॥*

*ఆతాం కాయ కరావేం । యా భయేం కోఠేం జావేం ।*
*ఘోడేం చుకలేలేం పాహోవేం । కవణ్యా ఠికాణీం హాయ్ హాయ్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 14-18)

ఒక రోజు ఒక గ్రామస్థుడు ఔరంగబాద్ వద్ద గల కీకారణ్యములోంచి తన గ్రామమైన దూప్‌కేరాలోని తన ఇంటికి వెళుతున్నాడు. ఇది ఔరంగాబాద్‌కి 30 కి.మీ. దూరంలో ఉంది. అతని పేరు చాంద్‌పాటిల్. అతను మూడు నెలల క్రితము తన గుర్రాన్ని పోగొట్టుకున్నాడు. అరణ్యంలో దాని గురించి వెతుకుతున్నాడు. ఎటువంటి ప్రయోజనం కనిపించలేదు. ఒక రోజు ఒక మామిడి చెట్టు క్రింద ఒక యువకుడైన ఫకీరుని చూశాడు, ఆశ్చర్యపోయాడు. వెంటనే అతని మనస్సులోకి వివిధ రకాలైన ఆలోచనలు వచ్చాయి.

అంత చిన్నవయస్సులో ఆ కుర్రవాడు అంతటి దట్టమైన అరణ్యంలో ఎలాగ వుంటున్నాడు? అతను ఎవరై ఉంటాడు? దారి తప్పిన ప్రజలను రక్షించడానికి వచ్చిన రక్షకుడా లేక అరణ్యంలోకి తీవ్రమైన తపస్సు చెయ్యడానికి (మునివర్యుడా) వైరాగ్యము చెంది వచ్చిన మునివర్యుడా? అలాగే ఇంకొక ఆలోచన కూడా అతని మనస్సులోకి వచ్చింది. ఇది అభయారణ్యం. ఇక్కడ మనుషులు జీవించలేరు. ఈ వ్యక్తి ఒక ఫకీరులాగ కనబడుతున్నాడు. మామూలు మనిషి కాడు.

అతడు భగవంతుడా? లేక ఒక దెయ్యమా? ఇది అతని దురదృష్టమా? రూపంలో వచ్చి మోసం చెయ్యడానికి అతని మీద దాడి చెయ్యడానికి వచ్చిందా? అనేక ఆలోచనల తరువాత, అతడు ఫకీరే, మానవుడు మాత్రం కాదు అనే నిర్ణయానికి వచ్చాడు. ఏదో ఆపద సంభవించబోతుంది కాబట్టి తన ప్రాణాల్ని రక్షించుకోవడానికి తప్పకుండా పరిగెత్తాలి అని అనుకున్నాడు.

*ఐసా విచార్ కరూన్ పాహీ । పలూం లాగలా చాంద్‌భాయీ ।*
*తేం పాహూన్ బాబాసాయీ । ఐశా రీతీం బోల్‌లే ॥*

*అరే మీ నస్సే భూత్ ప్రేత్ । వా వనదేవ్ యక్ష్ సత్య్ ।*
*గరీబ్ ఫకీర్ యా వనాంత్ । యేవూనియాం బైసలోం ॥*

*యే యే బాపా మజ్‌పాశీం । ఉగేం న భ్యావేం మానసీం ।*
*యే ఆతాం చిల్‌మీసీ । బసూన్ ఓఢూం దోఘేజణ్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 19-21)

ఆ ఆలోచనలతో అక్కడ నుంచి పారిపోసాగాడు. చాంద్‌పాటిల్, అలా పారిపోవడం చూసి, ఫకీర్ బిగ్గరగా అన్నాడు.

"నేను ఈ అడవికి భగవంతుడిని కాను, మరియు దెయ్యాన్ని కూడా కాదు. నేను ఒక సాధారణమైన ఫకీరుని మాత్రమే. నేను ఈ చెట్టు క్రింద సేదదీరడానికి వచ్చాను.

నన్ను చూసి బెదిరిపోవద్దు మరియు భయపడవద్దు. ఇలా వచ్చి నా ప్రక్కన కూర్చో. మనము ఇద్దరము ఇక్కడ కూర్చుని ఈ యొక్క చిలుము పీలుద్దాము" (మట్టి గొట్టము) అని అన్నాడు.

*ఐసేం సాయీ బోలతాం । చాంద్‌భాయీచియా చిత్తా ।*
*వాటతేం ఝాలేం తత్వతా । సమాధాన్ థోడేంసేం ॥*

*భీత్ భీత్ జవల్ గేలా । తమాఖూచా చురా కేలా ।*
*ఆణి చిలమీంతా ఘాతిలా । ఛాపీ లావూన్ బుడాసీ ॥*

*హీ ఘ్యా భర్‌లీ చిలీమ్ సాయీ । పరి విస్తవాచీ సోయ్ నాహీం ।*
*చకమక్ రాహిలీ గృహాఠాయీం । పుఢీల్ తతూర్ద్ తుమ్హీ కరా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 22-24)

ఫకీరు యొక్క మాటలు విని, చాంద్‌పాటిల్‌కు కొంత ఊరట కలిగింది. నమ్మకము, విశ్వాసము కలిగింది. తాను రక్షించబడినానని ఆనందపడ్డాడు.

చాంద్‌పాటిల్ చాలా నెమ్మదిగా ఫకీరు వద్దకు వెళ్లాడు, క్రింద కూర్చున్నాడు. అతడు పొగాకుని నలిపాడు మరియు ఆ గొట్టాన్ని నింపాడు. ఆ యొక్క చిలుముని వెలిగించడానికి అతనికి నిప్పు కావాల్సివచ్చింది.

చాంద్‌పాటిల్ ఫకీరుతో అన్నాడు. "చిలుము తయారు అయ్యింది. కాని దానిని వెలిగించడానికి బొగ్గు కణికలు లేవు. నేను ఎప్పుడు నిప్పు వెలిగించడానికి చెకుముకి రాయిని సిద్ధంగా వుంచుకుంటాను. కాని దానిని నేడు ఇంట్లో మరిచిపోయాను. అందువలన నువ్వు దయచేసి ఈ చిలుము వెలిగించడానికి

నిప్పుని ఇచ్చి సహాయం చెయ్యి" అని.

*ఐసేం ఐకతాం తద్భాషణ్ । మహారాజ్ వదలే హంసూన్ ।*
*తుమ్హాం ప్రాపంచికాంలాగూన్ । అడ్చణీనేం వ్యాపిలేం ॥*

*తుమ్చీం సుఖేం అవఘీం అస్నీం । గరజ్ దుసన్యాచీ నిశిదినీం ।*
*లాగతే తుమ్హాం మ్హణూనీం । హీన జన్మ తుమచా హెూ ॥*

*విస్తవాచేం ఆదికరన్ । జేం తేజ తేం రాహిలేం వ్యాపూన్ ।*
*యా బ్రహ్మాండాలాగూన్ । మగ్ చింతా కశాచీ ॥*

*ఐసేం బోలూన్ ఆపటీలా । హాతామధీల చిమటా భలా ।*
*జ్యాయోగేం ప్రగట్ ఝాలా । వన్హీ తయా కాననాంత్ ॥*

*ఆణి తో నిఖారా చిల్మీవరీ । ఠేవితే ఝాలే సాక్షాత్కారీ ।*
*ఛాపీ దిలీ ఫేంకూన్ దురీ । ధిక్కారయుక్త ముద్రేనేం ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 25–29)

చాంద్పాటిల్, నిప్పు గురించి వేడుకొనుట చూసి, ఆ ఫకీరు నవ్వి ఈ విధంగా చెప్పారు. "నీ కంటూ స్వంతము ఏమీ లేదు. పైగా నువ్వు ఇతరులమీద ఆధారపడుతున్నావు. నువ్వు ఇప్పుడు ఏమైతే కలిగి వున్నావో అది ఇతరుల నుంచి అప్పుగా తీసుకున్నదే. ప్రతిరోజు నీకు ఇతరుల సహాయము కావాలి. నిన్ను చూసిన తరువాత, ఒక మనిషికి వుండవలసిన పద్ధతులు నీ వద్ద లేవని నాకు అనిపిస్తుంది.

ఈ ఒక్క అగ్నికి మూలము సూర్యుడు మరియు అతని యొక్క శక్తి ఈ విశ్వమంతా వ్యాపించి వుంది. అందువలన అగ్ని గురించి నువ్వు ఎందుకు ఆందోళన చెందుతున్నావు?" అని.

ఇది చెప్పిన తరువాత, ఆ ఫకీరు తన చిమ్టాతో (పటకారుతో) రాయి నేల మీద గట్టిగా, బలంగా కొట్టారు. అంత ఆ రాయి లోంచి చిన్న నిప్పు కణం తీసి, చాలా నెమ్మదిగా చిలుములో పెట్టారు.

ఈ పని చేస్తున్నప్పుడు ఆ ఫకీరు కొంచెం అసహనంతో చిలుము వెలిగించడంలో అసమర్థత చూపిన చాంద్‌పాటిల్ వైపు చూసారు. నెమ్మదిగా అన్నారు "మనుషులు, మనిషిలాగే వుండాలని కోరుకుంటాడు మరియు వారి యొక్క వనరులను తగ్గించుకొంటారు; అంటే తక్కువగా ఉపయోగించుకొంటారు. వారి యొక్క శక్తి సామర్థ్యాలు పూర్తిగా వినియోగిస్తే, వారు భగవంతుడు కావచ్చును, మరియు అంతులేని శక్తిని పొందవచ్చును."

కాని దురదృష్టవశాత్తు, మనుషులు ఈ యొక్క బాహ్య ప్రపంచంలోని విషయాలపై ఆసక్తి పెంచుకుంటున్నారు. అందులో భాగస్తులైపోయారు మరియు వాటితో కాపురం చేస్తున్నారు. మనుషులు అనంతమైన శక్తిని సంపాదించ డానికి కావలసిన శక్తి సామర్థ్యాలు పెంచుకోవలసిన అవసరముందని కోరుకుంటున్నాను. కాని వారు ఈ మార్గంలో ముందుకు వెళ్లడం లేదు" అని ఆ విధంగా ఫకీరు, ఈ భౌతికమైన ప్రపంచంలో గల జీవుల యెడ జాలిని చూపించారు.

*తేం పాహతాం చాంద్‌భాయీ । చకిత్ ఝాలా మనాఠాయీం ।*
*ఆణి సద్భావేం లేవిలీ డోయీ । సాయీచరణీం తత్కాల్ ॥*

*మహారాజ్ ఆపులా అధికార్ । ఖచిత్ ఆహే మహా థోర్ ।*
*ఆపన్ సాక్షాత్ పైగంబర్ । మమ సుకృతేం భేటలాం ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 30–31)

అప్పటికి చాంద్‌పాటిల్‌కి ఆ ఫకీరు యొక్క అసామాన్యమైన, అద్భుతమైన

శక్తులు అర్థమయ్యాయి. చిన్నవాడైన ఫకీరు యొక్క పాదాల వద్ద వంగి ఎంతో గౌరవంతో, ఈ విధంగా అన్నాడు చాంద్‌పాటిల్

"ఓ మహారాజా! మీకు అసాధారణమైన శక్తులు ఉన్నాయి. ఆ స్వర్గములో వున్న దివ్యమైన శక్తులు అన్ని మీ వద్ద ఉన్నాయి. ఆ ప్రవక్త యొక్క నిజమైన ప్రతినిధివి నీవు. భగవత్స్వరూపమైన అవలియా (ముస్లీమ్ సాధువు) వంటి నిన్ను కలియడము నా అదృష్టంగా భావిస్తున్నాను."

*సమర్థా మీ చార్ దివస్ । హిండతోం యా కాననాస్ ।*
*శోధాణ్యా మమ అశ్వాస్ । తహానభూక్ సోసూనియాం ॥*

*ఘోడా మార్ఝా చార్‌శాంచా । తుర్కీ భరధాంవ్ చాలీచా ।*
*కోశ్ అవఘ్యా సద్గుణాంచా । అశ్వ్ ఆసూన్ హెూతా కీం ॥*

*తో చుక్‌లా మ్హణూన్ । మశీ న లాగే గోడ్ అన్న్ ।*
*మీం హేం శోధిలేం కాననన్ । పరీ థాంగ్ లాగేనా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 32-34)

ఓ సర్వశక్తిమంతుడా! నీళ్ళు, ఆహారము లేకుండా తప్పిపోయి తిరుగుతున్న నా గుఱ్ఱం గురించి నేను అరణ్యంలో నాలుగు రోజులు బట్టి వెదకుచున్నాను. ఆ గుఱ్ఱం ఖరీదు 400 రూపాయలు. అది టర్కీష్ జాతికి చెందిన గుఱ్ఱం. చాలా వేగంగా పరిగెడుతుంది మరియు ఒకే పరుగులో నలభై కోసులు (అంటే ఎనభై మైళ్ళు), ఎక్కడా ఆగకుండా పరిగెడుతుంది.

ఆ గుఱ్ఱానికి చాలా మంచి గుణాలు ఉన్నాయి. అటువంటి గుఱ్ఱము ఎక్కడైనా దొరకడం దుర్లభము. నేను దానిని పోగొట్టుకున్నాను. ఈ భారీ నష్టం వలన నేను చాలా కృంగిపోయాను మరియు కలత చెందుతున్నాను.

నాకు త్రాగాలని కాని తినాలని కాని అనిపించటం లేదు. గత నాలుగు రోజుల బట్టి నేను ఒక అన్నం మెతుకుకూడా తినలేదు. నేను నా గుర్రం గురించి అన్ని స్థలాలు, అన్ని మూలలూ వెతుకుతున్నా ఎటువంటి ఫలితం లేకుండాపోయింది. నా గుర్రం వెనక్కి వచ్చేవరకు ఈ చిలుము, పొగ త్రాగాలని అనిపించటం లేదు. ఆ కోరిక కూడా లేదు" అని.

*జా తేం పాహా కుంపణ్ । దిసతేం నా తుజ్‌లాగూన్ ।*
*త్యాచ్యా ఆడ్ ఖాతో తృణ్ । తుఝా ఘోడా యేధవాం ॥*

*యత్కించిత్ ఘోడ్యాసాఠీం । తూం ఏవఢా ఝాలాస్ కష్టీ ।*
*నాశవంతాచీ హావ్ మోఠీ । తుమ్హాం ప్రాపంచికాంనా ॥*

*పోర్ చుకతాం రడత్ ఫిరతాం । ఘరచీ నిఘూన్ గేల్యా కాంతా ।*
*ఆశృ నయనీం ఢాతితాం । హాత్ లావూన్ కపాలాస్ ॥*

*చోరీ ఝాల్యా బడవితాం ఊర్ । వా వస్తీనేం పేటతాం ఘర్ ।*
*చునా ఘూలూన్ మన్‌గటావర్ । శంఖవాద్య వాజవితాం ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 36-39)

ఆ పకీరు, అతని మీద దయ తలచి, జాలిపడి, చాందీతో అన్నారు. "చాందీ! ఆ ప్రక్కనున్న పొదల్లోకి వెళ్ళు. నీ గుర్రం అక్కడ గడ్డి మేస్తుంది. వెళ్లు. అక్కడ నీకు కనిపిస్తుంది."

నువ్వు ఒక సామాన్యమైన గుర్రం గురించి చాలా ఆందోళన పడుతున్నావు. మీలాంటి ప్రాపంచిక వ్యక్తులు స్వల్పమైన, చిన్నవైన అనవసరమైన విషయాలను గురించి ఇబ్బంది పడతారు. అంత ప్రాముఖ్యము లేని వ్యర్థ విషయాల గురించి మరియు నశించే విషయాల గురించి ఇబ్బంది పడతారు.

మీరు అందరు కూడా భౌతిక వాద మనుష్యులు. మీ పిల్లలు కొద్దిసేపు కనబడకపోతే మీరు వారి గురించి ప్రతి మూలలు, ప్రదేశాలు వెదుకుతారు. మీ భార్య కనిపించకపోతే, లేక వదిలిపెట్టి వెళ్లినట్లయితే, ఆవిడ గురించి అరచి ఎప్పుడూ గోల పెట్టి ఏడుస్తారు. చిన్న బాధలకు కూడా ఎంత ఇబ్బంది పడతారు.

మీ ఇంట్లో నుంచి ఏదైనా దొంగిలించబడితే, మీరు చాలా బిగ్గరగా అరుస్తారు. మీ ఇంటికి నిప్పు అంటుకున్నట్లయితే చాలా పెద్దగా అరుస్తారు మరియు ఆ గ్రామంలో ఉండే ప్రజలందరిని సమీకరిస్తారు.

*అరే వేద్యా చాంద్‌భాయీా । హీ అవఘీ మాయా పాహీ ।*
*మనీం అల్లా ఇలాహీ । పర్‌వర్‌దిగార్ ఆఠవీ బా ॥*

*తో జగాచేం ఆదికారణ్ । సర్వ్ సుఖాచా నిధి జాణ్ ।*
*ఐసేం సత్య్ అసూన్ । త్యాతేం తుమ్హీ న శోధితాం ॥*

*ఫాయదా ఆణి నుక్‌సాన్ । సాపేక్ష ఏక్‌మేకాంలాగూన్ ।*
*ఏక్ అసల్యావాచూన్ । గౌరవ్ నసే దుసన్యాచా ॥*

*ఉన్హాలా యేతో మ్హణూన్ । పావసాసీ మిలే మాన్ ।*
*సాపేక్ష జేథేం లక్షణ్ । తేం అవఘేం ఓఖటేం ॥*

*అశ్వాసాఠీం తల్‌మల్‌సీ । ఆణి ఈశ్వరాసాఠీం మౌన్ వరిసీ ।*
*ఇచ్ఛీసీ వేంచణ్యా బావంచ్యాంసీ । కేశరాసీ గచాండ్యా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 40-44)

ఓ స్థిరత్వము లేని చాంద్ సోదరా! ఈ ప్రపంచము మాయ చేత సృష్టించబడినది. నీవు అనవసరమైన, ముఖ్యము కాని విషయాలపై ఆందోళన

చెందుతున్నావు. ఎవరైతే ఈ సృష్టికి మూలకారకులో, అంతా తానై ఉన్న సర్వాంతర్యామి గురించి నువ్వు పట్టించుకోవడం లేదు. తెలుసుకోవాలని ఆరాటపడటం లేదు. ఆ పరవర్ధి గార్ (భగవంతుడు) ప్రతి విషయంలో ఈ భారాన్ని మోస్తున్నాడు. అతనిని మరువవద్దు.

భగవంతుడే అన్నిటికి మూల కారకుడు అతడు ప్రతి విషయానికి ఆదిమూలం అయి వున్నాడు. అతడు సర్వజ్ఞుడు. అతడే నిత్యము, అవ్యయు, అచ్యుతుడు. సత్యము. అందువలన అతడి గురించి ఎందుకు వెదుకకూడదు. అతని వల్ల పొందే ఆనందము మరియు సంతోషాన్ని ఎందుకు వెతకకూడదు? కాని నువ్వు అందుకు వ్యతిరేకంగా ఈ బాహ్య ప్రపంచములోని వస్తువుల గురించి వెదుకుతున్నావు.

నష్టం మరియు లాభాలు అనేవి ఒకదానికి ఒకటి వ్యతిరేకంగా ఉంటాయి. కాని అవి ఒకదానికి ఒకటి సంబంధించిన నిబంధనలు. ఒకదాని మీద ఒకటి ఆధారపడి వుంటాయి. ఒకదాని గురించి తెలుసుకోకుండా ఇంకొక దాని ప్రాముఖ్యత గురించి నువ్వు తెలుసుకోలేవు.

ఎండాకాలము అంతా చాలా వేడిగా ఉంటుంది. అత్యధిక ఉష్ణోగ్రతలు ఉంటాయి. కాని ఎప్పుడైతే వర్షం కురుస్తుందో, చల్లబడుతుంది. అది మనకు ఆనందము, సంతోషం, మరియు ఉల్లాసం కలిగిస్తుంది. అప్పుడే మనకు వర్షాకాలము యొక్క విలువ తెలుస్తుంది. ఎండాకాలము మరియు వర్షాకాలములకు ఒకదానికొకటి సంబంధము ఉంది. సంపూర్ణతను కలిగి వుంటాయి. ఒకదాని ప్రాముఖ్యత తెలియనిదే రెండో దాని ప్రాముఖ్యత తెలియదు. లాభము, నష్టము అనేవి జీవితంలో ఒక భాగము మాత్రమే. ఈ రెండిటిని నువ్వు అనుభవించినప్పుడే ఆ రెండింటి ప్రాముఖ్యత నువ్వు

తెలుసుకుంటావు. నువ్వు ఈ గ్రహము మీదకు వచ్చిన ప్రయాణం పూర్తి అవుతుంది.

ఓ ప్రియమైన చాంద్ సోదరా! నువ్వు నీ గుఱ్ఱం గురించి ఎక్కువ కలత చెందుతున్నావు. నువ్వు ఎప్పుడైనా భగవంతుని గురించి కలత చెందావా? మరియు పరవార్ధిగార్ (భగవంతుని) గురించి వెదికావా? ఎప్పుడైనా నీ హృదయం వారి గురించి ఆలోచించిందా? నువ్వు బాహ్య విషయమైన గుఱ్ఱమును వెతకడానికి ప్రయత్నం చేస్తున్నావు. కాని నువ్వు అనంతమైన సంపూర్ణమైన సత్యాన్ని తెలుసుకోడానికి ప్రయత్నం చేయలేదు." అని నువ్వు దేవుని విషయాలు వచ్చేటప్పటికి చాలా నిశ్శబ్దము అయిపోతావు. నువ్వు ఎందుకు సింహము యొక్క బిడ్డవు కావాలని అనుకోవు? కోరుకోవు? కాని దీనికి బదులుగా గొఱ్ఱె యొక్క బిడ్డవు కావాలని కోరుకుంటున్నావు.

*ఐసేం ఐకతాం మహారాజవచన్ । చాంద్‌భాయీ వరీ మౌన్ ।*
*సమర్థా హేం ఆపులేం జ్ఞాన్ । మశీం కాంహీం కలేనా ॥*

*ఐసేం బోలూన్ నిఘాలా । కుంపణాపాశీం అశ్వ్ ధరిలా ।*
*ఘోడా పాహతాం ఆనంద్ ఝాలా । చాంద్‌భాయీచ్యా మనాసీ ॥*

*కాంతా హెూతాం ఋతుమతీ । జైసా ఆనందే తిచా పతి ।*
*వా విపుల్ వృష్టి ఝాల్యా శేతీం । శేతకన్యాసీ ఆనంద్ ॥*

*ఘోడా ధరూన్ ఏకే కరీం । సమర్థాచ్యా సమోరీ ।*
*చాంద్‌భాయీ అత్యాదరీం । యేతా ఝాలా విబుధ్ హెూ ॥*

*ఆణి మ్హణాలా యావరీ । ఆపణ్ బసూన్ ఝుడ్‌కరీ ।*
*చలా సమర్థా మాఝ్యా ఘరీం । ఆఢేవేఢే ఘోపూం నకా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 45-49)

ఫకీరు యొక్క మాటలు వినిన వెంటనే, తుప్పల చాటుకు వెళ్ళి, తనకు ఆశ్చర్యము కలిగే విధంగా అక్కడ పచ్చిగడ్డి మేస్తున్న గుర్రాన్ని చూశాడు. తను పోగొట్టుకున్న గుర్రాన్ని కనుగొన్నాడు. దానిని పట్టుకున్నాడు. చాలా ఆనంద పడ్డాడు హృదయమంతా ఉత్సాహంతో నిండిపోయింది.

ఒక భర్త, తన భార్య పవిత్రతను ఆనందపడతాడో, చాలా కాలం తర్వాత వచ్చిన వర్షాన్ని చూచి పులకించిపోతాడో, ఒక రైతు ఎలాగ ఆనందపడతాడో, అదే విధంగా తాను పోగొట్టుకున్న గుర్రం కనబడినప్పుడు అదే విధంగా ఆనందాన్ని పొందాడు చాంద్. గుర్రం యొక్క కళ్ళాన్ని ఒక చేత్తో పట్టుకుని ఫకీరు వద్దకు తిరిగి వచ్చాడు.

అప్పుడు చాంద్‌పాటిల్‌కు అర్థమయింది ఏమిటంటే ఆ ఫకీరు సామాన్య మానవుడు కాదని, అద్భుతమైన శక్తులు కలిగి ఉన్న సిద్ధుడని. అత్యంత గౌరవంతో, ఫకీరు యొక్క పాదపద్మాలపై పడి నమస్కరించాడు. మరియు ఈ విధంగా వేడుకొన్నాడు.

"ఓ సమర్థా! మీరు ఎందుకు ఈ కీకారణ్యంలో ఉన్నారు? మీరు మా ఇంటికి దయ చెయ్యండి. మీరు మా గ్రామానికి వచ్చి మాతో ఉండమని వేడుకొంటున్నాను. నా యొక్క వినయపూర్వకమైన అభ్యర్థనను మన్నించి కాదనకండి" అని అన్నాడు.

*ఏసేం ఏకతాం త్యాచేం వచన్ । మహారాజేం కేలేం హాస్యవదన్ ।*
*ఆమ్హాం ఫకీరాంకారణ్ । ఘోడా గాడీ కశాలా ॥*

*ఆజ్ బాపా తుఝ్యా గేహీం । యేణ్యా మశీం సవడ్ నాహీం ।*
*ఉద్యాంబిద్యా యేయీన పాహీ । వ్యర్థ్ ఆగ్రహ్ కరూం నకో ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 50-51)

చాంద్ పాటిల్ యొక్క అభ్యర్థనను, పదే పదే అడుగుతున్న కోరికను విని, ఫకీరు నవ్వి ఈ విధంగా అన్నాడు.

"ఓ చాంద్ సోదరా! నేను ఒక ఫకీరుని. తపస్విని మరియు ధ్యానంలో వుండేవాడిని. నీ యొక్క అద్భుతమైన, వైభవోపేతమైన ఇల్లు, గుర్రపు బగ్గీ మరియు విశేష భోగములు, సుఖములు అనేవి ఉపయోగము లేనివి. అవి నాకు ఏ విధంగాను పనికి రానివి. ఈ రోజు నేను వెళ్ళడానికి కుదరదు. వీలుపడదు. నువ్వు నన్ను ఇంతగా బాధపెట్టి, బలవంతము చెయ్యవలసిన అవసరం లేదు. మంచిది కాదు. నేను రేపుగాని మరోరోజు గాని వస్తాను."

*చాంద్‌భాయీ మహారాజాంనా । వందూనియా గృహా గేలా ।*
*ఘేవూన్ ఆపుల్యా ఘోడ్యాలా । అత్యానందేం కరూనీ ॥*

*శ్రోతే ఖచిత్ దుసన్యా దివశీం । సాయీబాబా ధూప్‌ఖేడ్యాసీ ।*
*చాంద్‌భాయీచ్యా గృహాసీ । యేతే ఝూలే స్వయీచ్ఛేం ॥*

*మహారాజాంచ్యా దర్శనా । ధుప్‌ఖేడేం లోటలేం జాణా ।*
*హిందూ ఆణి ముసల్మానా । హీ మూర్తి సారఖీ ॥*

*బడా అవలియా యవన్ మ్హణతీ । హిందూ సాయినాథ్ బోల్‌తీ ।*
*ఏవంచ్ ఉభయతాంచీ జడలీ భక్తి । సాయీచియా పదాంజవల్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 52, 57-59)

చాంద్‌పాటిల్ ఫకీరుకి వినయ విధేయతలతో, గౌరవముతో నమస్కారము పెట్టాడు. తన గుర్రం మీద ఎక్కి చాలా ఆనందంగా ఇంటికి వెనక్కి మరిలాడు. మరుసటిరోజు, తనంతట తాను ఫకీరు చాంద్‌పాటిల్ నివసిస్తున్న ధూప్ ఖేరాకి వచ్చాడు.

ఆ దైవస్వరూపుడైన ఫకీరు ఆ గ్రామానికి వచ్చాడని విని, గ్రామస్తులందరూ ఆ ఫకీరుకి స్వాగతం చెప్పడానికి గుమి గూడారు.

హిందువులు మరియు ముస్లిములు అందరూ ఆ ఫకీరుకి వంగి నమస్కరించారు. ముస్లిములు అందరూ ఆ ఫకీరుని భగవత్ స్వరూపమైన వలి (ప్రవక్త యొక్క మిత్రుడు)గా హిందువులందరూ ఆ దేవుని అవతారముగా తలంచారు. రెండు మతాలకు చెందిన గ్రామస్థులు తమ భక్తి ప్రపత్తులను యువకుడైన ఆ ఫకీరు పాదపద్మాలకు అర్పించారు.

*పుఢేం చాంద్‌భాయీచ్యా మేహుణ్యాచేం । లగ్న్ శిర్డీస్ నిఘాలేం సాచేం।*
*బరోబర్ త్యా లగ్నాచే । మహారాజ్ ఆలే శిర్డీసీ ॥*

*శిర్డీగ్రామ్ ధన్య్ ధన్య్ । మ్హణూన్ సాయీంచే లాగలే చరణ్ ।*
*ఖచిత్ గోకులాసమాన్ । గోష్ట దుసరీ ఝూలీ హీ ॥*

*కృష్ణ జన్మలే మథురాంచే । పరీ రాహణ్యా ఆలే గోకులాంత్ ।*
*తేసీచ్ హీ తంతోతంత్ । గోష్ట ఆలీ ఘడూనియా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 60-62)

ఫకీరు కొద్దిసేపు ఆ దూప్‌ఖేరా గ్రామంలో వున్నాడు. ప్రస్తుతం ఆ గ్రామంలో శ్రీ సాయి గణేష్ గుడి వుంది. ఇది శ్రీ సాయినాథుని శకము మరియు అవతారము ప్రారంభమైనది అని అర్థము.

తరువాత చాంద్‌పాటిల్ భార్య యొక్క మేనల్లుడికి షిర్డిలో నివసిస్తున్న అమ్మాయితో పెళ్లి సంబంధము నిశ్చయమైంది. ఫకీరు, ఆ పెళ్ళి సమూహంతో కలిసి షిర్డి వెళ్ళాడు. ఖండోబా దేవాలయము యొక్క పూజారి అయిన మహల్సాపతి, షిర్డి గ్రామం బయట ఆ ఫకీరుని చూచి ఆనందంతో “రా

సాయీ!” అని ఆహ్వానించాడు. ఆ తరువాతనే ఫకీరు “సాయిబాబా”గా పిలువబడి గుర్తింపుపొందారు. ఆ సాయిబాబా ప్రసిద్ధి చెందారు.

సాయినాథుని షిర్డిరాకతో షిర్డి యొక్క చరిత్ర మారిపోయినది, మరియు ఈ యొక్క గ్రామానికి ఎంతో గొప్ప అదృష్టాన్ని తీసుకువచ్చింది. ఇంకొక మాటలో చెప్పాలంటే షిర్డి గోకులంలాగ మారిపోయింది. ఎక్కడైతే శ్రీకృష్ణుడు తను పుట్టిన తరువాత నడియాడిన పవిత్రమైన ప్రాంతమే గోకులము.

శ్రీకృష్ణ పరమాత్ముడు మధురలో జన్మించి, గోకులంలో నివసించడానికి వచ్చాడు. అదే విధంగా సాయినాథుడు, దూప్‌ఖేరాలో కనిపించారు, కాని షిర్డిని తన యొక్క శాశ్వతమైన గృహ స్థానముగా మార్చుకున్నారు. కృష్ణుని పొందిన గోకులం ఎంత అదృష్టవంతమైనదో, అదే విధముగా శ్రీ సాయినాథుడు కాలిడిన షిర్డీ కూడా అంతే అదృష్టవంతమైనది, పవిత్రమైనది.

## శ్రీ సాయి - మహల్సాపతి కథ

*శిర్డీస యేతాం మహల్సాపతి । భక్త్ భేటలా సన్మతి ।*
*దేవాలయాంత్ నిశ్చితీం । ఖండేరావ్ దేవాచ్యా ॥*

*సమర్థ్ యేతాం దర్శనా । మహల్సాపతి బోలలా త్యాంనా ।*
*సాయీబాబా యా స్థానా । తుమ్హీ యేణేం బరేం నవహే ॥*

*హేం హిందూంచేం దేవస్థాన్ । తుమ్హీ దిసతసాం ముసల్మాన్ ।*
*జా మశిదీలాగూన్ । వా తక్యాకారణేం ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 64-66)

షిర్డీ గ్రామ శివారులో ఖండోబ దేవుని మందిరము కలదు. ఇక్కడకు చాలా మంది భక్తులు వచ్చి స్వామి వారి దర్శనం చేసుకుంటారు. ఆ ఖండోబ

దర్శనం గురించి ఫకీరు ఆ గుడి వద్దకు వెళ్లారు.

దాని పూజారి మహల్సాపతి. ఆ ఫకీరు గుడి వద్దకు రావడం చూసి ఇలాగ అన్నాడు. "ఓ సాయి! నువ్వు ఈ గుడిలోనికి ప్రవేశించలేవు. ఇది హిందువులకు సంబంధించిన దేవుని గుడి. ఒక ముస్లిము మతస్థుడు ప్రార్థించే స్థలం ఇది కాదు.

ఇది హిందువులు పూజించే ప్రదేశము. నీ యొక్క దుస్తులను మరియు నీ రూపము చూస్తుంటే ఒక ముస్లిములాగ కనపడుతున్నావు. అందువలన నువ్వు దగ్గరలోనున్న మసీదులో ప్రార్థనల గురించి వెళ్ళవలసి వుంటుంది."

*మహల్సాపతి ఐసేం బోలతాం । ఆశ్చర్య్ వాటలేం సమర్థ్‌చిత్తా ।*
*ఆణి మ్హణాలే నిర్మాణకర్తా । దోహెూం జాతీంచా ఏకచీ ॥*

*హిందూ ఆణి యవన్ । హే శాబ్దిక్ భేద్ అసతీ జాణ్ ।*
*యాచేం మహత్వ్ మ్హణూన్ । సాధకానేం మానూం నయే ॥*

*పరీ అవ్హేరహీ న కరావా । ఆపులా పంథ్ సంభాలావా ।*
*సర్వాఠాయీం పాహావా । ఏక్ సచ్చిదానందచీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 67-69)

మహల్సాపతి మాటలకు శ్రీ సాయి ఆశ్చర్యపడి ఈ విధంగా అన్నారు. ఓ జ్ఞానము గల పూజారి! హిందువులు మరియు ముస్లిములు ఒకే భగవంతుడిచే సృష్టించబడ్డారు. హిందువు మరియు ముస్లిములు ఇరువురు వేరువేరుగా కనిపించినా, వారు ఇద్దరూ ఒక్కటే మరియు భగవంతుని దృష్టిలో వారి ఇద్దరి మధ్య వ్యత్యాసం లేదు.

మేధావులైన ప్రజలు ఎవరికైతే భగవంతుని యందు విశ్వాసం ఉంటుందో

ఇటువంటి అసంబద్ధమైన విషయాలను పట్టించుకోరు. ప్రతి వారికి వారి మతము మీద విశ్వాసము వుండాలి మరియు వారి యొక్క మతాన్ని మరియు ఆచార వ్యవహారాలు పాటించాలి. వారు వారి యొక్క భక్తి మరియు అంకితభావ విషయంలో సోమరిపోతుల్లాగ ఉండరాదు మరియు వాటిని నిర్లక్ష్య పరచకూడదు.

భక్తియొక్క అన్ని మార్గాలు భగవంతుని వద్దకు చేరేవే. సంపూర్ణ శాశ్వతానందము గురించి తెలుసుకోవాలంటే, ప్రతి ఒక్కడు వారి యొక్క మతపరమైన మార్గమును అనుసరించాలి. అంతా ఒక్కటే. ఆది, అంతము అంతా ఒక్కటే. ఆయనే సర్వశక్తివంతమైన భగవంతుడు అని తెలుసుకోవాలి.

*తోచ్ అల్లా ఇలాహీ । తోచ్ ఆహే శేషశాయీం ।*
*తుఝ్హా ఖండోబాహి నాహీం । త్యాహూన్ బాపా నిరాలా ॥*

*విచార్ ఖండోబాకారణ్ । తుమ్హీ వాణీ అసూన్ ।*
*బాణూ నామేం ధనగరీణ్ । కాం హెూ ఆపణ్ పర్ణిలీ ॥*

*యావరూన్ ఐసేం నిఘతేం । జే జే కోణీ తత్త్వవత్తే ।*
*తే యా జాతిభేదాతేం । న మానితీ సర్వాంశీం ॥*

*పాహో యా మేందినీతాయీం । దేవూల్ ఆణి మశీద్ రాహీ ।*
*తినేం కధీంచ్ కేలా నాహీం । అవ్వేర్ దోహీంచా సజ్జనా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 70-73)

ముస్లిములు అతడినే అల్లాహ్ ఇలాహి అని పిలుస్తారు. హిందువులు అతడినే శేషసాయి అని పిలుస్తారు. మరి నీకు తెలుసా, ఈ భగవంతుణ్ణి ఖండోబా అని పిలుస్తారని. అతను చాలా పేర్లతో ప్రత్యక్షమవుతారు. అతడు ప్రతి స్థలములోను, అన్ని ప్రదేశాలలోను ఉంటారు.

నేను చెప్పే విషయాన్ని పరిగణించు. నీవు పూజించే ఖండోబా దేవుణ్ణి ఒక ప్రశ్న అడుగు, అతడు తక్కువ జాతికి చెందిన గొల్ల అమ్మాయి భానుని ఎందుకు పెళ్ళి చేసుకున్నాడని?"

నువ్వు కారణం గురించి ఆలోచిస్తే, నీకు నిజం తెలుస్తుంది. నిజము ఏమిటంటే ఎవరైతే విజ్ఞానవంతులో వారికి ఈ భేదాలు, వ్యత్యాసాలు ఉండవు. వారికి అందరు మనుషులు ఒక్కటే. వారు ఏ కులానికి చెందిన వారైనా మతానికి చెందిన వారైనా సరే.

భూమి మీద ఎక్కడైనా గుడి ఉన్నా మసీదు ఉన్నా లేక ఏ ప్రార్థనా స్థలమైనా అది భగవంతుని యొక్క స్థానమో అక్కడ భగవంతుడు ఉంటాడు.

*మీ దురూనీ ఘేతోం దర్శన్ । ఆపులా పంథ్ సంభాలూన్ ।*
*పరీ దర్శన్ ఘేణ్యాకారణ్ । హర్‌కత్ మలా నసావీ ॥*

*తుమచ్యా పురాణీం ఆహే కథా । కీం చోఖా మహార్ పండరినాథా ।*
*ప్రియ్ ఝూలా తత్వతా । బడవ్యాహూన్ శతగుణేం ॥*

*మ్హణూన్ కా సగలే మహార్ । చఢతే ఝూలే హరీచేం ద్వార్ ।*
*జ్యాచేం శుద్ధ్ ఝూలేం అంతర్ । తో సోంవిలా కోఠేంహి ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 74-76)

నేను ఆ భగవంతుని యొక్క దర్శనం బయట నుంచి చేసుకుంటాను. నీ మత ఆచారము ప్రకారము నా యొక్క ప్రవేశము నిషిద్ధం కదా? మీ మతాన్ని గౌరవిస్తూ నేను లోపలికి రావటం లేదు. నన్ను నేను నియంత్రణ చేసుకుంటున్నాను.

మీ పురాతనమైన పవిత్ర గ్రంథాలలో, పురాణాలలో చోకా మహర్ అనే మహాత్ముని యొక్క కథ వుంది. అతడు పుణ్యాత్ముడు మరియు పండరినాథ్‌కి

అంకితమయ్యాడు (శ్రీకృష్ణ భగవానుడు). మహర్ కడజాతికి చెందినవాడు. మంచి గుణముల వలన, మంచి పనుల వలన పండరీనాథునికి దగ్గరయ్యాడు.

ఎవరికైతే పరిశుద్ధమైన హృదయం ఉంటుందో అతను కడ జాతికి చెందిన వాడైనను భగవంతుని దృష్టిలో అన్నిటికి అర్హుడు. భగవంతుడు మనలో చూసేది పవిత్రత మరియు దైవభక్తి మాత్రమే.

*తే ఏకతాం మహల్సాపతి । ముదిత్ ఝూలా పరమ్ చిత్తీం ।*
*మ్హాణే హీ సాక్షాత్ జ్ఞానమూర్తి । మమ సుకృతేం భేటలీ ॥*

*ఐసేం బోలూన్ నమస్కార్ । ఘూతలా సాయీపదీం సాచార్ ।*
*మ్హణే ఆపణ్ వాహ్వేం స్థిర్ । యా ఆముచ్యా గాంవాసీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 77-78)

దైవసంబంధమైన ఆ మాటలు విని, మహల్సాపతి ఆశ్చర్యపోయాడు. అతని హృదయము ఆనందంతో నిండిపోయింది. అతడు ఆ ఫకీరు పాదపద్మములకు గౌరవంతో నమస్కరించాడు మరియు ఇట్లా అన్నాడు. "ఇది నా అదృష్టము మరియు నా పూర్వ జన్మ సుకృతము (కర్మ) వలన మీ లాంటి జ్ఞానవంతుడైన సిద్ధుని చూడటం కలిగింది. మీరు షిర్డిలోనే శాశ్వతంగా స్థిరనివాసము ఏర్పరచుకోవాలని కోరుకుంటున్నాను.

*బరేం మ్హణూన్ సాయీ వదలే । ఉభయతాం గాంవాంత్ ఆలే ।*
*సమర్థానీం లావిలేం । ఆసన్ ఆపులేం మశిదీంత్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 79)

తరువాత మహల్సాపతి మరియు శ్రీ సాయినాథుడు షిర్డి గ్రామంలో ప్రవేశించారు. షిర్డీలో పాతబడిన, శిథిలమైన నిర్మానుష్యంగా ఉన్న మసీదు ఒకటి వుంది. శ్రీసాయినాథుడు తాను అక్కడ నివసించాలని నిర్ణయించు కున్నాడు

ఈ భూమి మీద తన యొక్క నివాస స్థలముగా ఎంచుకొన్నాడు. (దానికి వారు ముందుగా మసీదు మాయి, తరువాత ద్వారకా మాయిగా పేరు పెట్టారు. ఈ స్థలంలోనే ప్రతివారు ఆశ్రయము మరియు తల్లి యొక్క ప్రేమను పొందుతారు).

## శ్రీ సాయి - గంగాఘీర్ కథ

*అసో సాయీనాథ్ ఏకే దివశీం । పాణ్యాస్ జాతాం విహిరీశీం ।*
*తోం గంగాగిరానేం పథీం త్యాంసీం । సహజ్ రీతాయ పాహిలేం ॥*

*అరే తుమ్హీ కైసే ఖులావలాం । టాకూన్ యా రత్నాలా ।*
*అన్య్ సాధు హుడకణ్యాలా । రాబోమాల్ భటకతసాం ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 125-129)

ఒక రోజు సాయినాథుడు బావిలోంచి మొక్కలకని నీళ్లు పోయడానికి నీళ్లు తోడుతున్నారు. అదే సమయంలో గంగాఘీరి అనే తపస్వి శ్రీ సాయినాథుడు నీళ్ళు తోడుతూ ఉండటం చూసాడు. అతడు ఆ షిర్డీ గ్రామస్థులనందరిని పిలిచాడు మరియు ఈ విధంగా చెప్పారు.

షిర్డీ గ్రామములో నివసిస్తున్న ప్రజలారా! మీరు ఎందుకు తెలివి తక్కువగా ఉంటున్నారు. మీరు మీ గ్రామంలో ఉన్న అమూల్యమైన వజ్రాన్ని ఎందుకు గుర్తించలేకపోతున్నారు? మీరు ఎంత అమాయకులు. మీరు దొంగ సాధువుల వెంట పడుతున్నారు. వారి గురించి అడవులలో వారిని కనుగొనడానికి పరిగెడుతున్నారు. కాని మీరు మీ గ్రామంలో వున్న నిజమైన సాధువుని గుర్తించలేకపోతున్నారు. ఆయనను పట్టించుకోవడం లేదు.

*జిలేబీ కరంజ్యా అసూన్ ఘరీం । కాం రే మాగతాం మాధుకరీ ।*
*లవండూన్ జాహ్నవీచేం వారీ । కుపోదకా సేవూం నకా ॥*

*సాధుత్వాచ్యా అంబరీం । హా సాయీ భాస్కరాపరీ ।*
*పర్వతామాజీం హిమగిరీ । తేసా హా ఆముచ్యాంత్ ॥*

*ఆధునిక్ సంతమాలేచా । హా మేరూమణి సాచా ।*
*తుమచ్యా గాంవీం ఖన్యాచా । అప్మాన్ హేం సమజలేం ॥*

*హ్యేంచేం న కరావేం దైన్య । తరీచ్ హెూయిల్ కల్యాణ్ ।*
*రాజా సంతుష్ట్ న తేవిల్యా జాణ్ । త్రాస్ రజతేస్ వరచ్యావరీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 130–133)

మీ ముందు అతి మధురమైన తియ్యటి పదార్థాలు, మిఠాయిలు వున్నాయి. మీకు ఇంత సులువుగా దొరికే మిఠాయిలు తిని ఎందుకు తృప్తి పడకూడదు? మీరు వ్యర్థంగా వదిలేయబడిన ఆహార పదార్థాల గురించి ఇంటి ఇంటికి తిరిగి అడుక్కొంటున్నారు.

మీ ముందు పవిత్రమైన గంగాజలం వుండగా ఒక బావిలో వున్న మామూలు నీళ్ళని ఎందుకు త్రాగుతారు? ఈ సాధుసంతుల సమూహంలో సాయినాథుడు ఆకాశంలో సూర్యుని వంటివాడు. సాయినాథుడు అన్ని పర్వతాలలోను పోల్చితే హిమాలయాలంతటి పెద్దవాడు.

ఈ సాధువుల సమూహంలో సాయి మేరుపర్వతం. ఒక మేరువు వంటి వాడు. మీరు ఒక నిజమైన సాధువు గురించి ప్రతి గ్రామము తిరుగుతున్నారు. కాని అతడు మీ గ్రామంలో ఇప్పటికే వున్నాడు.

మీరు ఇప్పటికి ఆయనను గుర్తించలేకపోతే చాలా పెద్ద తప్పు చేసినవారవుతారు. ప్రపంచములోనే అత్యంత పూజ్యనీయులైన సాధువును గుర్తించడము చాలా మంచిది. వీరిని నిర్లక్ష్యము చేయడం మంచిది కాదు. ఈ సాధువు మీకు చాలా ఉపయోగకరమైనవారు మీలో చాలా మంచిమార్పును తేగలరు.

ఒక రాజ్యంలో ఉండే ప్రజలు తమ రాజుకి గౌరవము ఇవ్వకపోతే ఆ రాజ్యంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండలేరు అభివృద్ధి సాధించలేరు."

*ఐసేం బోలూన్ లోకాంసీ । గంగాగీర్ ఆలే మశిదీసీ ।*
*బాబాంనీంహి పాహూన్ త్యాసీ । ఆనంద్ ఆపులా వ్యక్త్ కేలా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 134)

సాయినాథుని గురించి అమూల్యమైన సమాచారము తెలిసిన తరువాత గంగాఫీర్ మసీదుకి వెళ్ళాడు. సాయినాథుడు అతణ్ణి చూసి చాలా ఆనందపడ్డారు. కలిసినందులకు గంగాఫీర్ కూడా చాలా ఆనందపడ్డారు.

*బాబా మ్హణాలే హంసత్ హంసత్ । దేవూల్ ఆలేం మశిదీంత్ ।*
*వా రాజ్‌హంసాచ్యా గృహాంత్ । గరూడ్ యావా సాక్షేపేం ॥*

*బరేం ఝూలేం గంగాగిరా । తుమ్హీ ఆలాంత్ సమాచారా ।*
*తుమ్హీ ఆమ్హీ ఏక్యా ఘరాం । నాందత్ హెూతోం వైకుంఠీం ॥*

*భగవంతానేం ఆపణాంసీ । ధాడిలేం మృత్యులోకాంసీం ।*
*ఆణి కథిలేం జానాంసీ । సువాటేస్ లావావేం ॥*

*పరీ హేం హల్లీచేం జాగత్ । న వలేల్ యత్కించిత్ ।*
*ఐసేం వాటతేం మజప్రత్ । తుఝూ అనుభవ్ సాంగ్ కసా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 137-140)

శ్రీ సాయినాథుడు నవ్వి గంగాఫీర్‌తో ఈ విధంగా అన్నారు. ఈ రోజు ఎంత అదృష్టవంతమైన రోజు. ఆ దేవాలయము, ఈ మసీదు వద్దకు నడిచి వచ్చింది. జ్ఞానవంతమైన బ్రాహ్మణుడా! నీవు ఎటువంటి పక్షపాతము మరియు భేదభావాలు లేకుండా, ఈ మసీదులో ఉన్న ఆ ఫకీరుని కలవడానికి వచ్చావు.

గరుడరాజా! స్వర్గంలో ఉన్న పక్షిరాజు, ఈ భూమి మీద ఉన్న పవిత్రమైన రాజహంస గూడును మహిమపరచడానికి తనంతట తానుగా వచ్చింది.

మీరు ఇక్కడకు రావడము చాలా ఆనందము. ఈ విధంగా చెయ్యడం వలన మీ గొప్పతనాన్ని, విశ్వసనీయతను చూపించుకొన్నారు. మనమంతా ఒకే కుటంబానికి చెందినవారము. మీరు చాలా ప్రసిద్ధి గాంచిన జ్ఞానసంపన్నులైన సాధుపుంగవులు నేను ఒక ఫకీరుని మాత్రమే. మనిద్దరము వైకుంఠములో కొంతకాలము కలిసి నివసించాము.

భగవంతుడు మనిద్దరిని ఈ ప్రపంచములోనికి ప్రజల అజ్ఞానాన్ని, భేద భావాల్ని తొలగించడానికి మరియు వారిని సరియైన మార్గంలో నడిపించడానికి పంపాడు. దీనిమీద మీ అనుభవాలు ఏమిటి?

*జేథేం బాపా శిందీబన్ । ఘన్‌దాట్ శోభాయమాన్ ।*
*కాలాలాచీం దుకానేం । గ్రామామాజీం ఠాయీం ఠాయీం ॥*

*ఖేలీమేలీ మిలాలే । అవఘ్యాంనీం అంగ్ రంగవిలేం ।*
*శంఖనాదేం కోందటలేం । అంబర్ దాహీ దిశాంనీం ॥*

*ఐశా వేలేస్ శ్రీహరి । తుఝ్యా మాఝ్యా డోక్యావరీ ।*
*ధేనుపయాచ్యా ఘాగరీ । దేవూన్ ధాడిలేం తే ఠాంయాం ॥*
(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 141, 143-144)

శ్రీ సాయినాథుని యొక్క పలుకులు విని శ్రీ గంగాఘీర్ ఈ విధంగా అన్నాడు. ఈనాడు ప్రపంచములో చాలా తాటిచెట్టు, ఈతచెట్లు ఉన్నాయి. (అంటే ఆకర్షణలు మరియు మోహము) మరియు ఎక్కువ చెట్లు కల్లు తయారీకి పెరుగుతున్నాయి. మనము ప్రతి చోట ఈ యొక్క చెట్లను చూడవచ్చును.

ఈ చెట్ల కల్లును అమ్మడానికి చాలా దుకాణాలు తెరవబడ్డాయి. అవి చాలా లాభదాయకంగా ఉన్నాయి. ప్రతివారు దానికి బానిసలవుతున్నారు. బాగా త్రాగుతున్నారు జీవితాన్ని ఎంతవరకు ఆనందించగలుగుతున్నారో అంతవరకు ఆనందిస్తున్నారు. ప్రతి పది దారుల కలయికలో ప్రజలు త్రాగడం చూస్తున్నాం. ఆనందించడం, సంతోషపడడం, ఎగతాళిగా నడవడం చూస్తు న్నాం. ఎంత అల్లరి చేస్తున్నారంటే అది చాలా దూరం వరకు అంటే కొన్ని మైళ్ళ దూరం వరకు వినబడుతున్నది. ఈ ప్రపంచమంతా కల్లు అమ్మడంలోను, త్రాగడంలోను, మరియు మత్తులోకి వెళ్లిపోవడంలోను నిమగ్నమై ఉన్నది.

ఈ దశలో, భగవంతుడు మన ఇద్దరిని ఈ ప్రపంచంలోకి పాలతో నిండిన కుండని మన తల మీ పెట్టి పంపించాడు. మరియు ఈ ప్రజల చేత ఈ పవిత్రమైన, పరిశుద్ధమైన పాలు ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా త్రాగించమని నిర్దేశించాడు. ఈ ప్రపంచములోని ప్రజలకు ఈ పాలను త్రాగించడం చాలా కష్టం మరియు ఇది చాలా అసాధ్యమైన పనిగా ఉన్నది.

*పాహతోం జోం యేథేం యేవూన్ । తోం మలాచ హంసూం లాగలే జన్।*
*ఆణి దుధాచీ ధాగర్ లక్షూన్ । ఖడే మారూం లాగలే ॥*

*కోణీ మ్హణాలే హంసత్ హంసత్ । హే ఫకీర్ సాయినాథ్ ।*
*యేవూన్ మాఝ్యా దేహాంత్ । మూర్తిమంత్ రాహిలే ॥*

*మ్హణూన్ యాంచేం ఐకూం నకా । మాఝ్యా శిందీచా ప్యా హో ఘుటకా।*
*శిందీ నాంవ ఐకతాం । లోక్ ధావలే తికడే బహు ॥*

*ఐవంచ్ శిందీ వాటలీ బరీ । దూధ్ ఘేయీనా కోణీ కరీం ।*
*తుఝూ అనుభవ్ కైశాపరీ । ఆహే తో సాంగ్ ఆతాం ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 146, 148–150)

శ్రీ సాయినాథుడు గంగాఘీర్‌తో మరల ఈ విధంగా అన్నారు. "నేను పవిత్రమైన, పరిశుద్ధమైన భగవంతుని గురించిన జ్ఞానము ప్రజలకు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నాను. నా పిలుపు విని కొందరు ప్రజలు నా వద్దకు వస్తున్నారు. ఈ కుండలోని పాలను చూసి నా వంక చూసి నవ్వుతున్నారు. ఈ మనిషి మన గురించి ఏమి తెచ్చాడో చూడండి అని నవ్వుతున్నారు.

కొంతమంది ఒక రాయిని తీసుకుని, ఈ కుండని బద్ధలు కొట్టడానికి ప్రయత్నిస్తున్నారు. మరి కొంతమంది అంటున్నారు. "ఓ ఫకీరు! సాయినాథ ఈ కుండలోని పరిశుద్ధమైన పాలని నీ వద్దనే ఉంచుకో. నేను మరణించిన తరువాత కొన్ని చుక్కలు నా నోట్లో వెయ్యి" అని అంటారు.

నేను ఎన్నిసార్లు వారిని బ్రతిమిలాడినా ఎవ్వరూ కూడా ఈ పాలను త్రాగడానికి సిద్ధంగా లేరు, పైపెచ్చూ వారు నన్ను కొన్ని చుక్కల షిండిని త్రాగమని అంటారు (కల్లు).

ఈ రోజుల్లో షిండి (కల్లు) చాలా ప్రాముఖ్యత పొందిన పానీయము ప్రతి వ్యక్తి జీవితంలో చాలా ముఖ్యమైనదిగా ఉన్నది. ఈ ప్రపంచపు నడవడిని చూసి చాలా ఆశ్చర్యపోతున్నాను. ప్రస్తుత పరిస్థితులలో మనము చెప్పే మాటలు వినే పరిస్థితులలో వారు లేరు.

*కాహీంనీం మమ దూధ్ ఘేతలేం । పరీ తేచ్ బిచారే వేడే ఠరలే ।*
*త్యా శిందీబహాదురాంమాజీం భలే । పాహా జగాచీ రీత్ కైశీ ॥*

*జావేం అమృత్ ద్యావయాస్ । తోం హే మాగతీ విష్ ।*
*ఉరలా న భావ్ సత్యాస్ । జయజయకార్ అసత్యాచా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 151,152)

నా బలవంతం వలన, కొంతమంది, పట్టుపట్టడం వలన, మరి

కొంతమంది పాలను త్రాగడానికి ప్రయత్నించారు. కానీ దానిలో బలవర్ధకమైన మూలపదార్థాల వలన (శాశ్వతమైన తేనె / మకరందము / అమృతం) పిచ్చివారు అయిపోయారు. మరి వారి శరీరం అచేతనం అయిపోయింది (వారు జీర్ణించుకోలేకపోయారు). వారు తిరిగి తమ పాత పద్ధతిపై వెనక్కి వెళ్ళి రాచరికపు గ్లాసులో షిండిని త్రాగారు... వాళ్ళు ఆ మత్తులో వుండటానికే ఆనంద పడుతున్నారు. (అంటే వాళ్ళు మరలా బాహ్య ప్రపంచంలోని విషయాలలోకి వెనక్కి మళ్ళిపోయారు.)

మనము మన చేతులతో జ్ఞానమనే నీళ్ళని ప్రపంచములో ఉన్న ప్రజల కొరకు తీసుకు వచ్చాము. వాళ్ళని త్రాగమని చెబుతున్నాం.

కానీ మనము చెప్పే మాటలు ఎవ్వరు వినడం లేదు. మనల్ని నిర్లక్ష్యం చేస్తున్నారు దానికి బదులుగా మత్తునిచ్చే పానీయాలను ఎంచుకొంటున్నారు దానిని తాగిన తరువాత చనిపోతామని తెలిసి కూడా, అదే ఎంచుకొంటున్నారు.

*మీ దోఘాంతిఘాంజవల్ తేవిలేం । ఏకాప్రతి ముందూన్ పాహిలేం ।*
*పరీ తోచ్ కరూం లాగలా చాలే । వేడేవాంకడే చోరూన్ మలా ॥*

*తేం మీం అంతర్జ్ఞానేంకరూన్ । బైసలోం అవఘే జాణూన్ ।*
*మాత్ర్ దిలేం సోడూన్ । ముండణేం త్యా ఇతరాంనా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 154-155)

గంగాఘీర్ ఇలా అన్నారు. నేను కూడా అదే విషయంలో మీలాంటి అనుభవాన్ని పొందాను. ప్రజల్ని సరియైన ముక్తి మార్గంలో తీసుకువెళ్ళడానికి చాలా కష్టపడ్డాను. కాని వారి నుంచి నేను ఆశించిన విధంగా అనుకూలమైన స్పందన రాలేదు. నేను ఈ విషయంలో కృతకృత్యుడిని కాలేకపోయాను. విఫలమయ్యాను.

ఈ ప్రపంచము యొక్క మొత్తము స్థితిని చూసిన తరువాత నేను అనుకొన్నది ఏమిటంటే మనము ఈ పవిత్రమైన పాలను మన చేతులతో తీసుకురావడం గర్వం అనిపించటం లేదు. ఎందుకంటే ఎవ్వరు కూడా దీనిని స్వీకరించడానికి సిద్ధంగా లేరు కనుక. అందువలన నేను చివరిగా దీని గురించి ఆలోచించడం మానివేశాను, వేరే మార్గంలోకి నా దిశను మార్చుకొన్నాను.

*గంగాగిరాచా ధరూన్ పాణి । నిరాశాజనక్ స్వరాంనీం ।*
*ఐసేం బోల్‌లే కైవల్యదానీ । శ్రీ సద్గురు సాయినాథ ॥*

*మరణారే తే మరతీల్ । తరణారే తే తరలీల్ ।*
*ఆపణాంకడే జో యేయీల్ । శుద్ధమనేం తారణేం త్యాం ॥*
(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 157-158)

గంగాఘీర్ యొక్క నిస్పృహతో కూడిన మాటలు విని, శ్రీ సాయినాథుడు గంగాఘీర్ యొక్క రెండు చేతులు తన చేతుల్లోకి తీసుకుని ఈ విధంగా అన్నారు. ఓ సన్యాసీ! మన కర్తవ్యాన్ని ఈ ప్రపంచపు జనుల ఆధ్యాత్మికమైన సంక్షేమము కొరకై, మంచి హృదయంతో కొనసాగిద్దాం. తప్పకుండా ప్రయత్నించి వారికి నిజము తెలిసేలాగా ప్రయత్నించాలి మరియు వారిని మంచి మార్గంలో నడిపించడానికి ప్రయత్నిద్దాము. ఈ విషయంలో మనము చాలా కష్టపడి ప్రయత్నాలు చెయ్యాలని, తెలుసు. ఇది ఒక మృత్యు లోకము. మర్త్యులతో కూడిన ప్రపంచం, ఎక్కడైతే ప్రజలు తమ కోరికలు తీర్చుకోవడానికి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తారో మరియు సాధువుల యొక్క మాటలను పెడ చెవిని పెడతారో అదే వారికి మృత్యులోకము, భగవంతుడు ఈ భూమి మీదకు మనను పంపించిన పనిని పూర్తి చెయ్యాలి.

## శ్రీ సాయి - వాసుదేవానంద్ పుండలీకర్ కథ

*అసో రాజమహేంద్రీమాఝారీం । శ్రీ గోదావరీచే తీరీం ।*
*ఆలే మహాన్ అధికారీ । శ్రీ వాసుదేవానంద్ సరస్వతీ ॥*

*త్యాంచ్యా దర్శనాకారణ్ । కాంహీం నాందేడచే భావిక్ జన్ ।*
*పుండలీకరావాది కరూన్ । పాతలే రాజమహేంద్రాసీ ॥*

*స్వామీనీం త్యాంలాగూన్ । విచారిలే కుశల్ ప్రశ్న్ ।*
*తోం గోష్ట్ నిఘాలీ గోష్టీవరూన్ । సహజగత్యా శిర్డీచీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 164,167,173)

గోదావరి నది ఒడ్డున గల రాజమహేంద్రవరం అనే పట్టణానికి శ్రీ వాసుదేవానంద సరస్వతి అనే గొప్ప సాధువు విచ్చేసారు. అతని ఆశీర్వచనములు పొందడానికి చాలా మంది భక్తులు నాందేడ్ నుంచి వచ్చారు. వారిలో ప్రముఖుడైన పుండలీకరావు ఉన్నారు. వారు స్వామీజీకి గౌరవాలు, వందనాలు సమర్పించి వారి యొక్క క్షేమ సమాచారాలు గురించి అడిగారు.

స్వామీజీ కూడా పుండలీకరావు గురించి, వారి క్షేమ సమాచారము గురించి అడిగి తెలుసుకున్నారు. మరియు ఎన్నో విషయాలు గురించి చర్చించుకున్నారు. వారి సంభాషణలలో షిర్డి యొక్క ప్రాముఖ్యత గురించి చర్చకు వచ్చింది.

*శిర్డీచేం నాంవ ఐకతాం క్షణీం । స్వామీ ఆనందలే మనీం ।*
*సాయీ ముసల్మాన్ అసూనీ । జ్యేష్ఠ్ బంధూ ఆముచే ॥*

*ఆమ్హీ జాతీచే బ్రాహ్మణ్ । ఆమచే సోయరే ముసల్మాన్ ।*
*ఐసేం ఆహేం ఏక్ వచన్ । పూర్వకాలీంచ్యా సంతాంచే ॥*

*యా త్యాంచ్యా వచనాప్రతి । బాధ్ న యే కల్పాంతీం ।*
*హిందూ యవన్ హ్యా జ్యా జాతి । తీం వరవరలీం సోంగేం పాహా ॥*
(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 174-176)

షిర్డీ పేరు వినగానే స్వామీజీ యొక్క మనస్సు ఆనందము మరియు ఉత్సాహంతో నిండిపోయింది. సాయినాథుడు ముస్లిం వలె కనపడినను, అతను నా యొక్క పెద్ద అన్నయ్యలాంటి వారు అని చెప్పారు.

నేను జన్మతః బ్రాహ్మణుడను. వారికి నాకు చాలా గాఢమైన సంబంధము వుంది. ఇది జన్మజన్మల సంబంధము.

మేము ఇద్దరం పూర్వకాలము నుంచి సాధువులము మరియు మా సంబంధము ఇంకా ముందు ముందు కొన్ని శతాబ్దాలు కొనసాగుతుంది.

కులముల మధ్య, జాతి మతము మధ్య తేడాలు కేవలము సరియైన జ్ఞానము లేకపోవడం వలననే...

*కాయ్ బ్రాహ్మణాసీ తీన్ కాన్ । వా యవనాసీ సాడేతీన్ ।*
*జాతీ మ్హణజే పోషాఖ్ పూర్ణ్ । ఆహేత్ ఏక్యా ప్రాణాచే ॥*

*మ్హణూన్ మాఝ్యా బోలన్యాచేం । ఆశ్చర్య్ మానూం నకా సాచేం ।*
*సాయీ మహారాజ్ ఆముచే । బంధు ఆహేత్ సాక్షాత్ ॥*

*బరేం త్యాంచ్యా దర్శనాసీ । తుమ్హీ కధీం జాణార్ షిర్డీసీ ।*
*హేం హర్కత్ నసల్యా సాంగా మశీ । పుండలీకరావజీ యే వేలా ॥*
(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 177-179)

స్వామీజీ ఇంకా ఇలా అన్నారు. హిందువులకు మూడు చెవులు వున్నాయా? ముస్లిములకు మూడున్నర చెవులు ఉన్నాయా ? మతపరంగా తేడాలు చూడడం

మంచిది కాదు, సరికాదు మరియు అది పెద్ద తప్పు.

ఓ పుండలీక! నేను చెప్పేదంతా నిజము మరియు నీవు దానిని సందేహించ నక్కరలేదు. శ్రీ సాయినాథ్ మహారాజ్ ఒక భగవత్ సంబంధమైన సాధువు మరియు అతను నా పెద్ద అన్నయ్య. నీవు ఎప్పుడైనా షిర్డి వెళ్ళి వారి ఆశీర్వాదము తీసుకున్నావా? ఇప్పటికీ తీసుకోలేకపోతే నువ్వు వెంటనే వెళ్ళి వారి యొక్క ఆశీర్వాదములు తీసుకో.

*తైం పుండలీకరావ్ జోడూన్ కర్ । కరితే ఝాలే మధురోత్తర్ ।*
*సుమారేం ఏక్ మహిన్యానంతర్ । జాణేం ఆముచేం హెూయీల్ తేథ్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 180)

స్వామీజీ మాటలు విని పుండలీకరావు రెండు చేతులు జోడించి తాను తప్పకుండా ఒక నెలలోపున షిర్డీ వెళ్ళి సాయినాథుని యొక్క దర్శనం చేసుకొని వారి ఆశీర్వాదము తీసుకొంటానని స్వామికి చెప్పాడు.

*తైం స్వామీ మ్హణాలే ఐకా ఐకా । వేల్ ఇతుకా లావూం నకా ।*
*సాయీదర్శన్ ఘేణ్యా దేఖా । జా జా యాచ్ మహిన్యాంత్ ॥*

*ఆణి తేథేం గేల్యావరీ । హా నారల్ దేవూన్ త్యాంచ్యా కరీం ।*
*మాఝ్యా తర్ఫే అత్యాదరీం । నమస్కార ఏక కరా ॥*

*జరీ ఆమ్హాం స్వామీంలాగూన్ । కరణేం న కోణా వందన్ ।*
*తరీ యా వ్యవహారాచేం ప్రజోజన । ములీంచ నాహీం తే ఠాయాం ॥*

*తో ఫకీర్ అసూన్ సంన్యాసీ । కర్మా అకర్మా త్యాపాశీం ।*
*జాగా న రాహిలీ సూర్యాసీ । శుద్ధ అశుద్ధాచా ఠావ నసే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 181-184)

పుండలీకరావుతో స్వామి వాసుదేవానంద ఇలా అన్నారు. నేను చెప్పేది జాగ్రత్తగా విను, చెప్పింది చెయ్యి. నీవు వీలైనంత తొందరగా సాయినాథుని దర్శనం చెయ్యి. ఆశీర్వాదాలు తీసుకో, ఆలస్యం చెయ్యవద్దు, మరిచిపోవద్దు.

నీవు అక్కడికి వెళ్ళినప్పుడు నేను ఇప్పుడు నీకు ఇస్తున్న ఈ కొబ్బరికాయను సాయికి ఇవ్వు. శ్రీ సాయినాథునికి నా యొక్క ఉత్తమమైన గౌరవము నా తరపున అందచెయ్యి.

నేను ఒక సాధువుని. అయినను మేము ఒకరికి ఒకరము విధేయత లేక గౌరవము చూపించ నవసరము లేదు. కాని సాయినాథుని ముందు అటువంటి నియమాలు ఏమియు లేవు. ఎటువంటి ప్రాథమికమైన లాంఛనాలు లేవు.

శ్రీ సాయినాథుడు ఒక ఫకీరు మరియు నేను ఒక సాధువును. వారి ముందు ఏ విధమైన మతపరమైన నిబంధనలు మరియు పరిమితులు లేవు. సూర్యుని ముందు పవిత్రము మరియు అపవిత్రము ఒక్కటే. అతను అపవిత్రము కూడా పవిత్రము చేయగల శక్తి సామర్థ్యాలు గలవాడు.

*పుండలీకరావ్ బరేం మ్హణాలే । నారలాసీ ఘేతలేం ।*
*ఆణి త్యాచ మహవన్యాంత పుఢేం ఆలే । మిత్రాసవేం షిర్డీసీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 185)

పుండలీకరావు మరలా స్వామీజీకి, తాను ఒక్క నెలలోనే వెళ్ళి శ్రీ సాయినాథుని ఆశీర్వాదములు తీసుకుంటానని హామీ ఇచ్చాడు. స్వామీజీ ఇచ్చిన కొబ్బరికాయ తీసుకొన్నాడు. దానిని అత్యంత గౌరవంతో శ్రీ సాయి నాథునికి సమర్పిస్తానని చెప్పాడు.

*కోపర్‌గాంవచే గాడీప్రత్ । నిఘాణ్యా వేల్ హోతా బహుత్ ।*
*మ్హణూన్ ఫరాలాప్రత్ । మండలీ గేలీ ఓఢ్యావరీ ॥*

*ఫరాలా చివడా ఘేతలా । తో బహత్ తిఖట్ నిఘాలా ।*
*మ్హణూన్ తో నారల్ ఓలా । కాఢిలా త్యాంనీం ఖాణ్యాస్తవ్ ॥*

*తో సాయీచా హే న ధ్యానీం । నారల్ టాకిలా ఖావూనీ ।*
*మండలీ నిఘాలీ తేథూనీ । ఆలే దుపారీం షిర్డీత్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 187-189)

స్వామీజీ యొక్క ఆజ్ఞప్రకారము అతను షిర్డి ఒక నెలలోపునే వెళ్లాడు. షిర్డీకి వెళ్లే దారిలో పుండలీకరావు మరియు అతని మిత్రులు, కోపర్‌గాం వెళ్ళే రైలు ఆలస్యంగా నడుస్తుందని తెలుసుకున్నారు. వారు చాలా ఆకలితో ఉన్నారు.

వారు తెచ్చుకున్న బియ్యంతో కూడిన (చుడవ) పదార్థములో చాలా కారం వుంది. అందువలన వారు తమకు ఇచ్చిన కొబ్బరికాయను చుడవాతో బాటు తిన్నారు. దాని వలన అందులో వున్న కారం తగ్గుతుందని కొబ్బరికాయను కొట్టి దానిలో కలిపి తిన్నారు.

తాము పగలగొట్టి తిన్న కొబ్బరికాయ స్వామీజీ ఇచ్చినదని మరియు అది సాయినాథునికి చెందినదని పుండలీకరావు మరిచిపోయాడు.

వారందరూ షిర్డీ చేరుకున్నారు. మరియు వారంతా కలిసి శ్రీ సాయినాథుని యొక్క దర్శనం గురించి మశీదుకు వెళ్ళారు.

*దర్శనా జాతాం సాయీనాథ । బోల్‌లే పుండలీకాప్రత్ ।*
*తుమ్హీ ఆసూన్ సద్‌గృహస్థ । వ్యవహారాసీ టాకితాం ॥*

*ఆణా మాఝా నారల్ । కోఠేం ఆహే తో తత్కాల్ ।*
*మలా లాగలీ తల్‌మల్ । మాఝ్యా భావూచ్యా నారలాచీ ॥*

*చివడ్యాచీ సంగత్ కేలీ । తీచ్ పాహో తుమ్హాం నడలీ ।*
*మార్ఝీ ఠేవ్ బుడవిలీ । త్యా దుష్టాచ్యా సంగతీనేం ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 190–192)

పుండలీకరావు దర్శనానికి రాగానే సాయినాథుడు ఇలా అన్నారు. నీవు ఒక మంచి గౌరవము మరియు పేరు ప్రతిష్టలు గల కుటుంబానికి చెందిన వాడవు. మంచి కుటుంబానికి చెందిన వారు ఎప్పుడు మంచి ప్రవర్తన మరియు నీతిగలవారు అయి వుంటారు. వారు వారి యొక్క హామీలను నిలబెట్టుకొంటారు. వారి యొక్క వ్యాపారములో చాలా నిజాయితీగా ఉంటారు (అంటే ఇవ్వడం మరియు తీసుకోవడం).

నా గౌరవప్రదమైన మిత్రుడు నాకు ఇవ్వమని ఒక కొబ్బరికాయ నీకు ఇచ్చాడు. నువ్వు నాకు వెంటనే ఎటువంటి ఆలస్యం లేకుండా ఆ కొబ్బరికాయను ఇవ్వు. నేను చాలా అసహనంగా ఉన్నాన. అయినా నువ్వు నాకు ఎలా ఇవ్వగలవు? నువ్వు చుడవాతో కలుపుకొని ఎప్పుడో తినేసావు. అది తిన్నప్పుడు కనీసము అది వేరొకరికి చెందిన వస్తువు అని గుర్తుకు రాలేదా. నా మట్టుకు నాకు అది చాలా విలువ గల వస్తువు. నాకు చెందిన వస్తువుని నువ్వు కాపాడలేక పోయావు. నీవు దుర్జనుల సాంగత్యంలో నా యొక్క విలువైన వస్తువును దొంగిలించావు.

*ఐసేం ఏకతాం సమర్థవచన । పుండలీకరావేం వందన ।*
*కేలేం అసే గహింవరూన్ । జాగా న ఉరలీ బోలావయా ॥*

*మహారాజ ఆమ్హాం నారలాచేం । ఖచిత్ విస్మరణ్ ఝాలేం సాచేం ।*
*సంగతీనేం చివడ్యాచే । మన్మాడచ్యా ఓఢ్యాయావరీ ॥*

*హా అపరాధ ఘడలా ఖరా । తో ఆపణ్ క్షమా కరా ।*
*ఆతాం ఆణవితోం దుసరా । నారల్ త్యాచ్యా ఐవజీం ॥*
(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 193-195)

శ్రీ సాయినాథుని మాటలు విని పుండలీకరావు నిశ్చేష్టుడయ్యాడు. అతను సాయినాథుని యొక్క పాదపద్మములకు చాలా వినమ్రంగా వంగి నమస్కరించాడు.

ఈ అనుకోని పరిణామాలకు అతను చాలా బాధపడ్డాడు. కృంగిపోయాడు, తప్పు చేసినట్లు బాధపడ్డాడు. మరియు సాయిని క్షమాపణలు కోరాడు. తాను నిజంగా ఆ కొబ్బరికాయ గురించి మరిచిపోయానని, తను తన మిత్రులు ఆకలిగా వుండడం వలన కొబ్బరికాయ సంగతి మరచి తిన్నామని అన్నాడు.

తాను చేసిన తప్పుకు నిజాయితీగా పశ్చాత్తాపపడ్డాడు, క్షమించమని కోరాడు. దానికి బదులుగా వేరొక కొబ్బరికాయ సమర్పిస్తానని అన్నాడు.

*ఐసేం బోలూన్ ఉఠూం లాగలే । తోం సమర్థానీం కరా ధరిలేం ।*
*ఆణి హంసత్ హంసత్ బోల్లే । దుజా ఆణాయా జావూం నకో ॥*

*వాసుదేవాచ్యా నారలాచీ । కింమత్ యే న త్యాలా సాచీ ।*
*కింమత్ గోదోదకాచీ । యే న కర్ధాహి కూపోదకా ॥*

*ఝాలేం తేం బరేం ఝాలేం । తుమ్హీ తరీ మాఝ్యాంచ ములేం ।*
*మ్హణూన్ నాహీం కిమపి ఉరలేం । కారణ రాగ కరావయా ॥*
(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 196-198)

పుండలీకరావు కొబ్బరికాయ తీసుకురావడానికి లేచిన వెంటనే శ్రీ సాయినాథుడు అతని చెయ్యి పట్టుకొని కూర్చునేటట్టు చేసి, నవ్వుతూ అన్నాడు. "పుండలీకరావు, వాసుదేవానంద ఇచ్చిన కొబ్బరికాయ చాలా విలువైనది

మరియు ఒక సాధారణమైన కొబ్బరికాయ దాని స్థానాన్ని పూడ్చలేదు.

అందువలన వేరొక కొబ్బరికాయను తీసుకురావడానికి శ్రమపడవద్దు, ఎందుకంటే గోదావరి జలాలను మామూలు బావిలో వుండే నీళ్ళతో పోల్చలేము.

నీవు చేసిన తప్పును, నేను మర్చిపోతాను మరియు నిన్ను క్షమిస్తాను. ఎందుకంటే నువ్వు నా బిడ్డవు కాబట్టి. నీ ఎడల నేను ఎందుకు కోపంగా వుంటాను? నేను దాని గురించి ఎందుకు చెడుగా అనుకుంటాను? అది నాకు ఏ విధంగాను ఉపయోగపడదు."

*టెలిగ్రాఫ్ వాయరలేస్ । పాహూన్ కౌతుక్ విశేష్ ।*
*వాటతేం హల్లీంచ్యా లోకాంస్ । హా కేవల్ కాలమహిమా ॥*

*పూర్వీ ఆపుల్యా లోకాంత । హీ జాణణ్యాచీ కలా ఖచిత్ ।*
*మూర్తిమంత్ హెూతీ జాగృత్ । మ్హణూన్ టెలిగ్రాఫీ న హుడకిలీ ॥*

*సుగ్రాస్ ఖాయా జ్యాచ్యా ఘరీం । తో కాయ్ మాగే మాధుకరీ ।*
*హెూన్ పుతల్యా అసతాం కరీం । తేథేం న జాగా కవడ్యాంస ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 52, శ్లోకము 199-201)

టెలిగ్రాఫ్ మరి వైర్‌లెస్ ద్వారా వార్తలు పంపుతాము. అది చాలా దిగ్భ్రాంతికరమైనది. కాని ఒక సాధువు ఇంకొక సాధువుకి (సాయికి) కొబ్బరికాయ పంపించడము అది సాయినాథునికి తెలియడం అనేది ఇంకా చాలా ఆశ్చర్యకరమైన విషయము. ఎక్కడ ఎప్పుడు ఏమి జరుగుతున్నది, ఆ విషయము యొక్క పూర్తి సమాచారము సాయినాథునికి వెంటనే తెలుస్తుంది. (దీనిని టెలిపతి అంటారు. మానసిక సమాచార మార్పిడి)

పూర్వపు రోజులలో కొంతమంది సాధువులకు మాత్రమే ఒక సంఘటన

గూర్చిన సమయము మరియు దాని పరిస్థితి తెలిసేది. ఎంతో దూరంలో కూర్చొని ఈ పరిజ్ఞానాన్ని, శక్తిని వారు తమ భక్తుల యొక్క క్షేమ సమాచారాలు తెలుసు కోవడానికి, వారికి సహాయము చెయ్యడానికి ఉపయోగించేవారు. సాధువులకు ఈ అధునాతన పరిజ్ఞానమునకు చెందిన టెలిగ్రాఫ్ మరియు వైర్‌లెస్‌తో పనిలేదు.

వారు ఎంతో శక్తివంతులైనను, దైవ సంబంధమైన శక్తులు వున్నను, వారు యాచక వృత్తితో సంతృప్తి చెంది సాధరణమైన జీవనమునే గడిపే వారు. తమ ఆహారము కొరకు ఇంటింటికి తిరిగి బిచ్చమెత్తుకొనేవారు. వారి వద్ద ఎటువంటి ధనము వుండేది కాదు. దాని మీద వారికి కోరిక లేదు బాహ్య ప్రపంచము యొక్క ఆకర్షణలు వారి దరి చేరవు. వారికి వాటిపై వ్యామోహమూ లేదు. సాధువులు భూమిపై పరిపూర్ణమైన సత్యానికి ప్రతిరూపాలు.

**శ్రీ సద్గురు సాయినాధార్పణమస్తు । శుభం భవతు**

# అయిదవ అధ్యాయము

## ఉపోద్ఘాతము

**ఆ** నివాసము, ఈ భౌతిక ప్రపంచమునకు అతీతంగా ఉన్నది, ఏది వ్యక్తము కానిదో అట్టి మహోన్నతమైన గమ్యాన్ని చేరుకుంటారో వారు తిరిగి వెనక్కి రారు.

భగవంతుని పవిత్రమైన మరియు ఆరాధన భావగుణాలు మనకు లేనిచో, భగవంతుని సన్నిధిని చేరుకోలేము. గాలిలో తేమ ఉంది గదా? ఇప్పుడు దాని నుండి నీరు వేరు చేస్తున్నారు గదా? ఆ ఉత్కృష్టమైన పరమాత్మలో లీనము కావాలంటే, వారికి ఉన్నతమైన గుణాలు, భావాలు ఉండాలి. పవిత్రమైన స్పృహ ఉండాలి.

మానవులైన మనకు మంచి గుణాలు లేవు. మనము ఈ భౌతిక ప్రపంచములో ఉన్నాము. భయపడవలసిన అవసరము లేదు. ఎందుకంటే సాయినాథుని యొక్క కృప మనకు చాలును. అది మనల్ని ఆశీర్వదించి, మనల్ని పరమాత్ముని సన్నిధికి చేరే మార్గాన్ని చూపిస్తుంది. మనకు అర్హతని కలిగిస్తాయి. ఈ అధ్యాయంలో సాయినాథుని యొక్క భక్తి సంబంధమైన భగవంతుని సేవలు తెలుసుకొనవలెను. ఉదాహరణకు, కాకాదీక్షిత్, మేఘు, మరి ఇతరులు మరియు

వారు ఎంత సులభంగా భగవంతుని సేవ ద్వారా ఉత్కృష్టమైన పరమాత్మునికి చేరువయ్యారు.

మనము ఆ పరమాత్ముడైన సద్గురు సాయినాథుని కరుణా కృపాకటాక్షాలు మనలో పవిత్రమైన భక్తిభావాలు కలగించాలన, ఈ ప్రార్థనతో మనము ఈ ఐదవ అధ్యాయాన్ని మొదలుపెడదాము.

**జై శ్రీసాయి**

**జ్ఞానేశ్వరి**

# ఉత్కృష్టమైన భగవంతుని పొందుట

## శ్రీ సాయి - హరిభావో కథ

*హే హరిపంత్ నాగర్ బ్రాహ్మణ్ । ఆంగ్లవిద్యాసంపన్న్ ।*
*సాయీపదకమలీం ఆర్పూన్ మన్ । భ్రమర్ హెూవూన్ రాహిలే ॥*

*హే ఏకదాం సంధ్యేసీ । ప్రాతః కాలచే సమయాసీ ।–*
*బసలే అసతాం ఆగరాసీ । ఆపూర్వ్ ఏక్ వర్తలేం ॥*

*తోం విద్వలమూర్తి సాక్షాత్ । దిసూం లాగలీ త్యాంప్రత్ ।*
*కటీవరీ దోన్హీ హాత్ । కంఠీం మాలా తులశీచ్యా ॥*

*త్యాతేం పాహున్ దీక్షితాంనా । అతిశయ్ ఆనంద్ ఝూలా ।*
*మ్హణతీ సాయీచ్యా కృపేలా । వానూం ఆతాం కోఠవర్ ॥*

*మీ అసూన్ అనధికారీ । మశీం భేటవిలా శ్రీహరి ।*
*యాపేక్షాం జోడ్ దుసరీ । కోణతీ రాహిలీ అమోలిక్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 48,50,52,55,56)

హరిభావో పంత్ దీక్షిత్ (కాకాదీక్షిత్) నగరి బ్రాహ్మణుడు. అతడు చాలా ఉన్నత విద్యలను అభ్యసించాడు మరియు ఇంగ్లీషు సాహిత్యములో డిగ్రీ కూడా పొందాడు. పుష్పాలను చూసి తుమ్మెదలు ఎలా ఆకర్షితులవుతాయో అదే విధంగా అతను శ్రీ సాయినాథుని పాదపద్మాలకు ఆకర్షితుడయ్యాడు. శ్రీ సాయినాథుని ఎడల సంపూర్ణమైన విశ్వాసము మరియు నమ్మకము కలిగి ఉన్నాడు.

తన ఆధ్యాత్మిక ఎదుగుదల కొరకు తన ఇంటిని వదిలిపెట్టి తన నివాసాన్ని షిర్డికి మార్చుకున్నాడు.

తెల్లవారు జామున కాకాదీక్షిత్ ధ్యానంలో వుండగా ఒక అద్భుతం జరిగింది. విఠల దేవుడు తన యందు ప్రత్యక్షమైనట్లు ఆయన తన మనోనేత్రంతో చూసాడు. ఆ భగవంతుడు తన రెండు చేతులు నడుము వద్ద పెట్టుకొని నిలబడినట్లు చూసాడు. వారు తులసిమాలతో చేసిన దండను మెడలో ధరించి ఉన్నారు (పవిత్రమైన మాల).

ఈ అద్భుతాన్ని చూసిన హరిబావు హృదయము ఆనందము మరియు సంతోషముతో నిండిపోయింది. శ్రీ సాయినాథుని యొక్క ఆశీర్వాదము తోనే ఈ భగవంతుని చూడగలిగే అదృష్టం దక్కిందని భావించాడు.

తనకు అర్హత లేకపోయినను శ్రీ సాయినాథుని ఆశీర్వాదము వలన తనకు శ్రీహరి స్వప్న దర్శనం కలిగిందని తలంచాడు.

ఆ భగవంతుని దర్శనం అయిన పిమ్మట అతనికి ఈ ప్రపంచంలోని ఏ విషయముల మీద కోరిక లేకుండా పోయింది. శ్రీ సాయినాథుడు అతని కోరికలను తీర్చారు.

*దీక్షిత్ త్యాచ్ ఆనందాంత । అసతాం ఆలే మశీదీంత ।*
*దర్శన కరితాం సమర్థ । త్యాంస ఐసేం బోల్‌లే ॥*

*కాం కాకా ఆజచా దిన్ । కేవఢా ఆహే తరీ ధన్య్ ।*
*విఠోబా పాటీల్ తుజలాగూన్ । యేవూనియా భేటలా నా ॥*

*జో సంత్‌వాడీచా పాటీల్ । విశ్వోద్ధార్ ఘననీల్ ।*
*జ్యాచే పవాడే వానితాం సకల్ । శబ్దహి కుంఠిత్ జాహలే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 7-9)

దీక్షిత్ చాలా సంతోషముతో మసీదుకి వెళ్ళాడు. శ్రీ సాయినాథుని పాద

పద్మములకు గౌరవ వందనము చేసాడు. శ్రీసాయి అతనితో ఈ విధంగా అన్నారు. "కాకా, ఈ రోజు నీవు చాలా అదృష్టవంతుడివి.

విఠోబ నీ వద్దకు నడుచుకుంటూ రాలేదా? అతడు అందరి కంటే అత్యున్నతమైన వాడు. మహోన్నతమైన వాడు. భగవంతుడు ఈ ప్రపంచము లోని అందరిని ఆశీర్వదిస్తుంటాడు మరియు అందరి మునులు మరియు ఋషుల హృదయాలలో నివసిస్తుంటాడు. అతనిని వర్ణించడానికి మాటలు చాలవు. పదాలు లేవు."

*ఐసే శబ్ద్ ఐకతాం కానీం । దీక్షితాంనీం జోడిలే పాణి ।*
*బాబా తుమచీ అగాధ్ కారణీ । తుమచీ తుమ్హీ జాణతసాం ॥*

*లేంకురాచేం హితాహిత్ । జాణే మావులీచేం చిత్త్ ।*
*కల్యాణ ఆముచేం కశాంత్ । హేం ఠావుక్ ఆపణాంసీ ॥*

*మీ ఆపులేం లేంకరూ । ఫార్ వినంతీ కశాస్ కరూం ।*
*విశ్వాస్ మాత్ర్ సబల్ ధరూం । ఆపుల్యా యా పాయాంచా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 60-62)

శ్రీ సాయినాథుని మాటలు విని శ్రీహరి బావు తన చేతులను గౌరవంతో జోడించి ఇలా అన్నాడు. "ఓ! బాబా! నీ లీలలు అద్భుతమైనవి / మానవా తీతమైనవి మరియు ఊహకు అందనివి. ఎవరికి కూడా నీ అనంతమైన లీలలు అర్థము కావు. నీ ఒక్కడికి మాత్రమే ఏం చేస్తున్నావో తెలుసు."

ఓ! శ్రీసాయి! నీవు మాకు తల్లి వంటి వాడవు. నీ పిల్లలకు ఏది మంచిదో, ఏది మంచిది కాదో తెలుసు.

నేను ఒక అమాయకుడైన బాలుడను. నీతో ఏమి మాట్లాడాలో కూడా

నాకు తెలియదు. నా విశ్వాసాన్ని నీ యొక్క పాదపద్మాలపై ఉంచాను నా యొక్క భవిష్యత్తు తమ చేతిలో వుంచాను.

*విఠోబా పాటీల్ భేటలా । తో ఖేల్ ఆపణ్ కేలా ।*
*వాఖాణూన్ బాహులీలా । డోంబాన్యాస్ వగలూం కా ॥*

*తుమ్హీ డోంబరీ సమర్థ్ । ఈశ్వర్ తుమచీ బాహులీ సత్య్ ।*
*తుమచ్యా ఇచ్ఛేనురూప్ త్యాప్రత్ । నాచణేం భాగ్ ములీ అసే ॥*

*ఆపులీ మూర్తి విశ్వాఠాయీం । మజ్ దిసో హే మాఝే ఆయీ ।*
*త్యావిణ్ కాంహీంచ నాహీం । తుమ్హాలాగీం మాగణేం ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 63-65)

భగవంతుడైన శ్రీ విఠోబా నాకు కలలో కనిపించడం నిజం. నేను చాలా అదృష్టవంతుడిగా భావించాను. ఇది మీ వల్లనే జరిగింది. తోలు బొమ్మలాట చూసి ఆనందిస్తాము. కాని బొమ్మలను తెర వెనక వుండి కదిలించే వ్యక్తి ఆ ఆటకు కారకుడు. మీరు తప్ప వేరే ఎవ్వరూ కాదు.

ఓ సాయి! నీవు సమర్థుడివైన మాంత్రికుడవు. నీవు ఏది కోరితే అది భగవంతుడు తీర్చవలసిందే. ఆ భగవంతుడే నీ చేతిలో ఒక ఆటబొమ్మ అని భావిస్తున్నాను.

సాయి మహారాజ్ ఈ ప్రపంచము అంతటా ఎక్కడ చూసినా నీవే వున్నావు, నాకు నీవే గోచరిస్తున్నావు. ఇంతకన్నా వేరే కోరిక మరియు అభ్యర్థన ఏమి లేదు.

*కాకా తేంహవ మ్హాయాల్ । టాకీం మనాచీ తల్మల్ ।*
*థోడా ఆణిక్ గేల్యా కాల్ । ఐసేం మహారాజ్ మ్హణాలే ॥*

*గురు ప్రసన్న జ్యావర్ । త్యాసీ కాం న భేటే ఈశ్వర్ ।*
*ఊంస్ శేతీం పికల్యా ఫార్ । రస్ కా పిణ్యా న మిలే త్యా ॥*

*ప్రసన్ ఝూల్యా భాగీరథీ । కమతరతా న జలాప్రతి ।*
*ఉంచీ కేశర్ అసల్యా హాతీం । సుగంధావిషయీాం శంకా నకో ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 66,68,69)

శ్రీ సాయినాథుడు ఈ విధంగా అన్నారు – కాకా! నీ మనస్సులో ఎటువంటి అనుమానాలు పెట్టుకోవద్దు. నీ హృదయంలో ఉన్న కోరిక వెంటనే నెరవేరుతుంది. గురువు (ఆధ్యాత్మిక గురువు) కనుక తన భక్తుని యొక్క భక్తికి మెచ్చినట్లయితే తప్పకుండా తన శిష్యుడిని భగవంతునితో కలిసేటట్లు అవకాశాన్ని కల్పిస్తాడు.

చెరుకు పంటను పండించడంలో తమ జీవితాన్ని ఎవరు అంకితము చేస్తారో వారికి చెరుకు రసం ఎందుకు అందదు? అతనికి అది తప్పక అందుతుంది. ఎవరైతే నిత్యము భగవంతుని భక్తి అనే వ్యవసాయము నిజాయితీగా చేస్తారో వారికి తప్పకుండా భక్తి యొక్క ఫలాలు అందుతాయి.

భగీరథి (పవిత్రమైన గంగానది) ఎవరి వలనైతే ఆనందపడుతుందో, అతనికి ఆ గంగ నీళ్ళు తాగడానికి ఎందుకు లభించవు? ఎవరి చేతిలోనైనా కుంకుమ వుండినట్లయితే, అతని చేతులలోని మంచివాసన దానంతట అదే బయటికి వస్తుంది.

ఓ హరిభావో! నీవు భక్తి అనే మార్గంలో నడుస్తున్నావు. నీ యొక్క ఆధ్యాత్మిక మార్గము నీకు తప్పకుండా, నిశ్చయముగా లభిస్తుంది. దానిలో నీకు ఎటువంటి సందేహము అవసరం లేదు.

## శ్రీ సాయి – మేఘా కథ

*ఏక్ మేఘా నామేం గుజరాథీ । బ్రాహ్మణ్ హెూతా సన్మతి ।*
*పురశ్చరణావరీ భక్తి । జ్యాచీ అసే గాయత్రీచ్యా ॥*

*జటా అవఘ్యా డోయీభర్ । బాంధా ఉంచ్ మజ్‌బూత్ ఫార్ ।*
*వాచే ఛంద్ శివ్ హర్‌హర్ । అష్టౌప్రహర్ జయాచ్యా ॥*

*ప్రత్యహీం ప్రాతః కాలీం స్నాన్ । కరీ శీతోదకేం కరూన్ ।*
*సర్వాగీ భస్మ్ లావూన్ । బైసే మృగాజినావరీ ॥*

*ఆడవా త్రిపుండ భాల్‌భాగా । శుభ్ర్ చందనీ లావీ మేఘా ।*
*దుసరా జాలందరచీ బఘా । తపోబల్ అంగీం మిరవే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 70,71,73,74)

మేఘా అనునతడు ఒక గుజరాతి బ్రాహ్మణుడు. అతనికి గాయత్రి మంత్రంలో పూర్తి విశ్వాసం ఉంది మరియు అతడు పరమశివుని పరమభక్తుడు. అతనికి పొడవైన జుత్తు వుంది. తల మీద ముడి పెట్టుకొని వుంచాడు. అతనూ పొడవుగా వుంటాడు, మంచి శరీర దారుఢ్యం కలవాడు. ఎప్పుడు హరహర మహదేవ అనే మంత్రము జపిస్తూ వుండేవాడు.

ప్రతిరోజు అతను స్నానం చేసి తన శరీరం అంతా విభూది పూసుకునే వాడు. చిన్న చాప మీద కూర్చొని తన దైనందిన పూజను మొదలు పెట్టేవాడు.

తన నుదిటి మీద చందనంతో మూడు అడ్డ నామాలు (త్రిపుండాకార్) గీసుకొనేవాడు. అతను చూపులకు గొప్ప భక్తుడిలా కనిపించేవారు. జలంధర్ (శివుడి)లాగ కనిపించేవాడు.

మేఘరాజు మూడుసార్లు మసీదుకెళ్ళి శ్రీ సాయినాథుని యొక్క

ఆశీర్వాదమును తీసుకునేవాడు. మసీదుకి వెళ్ళినప్పుడల్లా శ్రీ సాయినాథుడు శివునిగా కనిపించేవారని చెప్పేవాడు.

*హా ప్రత్యహీం దర్శనాసీ । జాయీ త్రివార్ మశిదీసీ ।*
*తోం సాక్షాత్ వ్యోమకేశీ । ఆసనీం మహారాజ్ దిసావే ॥*

*మ్హణూన్ కరీ పూజన్ । మేఘా విల్వపత్రేంకరూన్ ।*
*ఓం నమః శివాయ మ్హణూన్ । చకణీం మాథా తేవీతసే ॥*

*హా మేఘా ప్రతిదినీం । పాంచ్ మైలాంవరూనీ ।*
*శ్రీగోదేచేం జల్ ఆణీ । సమర్థాస్నానాకారణేం ॥*

*లోక పుసతాం సాంగే ఐసేం । హా త్రయంబకేశ్వర్ అసే ।*
*మ్హణూన్ అన్య పాణీ యేగ్య నసే । యాతేం స్నాన్ కరావయా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 75-78)

మేఘ శ్రీ సాయినాథుని బిల్వపత్రాలతో పూజించాడు. (శివుని పూజలకు ఉపయోగించే ప్రత్యేకమైన పత్రి). అతను సాయినాథుని ముందు కూర్చుని ఓం నమః శ్శివాయ అనే మంత్రము జపించేవాడు మరియు శ్రీ సాయినాథుని పవిత్రమైన పాదపద్మాలకు వంగి నమస్కరించేవాడు.

ప్రతిరోజు నడిచి వెళ్ళి పదిమైళ్ళ దూరంలో వున్న గోదావరి పవిత్రమైన జలము తీసుకువచ్చి శ్రీ సాయినాథునికి ఆ పవిత్రమైన జలంతో స్నానం చేయించేవాడు. మిగిలిన భక్తులు అంత దూరము ఎందుకు ప్రయాణం చేస్తున్నావు అని ప్రశ్నించినప్పుడు, అతను శ్రీ సాయినాథుడు త్రయంబకేశ్వరుడు (శివుడు) అని, మరియు గోదావరి నది జలాలే అతని స్నానానికి సరియైనవి, అర్హమైనవి అని మిగిలిన నీళ్ళు శ్రీసాయినాథుని స్నానానికి అర్హమైనవి కావని చెప్పేవాడు.

మేఘ, శివుని యొక్క పరమ భక్తుడు. శ్రీ సాయినాథుడు పరమ శివుని యొక్క అవతారము అని అతని నమ్మకం.

మేఘ శివభక్తికి అంకితమయిపోయాడు. మరియు సాయినాథుడు అతని యొక్క భక్తిని ప్రోత్సహించేవారు. మేఘ సాయినాథుని చూసినప్పుడు, అతనికి చాలా స్పష్టంగా సాయిలో శివుని దర్శించేవాడు.

*ఐశీ మేఘాచీ పాహూన్ భక్తి । ప్రసన్న ఝాలే గురుమూర్తి ।*
*ఆణి శివలింగ దిధలేం త్యాప్రతి । నిత్య పూజా కరావయా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 79)

శ్రీ సాయినాథుడు మేఘలో ఉన్న విశ్వాసము, భక్తిని చూసి చాలా ఆనందించి ఇలా అన్నారు. "మేఘ నేను ఈ శివలింగాన్ని నీకు నా ఆశీర్వాదము తో ఇస్తున్నాను. నీ హృదయంలో శివుని పరమాత్మ స్వరూపంగా భగవంతునిగా భావించావు. నీవు రోజు తప్పనిసరిగా ఈ శివలింగాన్ని పూజించాలి. ఆధ్యాత్మిక మార్గంలో పురోగతిని సాధిస్తావు ఆ పరమాత్ముని చేరుకొంటావు.

*హేం మేఘాచేం అల్పచరిత్ర । యాసాఠీచ్ కేలేం గ్రథిత్ ।*
*కీం కోణాచ్యాహి ఉపాసనేప్రత్ । ధక్కా న లావిలా సమర్థేం ॥*

*సాయీంచీ లీలా అభినవ్ । శైవాం దిసావేం హేవూన్ శివ్ ।*
*వైష్ణవాంసీ కేశవ్ । యవనా పాక్ పరవర్దిగార్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 80-81)

ఇది స్థూలంగా మేఘ గురించి వర్ణన మాత్రమే. మేఘ మాదిరిగానే ఎవరైనా భగవంతుని ఏ రూపంలో పూజించినను, శ్రీ సాయినాథుడు అతని యొక్క సొంత భక్తి మార్గాన్ని ఇనుమడింప చేసేవారు. శ్రీ సాయినాథుడు తన భక్తులలో, భక్తి, నమ్మకము మరియు విశ్వాసము ఉండేటట్లు చూసేవారు. ఎప్పుడు కూడా

ఎవరినైనా ఏ రూపంలోని భగవంతున్ని పూజిస్తున్నాడు మరియు అతడు ఏ మతానికి చెందిన వాడో అని చూసేవారు కాదు. వారికి పరిశుద్ధమైన భక్తి మాత్రమే ముఖ్యము.

శ్రీ సాయినాథుని యెడల భక్తి, ఒక ప్రత్యేకమైన పద్ధతిలో ఉండేది. ఎవరైనా శివ భక్తుడు దర్శనానికి వచ్చినట్లయితే వారికి శివునిగా దర్శనమిచ్చేవారు. వైష్ణవులు (విష్ణు భక్తులు) వచ్చినట్లయితే వారికి శ్రీకృష్ణునిగాను, ముస్లిము భక్తులకు పరివార్థగార్ గాను దర్శనమిచ్చేవారు. భక్తులు ఏ విధమైన భక్తి మరియు నమ్మకముతో వచ్చినట్లుయితే అదే విధంగా శ్రీసాయినాథుడు కనిపించేవారు.

## శ్రీ సాయి - నానా కథ

*అసో ఏక్ పక్కీ మృత్తికావీట్ । అసే సమర్థాపాశీం నికట్ ।*
*తియేవరీ ప్రేమ్ అచాట్ । హేతేం త్యాంచేం ప్రాణాహునీ ॥*

*తీ ప్రత్యహీం ఉశాశీం । ఘేత్ హేతో హేతాం నిశీ ।*
*తేం పాహూన్ చాందోర్కరాంసీ । ఆశ్చర్య వాటలేం ఐకే దినీం ॥*

*ఆణి విచారిలేం జోడూన్ కర్ । బాబా యా విటేవర్ ।*
*నకా లేవూం ఆపులేం శిర్ । ఉశాస్ ఉశీ దేతోం మీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 82-84)

శ్రీ సాయినాథుడు ఒక ఇటుకని ఎంతో ప్రేమతో చూసుకుంటూ, ఎప్పుడు తనతోనే ప్రక్కనే వుంచుకోవడం గమనించాడు నానా చందోర్కర్. ఆ ఇటుక వారికి చాలా ముఖ్యమైనది మరియు విలువైనది. శ్రీ సాయినాథుడు తాను పడుకోబోయే ముందు తన తల కింద పెట్టుకుని పడుకునేవారు.

చందోర్కర్ అది చూసి చాలా ఆశ్చర్యచకితుడయ్యాడు. చందోర్కర్ ఇందులో

ఏదో విషయము ఉందని గమనించి శ్రీసాయినాథుని నమస్కరించి ఇలా అన్నాడు.

"బాబా! తల క్రింద ఇటుక పెట్టుకొని నిద్రపోవడం మీకు చాలా అసౌకర్యంగా ఉంటుంది. మీరు సౌకర్యంగా నిద్రపోవడానికి మెత్తటి తల దిండుని తీసుకు రావాలని అనుకొంటున్నాను" అని అన్నాడు.

*తేం మహారాజ్ మ్హణాలే నానా । యా విటేచీ సుజాణా ।*
*కింమత్ కదాహి యేయీనా । లాఖోం ఉశా కేల్యా జరీ ॥*

*హీ వీట్ సద్గురూచీ । మార్ఝ్యా ఆహే దేణగీ సాచీ ।*
*బాపా యోగ్యతా ఇయేచీ । థోర్ ఆహే బ్రహ్మాండాహూన్ ॥*

*హీ వీట్ మార్ఝేం ధ్యేయ్ ధ్యాన్ । హీ వీట్ మార్ఝా ప్రత్యక్ష్ ప్రాణ్ ।*
*హీ బంగల్యా ప్రయాణ్ । కేలేంచ్ పాహిజే మజ్‌లాగీం ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 85-87)

శ్రీ సాయినాథుడు చందోర్కర్‌తో ఈ విధంగా అన్నాడు. "ఓ నానా! ఎవ్వరు కూడా ఈ ఇటుక యొక్క విలువను వెలకట్టలేరు. అంచనా వెయ్యలేరు. కొన్ని వేల మెత్తటి దిండ్లు ఈ ఇటుకకు సాటి రావు. ఈ ఇటుక మా గురువుగారు తన స్వహస్తాలతో నాకు ఇచ్చిన పవిత్రమైన బహుమానము."

ఓ నానా! నీవు దీని యొక్క ప్రాముఖ్యతను అర్థము చేసుకోలేవు. గురువు తన చేతులతో ఏ వస్తువైనా నీకు బహుమతిగా ఇస్తే, అది ఎంత చిన్నది అయినను, దానిని ఒక ఆశీర్వాదంగా భావించు. అది ఒక గొప్ప వరం. ఈ ప్రపంచములోని అమూల్యమైన వస్తువులు దానికి సరి తూగలేవు.

ఓ నానా! "ఈ బహుమతిని మా గురువుగారి యొక్క బహుమతిగా గుర్తించుకొంటాను." ఈ ఇటుక నా ప్రాణము. ఈ ఇటుక లేని నాడు నేను

కూడా ఈ ప్రపంచంలో వుండను. ఒక భక్తుని యొక్క గుర్తింపు అతని గురువు యొక్క ఆశీర్వాదము మీద ఆధారపడి వుంటుంది. గురువు ఆశీర్వాదము లేకపోతే శిష్యునికి గుర్తింపు లేదు."

*సద్గురుచరణీం జ్యాచేం శిర్ । త్యాచా కాలాసహి దర్ ।*
*మ్హణూన్ మీ ఠేవితోం శిర్ । నిత్య యా గురుచరణాంవరీ ॥*

*మ్హణూన్ యాచ విటేవర్ । యోగ్య మశీం ఠేవణేం శిర్ ।*
*గోదావరీచ నిధీచేం నీర్ । దేతే నిధీలా పరత్ జసేం ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 101,103)

ఎవరైతే తన గురువు పాదాల చెంత తన శిరస్సును ఉంచుతాడో అటువంటి వానికి ఎటువంటి అనుకోని దుర్ఘటనలు జరుగవు. అందువలన నేను రోజు నా శిరస్సును నా గురువు యొక్క పాదాల చెంత వుంచుతాను.

ఈ ఇటుక ఎల్లప్పుడు నా కర్తవ్యాన్ని గుర్తు చేస్తూ ఉంటుంది మరియు నాకు మానవాళికి సేవ చేసే శక్తిని ఇస్తుంది. పవిత్రంగాను దయ, కనికరము కలిగి ఉండేటట్టు చేస్తుంది.

*తేం ఐకతాం చాందోర్కర్ । నారాయణరావ్ గోవిందకుమార్ ।*
*గేలే గహింవరూన్ ఫార్ । వందన్ కేలేం విటేసీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 110)

నానా చందోర్కర్, ఇటుక వైపు వంగాడు. తన తలను గౌరవంతో వంచాడు. సద్గురువు యొక్క పాదపద్మాలకు వంగి నమస్కరించడములో గల పరమార్థాన్ని ప్రాముఖ్యతను గుర్తించాడు. తరువాత శిరస్సుని గౌరవంతో ఇటుకకు తాకి మొక్కాడు. మరియు ఈ విధంగా అన్నాడు. "ఓ శ్రీ సాయి! మీరు భగవంతులు. మీరు నాకు సద్గురువు పాదాలపై శిరస్సుని తాకించడము అనే విషయముపై

అమూల్యమైన జ్ఞానాన్ని ప్రసాదించారు ఇటుక యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు.”

## శ్రీ సాయి – మౌలీ సాహేబ్ – రతన్ జీ కథ

*ఏక్ రతంజీసాహేబ్ మ్హణూన్ । నాందేడాచా పార్శీ జాణ్ ।*
*తో సమర్థాంచేం దర్శన్ । ఘేణ్యా నిఘాలా శిర్డీశీం ॥*

*త్యానేం ఆపల్యా గేహాసీ । మిత్ర్ బాహిలే ఫరాలాసీ ।*
*అస్తమానాచే సమయాసీ । తీన్ ప్రహరానంతర్ ॥*

*ఇతుక్యాంత తేథేం ఫిరత్ ఫిరత్ । ఆలే ఏక్ భగవద్భక్త్ ।*
*మౌలీసాహేబ్ జయాప్రత్ । నాంవ శోభలేం విబుధ్ హెూ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 113,116,235)

రతన్‌జి అనునతడొకడు పార్సీ జాతీయుడు. అతడు నాందేడ్‌లో నివసిస్తున్నాడు. అతడు షిర్డీ వెళ్ళి సాయినాథుని దర్శనం చేసుకొందామని తలంపుతో ఉన్నాడు.

అతను షిర్డీ వెళ్ళే ముందు, అతని స్నేహితులను, చుట్టాలను తేనీటి విందుకు ఆహ్వానించాడు. అదే సమయానికి ఒక గొప్ప విజ్ఞత కల మౌలీ సాహేబ్ అనే పేరు గల వ్యక్తి అక్కడికి వచ్చాడు.

*మ్హణూన్ మౌలీసాహేబ్ వసంత్ । ఆలా త్యా వాటికేంత ।*
*మండలీంనాం సమర్థాంప్రత్ । ఉచ్చస్థానీం బైసవిలేం ॥*

*అమఘ్యాంచా ఫరాల్ ఝూలా । మగ్ రతంజీనేం ఘాతలా ।*
*హార్ మౌలీసాహేబాంనా । కరీం నారల్ దేవూనీ ॥*

*రతంజీసీ సాహూన్ । కేలేం సమర్ధే హాస్య వదన్ ।*
*వరదపాణీ ఉభారూన్ । నిజానంద్ వ్యక్త్ కేలా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 237-239)

మౌలీ సాహెబ్‌ని అందరికంటే ఉన్నతమైన స్థానంలో మెత్తటి పరుపు మీద కూర్చుండబెట్టారు.

ప్రతివారు ఈ ఆనంద సమయంలో టీ పానీయము మరియు కొద్దిపాటి అల్పాహారము తీసుకొన్నారు.

మౌలీ సాహెబ్‌ని, రతన్‌జీ గారు పూలదండలతోనూ, ఒక కొబ్బరికాయతో సత్కరించారు. ఈ గౌరవ మర్యాదలు స్వీకరించిన తరువాత, మౌలీ సాహెబ్ రతన్‌జీని ఒక చిరునవ్వుతో ఆశీర్వదించారు.

*ఆణి మ్హణాలే హే సజ్జనా । తుమ్ శిర్డీకూ జలత్ జానా ।*
*హమారీ బందగీ కహనా । బడే అదబసే బాబాకూ ॥*

*ప్యారే రతంజీ కహాంబీ నహీం । బాబాకే మువాఫక్ ఫకీర్ సాయీ ।*
*తేరా జానా సమజ్ యేహి । తఖ్‌దీర్ ఖుల్‌నేకా వక్త్ ఆయా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 240-241)

ఈ విధంగా అన్నారు. "ఓ రతన్ జీ! నీవు వీలైనంత త్వరగా షిర్డి వెళ్ళి శ్రీ సాయినాథునికి నా యొక్క గౌరవాలు మరియు మర్యాదలు అందచెయ్యి.

నా ప్రియమైన రతన్‌జీ, సాయినాథుని మించిన ఫకీరు లేరు. నీవు షిర్డి వెళ్ళడం ఒక అదృష్టం. అంటే దీని అర్థం, నీ యొక్క అదృష్టం తలుపులు తెరుచుకొన్నాయని." మౌలీ సాహెబ్ యొక్క ఆశీర్వాదము తీసుకొని రతన్‌జీ షిర్డీకి బయలుదేరారు.

*షిర్డీమాజీం యేతాం క్షణీం । బోల్‌లే త్యా కైవల్యదానీ ।*
*ఆలే కాం నాందేడాహూనీ । తుమ్హీ అఖేర్ శిర్డీస ॥*

*బరేం ఝూలేం తుమచీ ఆతాం । మీ వాహీన్ అవఘీ చింతా ।*
*కితీ దక్షిణా సాంగా దేతాం । మశీం యేధవాం ఉదార్ మనేం ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 243-244)

రతన్‌జీ షిర్డీ చేరిన వెంటనే సాయినాథుని దర్శనానికి వెళ్లాడు. శ్రీ సాయినాథుడు ఈ విధంగా అన్నారు. "నువ్వు షిర్డికి నాందేడ్ నుంచి నేరుగా వచ్చావు. నువ్వు ఇక్కడికి రావడం చాలా మంచిది అయ్యింది.

నీ యొక్క బాధ్యతలను అన్ని నేను తీసుకుంటాను. నీ ఆందోళలను అన్నీ ఇక మీదట లేకుండా తొలగింపచేస్తాను. నువ్వు నాకు ఇప్పుడు ఎంత దక్షిణ ఇస్తున్నావు. నీవు ఎంత ఇవ్వదలచుకున్నావు అది మనస్ఫూర్తిగా ఇవ్వు" అని అన్నారు.

*రతంజీ బోలే భీత్ భీత్ । మాఝీ పాహూన్ ఔకాత్ ।*
*దక్షిణా మాగా మజప్రత్ । తేణ్యా మీ తయార్ అసేం ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 245)

రతన్‌జీ సాయినాథుని ముందు కొంచెం భయపడ్డాడు. "స్వామీ! నాకు ఎంత సమర్థత ఉందో అంత దక్షిణ ఇస్తాను అన్నాడు. బాబా నేను మీకు ఎంత ఇవ్వాలో చెప్పండి అని అడిగాడు."

*ఐసేం ఐకతాం సాయీ వదలే । మాగేం ఆమ్హాంస తూం ఇతుకేం దిలేం।*
*ఆతాం ఇతుకేం రాహిలేం । తేం తూం ద్యావేం శీఘ్రగతీం ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 246)

రతన్ జీ మాటలు విని సాయి వెంటనే ఇలా సెలవిచ్చారు. "నువ్వు నాకు ఇంతకు ముందు కొంత డబ్బు ఇచ్చావు, ఇప్పుడు నాకు మిగిలిన బాకీ డబ్బు ఇవ్వు" అని అన్నారు.

*తైం రతంజీ మ్హణే మనాంత । మీ కధీచ్ ఆజర్పంత ।*
*న ఆలేం శిర్డీత । దక్షిణా యాంతేం ద్యావయా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 247)

నేను అంతకు ముందు ఎప్పుడు షిర్డిని దర్శించలేదు. అటువంటప్పుడు సాయినాథుడు అంతకు ముందు తాను డబ్బులు ఇచ్చానని ఎలా అన్నారు" అని రతన్‌జీ ఆలోచనలో పడ్డాడు. ఈ విధంగా ఆలోచించిన రతన్‌జీ బాబా చెప్పిన లెక్కల ప్రకారము మిగిలిన పైకము అందజేసాడు. బాబా ఆ విధంగా ఎందుకు లెక్కలు వేసారో, రతన్‌జీకి అర్థం కాలేదు.

*తోం దుసన్యా దివశీం ఇశారా । మహారాజాంనీ దిధలా ఖరా ।*
*అరే రతంజీ తుఝ్యా ఘరా । ఝాలీ నా మేజవానీ ॥*

*బాపా త్యా మేజవానీచా । విచార్ కాంహీం కరీ సాచా ।*
*మ్హణజే సంశయ్ మనీంచా । దూర్ హెూయీల్ నిఃసంశయ ॥*

*ఇతుకేంచ అధర్ బోలూన్ । ఆజ్ఞా నాందేడాలాగూన్ ।*
*జాయా రతంజీకారణ్ । దేతే ఝాలే సాయీబాబా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 248-250)

మరుసటి రోజు శ్రీ సాయినాథుడు రతన్‌జీకి కొన్ని సూచనలు చేసారు మరియు ఇలా అన్నారు.

ఓ రతన్‌జీ కొన్ని రోజుల క్రితం మీ ఇంటికి అతిథులు వచ్చారు. నువ్వు వారికి చాలా గౌరవంగా ఆత్మీయంగా ఆతిథ్యము ఇచ్చావు. నీవు ఆ సంఘటన

గుర్తు చేసుకొన్నట్లయితే నీకు ఈ విధమైన గందరగోళం వుండదు.

ఈ విషయము చెప్పాక శ్రీ సాయినాథుడు రతన్‌జీకి, నాందేడ్‌లోని తన స్వగృహానికి వెళ్లడానికి అనుమతి ఇచ్చారు.

*బాబాంచా ప్రసాద్ ఘేవూన్ కరీం । రతంజీ ఆలే నాందేడ్ నగరీం ।*
*విచార్ చాల్‌లా అంతరీం । బాబాంచ్యా త్యా బోలణ్యాచా ॥*

*సహజ్ రీత్యా ఖాతేంబహీ । ఏకే దినీం పాహిలీ పాహీ ।*
*రతంజీనేం గృహోతాయీం । అన్య కామానిమిత్తేం ॥*

*తోం ఖర్చ్ మేజ్‌వానీచా । వహీమాజీం హెూతా సాచా ।*
*జో ఆంఖడా దక్షిణేచా । మాగేం దిల్యాచా బాబా వదలే ॥*

*తోచ్ ఆంకడా వహీంత్ పాహిలా । రతంజీసీ హర్ష్ ఝాలా ।*
*సంశయ్ మనీంచా నిఘాలా । మ్హణే అగాధ శక్తి బాబాంచీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 251-254)

బాబా గారి వద్ద ఆశీర్వాదము మరియు విభూది తీసుకొని రతన్‌జీ నాందేడ్ తిరిగి ప్రయాణము అయ్యాడు. దక్షిణ విషయంలో బాబాగారు వేసిన లెక్కలు వారికి ఒక గొప్ప రహస్యంగా తోచింది. అంతకు ముందు సాయికి తను ఎప్పుడు ఎంత డబ్బు ఇచ్చానో అర్థం కాలేదు.

ఒకరోజు రతన్‌జీ ఇంటి లెక్కలు చూస్తుండగా అతనికి, మౌలీ సాహెబ్ గారిని ఆహ్వానించినప్పుడు కొంత డబ్బు ఖర్చు పెట్టాడు.

ఆ ఖర్చు అయిన డబ్బులు అన్ని లెక్కపెట్టగా సరిగ్గా, బాబా గారు అంతకు ముందు కొంత ధనాన్ని దక్షిణగా స్వీకరించిన డబ్బులతో సరిపోయింది.

షిర్డీలో కూర్చొని బాబాగారు అన్ని పైసల లెక్కలు సరిగా (చూసుకొన్నా)

తెలుసును. అన్ని ఖర్చుల విషయాలు వారికి తెలుసును. రతన్‌జీ చాలా ఆశ్చర్యపోయాడు. "శ్రీసాయినాథ నీవు సర్వాంతర్యామివి నీ శక్తి సామర్థ్యాలు చాలా అపారమైనవి మరియు అంతము లేనివి" అని అన్నాడు.

*ఉత్తమ్ గోష్టీ కరణ్యాసీ । జే పైసే లాగతీ ఖర్చ్‌ణ్యాసీ ।*
*తే అమఘే పోంచతీ మశీం । సత్య సత్య త్రివాచా ॥*
*వా యోగ్య సంతాంచే పూజన్ । కేల్యా సద్భావేం కరూన్ ।*
*తేంహి సాంయీబాబాంలాగూన్ । పోంచతేం కీం సర్వదా ॥*
*మౌలీసాహేబాంచీ పూజా ఝూలీ । తీహి బాబాంనీం మాన్య కేలీ ।*
*అద్వేష్టీ మండలీ బైసలీ । హేతీ తేథ్ ఫరాలాలా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 53, శ్లోకము 256-258)

శ్రీ సాయినాథుడు తరచుగా అనేవారు. "మీరు ఎవరైనా సరైన మార్గంలో ఖర్చు పెడితే అది నాకు చేరుతుందని" అది నా గురించి ఖర్చు పెడితేనే అది నిజమవుతుంది.

మీరు ఎవరైనా ఒక సద్గురువు లేక సాధువును మనస్ఫూర్తిగా, భక్తిభావంతో గౌరవించి సత్కరించినట్లయితే అది నాకు చేరుతుంది. వాస్తవంగా అది నా యెడల గల భక్తి భావం.

మౌలీ సాహెబ్‌ను గౌరవించడం మరియు సన్మానించడం అంటే భగవంతుని సన్మానించడం మరియు గౌరవించడము లాంటిది. అతనికి నాకు మధ్య తేడా లేదు. మేమిద్దరం వేరు కాదు, ఇద్దరం ఒక్కటే. నువ్వు దేవుని ఏ రూపంలోను సేవించినను, అన్ని రూపములలోను వున్న దేవుడు ఒక్కడే.

**శ్రీ సద్గురు సాయినాథార్పణమస్తు । శుభం భవతు**

# ఆరవ అధ్యాయము

## ఉపోద్ఘాతము

అనంతము చాలా ధనవంతమైనది. భాగ్యవంతము, విలాసవంతము, సౌందర్యవంతము, ప్రకాశవంతము మరియు సమృద్ధియైనది. ఇది మనిషి యొక్క ఆలోచనలకు మరియు ఊహకు అందనిది.

శ్రీ సాయినాథుడు భగవంతుని యొక్క ప్రతిరూపము, నిరాకారుడు ఆకారము, రూపము లేనివాడు. నిర్గుణుడు, బ్రహ్మస్వరూపుడు, అది వర్ణనకు మరియు ఊహకు అతీతమైనది. పరిపూర్ణమైన బ్రహ్మ సాయినాథుడు, భక్తులకు మరియు అజ్ఞానులకు సగుణ రూపం (అంటే శరీర రూపం) లో కనిపించారు. అనంతమైన భక్త జనగణాలను సరియైన మార్గంలో నడిపించుటకు వారికి సరియైన జ్ఞానము, పంచుటకు ప్రయత్నించారు. భక్తులను రక్షించుటకు సాయినాథుడు చాలా విచిత్రాలు, అద్భుతాలను సృష్టించెడివారు. అవి వారు భక్తులను, అజ్ఞానులను సరియైన మార్గములో ప్రవేశపెట్టుటకు మాత్రమే.

దీపాలను వెలిగించుట, మంటల్లో అంటుకుపోతున్న పంటలను ఆర్పుటలో సాయినాథుని యొక్క అద్భుత లీలలు, మనకు అనుభవములోనివే.

చందోర్కర్, కులకర్ణి మరియు పెన్సేల గురించి, శ్రీ సాయినాథుడు షిర్డిలో కూర్చొని తెలుసుకోవడం, వారికి అత్యధిక ఆశ్చర్యము కలిగించింది. దానిని

బట్టి శ్రీ సాయినాథుడు సర్వాంతర్యామి అని, సర్వజ్ఞులు అని తెలుస్తుంది.

కులకర్ణి భార్యకు, భగవద్గీతలోని జ్ఞానాన్ని అంతా విశదీకరించారు. చావులేని ఆత్మ గురించి ఏది మరణం తరువాత కూడా నశించదని, మరణానంతరం ఈ యొక్క శరీరాన్ని వదిలి వేరొక శరీరములోకి వెళుతుందో దానిని గురించి బోధించారు.

మరొక భక్తుడు పెన్సె భార్యకు, ఆమెకు షిర్డీ వెళ్ళి సాయినాథుని యొక్క దర్శన భాగ్యము కలిగించే కోరికను తీర్చాడు. అది కాకతాళీయంగా జరిగింది.

హరిపంత్‌కి భగవంతుడైన శివుని దయను చూపించారు. అతనికి ఏభై ఏళ్ళు దాటిన తరువాత కూడా ఒక భార్యను మరియు పిల్లలను ప్రసాదించడం శ్రీ సాయి దివ్యశక్తి మాత్రమే.

మనము సాయినాథుని ముందు తలవంచి ఇలా ప్రార్థిద్దాము. “రాజాధిరాజ, యోగిరాజ పరబ్రహ్మ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్‌కి జై” అంటూ ఆరవ అధ్యాయం పారాయణం మొదలుపెడదాం.

**జై శ్రీసాయి**

**జ్ఞానేశ్వరి**

## అనంతము గురించి గొప్పతనము

## శ్రీ సాయి – షిర్డి వాసి కథ

*కోణీ జరీ కేలా ప్రశ్న్ । కీ ఆపణ్ ఆలాత్ కోఠూన్ ।*
*ఠావఠికాణ్ నామాభిధ్యాన్ । కాయ్ సాంగా ఆపులే ॥*

*ఐసా ప్రశ్న్ హెూతా క్షణీ । మహారాజ్ దేతీ ఉత్తర్ ఝణీ ।*
*జేవీ మేఘ్‌గర్జనా హెూతా గగనీ । ధారా అవతరతీ భూవరీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 16–17)

శ్రీ సాయినాథునికి మరియు శిరిడి గ్రామస్థులకు మధ్య చాలా సంభాషణలు జరిగెడివి. షిర్డి గ్రామస్తులు సాయినాథుని చాలా ప్రశ్నలు అడిగెడివారు. “మీరు ఎక్కడి నుంచి వచ్చారు ? మీరు ఎక్కడ నివసిస్తున్నారు ? మీ నామధేయము ఏమటి ? మీరు ఇక్కడికి రావడానికి గల కారణం ఏమిటి ?” అని.

వీరి యొక్క రకరకాల ప్రశ్నలు విని సాయినాథుడు వెంటనే జవాబు ఇచ్చెడివారు. ఆ కంఠధ్వని పెద్ద ఉరుము తరువాత వచ్చిన వర్షము వలె వుండెడిది.

*ఆమ్హాస్ నాహీ ఠావఠికాణ్ । ఆమ్హీ ములీచ్ నిర్గుణ్ ।*
*కర్మవశే పావూన్ బంధన్ । పిండాప్రతీ పావలో ॥*

*యా పిండాసీ దేహ్ మ్హణతీ । దేహీ ఆముచే నావ్ నిశ్చితీ ।*
*విశ్వ్ హేచి గావ్ నిగుతీ । ఆముచే జాణా సర్వథా ॥*

*బ్రహ్మ ఆముచా జనితా । మాయా ఆముచీ మాతా ।*
*యాయోగే తీ సాకారతా । ఆమ్హీ పావలో శరీర్ హే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 18–20)

శాశ్వతముగా ఇల్లుగాని, ఆశ్రయము గాని నాకు ఇక్కడ లేదు. నాకు కర్మతో ఉన్న సంబంధము వలన, దాని ఫలితము వలన ఈ శరీరంతో వున్నాను.

నా ఈ శరీరము అయిదు రకాలైన ధాతువులతో తయారు చేయబడినది. నా శరీరంలో (ఆత్మ) అనే ఒక నావ ఉన్నది. ఈ ప్రపంచము (విశ్వము) అంతా నా నివాసము.

ఇక్కడ ఉన్న ప్రతివారు నా సొంతము. నేను ప్రతివారిలోనూ వున్నానని అర్థము చేసుకోండి. భగవంతుడు మాయ యొక్క సహాయంతో నన్ను సృష్టించాడు. మాయ నా తల్లి. భగవంతుని కోరికవల్ల ఈ మనిషి రూపంలో వున్నాను.

## శ్రీసాయి - కిరాణపు యజమానుల కథ

*త్యా దుకానదారాపాశీ । మహారాజ్ మాగూన్ తేలాసీ ।*
*దీప్ లావితీ మశిదీశీ । తైసేచ్ దేవూలీ అగణిత్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 24)

దీపావళి సందర్భంగా, శ్రీ సాయినాథుడు దుకాణదారుల వద్దకు వెళ్ళి నాకు కొంత నూనె ఇవ్వండి అని అడిగారు. దీపాలను వెలిగించాలి మశీదుని దీపకాంతులతో కాంతివంతము చెయ్యాలి. దేవాలయాలలో మాదిరిగా ప్రకాశింప చేయాలి అని అడిగారు.

*ఐసా విచార్ కరూన్ మానసీ । మహారాజ్ యేతా దుకానాపాశీ ।*
*ఖోటేచ్ సాంగతీ తయాసీ । తేల్ నాహీ మ్హణూనియా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 27)

ప్రతి అంగడి యజమాని కూడా, తమ వద్ద నూనె లేదని అయిపోయిందని

చెప్పారు. ప్రక్క అంగడికి వెళ్ళమని చెప్పారు. శ్రీ సాయినాథుడు ప్రతి అంగడికి వెళ్లి నూనె అడగసాగారు. కాని ప్రతివాడు, తమ వద్ద నూనెలేదని ఏదో ఒక కారణం చెప్పసాగారు. అందరూ కూడబలుక్కుని శ్రీ సాయినాథునికి ఆ రాత్రి నూనె ఇవ్వకూడదని నిర్ణయించుకున్నారు.

*ఐసే ఉత్తర్ ఐకతా క్షణీ । బాబా చకిత్ ఝాలే మనీ ।*
*అసత్య వదణ్యా యాలాగునీ । కాహీ న వాటే అవఘడ్ ॥*

*యానేచ హే బుడాలే జన్ । దురావలా నారాయణ్ ।*
*పుఢే హే పావతీ పతన్ । ఆపులియా కర్మవశే ॥*

*జో అసత్య వదే వాణీ । తో పాతక్యాంచా ముగుటడణీ ।*
*తయాసీ తో చక్రపాణి । న భేటే కదాపి ॥*

*సత్య వాక్యా జ్యాచే జవల్ । తయాచా వికలా ఘననీల్ ।*
*జప్ తపాది సకల్ । సత్యాపుఢే బాపుడే ॥*

*సత్య పుణ్యాయాచా ఘట్ । సత్య హీ మోక్షాచీ వాట్ ।*
*సత్య ఆనందనదీచా ఘాట్ । తే సత్య న సోడావే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 28-32

ఈ సమాధానాలు విని శ్రీసాయినాథుడు కొంచెం ఆశ్చర్యపోయారు అయితే చాలా ప్రశాంతంగా ఉన్నారు. వారు తమలో తాము ఈ విధంగా అనుకున్నారు. ఈ ప్రజలు అబద్ధాలు మరియు నిజము కాని కట్టుకథలు చెబుతున్నారు. వారు మానవత్వము యొక్క విలువలను మురికి కాలువలో కలుపుతున్నారు.

వారు ఈ విధంగా అబద్ధాలు చెప్పడం వలన దేవునికి దూరంగా జరుగుతున్నారు మరియు వారి ఆత్మను నాశనం చేసుకుంటున్నారు. ఒక

నాణెంలో పావళా వంతు గురించి అబద్ధాలు చెబుతున్నారు. పాపాలను సమకూర్చుకుంటున్నారు మరియు వారి భవిష్యత్తుని పాడు చేసుకుంటున్నారు అని.

ఎవరైతే అబద్ధాలు మాట్లాడుతున్నారో వారు అన్ని పాపాలకు రాజులవుతారు. మరియు అటువంటి వారు భగవంతుని యొక్క కృప మరియు కరుణ, దయ పొందలేరు.

ఎవరైతేనిజము మాట్లాడుతారో వారు ఎప్పుడు ఆనందము మరియు సంపదతో ఆశీర్వదించబడతారు. అన్ని రకాలైన పూజలు మరియు ప్రార్థనలు, నిజానితో సరిపోల్చలేరు.

నిజము అనేది సద్గుణము, సత్ప్రవర్తన. నిజము అనేది మోక్షనికి మార్గము. నిజము అనేది ఆనందము అనే నదిలాంటిది. ప్రతివారు తప్పనిసరిగా నిజము మాట్లాడాలి.

*జన్ పరస్పరే బోలతీ । తేలావీణ కైసే లాగతీ ।*
*దీప్ యేథే నిశ్చితీ । వేడాపీర్ అసే హా ॥*

*ఖడకీ పేరణే బీజాలాగూన్ । అథవా వాంఝ్యేచే బాలాంతపణ్ ।*
*కరావయా సూఝ్ జన్ । ఇచ్ఛీల్ కాయ్ కధీ తరీ ॥*

*హా వేద్యాంచా శిఖామణీ । ఆజ్ఞాన్యాంచా అగ్రగణీ ।*
*దీప్ తేలావాచూనీ । లావావయా ఇచ్ఛీతసే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 35-37)

నూనె లేకుండా, దీపాలు ఎట్లా వెలుగుతాయి అని షిర్డిలోని అంగళ్ళవారందరూ మాట్లాడుకొంటూ బాబా దీపాలు ఎలా వెలిగిస్తాడో చూద్దామని మసీదు వద్దకు వెళ్ళారు. బాబాగారు మట్టి ప్రమిదలను మసీదు

గోడలమీద పెట్టి వాటిలో ప్రత్తి ఒత్తులను పెట్టారు. అందులో ఒక అంగడివాడు ఇలా అన్నాడు. ఈ రోజు ఫకీరు ఏ విధంగానైనా దీపాలు వెలిగిస్తాడు అని అన్నాడు. రెండోవాడు ఓ నా స్నేహితులారా! అతనికి పిచ్చి పట్టింది. అందులో నూనెలేదు, మరియు అతను దీపాలు వెలిగిస్తున్నట్లు నటిస్తున్నాడు అని.

మూడోవాడు ఈ ఫకీరు రాళ్ళల్లో విత్తనాలు నాటుతున్నాడు, ఒక వంధ్య వనితకు పిల్లవాడు పుట్టినట్లుగా కలగంటున్నాడు. ఓ, నా ప్రియమిత్రులారా! ఫకీరు యొక్క కోరిక ఎలా నెరవేరగలదు? నాలుగోవాడు, ఈ ఫకీరు పిచ్చివాళ్ళకు మహరాజులా వున్నాడు. అందులో నూనె లేదు మరియు అతను దీపాలను వెలిగించాలనే కోరికతో వున్నాడు అని అన్నాడు.

*తై కాయ్ కేలే మహారాజాంనీ । తేలాత్ ఘాలూన్ అర్ధే పాణీ ।*
*ఆత్మారామాలాగూనీ । అర్పణ్ కేలే తేధవా ॥*

*తేలమిశ్రిత్ పానీ ప్యాలే । మగ్ నివల్ పాణీ ఘేతలే ।*
*పణత్యామాజీ ఓతలే । స్నేహా ఐవజీ తత్క్షణీ ॥*

*దివే జాలిలే రాత్రభర్ । లోక పాహతీ చమత్కార్ ।*
*కేవఢా బాబాంచా అధికార్ । ప్రతీ ఈశ్వర్ జన్మలా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 43,44,46)

శ్రీ సాయినాథుడు తను అంతకు ముందు కొంచెము నూనెతో వుంచిన ఖాళీ లోటాను నీళ్ళతో నింపారు.

ఆ నీళ్ళను కొంచెము నోట్లోకి తీసుకుని, పుక్కిలించారు. వెంటనే ఆ ఖాళీ పాత్రలో నింపారు. ఆ నీరు, ఆ పాత్రలో మిగిలిన నూనెతో కలిసిపోయింది. తరువాత నెమ్మదిగా, నిశ్చలంగా, సాయినాథుడు, ఈ నీటిని దీపాలలో పోయసాగారు. ప్రమిదలలో వున్న ఒత్తిని సరిపడా తడిసేటట్టుగా చేశారు.

ఆ దీపాలు సాయిబాబా తన దివ్యశక్తితో వెలిగించారు. ఆ రాత్రంతా ఆ దీపాలు ఆ నీటితోనే వెలిగాయి. అక్కడ ఎన్న గ్రామస్తులందరూ ఆ వింతను చూసి ఆశ్చర్యపోయారు.

ప్రతివారు కూడా సాయినాథుడు మామూలు ఫకీరు కాదని భగవంతునితో సమానమైన ఫకీరు అని, వారికి భగవంతుని యొక్క దివ్యశక్తి, గొప్పతనము ఉందని గుర్తించారు. నీటిని నూనెగా మార్చడం చాలా అసాధ్యం. భగవంతుడు మాత్రమే అటువంటి పని చెయ్యగలడు. అందువలన వారందరూ బాబా భగవంతుని యొక్క అవతారమని గుర్తించారు.

*శిరడీచే లోక మిలాలే । సాయీపదీ లీన్ ఝూలే ।*
*మ్హణతీ ఆమ్హీ అపరాధ్ కేలే । కోపూ నకా ఆమ్హావరీ ॥*

*ఆమ్హీ పోరే తుమచీ । తుమ్హీ ఆహా మాయ సాచీ ।*
*క్షమా కరా అపరాధాచీ । సాయీ మహారాజా కృపానిధి ॥*

*తుమ్హీ కృపేచే సాగర్ । తుమ్హీ జ్ఞానవభీచే దినకర్ ।*
*తుమ్హీ సద్గుణాంచే సరోవర్ । శాంతతేచే మేరూ తుమ్హీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 47-49)

ఈ అద్భుతాన్ని చూసిన షిర్డీ ప్రజలు శ్రీ సాయినాథ్ మహారాజ్ యొక్క పాదాల మీద పడ్డారు. షిర్డీలోని వర్తకులు శ్రీ సాయినాథుని యొక్క దివ్య పాద చరణాల మీద పడి ఈ విధంగా వేడుకున్నారు.

“సాయీ! మేము అబద్ధం చెప్పి మిమ్మల్ని అగౌరవపరిచాము. ఈ విధంగా మేము మీ ఎడల క్షమించరాని పెద్ద తప్పిదం చేసాము. కాని మీరు మా చర్యని ఖండించలేదు. క్షమించారు. పైపెచ్చు చాలా ప్రశాంతంగా ఉన్నారు.

మేము మీ యొక్క పిల్లలము. మీరు మాకు తల్లి వంటి వారు. మీరు విజ్ఞానము మరియు వివేకము అనే మహాసముద్రము వంటివారు. మీరు అత్యంత దయ, దాక్షిణ్యము గలవారు. మీరు మంచితనము అనే నది వంటివారు. శాంతి అనే మహాపర్వతము వంటివారు. ఓ దయగల సాయి మహారాజా! మీ యొక్క క్షమాభిక్షను కోరుతున్నాము. దయచేసి మమ్మల్ని క్షమించండి.

*తేధవా బాబా అవఘ్యాంప్రతీ । బోలూ లాగలే నిశ్చితీ ।*
*తుమ్హీ ఐకారే మాఝీ ఉక్తీ । యే సమయీ సావచిత్తే ॥*

*వర్తన్ ఠేవా ఐశాపరీ । జేణే రాహీల్ శ్రీహరీ ।*
*అసత్య్ న వదావీ వైఖరీ । సత్య సదా సాంబాలావే ॥*

*ఘాత్‌పాత్ కవణాచా । కరూ నకా కథీచ సాచా ।*
*ధర్మకర్మీ ద్రవ్యాచా । వ్యాయ్ కరావా యథాశక్తీ ॥*

*తరీచ హెూయీల్ కల్యాణ్ । అంతీ భేటేల్ నారాయణ్ ।*
*హే మాఝే సత్య వచన్ । సదా వాగవా మానసీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 50-53)

శ్రీ సాయినాథుడు ఆ అంగడిదారులకు ఈ విధంగా చెప్పారు. “నా మాటలను జాగ్రత్తగా ఆలకించండి. మీరు ఎప్పుడు మంచి పనులు చేస్తుండండి. మీరు చేసే మంచి పనులు చూసి ఆ శ్రీహరి తృప్తి చెంది, మీ యెడల ఆనందంగా వుంటాడు.

ఎప్పుడు అబద్ధాలు చెప్పకండి. అసత్యమైన మాటలు మాట్లాడవద్దు. సత్యమైన మాటలు మాట్లాడు మరియు నిజాయితీగా ఉండండి. మోసపూరితమైన చర్చలకు, చర్యలకు పాల్పడవద్దు. ఎప్పుడు కూడా ఇతరులను తప్పుదోవ పట్టించవద్దు. అనవసరంగా డబ్బుని దుర్వినియోగపరచవద్దు. మీ

శక్తిసామర్థ్యాలను బట్టి ధనాన్ని సద్వినియోగపరచండి. సక్రమమైన మార్గములో ఖర్చుపెట్టండి.

మీరు ఇది ఆచరిస్తే, అది మీకు గొప్ప అదృష్టాన్ని తెచ్చి పెడుతుంది. ఏదో ఒక రోజు మీరు మహోన్నతమైన స్థితిని పొందుతారు. నేను చెప్పేది అంతా నిజం మీ మనస్సులో ఎప్పటికి గుర్తు పెట్టుకోండి.

## శ్రీ సాయి – చందోర్కర్ కథ

*తై మహారాజ్ మ్హణతీ చిటణీసాసీ । ప్రథమ కరూనీ భోజనాసీ ।*
*మగ్ జావే వాటే మశీ । తుమ్హీ నాగరాకారణే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 76)

చందోర్కర్ మరియు వారి యొక్క ముగ్గురు మిత్రులు షిర్డి నుంచి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారు. శ్రీ సాయినాథుడు చందోర్కర్‌తో ముందుగా మీరు భోజనం చేసి మీ రైలు ప్రయాణమునకు వెళ్ళండి అని అన్నారు.

*యా ఐకోన మహారాజ వచనా । స్తబ్ధ ఝాలే సాహేబనానా ।*
*ఘేవూన్ కానగాంవకరాంనా । కేలీ తయారీ భోజనాచీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 77)

శ్రీ సాయినాథుని మాటలను వినిన వెంటనే చందోర్కర్ ఆగిపోయి తన మిత్రుడైన కంగావకర్‌తో ముందుగా మనము భోజనం చేసి రైల్వేస్టేషనుకి వెళదాము అని అన్నాడు. చందోర్కర్ మరియు కంగావకర్ ఇద్దరూ కూడా శ్రీ సాయినాథుని మాటలు శిరసావహించి బయలుదేరే ముందు భోజనం చేసారు. కానీ మిగతా ఇద్దరు స్నేహితులైన రామదాస్ హరిదాస్ మరియు బాపు నాగరీకర్ భోజనం చెయ్యకుండా బయలుదేరారు. ఎందుకంటే తాము ఆలస్యంగా బయలుదేరితే రైలు తప్పిపోతుందని బయలుదేరారు.

అందువలన వారు భోజనము గురించి ఇబ్బంది పడలేదు, అసలు ఆలోచించలేదు.

*మహారాజ్ మ్హణతీ చిటణీసాసీ । పహా జనాంచీ రీత్ కైసీ ।*
*సోడోనీ సాథీదారాంశీ । దక్ష్ అసతీ మతలబా ॥*

*మ్హణోనీ ఐసా కరావా సాథీ । జో న సోడీ కల్పాంతీ ।*
*జైసా సువాస సుమనాప్రతీ । కధీహి న విసాంబే ।*

*అసో ఝూలీ భోజనే । ఆతా తుమ్హీహీ యేథూన్ జాణే ।*
*జే బోల్‌లో తే మనీ ధరణే । అవకాశ్ ఆహే గాడీస్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 83-85)

భోజనము అయిన తరువాత శ్రీ సాయినాథుని యొక్క ఆశీర్వాదములు తీసుకోవడానికి శ్రీ చందోర్కర్ వెళ్లాడు.

శ్రీ సాయినాథుడు “వారిని చూడు (భోజనం చెయ్యకుండా వెళ్ళిన ఇద్దరు మిత్రులను సూచిస్తూ) వారు ఎంత అహంకారులో? వారు తమతో షిర్డికి కలిసి వచ్చిన మిత్రులను వదిలి వెళ్ళిపోయారు. వారు చాలా మోసకారులు / కపటులు మరియు స్వార్ధపరులు. వారు వారి గురించే ఆలోచించే తత్త్వము కలవారు.

చందోర్కరా! నిన్ను మధ్యలో వదిలిపెట్టి వెళ్ళిన మిత్రులకు దూరంగా ఉండుము. నీకు ఎప్పుడు సహాయము చేసెడి వారిని, నిన్ను సమర్ధించెడి వారిని వదిలిపెట్టకు. స్నేహితులు అనేవారు పువ్వులాగ వాసనలు వెదజల్లుతూ ఉండాలి.

నీ ప్రయాణము మొదలు పెట్టు. కాని నేను చెప్పేది మాత్రము ఎప్పుడూ గుర్తు పెట్టుకో. రైలు రావడానికి ఇంకా చాలా సమయము పడుతుంది” అని

అన్నారు. చందోర్కర్ స్టేషను చేరుకొన్నాడు. అక్కడ తన మిత్రులు ఇద్దరు కూర్చొని ఉండడం చూసాడు. వారు చాలా ఆకలితోను మరియు దప్పికతో ఉన్నారు. రైలు మూడు గంటలు ఆలస్యంగా నడుస్తున్నది.

## శ్రీసాయి - కులకర్ణి కథ

*నిఘతే వేలీ తయానీ । బాబాస జోడిలే దోన్హీ పాణీ ।*
*బోలతా ఝూలా గహివరూనీ । కరిణ్ ప్రసంగ్ ఆలా హా ॥*

*తుమ్హీ సాధు సత్పురుష్ । తుమ్హీ సాక్షాత్ శ్రీనివాస్ ।*
*తుమ్హీ శాస్తే కాలాస్ । హే మీ జాణతో గురురాయా ॥*

*హీ మాఝ్యే వరచీ ఆఫత్ । సత్య ఆహే కింవా మిథ్య ।*
*హే జాణసీ తే సమర్థ్ । త్రికాలజ్ఞ మహారాజా ॥*

*త్యావిషయీ బోలణే నాహీ । అబ్రూ రాఖ్ మాఝ్యే ఆయీ ।*
*రడూ లాగలా ధాయీ ధాయీ । పాయా మిఠీ ఘాలోనీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 100-103)

కులకర్ణి కోర్టులో హాజరు అవ్వడానికి పట్టణానికి తయారు అయ్యాడు. అతడు బాబా వద్దకు వచ్చి ముకుళిత హస్తాలతో నమస్కరించి ఈ విధంగా అన్నాడు.

ఓ స్వామీ! (మహోన్నతమైన పురుడివి) నేను చాలా తీవ్రమైన ఆందోళనకర పరిస్థితిలో ఉన్నాను. ఒక ప్రభుత్వ ఉద్యోగిని. ప్రభుత్వ ధనము దొంగిలించినందుకు నాపై నిందారోపణలు చేయబడ్డాయి.

నేను తప్పు చెయ్యలేదు అని మీకు ఆగా తెలుసు. ఈ ముల్లోకాలలోను జరిగేవన్నీ మీకు తెలుసు.

నన్ను ఈ విషయంలో చాలా దుర్మార్గంగా ఇరికించారు. నన్ను రక్షించమని మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను. కులకర్ణి ఈ విధంగా చెప్పి సాయినాథుని కాళ్ళ మీద పడ్డాడు. రోదించడం మొదలుపెట్టాడు.

*జవలీ అసతా కుబేర్ । కా హిండావే దారోదార్ ।*
*సోడోనీ క్షీరసాగర్ । మీ న జాయ్ ఓహెూలాకడే ॥*

*మాఝూ వశిలా తుఝే పాయ్ । తూచి మాఝీ బాపమాయ్ ।*
*యావేలీ సాహ్య హెూయ్ । సంకట్ మాఝే హరావే ॥*

*కామధేనూచే పోరాంనీ । కా లాగావే అన్యస్తనీ ।*
*కల్పవృక్షాచే ఫలాంనీ । కా పడావే కాట్యాత్ ॥*

*హ్యాచా కరా విచార్ । కృపా కరా మాఝేవర్ ।*
*జగాత్ అవధ్యా నాహీ తర్ । నిందా హెూయిల్ ఆపులీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 105,106,108,109)

శ్రీ సాయినాథ, కుబేరుడు మన వద్ద వున్నప్పుడు (సంపదలను అధిపతియైన దేవుడు) మేమే వేరే చోటుకి వెళ్ళడము ఎందుకు ? క్షీరసాగరంలో నివసించే చేప (ఆనందము అనే సముద్రం) మురికినీళ్ళల్లో నివసించలేదు.

బాబా నువ్వు మా తండ్రివి మరియు తల్లివి. అందువలన మీయొక్క పాదపద్మములకు నమస్కరిస్తున్నాను. నన్ను రక్షించమని, సహాయము చెయ్యమని ప్రార్థిస్తున్నాను.

కామధేనువు యొక్క పిల్లలు (పరిశుద్ధమైన పాలతో వుండే దేవలోకం ధేనువు, ఆవు) ఆవుల పాలను త్రాగడానికి ఇష్టపడవు. కల్పవృక్షం యొక్క ఫలాలు (కోరికలను తీర్చేచెట్టు) చెట్టు క్రింద కూర్చొని వుండే ప్రజల మీద పడతాయి.

నేను నిన్ను ప్రార్థిస్తున్నాను స్వామీ, నా యొక్క మొర ఆలకించు. నన్ను రక్షించు. నీవు నా యొక్క ప్రార్థనలను ఆలకించనట్లయితే నన్ను రక్షించనట్లయితే నాకు చాలా చెడ్డ పేరు వస్తుంది.

మీరు తప్ప ఎవరు నన్ను రక్షిస్తారు. మీ బిడ్డను. దయచేసి నన్ను కాపాడుము.

*ఐసే ఐకతా దీన్ వచన్ । మహారాజ్ ద్రవలే మనీ పూర్ణ్ ।*
*బోల్లే అప్పాలాగూన్ । ఐక్ వచన్ హే మాఝే ॥*

*నేవాశాస్ ప్రాంతస్వరీ । ఆహే సాంప్రత్ ప్రవరాతీరీ ।*
*తువా జావే తేథవరీ । భయ్ చిత్తీ మానూ నకో ॥*

*తేథే జగాచా సూత్రధార్ । మోహినీరూప్ పరమేశ్వర్ ।*
*జ్యా నమితా ఝాలా జ్ఞానేశ్వర్ । భావార్థదీపికా లిహితానా ॥*

*జో దశావతార్ ధరితా । జో అల్లాఇలాహీ తత్త్వావతా ।*
*మూఢ్ జీవాంచే ఉద్ధారార్థా । సగుణ్ ఝాలా పరమేశ్వర్ ॥*

*తయా కరూనీ నమస్కార్ । సాహేబాపుఢే వ్హావే హజార్ ।*
*పాఠ్ తుఝీ సాచార్ । తోచి రాఖీల్ నిశ్చయే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 110-114)

కులకర్ణి యొక్క బాధాపూరితమైన వ్యధతో కూడిన ప్రార్థనలు అవి వారి హృదయాన్ని కదిలించాయి. శ్రీ సాయినాథుడు ఇలా అన్నారు. "నేను చెప్పేది చెయ్యి. ప్రవణ నది ఒడ్డున వున్న నివాసంలో డిపూయటీ కలెక్టరు వున్నారు. నీవు వారి కలుసుకో, వారికి అన్ని విషయాలు వివరించు. నువ్వు భయపడవద్దు."

నివాస్ అనేది చాలా పవిత్రమైన స్థలము. అక్కడ భగవంతుడు మోహిని

రూపంలో వెలిసారు (విష్ణువు). సాధు సంతువు శ్రీ జ్ఞానేశ్వర్ మహారాజ్ ఇక్కడ ఆ భగవంతుని యొక్క పాదపద్మములను ప్రార్థించి, ఆ స్వామి యొక్క ఆశీర్వాదములు పొందారు. ఆ ఆశీర్వాదముతోనే వారు భావార్ధదీపిక రాశాను. (జ్ఞానేశ్వరిగా ఇది ప్రసిద్ధి పొందినది). భగవంతుడు అక్కడ దశావతారముల (పది అవతారాలు) రూపంలో ఉన్నాడు. భక్తులు వారిని అల్లాఇలాహి అని పిలుస్తారు. వారి యొక్క ఆశీర్వాదములు కోరిన, అమాయకులు కూడా చాలా జ్ఞానవంతులు అవుతారు.

భగవంతుడు చాలా దయగలవాడు మరియు కరుణామయుడు. ఆ పవిత్రమైన ప్రదేశానికి విశ్వాసము మరియు నమ్మకముతోను వెళ్ళు. నువ్వు డిప్యూటీ కలెక్టరు గారిని కలుసుకొని ముకుళిత హస్తాలతో వారికి నమస్కరించి వారిని ప్రార్థించి ప్రతి విషయము వారికి చెప్పు. భగవంతుడు తప్పకుండా నీకు అపఖ్యాతి రాకుండా రక్షిస్తాడు.

శ్రీ సాయినాథుడు చెప్పిన విధంగా కులకర్ణి చేసాడు. అతను తన నిర్దోషిత్వాన్ని వెల్లడిస్తూ ఒక ఉత్తరం కూడా రాసాడు. డిప్యూటీ కలెక్టరు గారు తాను రాసిన వివరణకు తృప్తి చెందారు. వారు కులకర్ణికి అనుకూలంగా ఉత్తర్వులు ఇచ్చి వారి యొక్క అపరాధము ఏమి లేదని నిర్ధారిస్తూ, నిర్దోషిగా ఉత్తర్వులు ఇచ్చారు. కులకర్ణి షిర్డికి తిరిగి వచ్చి శ్రీ సాయినాథుని పాదపద్మములపైపడి నమస్కరించాడు.

*బోలతే బాబా త్యావర్ । కరతా కరవితా పరమేశ్వర్ ।*
*భక్తాసాఠీ శార్గధర్ । జే న ఘడే తే ఘడవీతసే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 122)

భగవంతుడు అనేవాడు ఆద్యంతరహితుడు. ఆది, అంతము లేనివాడు.

అని సాయినాథుడు కులకర్ణితో చెప్పారు. ప్రతి విషయము వెనుక, కారణము వెనుక వారు వున్నారు. అతడు తన భక్తుల యొక్క క్షేమాన్ని చూసేవాడు మరియు అసాధ్యమైన విషయాలను కూడా సుసాధ్యము చేస్తాడు.

## శ్రీ సాయి - పెన్సె కథ

*పేణసే మ్హణతీ త్యావరీ । ఐక్ మద్వచన్ సుందరీ ।*
*శిరడీ గ్రామాభీతరీ । కోణీ న సంత్ సుశీలే ॥*

*తేథే ఏక్ ముసల్మాన్ । వేడాపిసా ఆహే జాణ్ ।*
*బలేచ్ ఢోంగ్ మాజవూన్ । జగ్ లుటాయా బైసలా ॥*

*త్యాచా మాండిలా దేహ్వారా । యా అజ్ఞ్ జనాంనీ ఖరా ।*
*మ్హణోన్ ఐకే మాఝీ గిరా । భలతా హట్ట ధరూ నకో ॥*

*జేథే ములీచ్ క్షార్పణ్ । తేథే మధురతా కోఠూన్ ।*
*బేగడాచే ఉత్తమ్ సువర్ణ్ । హెూయీల్ కా సంగ్ కాంతే ॥*

*తూ న పడావే యాచే భరీ । తో శిరడీమధలా భికారీ ।*
*తుకడే మాగోన్ ఘరోఘరీ । పోట్ ఆపలే భరీతసే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 128-132)

పెన్సె యొక్క భార్యకు షిర్డి వెళ్ళి శ్రీ సాయినాథుని యొక్క దర్శనం చేసుకోవాలనే కోరికతో, ఆతృతగా వుంది. పెన్సె తన భార్యతో ఇలా అన్నాడు. "ఓ నా ప్రియమైన సతీమణి, అక్కడ ఏ విధమైన సాధువు లేరు. నువ్వు చూడాలనుకునే గొప్ప వ్యక్తి ఎవరు లేడు. అతని వలన నీకు ఏ ఉపయోగము కలుగదు.

అక్కడ ఒక ముస్లిము వ్యక్తి ఉన్నారు. అతను చాలా సామాన్యమైన ఫకీరు.

అతను తాను చాలా ఆధ్యాత్మిక వ్యక్తినని, చాలా విజ్ఞానము కలవాడినని, చెబుతూ ఈ ప్రపంచములోని వ్యక్తులను అనేక రకాలుగా మూర్ఖులను చేస్తున్నాడు. అతను మసీదును తన నేరాలు జరిగే స్థావరాన్నిగా ఏర్పరచుకున్నాడు.

సామాన్య జనాలు అతని మాయలో పడి అతను ఒక సాధువు అని అనుకొంటున్నారు. అతని దర్శనానికి వెళ్ళవద్దు. మరియు అతని గురించి ఆలోచించడం కూడా పనికిరాని పని. ఉప్పు ఎలాగ తీపిని రుచి చూడలేదో, ఈ ఫకీరు, సాధువు కాలేడు.

అతను ఒక సామాన్యమైన బిచ్చగాడు మాత్రమే అని నీకు తెలియదు. షిర్డిలో ప్రతి ఇంటికి వెళ్లి తన పొట్ట నింపుకోవడానికి బిచ్చమెత్తుకుంటుంటాడు.

*సాధ్వీచే చిత్తీ తల్‌మల్ । పరీ లగలీసే ప్రబల్ ।*
*మ్హణే కథీ అర్పీన్ భాల్ । త్యా మహారాజ్ పదీ మీ ॥*

*పేణసే పుఢే ఫిరత్ ఫిరత్ । ఆలే శిరడీ గ్రామాత్ ।*
*సవే కాంతా సద్గుణీ శాంత్ । నామ్ సాయీా జియేచే ॥*

*పేణసే సర్కారీ కామీ గుంతలే । తో సాధ్వీనే కాయ్ కేలే ।*
*జోవోనీ ఆపులే సాధిలే । కార్య్ తేధవా దర్శనాచే ॥*

*మీ గేలే దర్శనాసీ । తో ఖరాచ్ ఆహే పుణ్యరాశీ ।*
*తుమ్హీ నకా నిందు త్యాసీ । దర్శన్ ధ్యా హెూ సాధూచే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 133-135,137)

పెన్సె భార్య, తన భర్త యొక్క మాటలు అభిప్రాయాలు విన్నది. కాని వారి అభిప్రాయానికి తలవంచలేదు. ఎందుకంటే శ్రీ సాయినాథుని దర్శనం చాలా త్వరగా చేసుకోవాలనే ఆత్రతతో ఉన్నది. ఆవిడ మనస్ఫూర్తిగా సాయినాథుని నమ్మింది. శ్రీసాయినాథుని చూడాలనే ఆవిడ కోరిక తీవ్రమైంది.

షిర్డీ వెళ్లే అవకాశము ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూడసాగింది. శ్రీ సాయినాథుని యొక్క పాదపద్మములకు వంగి నమస్కరించే ప్రత్యేక అవకాశము ఎప్పుడు వసుందా అని ఎదురుచూస్తున్నది.

భగవంతుడు భక్తుల యొక్క నిజమైన కోర్కెలను విని, వెంటనే వాటిని తీరుస్తారు. అనుకోకుండా కొద్ది రోజులలో పెన్సె, ప్రభుత్వం యొక్క పనిమీద అధికారికముగా షిర్డీ వెళ్ళవలసి వచ్చింది. అతని భార్య తనను కూడా వారితో పాటు షిర్డీ తీసుకెళ్ళమని కోరింది. వారు తమ యొక్క కార్యక్రమాలులో వుండగా, తాను షిర్డీ సాయినాథుని యొక్క దర్శనం చేసుకొంటానని చెప్పింది. పెన్సె తన భార్య కోరికను మన్నించి తనతో పాటు షిర్డీ తీసుకెళ్లాడు.

ఇద్దరూ షిర్డీ చేరుకొన్నారు. పెన్సె తన పని మీద మరియు అతని భార్య మసీదుకు శ్రీ సాయినాథుని యొక్క ఆశీర్వాదములు చేసుకోవడానికి వెళ్ళారు. శ్రీ సాయినాథుని పాదపద్మములకు తలవంచి నమస్కరించినప్పుడు ఆ మనస్సుకు అంతులేని శాంతి మరియు తృప్తి కలిగాయి. ఆమె హృదయం ఆనందంతో నిండిపోయింది.

తరువాత ఆమె తన భర్తతో తాను శ్రీ సాయినాథుని దర్శనం చేసుకొన్నానని, ఆయన ఒక భగవత్ సంబంధమైన మరియు ఒక పరిపూర్ణమైన సిద్ధసాధువు అని భగవంతుని యొక్క అవతారమని, దయ మరియు మంచితనానికి ఒక కాణాచివంటివారని వివరించింది. వారిని విమర్శించవద్దు, అని అవసరమైతే వారి యొక్క  దర్శనాన్ని ఒక్కసారైనా చేసుకొమ్మని చెప్పింది.

*కాంతేచ్యా ఆగ్రహావరూన్ । ఆలే దర్శనాకారణ్ ।*
*తై మహారాజ్ బోల్‌లే గర్జోన్ । యేవూ నకా కోణీ యేథే ॥*

థోండా దేవూన్ హాతీ । పుఢే యేతా మారీన్ మ్హణతీ ।
మీ ఆహే ఢోంగీ అతీ । మాఝే దర్శన్ ఘేవూ నకా ॥

మీ జాతీనే ఆహే హీన్ । వేడా పిసా ముసల్మాన్ ।
తుమ్హీ ఉచ్చవర్ణీ బ్రాహ్మణ్ । బాటాల్ దర్శన్ ఘేతాచి ॥

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 138–140)

తన భార్య కోరిక మీదట పెన్సె మసీదుకి వెళ్లాడు. అతను మసీదు చేరిన వెంటనే శ్రీ సాయినాథుడు రాయి తీసుకొని బయటకు వచ్చారు మరియు అతని వైపు చూచి అరవసాగారు. "నువ్వు కనుక లోపలకి ఒక అడుగు వేస్తే, నిన్ను ఈ రాయి పెట్టి కొడతాను" అని.

నేను ఒక మోసకారినైన ఋషిని, ముస్లిము కులమునకు చెందినవాడిని. నేను కడజాతికి చెందిన వాడిని. అందువలన నీవు ఎందుకు ఇక్కడకు వచ్చావు. నీవు జన్మతః కులము ద్వారా బ్రాహ్మణుడవు మరియు పెద్దజాతికి చెందినవాడవు.

నా పాదాలు ముట్టుకోవడం ద్వారా నీవు మురికివాడివి అవుతావు మరియు కలుషితమైన వాడివి అవుతావు" అని అన్నాడు.

ఐసే బోలతా తయాసీ । పేణసే విరఘలలే మానసీ ।
మ్హణతీ హా అసే జ్ఞాన్‌రాశీ । త్రికాలజ్ఞ్ మహారాజ్ ।

ఆమ్హీ బోల్‌లో ఉభయతా । తే యా కల్‌లే తత్వతా ।
జైశీ వాన్యాచీ వ్యాపకతా । తైశీ యాంచ్యా జ్ఞానాచీ ॥

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 141–142)

శ్రీ సాయినాథుని కోపముతో కూడిన మాటలు విని పెన్సెకి అంతకు ముందు తాను భార్యతో అన్న మాటలు గుర్తుకు వచ్చాయి. నిశ్చేష్టుడయ్యాడు.

షిర్డిలో కూర్చొని ఉన్న సాయినాథునికి, తనకి తన భార్యకి మధ్య జరిగిన సంభాషణ ఎలా తెలిసింది? ఇప్పుడు సాయినాథుడు, తాను తన భార్యతో సాయినాథుని గురించి అన్నమాటలను, తిరిగి తనకు వినిపిస్తున్నాడు.

పెన్సెకి చాలా ఆశ్చర్యం వేసింది. శ్రీసాయినాథుడికి ఈ ప్రపంచంలో జరిగే అన్ని విషయాలు తెలుసునని మరియు వారి నుంచి ఎవరు ఏమి దాచలేరు అని. అందువలన తనలో తాను "బాబా నువ్వు సర్వాంతర్యామిని, సర్వజ్ఞుడవు. సర్వశక్తి గలవాడివి, దయచేసి నా తప్పుని క్షమించు" అని మౌనంగా క్షమాపణ కోరాడు.

## శ్రీ సాయి - కులకర్ణీ కథ

*ఏకే దినీ సహజగతీ । మహారాజ్ బోల్లే అప్పాప్రతీ ।*
*ఆజ్ చోరటే నిశ్చితీ । ఆలే ఆపల్యా గావాత్ ॥*

*యా చోరాచీ తన్హా నిరాలీ । ఘరాచా విక్షోభ్ న కరితీ ములీ ।*
*ఐన్మాలావరీ సగలీ । దృష్టీ అసే తయాంచీ ॥*

*తో కరూనీ హరణ్ । జాతీ సవే ఘేవూన్ ।*
*చోరీ కరితా న దిసతీ జాణ్ । ఐసే మహాబిలందర్ ॥*

*త్యాంచీ ప్రథమతః హెూయీల్ స్వారీ । ఆజ్ వేడ్యా తుఝ్యావరీ ।*
*యాస్తవ్ జా కాహీ తరీ । బందోబస్త్ కరావయా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 145-148)

కులకర్ణితో ఒకరోజు శ్రీ సాయినాథుడు ఇలా అన్నారు. మన గ్రామంలోకి దొంగలు ప్రవేశించారు. ఇది నిజము. ఈ దొంగలు వేరే రకమునకు చెందిన వారు. వారు నీ ఇంట్లో నుంచి ఏ వస్తువులను దొంగిలించరు. వారి దృష్టి ఒక

వ్యక్తి యొక్క విలువైన వస్తువులుపై పడతాయి మరియు కావాల్సిన వస్తువును చాలా నేర్పుగా దొంగిలిస్తారు.

ఈ దొంగలు మీకు కనిపించరు. అందువలన వారిని పట్టుకోలేము. వారు చాలా మోసపూరితమైనవారు. నీ ఇంట్లోకి ప్రవేశించాలని అను కొంటున్నారు మరియు నీపై దాడి చెయ్యాలని అనుకొంటున్నారు. నువ్వు సన్నద్ధుడవై ఉండి, నీ రక్షణ కొరకు అన్ని ఏర్పాటు చేసుకోవాలి అని అన్నారు.

అదే రోజు రాత్రి కులకర్ణి తీవ్రమైన కలరా వ్యాధితో బాధపడ్డాడు. అతని శరీరము చల్లబడింది మరియు శ్వాస కూడా నిస్సారంగా వస్తున్నది. అతని యొక్క పరిస్థితి క్లిష్టంగా మారింది.

*మహారాజాంచే థరూన్ పాయ్ । రడూ లాగలీ థాయ్ – థాయ్ ।*
*బాబా మార్ఝూ పతీరాయ్ । సోడూనియా చాల్‌లా ॥*

*ద్యా హెూ ఉదీ అంగారా । తేణే ఉతార్ పడేల్ జరా ।*
*సౌభాగ్య జహాజ్ సాగరా । నకా బుడవూ మహారాజా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 154–155)

శ్రీ సాయినాథుని వద్దకు అతని భార్య పరిగెట్టుకుంటూ వెళ్ళింది. ఆవిడ శ్రీ సాయినాథుని పాదాలపై పడి కన్నీళ్ళు పెట్టుకుంది. తన భర్తను రక్షించమని వేడుకొంది. ఏడుస్తూ శ్రీ సాయినాథునితో అంది. “బాబా నా భర్త కలరా వలన మరణానికి సిద్ధంగా వున్నాడు.

ఓ సాయి మహారాజ్! నా జీవితపు నావ మునిగిపోవడానికి సిద్ధంగా ఉంది. నా నావను రక్షించండి. ఊది ఆశీర్వాదము నాకు కొంచెం ఇవ్వండి. అందువలన నా భర్త రక్షింపబడతాడు” అని.

మహారాజ్ మ్హణతీ తియేసీ । నకో కరూ శోకాసీ ।
జో జన్మలా మృత్యు త్యాసీ । ఆహే యేణార్ ఏకే దినీ ॥

మృత్యు జన్మ ఈశ్వరీ కలా । తోచ్ ఉరలా భరూన్ సగలా ।
కరూ గేలియా తో వేగలా । కాహీ నయే హాతాశీ ॥

కోణీ న జన్మే మరే కోణీ । పహా పరీ జ్ఞాన్ చక్షూంనీ ।
తూహీ న నిరాలీ త్యా పాసోనీ । యేయీల్ హే ప్రత్యయా ॥

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 156-158)

శ్రీ సాయినాథుడు కులకర్ణి భార్యతో అన్నారు. "నువ్వు బాధ పడకు, పుట్టిన ప్రతివాడు మరణించక తప్పదు. ఒకరోజు మరణం తప్పకవస్తుంది. ఈ యొక్క జనన మరణాలు అనేవి ఆ భగవంతుని యొక్క ఆధీనములోనివి. ఈ ప్రపంచము నుంచి ఎవరైనా ఒక రోజు వెళ్ళవలసిందే! తరువాత మరియొక జన్మ ఎత్తవలసినదే. మరో జన్మ మొదలవుతుంది. అందువలన నువ్వు ఎందుకు రోదిస్తున్నావు?" అని.

నీ జ్ఞాన నేత్రాలు తెరచి (తెలివి) చూడు, ఎవ్వరూ చనిపోవడం లేదు మరియు పుట్టడం లేదు. ఈ శరీరంలో ఉన్న ఆత్మకు చావులేదు మరియు పుట్టుకలేదు. అది తన ప్రయాణాన్ని వేరొక గమ్యానికి సాగిస్తుంటుంది.

ప్రతి వాడు భగవంతుని యొక్క న్యాయముతో పరిపాలింప బడుతున్నారు. ఎవ్వరు కూడా ఈ న్యాయమునకు అతీతులు కారు. స్వేచ్ఛగా ఉండలేరు. ఆఖరికి నువ్వు కూడా. అందువలన నువ్వు దీని నుంచి ఎలా వెళ్ళిపోగలవు?"

జైశీ బండీ ఝూలియా జీర్ణ్ । లోక్ దేతాతీ ఫేకూన్ ।
కింవా నావడే మ్హణూన్ । త్యాగ్ కరితీ తియేచా ॥

*తేసే హీ శరీర్ వసన్ । పాంఘరలాసే బాలే ప్రాణ్ ।*
*తో ప్రాణ్ నారాయణ్ । అక్షయ్ అభంగ్ నిర్వికల్ప్ ॥*

*మ్హణూన్ అంగారే కరూ నకో । ఉగీచ్ టిగలే మారూ నకో ।*
*ఆడ్ త్యాచ్యా యేవూ నకో । జావూ దే త్యాస్ ముక్కామా ॥*

*మార్ఝ్యా ఆధీచ్ అప్పాంనీ । బదలావయా ఆపులీ కఫనీ ।*
*కేలీ తయారీ త్యాలాగునీ । తూ ఆడ్ యేవూ నకో ॥*

*అప్పాస్ మిలేల్ సద్గతీ । మోక్ష్ ఆలా త్యాచే హాతీ ।*
*చర్మచక్షూచ్యా ఆడ్ నిశ్చితీ । హేతాహే తో హేవూ దే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 159-163)

మాసిపోయినవి, మురికితో చిరిగిపోయిన బట్టలను మనుషులు ఎట్లా బయట పడవేసి, కొత్త వాటిని వాటి స్థానంలో వాడుకుంటారో, అదే విధంగా ప్రతి మనిషి ఈ శరీరాన్ని వదలి మరొక శరీరాన్ని ఆశ్రయిస్తాడు.

ఎప్పుడైతే శరీరం ఉపయోగకరముగా లేదో, ఈ ఆత్మ శరీరంలో ఉండడానికి ఎంత మాత్రము ఇష్టపడదు. అవసరము లేని శరీరాన్ని, ఆత్మ వదిలి వేరొక కొత్త శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఈ న్యాయము అనాదిగా వస్తున్నదే మరియు అది ఎప్పటికీ ఉంటుంది.

దయచేసి తప్పించుకోవాలని ప్రయత్నించవద్దు మరియు ఊదితో ముందు విషయాలు దాచవద్దు. నువ్వు ఒక చిరిగిపోయిన గుడ్డకు, కుట్లు వేసి దానిని వేరొక పట్టితో అతికించవద్దు. ఊదీ ద్వారా దయచేసి అతనిని ఆపవద్దు. అతనిని అతని గమ్యానికి చేరుకోనివ్వు.

నా ముందు అతను బట్టలు విప్పి మార్చుకోవడానికి సిద్దంగా ఉన్నాడు.

కొత్త బట్టలు ఆయన ముందు ఉన్నాయి మరియు వాటిని ధరించడానికి అతను సిద్ధంగా వున్నాడు. అతనికి నువ్వు అంతరాయంగా ఉండవద్దు అడ్డుగా నిలబడవద్దు. అప్పాకి సద్గతి కలుగుతుంది. అతను మోక్షము (విముక్తి) పొందుతున్నాడు.

నీ ముందు జరిగే నిజాన్ని అలాగే జరగనివ్వు అనవసరంగా బాధపడవద్దు సంతాపము ప్రకటించవద్దు. దుఃఖించవద్దు. శ్రీ సాయినాథుడు కులకర్ణి భార్యను ఇంటికి తిరిగి వెళ్ళమని చెప్పారు. ఆమె ముందే, కులకర్ణి ఆత్మ ఈ మానవ శరీరాన్ని విడిచిపెట్టి, తరువాత ప్రయాణానికి ముందుకు సాగిపోయింది.

## శ్రీ సాయి - కోండ్య సుతార్ కథ్

*బాబా మ్హణతీ కోండ్యాసీ । తువా జావే ఖలవాడీసీ ।*
*ఆగ్ మధల్యా గంజీశీ । లాగలీ తీ విఝువావయా ॥*

*కోండ్యా ఝూలా ఘాబరా । ఖల్యాస్ గేలా కరూన్ త్వరా ।*
*తేథే తపాస్ కరూన్ పురా । ఆలాసే మాఘారీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 171-172)

ఒకరోజు శ్రీసాయినాథుడు అకస్మాత్తుగా కోండ్య సుతార్‌తో ఈ విధంగా అన్నారు. నీ యొక్క పొలాల వద్దకు వెంటనే పరిగెత్తుకొని వెళ్లు. అక్కడ మంటలు చెలరేగాయి నీ పంట కాల్చివేయుటకు సిద్ధముగా ఉన్నది. వెంటనే వెళ్లి మంటలను ఆర్పి నీ పంటలను రక్షించుకో.

సాయినాథుని మాటలు విని కోండ్య భయపడ్డాడు వెంటనే తన పొలం వద్దకు పరిగెత్తాడు. కానీ అక్కడ అతనికి ఏ విధమైన అగ్నిగాని, మంటలు గాని కనపడలేదు. అక్కడ ప్రతి చోట వెతికాడు మరియు చుట్టూ వున్న ప్రజలను అడిగాడు. కానీ ఏ విధమైన మంటలు కనిపెట్టలేకపోయాడు.

*బాబా ఉగీచ కాహీ తరీ । సాంగూన్ మజలా త్రాస్ భారీ ।*
*దిధలా దుపారచ్యా అవసరీ । పాయ్ మాఝే పోల్లే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 173)

కోండ్యా వెనుకకు తిరిగి వచ్చి శ్రీ సాయినాథునితో ఇలా అన్నాడు. బాబా నన్ను అనవసరంగా అక్కడికి పంపించారు. నేను జోళ్ళు లేని కాళ్ళతో పరిగెట్టాను. ఎండాకాలము వేడికి ఈ భూమి కూడా చాలా వేడిగా వుంది. నా కాళ్ళు కూడా కాలిపోయాయి. కానీ అక్కడ నేను ఏ విధమైన మంటలు చూడలేదు.

*బాబా మ్హణతీ ఐక్ జరా । మాఝీ నోహే అసత్య్ గిరా ।*
*వలూన్ పాహే మాఘారా । తో పహా ధూర్ నిఘాలా ॥*

*సుద్యాంసీ సుద్యా లాగల్యా దాట్ । మధల్యా సుడీనే ఘేతలా పేట్ ।*
*గావాత్ ఝూలా బోభాట్ । పేటలీసే ఖల్‌వాడీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 174-175)

శ్రీ సాయి కోండ్యతో ఈ విధంగా అన్నారు. నేను చెప్పే మాటలు ఎప్పుడు అసత్యాలు కావు. నీ ప్రక్కకి చూడు. నీ పొలము వద్ద నుంచి పొగలు వస్తున్నాయి. ఆ ఎండిపోయిన పంటలు, అన్ని పొలాలలోను అక్కడ అక్కడ పరుచుకుని వున్నాయి. మధ్యలో వున్నది కాలిపోతున్నది. నువ్వు వెళ్ళి గ్రామస్థులకు పంటలను కాపాడమని చెప్పు.

భయంకరమైన ఎండాకాలము యొక్క ఎండలు, వేడి గాలులు, చెట్ల నుంచి తెగిపడిన చెట్టు కొమ్మలు, పూరిళ్ళ మీద ఉన్న గడ్డి గాలికి ఎగిరిపోతున్నాయి. పరిస్థితిని మరీ అధ్వాన్నం చేసేసాయి. రాజుకుంటున్న అగ్ని, పంటలను వేగంగా చేరుతున్నది. పరిస్థితి మొత్తము చాలా భయంకరముగా

మరియు ఆందోళనకరముగా ఉంది.

*హే సాయిబాబా కృపారాసీ । ఆగ్ లాగలీ ఖల్‌వాడీసీ ।*
*ఆతా ఆమచీ గతీ కైసీ । సాంగా హెూయిల్ మహారాజా ॥*

*ఖల్‌వాడీ ఆమూచా ప్రాణ్ । ఖల్‌వాడీ ఆమూచే జీవన్ ।*
*తీ అవఘీ జలాల్యా జాణ్ । అన్న్ న మిలే ఆమ్హాతే ।*

*ములే మాణసే మరతీల్ జాణ్ । కరూనియా అన్న్ అన్న్ ।*
*గురేహీ సోడతీల్ ప్రాణ్ । చాన్యావాచూన్ దయాలా ॥*

*యాసాఠీ కాహీ తరీ । ఉపాయ్ సాంగా ఝుడ్‌కరీ ।*
*తుమ్హీ సాక్షాత్ శ్రీహరీ । భూత్‌భవిష్య్ జాణతే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 179-182)

ఇది చూసి షిర్డి గ్రామ ప్రజలందరూ, సాయినాథుని రక్షణకై పరిగెట్టుకొని వచ్చారు. కోండ్యా మరియు గ్రామస్థులు బాబా సహాయాన్ని అర్థించారు. "బాబా, మా పొలాల్లో ఉన్న పంటలు కాలిపోతున్నాయి. అవి అన్ని కూడా చాలా తీవ్రమైన మంటలలో చిక్కుకుని ఉన్నాయి. ప్రతి పంట కూడా ఏ నిమిషంలోనైనా తగలబడిపోవచ్చును. మహారాజ! మమ్మల్ని రక్షించండి మమ్మల్ని కాపాడండి."

అని షిర్డి గ్రామస్తులు శ్రీ సాయినాథుని బ్రతిమిలాడుకున్నారు. మేము పేద రైతులము. మా పంట మా ప్రాణం వ్యవసాయము మా జీవనాధారము. ఆ పంటలు కాలిపోతే, మాకు తిననడానికి ఏమి మిగలదు. మా పిల్లలు తిండి గురించి రోదిస్తారు చివరగా ఆకలితో చనిపోతారు. మా పెంపుడు జంతువులు, పక్షులు, పశువులు కూడా గడ్డి మరియు ఆహారము లేక మరణిస్తాయి.

ఓ సాయి మహారాజా! దయచేసి మా అందరి జీవితాల్ని రక్షించండి. ఈ ప్రకృతి వైపరీత్యాలు మాకు చాలా కష్టాన్ని, బాధల్ని, నష్టాల్ని కలిగిస్తున్నది.

ఏదో ఒకటి తొందరగా చెయ్యండి. మీరు ఏదైనా చెయ్యగల సమర్థులు. ఎందుకంటే మీరు సాక్షాతు భగవత్ స్వరూపులు (భగవంతులు). మా పొలాలు మంటలకు ఆహుతి అయ్యే విషయము మీకు ముందుగానే తెలుసు. మీకు అన్ని విషయాలు తెలుసును. బాబా మీరు సర్వజ్ఞులు.

*త్యా జనాంచ్యా వినంతీస్ । దేవూన్ మాన్ పుణ్యరాశీ ।*
*గేలే త్వరే ఖల్యాసీ । ఆగ్ విఝువాయాకారణే ॥*

*గంజీ జీ హేతీ పేటలీ । తీ మహారాంనీ అవలోకిలీ ।*
*ధార్ పాణ్యాచీ ఫిర్‌విలీ । భోవతాలీ గంజీచ్యా ॥*

*హీ ఏవఢీచ్ జలేల్ । దుసరీస్ న ధక్కా లగేల్ ।*
*హా అగ్నీచా భాగ్ సకల్ । విఝువూ నకా ఇసీ కోణీ ॥*

*జైసే మహారాజ్ బోల్‌లే । తేసేచ్ పుఢే ప్రత్యయా ఆలే ।*
*జన్ అవఘే ఆనందలే । థోర్ మహతీ బాబాంచీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 183–186)

దుఃఖముతో కూడిన కోండ్యా మరియు షిర్డి ప్రజల యొక్క ప్రార్థనలు విని దయామయుడు, కరుణామయుడైన శ్రీ సాయినాథుడు వెంటనే వాళ్ళ పొలాల వద్దకు చేరుకొన్నారు.

వారు తనతో తీసుకువచ్చిన తంబిరేకు డబ్బాలోంచి కొన్ని నీళ్ళను తన చేతిలో పోసుకొని ఆ మంటపై చిలకరించారు. వెంటనే ఆ మంటలు తగ్గు ముఖం పట్ట సాగాయి.

శ్రీ సాయినాథుడు అన్నారు. "మధ్య భాగంలో వున్న పంట మాత్రము తగలబడిపోతుంది. కాని చుట్టూ వున్న ఇతర ప్రాంతములలోని పంటలు మాత్రము మంటల నుంచి కాపాడబడుతుంది. దాని నుంచి ఏ విధమైన హాని

కలుగదు. పంటలోని ఆ మధ్య భాగము మాత్రము ఆ అగ్ని యొక్క భాగము, తన వంతు. అందువలన అది తన భాగము తీసుకొంది. ఆ మంటల నుంచి ఎవ్వరు కూడా పంటలను కాపాడలేరు.

శ్రీ సాయినాథుడు చెప్పిన విధంగా, సరిగా అక్షరాలా అలాగే జరిగింది. పంటలో ఒక భాగము మాత్రమే కాలిపోయింది. మిగిలిన భాగము రక్షింప బడింది. శ్రీ సాయినాథుని యొక్క కరుణాపూరితమైన చర్య వలన అందరూ రక్షింపబడ్డారు.

*ఆజ్ యా భాగచందాచీ । గంజీ జలాలీ అసే సాచీ ।*
*పాల్ పురవిలీ త్యానే ఆముచీ । తోటా ఝాలా మ్హణానీ ॥*

*లాభ్ హానీ జన్మమరణ్ । హే ఈశ్వరాచే ఆధీన్ ।*
*పరీ హే కైసే అంధజన్ । విసరతాతీ తయాలా ॥*

*లాభ్ హెూతా ఆనందావే । హానీ హెూతా కా రడావే ।*
*మాఝే మాఝే మ్హణావే । అర్థ్ కాయ్ యామధ్యే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 192-194)

ఆ రోజు సాయంత్రము కోండ్యా, నానా భాగ్‌చంద్ (మార్వాడి) మరియు గ్రామస్థులు మసీదులో సమావేశమయ్యారు. సాయినాథుడు ఈ విధంగా చెప్పారు.

భాగ్ చాంద్ ఇటు చూడు. "ఈ రోజు అతని పంట మొత్తము కాలి బూడిద అయిపోయింది. అతను చాలా నిరుత్సాహము మరియు ఆందోళనకరమైన స్థితిలో ఉన్నాడు.

నువ్వు ఎప్పుడూ గుర్తు పెట్టుకో. లాభము మరియు నష్టము, పుట్టుక

మరియు చావు ఇవన్నీ కూడా భగవంతుని యొక్క ఆధీనంలో వుంటాయి. ప్రతివారికి ఇది తెలుసును. కానీ వారు ఎంత మందబుద్ధులంటే ఈ నష్టాన్ని వారు సహించరు.

వారికి లాభము వస్తే చాలా సంతోషిస్తారు. నష్టము వచ్చినట్లయితే చాలా రోదిస్తారు. నువ్వు ఇది నాది అంటావు కాని, అది నిజంగా నీదా? నీకు చెందుతుందా? నువ్వు ఏ విధంగా చెప్పగలవు ఆ వస్తువు నాది అని ?

*గంజీ కోరలీ మార్వాడ్యాచీ । తీ ములీచ్ కడబ్యాచీ ।*
*ఉత్పత్తి తీ తియేచీ । ఝూలీసే బీజాపాసూన్ ॥*

*తే బీజ్ ధరిలే భూమీనీ । పావూస్ పడలా మేఘాంనీ ।*
*రవీనే అమృతకరాంనీ । ఆణిలే త్యా ఆకారా ॥*

*ఐసే యాచే మాలక తీన్ । పృథ్వీ సూర్య్ సజల్ ఘన్ ।*
*హే మార్ఖే మార్ఖే మ్హణోన్ । ఉగాచ్ టిన్యా బడవీతసే ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 195-197)

మంటల్లో కాలిపోయిన పంట మార్వాడిది కాదు. ఆ పంట నుంచి వచ్చే గడ్డి పశువులకు చెందిన గ్రాసం. ఆ పంటలు, విత్తనాలు భూమిలో చల్లడం వల్ల వచ్చాయి. ఆ విత్తనాలు పెరిగి వృద్ధి చెంది పంటగా మారాయి.

ఈ భూమి ఆ విత్తనాలకు జన్మనిచ్చింది. మేఘాలు వర్షం రూపంలో నీళ్ళను చల్లాయి. సూర్యభగవానుడు శక్తిని మరియు కాంతిని ఇచ్చాడు. దాని వలన అవి పెరిగాయి.

ఈ విధంగా ఆ పంటకు ముగ్గురు యజమానులు ఉన్నారు. భూమి ఆకాశము మరియు సూర్యుడు ప్రకృతికి చెందిన ఈ మూడు మూలకాల

కారణంగా ఈ పంటలు పచ్చగా జీవిస్తున్నాయి. అటువంటప్పుడు ఈ మార్వాడీ ఈ పంట తనది అని ఎలా చెప్పగలడు.

*తీఅగ్నినే భక్షిలీ । సూర్యాచీ సత్తా అధిక్ ఝాలీ ।*
*పృథ్వీ బిచారీ హెూరపలలీ । మాత్ర్ అగ్నితాపానే ॥*

*మేఘాసీ యాచీ దాద్ నాహీం । తో ఘమండానందన్ పాహీ ।*
*చంచల్ సౌదామినీ ఠాయీ । రమమాణ్ జాహలా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 198–199)

ఇప్పుడు అగ్ని తన యొక్క వాటాను కాల్చడం ద్వారా తీసుకొంది. ఎందుకంటే సూర్యభగవానుడు తన జీవితానికి మూలాధారం. ఈ భూమి తన వంతు ధర్మంగా కొంత సహకారాన్ని ఇచ్చింది. కాని బదులుగా దానికి ఏమియు రాలేదు. బదులుగా సూర్యుని యొక్క వేడిమి భరించింది.

మేఘాలు కూడా తమ వంతు సహకారాన్ని అందించాయి. కాని వాటికి కూడా ప్రతిఫలం అందలేదు. ఈ విషయము గురించి మేఘాలు ఏమి పట్టించుకోలేదు. ఎందుకంటే వాటి సొంత విషయాలలో అవి మునిగిపోయి ఉన్నాయి. అవి నిరంతరము, ఆకాశంలో అక్కడకు ఇక్కడకు తిరుగుతూ తమ పనిలో క్షణం తీరిక లేకుండా ఉంటాయి.

*తో త్యాములే ఉగీచ బైసలా । సూర్యానే కావా సాధిలా ।*
*భూమీపాసూనీ హిసకూన్ నేలా । మాల్ ఆపులా మ్హణోనీ ॥*

*జగాత్ జితక్యా వస్తు అసతీ । త్యాంచీ నశీచ్ ఉత్పత్తీ ।*
*మాలక్ తియేచే నిశ్చితీ । నాహీ ఆపణ్ సర్వదా ॥*

*తూ తరీ కాహీ సాంగ్ యాలా । హో ఉగాచ్ కరితో దుఃఖాలా ।*
*మఘాపాసూన్ త్రాస్ దిలా । యానే మలా అనివార్ ॥*

*ఏక్యా హాతీ ఈశ్వర్ దేతో । సవేచి దుసన్యా హాతీ నేతో ।*
*ప్రాణ్ సుఖ్ దుఖాకారణ్ హెూతో । అజ్ఞాన్ గాఠీ మ్హణోనియా ॥*
(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 201-204)

మేఘాలు ఆకాశం నుంచి చాలా నిశ్శబ్దంగా చూస్తుంటాయి. ఈ భూమి విత్తనాలకు జన్మనిచ్చి ఆ పంటలను తన మీద వేసుకొన్నాయి. సూర్యుడు అకస్మాత్తుగా తన యొక్క అధికారాన్ని చూపించి ఆ పంటలను ఆక్రమించాడు. తన యొక్క అగ్ని అనే శక్తి ద్వారా లాక్కున్నాడు.

ఈ ప్రపంచం అయిదు మూలకాలతో సృష్టించబడినది. అవి ఆకాశము, అగ్ని, నీరు, వాయువు మరియు భూమి. అందువలన ఈ ప్రపంచములోని ప్రతి వస్తువుకు అసలైన యజమానులు వారే. ఏ వస్తువు కూడా మనది కాదు మన ఆస్తి కాదు ఈ ప్రాపంచిక విషయాలకు సంబంధించిన ఏ వస్తువుకు మనము యజమానులము కాము.

ఓ మార్వాడీ! ఈ వస్తువులు నీకు చెందనప్పుడు నువ్వు ఇది అంటే నాది అని ఎలా చెబుతున్నావు? ఇది నాది, అది నాది అని అబద్ధపు ప్రకటనలు చేస్తున్నావు? నువ్వు ఎందుకు దుఃఖములో ఉన్నావు; అవి నీవు కానప్పుడు. నా ముందు నువ్వు ఎందుకు దుఃఖపడుతున్నావు? వ్యధ చెందుతున్నావు, మరియు ఎందుకు అనవసరమైన కన్నీరు పెట్టుచున్నావు?

భగవంతుడు మనకు ఒక చేతితో ఇచ్చి కొంతకాలము తరువాత ఆయన తన సొంత వస్తువులను వెనుకకు తీసుకుంటాడు. ఆ వస్తువులన్నీ ఆయనవే. నువ్వు ఎందుకు వాటి మీద నీ ఆధిపత్యాన్ని చూపిస్తున్నావు? నీవు భగవంతుని నుంచి అన్ని పొందినప్పుడు, ఆనందము చూపిస్తున్నావు. భగవంతుడు అవి వెనక్కు తీసుకున్నప్పుడు అసంతృప్తి, బాధను చూపిస్తున్నావు? నీ మనసులో

విజ్ఞానము లేకపోవడం వలన, నీవు బాధ మరియు సంతోషములతో ప్రభావితమై బాధింపబడుచున్నావు.

## శ్రీ సాయి – హరిపంత్ కథ

*హరీబా తూ సభాగ్య నర్ । లగ్న్ కరీ రే లవకర్ ।*
*పుత్ర్ దేయీల్ శంకర్ । ఇచ్ఛా పురేల్ మనీచీ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 233)

హరిపంత్ శ్రీ సాయినాథుని దర్శనం కోరి వెళ్ళాడు. శ్రీ సాయినాథుడు అన్నారు. హరి నువ్వు చాలా అదృష్టవంతుడివి. భగవంతుడైన శివుడు నీ మీద చాలా దయగా వున్నాడు. వారు తప్పకుండా నీకు ఒక కొడుకును ప్రసాదిస్తారు. నీ కోరిక తప్పక నెరవేరుతుంది. నీవు రెండోసారి పెళ్ళికి ఏర్పాట్లు సిద్ధము చేసుకో.

*ఏక్ హిరణ్యకేశీ బ్రాహ్మణ్ । వశిష్ఠాగోత్రీ జ్ఞానసంపన్న్ ।*
*జయాచే తే వసతీ స్థాన్ । పుణ్యపట్టణ జాణా హెూ ॥*

*మ్హణే ధ్యావే ధారాగ్న్ । పరీ కాంతా పావలీ మరణ్ ।*
*కాంతేచియా వాచూన్ । అగ్నిహెూత్ర్ కైసే ఘడే ॥*

*బాగాయీతాచీ మనీ ఆస్ । పరీ న ఖణీ విహిరీస్ ।*
*వా న ఘేయీ పాటాస్ । మగ్ కైసే ఘడావే తే ।*

*తై తే మ్హణతీ హరీపంత్ । ఆతా సంతతీచీ ఆస్ వ్యర్థ్ ।*
*హోస మాత్ర్ జగ్‌తాత్ । హెూయీల్ లగ్న్ కరీతాచ్ ॥*

*వయాస్ ఆలీ పన్నాసీ । మ్హాతారపణీ సంతతీసీ ।*
*పాహీన్ ఐసా పుణ్యరాశీ । మీ నవ్హే హెూ ఖచిత్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 222,224,227,229,230)

హరిపంత్ ఒక బ్రాహ్మణ భక్తుడు. అతను వశిష్ట గోత్రజుడు. (బ్రాహ్మణ వంశంలో ఒక అత్యుత్తమమైన గోత్రమునకు చెందినవారిని వశిష్ట అని పిలుస్తారు.) అతను చాలా జ్ఞానవంతుడు, పూణె అనే పుణ్యస్థలంలో నివసిస్తారు. అతను ఒక పవిత్రమైన బ్రాహ్మణుడిగా వుండాలని కోరిక అగ్ని హెూత్రానికి సంబంధించిన కర్మలు, ఆచారాలు చేయాలని కోరిక. కాని అతని భార్య చాలా కాలము క్రిందటే స్వర్గస్థురాలైంది. అగ్ని ద్వారా ఆచారాలు మరియు యజ్ఞం చేసే బ్రాహ్మణులు భార్య లేకుండా ఆచారాలు నిర్వహించదకూడదు అది అసంపూర్తిగా మిగిలిపోతుంది. అతనికి చాలా సంపద మరియు ఆస్తి ఉన్నది. కాని కొడుకులు లేరు.

సాయినాథుని ఈ విధంగా ప్రార్థించాడు. నా హృదయం ఒక తోట కావాలని కోరుకుంటుంది. కాని అది ఎలా సాధ్యం. నేను బావిని తవ్వలేదు, సరికదా, అందులో నీళ్ళు వస్తాయని ఆశ కూడా లేదు. అందువలన వృక్షాలు కావాలనే కోరిక మరియు పువ్వులు (పిల్లలు) కావాలనే కోరిక వ్యర్థము.

బావి తవ్విన తరువాత, నేను వేళాకోళానికి గురి కాకూడదు. నాకు పెళ్ళి చేసుకోవాలని కోరిక ఉంది. కాని నా వయస్సు వల్ల నేను ఇతరుల వేళాకోళానికి గురి కాకూడదు. నాకు యాభై సంవత్సరాలు నిండాయి మరియు ఈ వయస్సులో కొడుకు కావాలనే కోరిక సాధ్యం కాదు. నేను అంత అదృష్టవంతుడిని అని అనుకోను అని అన్నాడు.

*ఉగీచ్ శంకా న వాహీ మనీ । తుఝూ సర్వస్వీ ఆహే ఋణీ ।*
*భోలానాథ్ శూలపాణీ । కర్పూరగౌర్ పరమాత్మా ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 234)

శ్రీ సాయినాథుడు హరిపంత్‌తో అన్నాడు. "నువ్వు అనుమానాలు పెట్టుకోవద్దు. అమాయకులైన ప్రజల యొక్క కోరికలు మరియు ఆశలు, దయామయుడు, కరుణామయుడు భగవంతుడైన ఆ శివుని (బోలేనాథ్) చేతిలో, త్రిశూలంతో (త్రిదండం) వుంటాయి. వారు అసాధ్యాలను కూడా సుసాధ్యము చేస్తారు. ఆ దేవాధిదేవుడైన శివుడు నీకు ఋణపడి వున్నాడు. నిన్ను తప్పక దీవిస్తాడు. ఎటువంటి అనుమానము వద్దు, నీ కోరికను తీరుస్తాడు.

*ఏవంచ మత్ జ్యోతిషాచే । పడలే తేధవా అనుకూల్ సాచే ।*
*లగ్న్ ఝాలే పంతాంచే । సాయీకృపేకరూనీ ॥*

*తే స్త్రీపురుష్ తరూ చ్యుత్ । సాయీకృపా హో వసంత్ ।*
*ఫల్ త్యా వృక్ష్ యేయీల్ సత్య్ । శంకా ములీచ్ ఘేణే నకో ॥*

*జోంధలా ఆలా పోటరీత్ । వరీ పావూస్ పడలా బహుత్ ।*
*హవాహీ శుద్ధ్ అత్యంత్ । మగ్ కణసాచీ శంకా కా ॥*

*బాబా సాయీ కృపారాశీ । జ్ఞానసభీచా పూర్ణశశీ ।*
*చింతామణీ భావికాసీ । చింతిలే ఫల్ దేణార్ ॥*

(శ్రీ భక్తి లీలామృతం, అధ్యాయం 31, శ్లోకము 238-240,242)

హరిపంత్ సాయినాథునితో అన్నాడు. మా జ్యోతిష్కుడు కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారు (నా అభిప్రాయమే). కాని ఇప్పుడు మీ యొక్క ఆశీర్వాదము అనే ముద్రపడిన తరువాత ఇది తప్పక జరిగి తీరుతుంది.

సాయినాథుని యొక్క ఆశీర్వాదముతో హరిపంతుకు తొందరలోనే పెళ్ళి జరిగింది. ఈ ప్రపంచము అనే తోటలో శ్రీ సాయినాథుని యొక్క ఆశీర్వాదముతో, ఆ భార్యాభర్తలకు చాలా ఆనందము లభించింది. హరిపంత్‌కి జీవితంలో ఆనందము అనే పువ్వులు విరబూసాయి. వారి కోరిక ఫలించింది.

ఆందోళన చెందవద్దని సాయినాథుడు ఎప్పుడో చెప్పారు.

శ్రీ సాయినాథుడు జ్ఞానవంతుడైన సూర్యుడిలాంటివాడు, ఎవరి యొక్క ఆశీర్వాదములైతే ఫలవంతము అవుతాయో వారే శ్రీ సాయి నాథుడు. వారి యొక్క దయ మరియు కరుణ నమ్మశక్యం కానివి.

విత్తనములు నాటుటకు యోగ్యము కాకపోయినప్పటికి, శ్రీ సాయినాథుని యొక్క ఆశీర్వచనములు అనే మేఘాలవలన అవి మొలకెత్తి ఫలవంతమవుతాయి. వారి దీవెనలు అత్యంత శక్తివంతమైనవి.

శ్రీ సాయినాథుని యొక్క ఆశీర్వచనములు హరిపంత్ జీవితంలో ఎంతో ఆనందాన్ని, సంతోషాన్ని తీసుకువచ్చాయి.

**శ్రీ సద్గురు సాయినాథార్పణమస్తు । శుభం భవతు**

# ఏడవ అధ్యాయము

## ఉపోద్ఘాతము

శ్రీసాయినాథుడు భగవంతుని యొక్క సంపూర్ణమైన రూపంతో వారు శ్రీహరి అని, పండరీనాథా (కృష్ణా) అని, ఏ పేరు పెట్టి పిలిచినా పలుకుతారు. అతడు మహెూన్నతమైన సిద్ధపురుషుడు. శ్రీసాయినాథుని వద్ద చాలా ఐశ్వర్యము ఉంది. దానిని వర్ణించడం అసాధ్యము.

శ్రీసాయి "ఆనందమునకు నివాసము," దయ, కరుణ, జాలి, కారుణ్యము, మూర్తీభవించిన యోగపురుషుడు. ప్రపంచములోని బాధలకు విరుగుడు లాంటివారు. ఆ పురుషుడు కాలాతీతుడు, అవినాశుడు, శాశ్వత కీర్తి సంపన్నుడు, సర్వవ్యాపకుడు.

స్వర్గానికి నిచ్చెనలాంటివారు. సర్వశక్తిమయుడు ఈశ్వరుడు సర్వజ్ఞుడు, మోక్షానికి ద్వారము వంటివారు, కల్ప వృక్షము. కామధేనువు చింతామణి. మహెూన్నతమైన జ్ఞాపసంపన్నుడు, మాటలకందని ఆధ్యాత్మిక గురువు, ఉపదేశకుడు, గొప్ప సంగీత విద్వాంసుడు, ప్రకృతిని అదుపు చేసేవాడు, గొప్ప వైద్యుడు ఫకీరు కాని కుబేరుడు కంటే ధనవంతుడు. గొప్ప రక్షకుడు, ఆశ్రయమిచ్చువాడు, కోట్లమందికి ప్రాణరక్షణ కలిగించే నావలాంటివారు. గౌరవ ప్రదుడు, దయామయుడు. తల్లి మరియు తండ్రి. దయగల పెద్ద అన్నయ్య.

ఆత్మ సాక్షాత్కారము పొందిన సిద్ధుడు. గమ్యం చేర్పించెడివారు. జనన మరియు మరణాలు అనే చక్రబంధం నుండి విముక్తి కలిగించేవాడు, రాజాధిరాజు మరియు యోగిరాజు, పరబ్రహ్మ మరియు శ్రీ సచ్చిదానంద సద్గురువు.

ఓ శ్రీసాయినాథ్ మహారాజ్ గొప్ప ఐశ్వర్యవంతులు. అవి మనిషి యొక్క భావాలకు మరియు వ్రాతలకు అందనివాడు. గొప్ప శాస్త్రాలు కూడా వారిని వర్ణించలేవు. శాస్త్రాలకు అతీతుడు. అవి సాయిని వర్ణించలేవు. నీ యొక్క అంతులేని కీర్తిని సామాన్య మానవులు ఎలా వర్ణించగలరు.

నీ సంపద / ఐశ్వర్యము సూర్యుని వలె గొప్ప కీర్తివంతమైనది. సూర్యుడు తన కాంతితో ఈ ప్రపంచాన్ని అంతా ప్రకాశింప చేస్తాడు. మా యొక్క భావ వ్యక్తీకరణాలు చిన్న దీపము వంటివి. అవి ఆసూర్యుని తేజము ముందు పనికిరావు.

నీవు సమస్త జీవరాశులలోను ఉన్నావు. సర్వ శక్తి మంతుడవు. దేవదేవుడవు. అనంతుడవు. శాశ్వతమైనవాడవు.

అననిష్ట్ర సంపదలకు మీరు యజమాని. ఓ దయగల సాయి, మమ్మల్ని మీ యొక్క భగవత్ సంబంధమైన కీర్తి మరియు దయతో ఆశీర్వదించండి. మేము మీ గురించి చదువుకున్నప్పుడు మరియు విన్నప్పుడు దయతో మమ్మల్ని ఆశీర్వదించండి.

**జై శ్రీసాయి**

**జ్ఞానేశ్వరి**

# శ్రీ సాయినాథుని యొక్క ఐశ్వర్యం / సంపద

శ్రీ సాయినాథుని కీర్తించండి.

మీరే స్వయంప్రకాశకులు, ఆనందానికి నిలయులు.

మీరు పాపాల నుంచి విముక్తి చేసెడివారు.

ఎవరైతే మీ పాదపద్మాలకు సర్వస్య శరణాగతులు అవుతారో వారికి ఎటువంటి భయము లేదు. వారిని ఎటువంటి కష్టాలు బాధించవు. జనన మరణాలకు సంబంధించిన భయము కూడా ఉండదు.

నేను మీ యొక్క పాద పద్మములకు సర్వస్య శరణాగతుడను మరియు మీ పాద పద్మములకు మోకరిల్లుతున్నాను.

మీ యొక్క రక్షణ మరియు ఆశ్రయమును అర్థిస్తున్నాను.

మీరు ఆకాశంలో ఉండే సూర్యునివంటి జ్ఞానసంపన్నులు.

మీరు దయాసముద్రులు, ఈ ప్రపంచములో ఉండే భౌతికమైన అనారోగ్యమును పోగొట్టేవారు.

పేదవారికి, పాపుల మరియు అణగారిన వారి కోరికలను తీర్చే రత్నము వంటి వారు. భగవత్ స్వరూపమైన పరిశుద్ధులు. పవిత్రమైన గంగానది జలము వంటివారు.

ఈ ప్రపంచములో బాహ్యకోరికలతో మునిగిపోతున్న వారికి, ప్రాణాలను రక్షించే (లైఫ్‌బోటు) నావ లాంటివారు.

ఎవరైతే ఈ ప్రపంచములో నిర్లక్ష్యింపబడిన, పరిత్యజింప బడిన, మరియు మోసగింపబడిన వారికి మీరు శరణాలయము వంటి వారు. మీరు మాత్రమే

ఆశ్రయము కల్పిస్తారు. మీరు మాత్రమే రక్షణ.

మీరు విశ్వము యొక్క సృష్టికి, శక్తికి మూలాధారము.

మీరు భగవంతుని పరిశుద్ధమైన స్పృహ. మీరు కరుణకు కాణాచి.

ఈ ప్రపంచము మొత్తము మీ యొక్క కరుణ మరియు దయతో సృష్టించబడినది. మీరు పుట్టలేదు. జన్మించలేదు మరణము మీమీద ప్రభావము చూపలేదు. మీ మీద ఎవరు సదాధ్యానం చేస్తారో, వారికి మాత్రమే తెలుస్తుంది. మీరు జనన, మరణ చక్రానికి అతీతులు. మీరు భగవత్ స్వరూపమైన జ్ఞానము అనే సముద్రము వంటివారు.

సరస్సులో నీరు వుంటుంది. కాని నీటికి మూలాధారము ఆ సరస్సు కాదు. ఆ సరస్సులోనికి నీరు ప్రవేశించడానికి మూలాధారం వేరే చోట ఉంటుంది. ఆ ఆధారము వనరు అనేది ఎప్పటికి ఎండిపోదు. అయిపోదు. అందువలన ఆ సరస్సులో నీరు ఉంటుంది. మనిషి శరీరం కూడా ఈ సరస్సు లాంటిది. మరియు ఈ సరస్సు లోపల (శరీరము) భగవంతుడు పరిశుద్ధమైన జలములాగ వుంటారు (ఆత్మ). ఈ ఆత్మ లేనిదే శరీరం ఉపయోగము లేనిది. అదే విధముగా నీరు లేనిదే సరస్సు ఉండదు. ఈ విశ్వంలో కొన్ని కోట్ల జీవరాశులు ఉన్నాయి. అన్నిటిలోను ఒకే విధమైన ఆత్మ ఉంది. అది వారి ఉనికికి మూలాధారము. ప్రతి జీవరాశులలోను వుండే ఈ యొక్క పవిత్రమైన ఆత్మకి మూలాధారము భగవంతుడే. ఈ ఆత్మ అన్ని శరీరాలకు భగవంతుడిచ్చిన బహుమతి. ఆత్మ అనేది ఒక శక్తి లాంటిది. అందరిలోను ఇది సమానంగా ఉంటుంది. వారి మధ్య తేడాలు అనేవి లేవు.

ఓ శ్రీ సాయి నీవు శాశ్వతమైనవాడివి. నీవు కరుణామయమైన నీళ్ళతో నిండిని మేఘానివి. ఈ మేఘాలలో ఉన్న నీరు అందరి మీద సమానంగా,

నీటి జల్లులాగా పడుతుంది మరియు అజ్ఞానము అనే పర్వతాన్ని చిన్న చిన్న ముక్కలుగా పగులకొడుతుంది. ఈ మేఘాలలో నీళ్లు ఉన్నాయి. గోదావరి నదిలో పడిన నీరు పవిత్రమైనవి అవుతాయి. కాని అదే నీరు బావిలో పడితే దానికి గోదావరిలో పడ్డ నీరంత గౌరవం ఉండదు. మునులు, సాధువులు గోదావరి నీరు వంటివారు, పవిత్రమైనారు. మనుషులు నీరు వంటి వారు. అది క్రింద పడినప్పుడు, నదికి చేరుకుంటుంది. లేకపోతే బావిని చేరుకుంటుంది, లేక కలుషితం అయిపోతుంది. అది ఏ స్థలాన్ని చేరుకుంటుందో దాని యొక్క గుణము, స్వభావాన్ని తీసుకుంటుంది. జీవించి వుండే జీవరాశులకు రకరకాల ఆకారాలు, స్వరూపాలు రావడానికి ఇదే కారణం.

పందొమ్మిదవ (19వ శతాబ్దం) శతాబ్దంలో, పవిత్రమైన గోదావరి నది తీరాన, దేవాధిదేవుడు మనిషి రూపంలో అవతరించాడు. వారినే మనము శ్రీ సాయినాథ మహారాజ అని పిలుస్తాము.

ఓ శ్రీ సాయినాథ్, నీ దైవ సంబంధమైన దివ్యమైన పాదాలకు నా ప్రణామములు. మీరు మంచితనానికి నిదర్శనం. మహారాజ, మిమ్మల్ని వేడుకుంటున్నాము. నా తప్పుల్ని ఎంచకండి, దయచేసి వాటిని గమనించ వద్దు. నేను పేదవాడిని, అన్ని రకాల వ్యసనాలు కలవాడిని. నన్ను దయచేసి తిరస్కరించకండి. ఎందుకంటే మీ వద్ద నేను శరణు పొందాను. మీరు పరశు వేది వంటివారు, ఇనుములో దాగివున్న స్వాభావికమైన వాటిని పట్టించుకోదో అటువంటి పరుశువేదివి మీరు.

మీరు గోదావరి నది వంటి వారు, అది తన దారిలో వచ్చి కలిసే ఏ చిన్న సెలయేళ్ళను కూడా తిరస్కరించదు. తనలో చేర్చుకుంటుంది. అది అందరిని ఏ తేడా లేకుండా పరిశుద్ధుల్ని చేస్తుంది. అందువలన నువ్వు ఎందుకు నన్ను తిరస్కరిస్తావు? పరుశువేది ఇనుములో వున్న లోపాల్ని ఎలాగ కడిగి వేస్తుందో

వుంచుతుందో గోదావరి నది, తనలో ఉన్న ప్రతి వస్తువుని పరిశుద్ధం చేస్తుంది.

నాలో చాలా దుర్గుణాలు వున్నాయి. నేను విలువలేని ప్రాణిని. మీరు చాలా దయామయులు. నాలోని దుర్గాణాలని మీరు నాశనం చెయ్యగలరు. మీ యొక్క కరుణామయమైన కాంతి కిరణాలను, దయ, కరుణను కోరు కుంటాను. చిన్నపిల్లలు తప్పులను చేస్తుంటారు. కాని తల్లి చాలా దయగలది. ఆ తప్పులను ఎప్పుడు మరిచిపోతుంది. పట్టించుకోదు. మరియు కోపం కూడా తెచ్చుకోదు.

ఓ సాయినాథ! మేము మీ పిల్లలవంటి వాళ్ళము. మీరు కనికరము గల తల్లివి. ఒక దయగల తల్లిలా దయచేసి మా తప్పులను పట్టించుకోకండి. మా తప్పుల్ని క్షమించండి. మీ దయను మాపై ప్రసరింపజేయండి.

ఓ సద్గురు సాయినాథ! మీరు మాకు కల్పతరువు వంటివారు. ఈ ప్రాపంచిక మరియు ఆధ్యాత్మిక కోరికలను తప్పక తీరుస్తారు. నా నావ ఈ యొక్క ప్రాపంచిక మహాసముద్రంలో మునిగిపోతున్నది. అనుమానం లేదు. మీరు ఒక్కరు మాత్రమే నిస్సందేహంగా ఈ సంసారబంధమనే సముద్రాన్ని దాటించే దయామయులు. ఈ బాధల నుండి నన్ను రక్షించు. నా కోరికలను తీర్చి, నన్ను రక్షించు.

మీరు కామధేనువు వంటి వారు, నిత్యము శాశ్వతమైన నీరు (అమృతము) ఇచ్చెడివారు. ఏ వ్యక్తి అయితే మిమ్మల్ని హృదయంలో నిలుపుకుంటారో, అటువంటి వ్యక్తికి ఏ బాధలు వుండవు. మీరు చింతామణి వంటివారు. మీరు భగవత్ సంబంధమైన జ్ఞానములో సూర్యుని వంటివారు. మీ జ్ఞానమనే వెలుగు, ఈ బాహ్య ప్రపంచములోని, అజ్ఞానాన్ని తొలగిస్తుంది. మీరు సద్గుణాలకు సంబంధించిన గొప్ప గని వంటి వారు. ఆ గనిలోని నేను చిన్న భాగమైనను,

నా యొక్క ఆధ్యాత్మిక భావాలను పెంపొందిస్తుంది. మీరు స్వర్గానికి నిచ్చెన లాంటివారు, మిమ్మల్ని ఎవరైతే అనుసరిస్తారో వారు స్వర్గానికి తప్పకుండా చేరుతారు.

ఓ సద్గురు సాయినాథ! మీరు చాలా పవిత్రులు. ఎవరైనా మీ వద్దకు వచ్చినట్లయితే వారు దైవభక్తి గలవారై పరిశుద్ధాత్మలుగా మారిపోతారు. మీరు శాంతికి మరియు నిత్య శాశ్వతమైన ఆనందానికి మూర్తీభవించిన స్వరూపులు. భక్తులు మీ నుండి శాంతి, సుఖము మరియు ఆనందము పొందుతారు. మీరు మహోన్నతమైనవారు, మరియు అందరి హృదయములలోను నివసిస్తున్నారు.

మీరు సర్వవ్యాపకులు, అనంతులు ప్రతిచోట ఉండెడివారు. మీరు జ్ఞానము అనే మహాసముద్రము వంటివారు. మీరు జ్ఞానము అనే వెలుతురును అందరికి సమానంగా పంచుతారు. అయినను మేము అజ్ఞానంతో, మా హృదయాలలో వున్న చీకటిని తొలగించలేకపోతున్నాము.

ఓ శ్రీసాయినాథ! ఈ కలియుగంలో ప్రస్తుతం నీవు అవతారపురుషుడివి. నీ జాతి, కులము, మతము గురించి ఎటువంటి సమాచారము లేదు. మరియు అది ఎవరికి మీరు తెలియపరచలేదు. అది కనుక జరిగి వుంటే ప్రజలకు తెలిసి వుండేది. మీరు మీ భక్తుల రక్షణ గురించి, ఈ భూమిమీద అవతరించారని తెలుస్తుంది. మీరు స్వయముగా ఆ భగవంతుని ఆత్మ. ఏ అవతారములలో అయినను మీరు ఒక్కటే.

ఓ గురువరా! భగవంతుడు భూమి మీద అవతరించినప్పుడు ప్రజలు వారిని ఏదో ఒక పేరుతో పిలుస్తారు. అందువలన ప్రతి వారికి తెలుస్తుంది మరియు రాబోయే కాలములో వారిని అదే పేరుతో గుర్తు పెట్టుకుంటారు. అదే విధంగా మీకు కూడా ఒక పేరు ఇవ్వబడింది. అందువలన ప్రతివారు

గుర్తుపెట్టుకొని, మీ యొక్క పవిత్రమైన పేరును పారాయణ చేస్తుంటారు. ఈ కలియుగంలో మీరు మహోన్నతమైన మూర్తిత్వము పొందిన ఆ భగవంతుని యొక్క అవతారము మరియు సద్గురు సాయినాథునిగా ప్రచారము పొందారు కీర్తిని గడించారు.

ఓ శ్రీ సాయినాథ! కాలము మరియు మతముతో మీకు సంబంధము లేదు. మీరు మహోన్నతమైన గురువులు. మీరు స్వయముగా బ్రాహ్మణులు. మీరు హిందువుల మరియు ముస్లిముల మధ్య ఐక్యతను మరియు స్నేహాన్ని సాధించారు. మసీదులో నివశిస్తూ మరియు అగ్నిని ఆరాధిస్తూ, ఆ విధంగా వారి మధ్య శాంతి మరియు సమభావము, ఐక్యతను తీసుకువచ్చారు. ఈ రెండు మతాల మధ్య సోదర భావము నెలకొల్పారు.

మీరు మతాలు అనే సరిహద్దులకు అతీతులు. మానవుల యొక్క ఊహలకు అందని వారు. మీరు వాదప్రతి వాదాలకు, చర్చలకు దూరము, వాటికి ఆవల ప్రక్క ఉంటారు. ఎవ్వరు కూడా దీనిని అబద్ధం అని చెప్పలేరు. వాద ప్రతివాదనలు అనే గుర్రాలు పొలాల్లో పరిగెడుతాయి. కాని గుర్రము శిక్షకుడు వద్ద ఆగిపోయేముందు అవి పరిగెడుతూ ఉంటాయి. అదే విధంగా మీ ముందు అనుమానాలు మరియు ఊహలు సమసిపోయి మరియు అనవసరమైన మాటలు పదాలు, మీ ముందు వ్యాప్తి చెందలేవు.

ఓ సాయినాథ! మిమ్మల్ని గమనించినప్పుడు నా మనోనేత్రముతో చూసినప్పుడు నేను నిశ్శబ్దంగా ఉండలేను. మిమ్మల్ని పొగడాలనే కోరిక పుడుతుంది. మాటలు అనే సాధనం ద్వారా, మీ యొక్క గొప్పతనాన్ని గానం చెయ్యాలనిపిస్తుంది. నాలోని అంతరంగిక భావాలను వ్యక్తపరచగలను. నేను మిమ్మల్ని ప్రార్థించేది, నన్ను ఆశీర్వదించమని. మీ యొక్క గొప్పతనము గురించిన మాటలను మాత్రమే వాడగలను. పవిత్రమైన పనులను ఎల్లప్పుడు చెయ్యాలని,

అవి మీయొక్క దయ మరియు కరుణతో నన్ను నేను మీకు అర్పించుకోవాలని, ఆశీర్వదించండి.

సాధువులు దైవ సంబంధమైనవారు, భగవంతుని వంటి వారు. నేను, నువ్వు అనే భేదభావము వారు చూపరు మరియు వారి సాన్నిధ్యంలో ఇటువంటివి పొడసూపవు. సాధువు సూర్యుని వంటి వారు. వారి దయ ప్రకాశిస్తుంది, అది చీకటిని మరియు అజ్ఞానాన్ని తొలగిస్తుంది. సాధువులు చంద్రుడులాంటివారు. చల్లదనాన్ని మరియు సాధు స్వభావాన్ని, సరళత్వాన్ని ఈ మండే భూమిపై ప్రసరింపజేస్తుంది. పగ ద్వేషము నిండి ఉండే మనస్సుకు శాంతి మరియు సౌఖ్యాన్నిస్తుంది. మీరు సూర్యుడు మరియు చంద్రుని కంటె గొప్పవారు. ఓ సాయినాథ! మీరు చాలా శక్తివంతమైన సమర్థులైన సాధువులు.

ఓ! శ్రీ సాయినాథ! సాధువులు ఓదార్పు కలిగిన కస్తూరి వంటివారు. వారి యొక్క ఆశీర్వాదములు పరిమళ భరితమైనవి మరియు అందరిని ఆకర్షిస్తాయి. మీ యొక్క ఆశీర్వాదము అనే పరిమళము మమ్మల్ని అందర్ని ఆకర్షింపచేస్తున్నాయి. సాధువులు అనెడివారు చెరుకురసం వంటివారు. వారి యొక్క ఆశీర్వాదములు, చెరుకులోని తియ్యదనం వంటిది. సాధువులు మంచి మరియు చెడు ప్రజల పట్ల ఒకలాగే ఉంటారు. మరియు వారికి శత్రువులు మరియు మిత్రులు అని ఉండరు. పైగా సాధువులు పాపుల గురించి ఎక్కువ బాధపడతారు. మరియు వారి ఎడల అంతులేని ప్రేమను చూపిస్తారు మరియు వారిని సరైన దారిలోకి తీసుకొస్తారు.

గోదావరి నీళ్ళల్లో, మురికి మరియు చిరిగిపోయిన బట్టలను ఉతకలేరు. అవి పెట్టెలో పెడతారు. తరువాత వాటిని ఉతకవలసిన అవసరం లేదు. ఎందుకంటే అవి పవిత్రమైన గోదావరి నది నీళ్ళతో వుతకబడినాయి కాబట్టి. మీరు పవిత్రమైన గోదావరి జలము వంటివారు. మేము మురికి బట్టల

వంటి వారము.

ఓ! శ్రీ సాయి, మీ యొక్క పవిత్ర పాద పద్మముల దర్శనం పవిత్రమైన గోదావరి నదిలో స్నానము చెయ్యడం వంటిది. దాని వలన మాలోని మలినాలు (పూర్వ పాపాలు) కొట్టుకుపోతాయి.

ఓ! శ్రీ సాయినాథ! గోదావరిలో వున్న నీళ్ళు చాలా పరిశుద్ధమైనవి. నేను ఈ నదిలో స్నానము చేసి నా పాపాలను పోగొట్టుకోవాలనుకుంటున్నా. కానీ నాలో పేరుకుపోయిన పాపాలు కట్టలు కట్టలుగా భారీగా వున్నాయి. నేను గత జన్మలో చేసిన పాపాలతో నిండిపోయి ఉన్నాను. ఈ గోదావరిలోని జలాలు, నాలోని పేరుకుపోయిన మురికిని, పరిశుభ్రము చెయ్యకపోతే, అది గోదావరి నదికి అపఖ్యాతిని తెచ్చి పెడుతుంది మరియు దాని యొక్క గొప్పతనము తగ్గిపోతుంది. అయినను గోదావరి జలాలను ఏమి అనలేము. ఎందుకంటే నేను చాలా ఎక్కువగా అధికమైన పాపాల భారాన్ని మోస్తున్నాను.

నాకు చాలా నమ్మకం. నేను ఎంతో బరువైన పాపాల భారాన్ని మోస్తున్నాను. ఆ పవిత్ర జలము వాటిని పూర్తిగా కడిగివేస్తుంది. ఆ పవిత్రమైన గోదావరి జలాలే, మా సద్గురు సాయినాథుడు.

ఓ! సాయినాథ! మీరు పచ్చటి ఆకులతో వుండే పెద్ద వృక్షం వంటివారు. ఆ చెట్టు క్రింద సేద తీర్చుకొనేవారికి చల్లటి నీడను ఇస్తుంది. మేమంతా ఈ ప్రపంచములోని ప్రయాణీకులము. ఒక వ్యక్తి చెట్టు కింద కూర్చొనడం వలన సౌఖ్యం లభిస్తుంది తనను కాల్చివేసే సూర్యుని వేడి కిరణాల నుంచి కాపాడుకో గలుగుతాడు.

ఈ యొక్క జ్వలించే వేడి నుంచి ఓ కారుణ్యమూర్తి మమ్మల్ని రక్షించండి. మీ వద్ద నుంచి వచ్చే నీడ చాలా గొప్పది. మీ దయ అనే నీడను కోరుకుంటూ

మీ వద్దకు వచ్చాను. మీరు చాలా దయాళువులు. నన్ను ఈ విపత్కర పరిస్థితుల నుంచి రక్షించండి, మీ దయ అనే చల్లని నీడను మాకు ప్రసాదించండి. మీ యొక్క దయ, జాలి గురించి ఈ ప్రపంచానికి తెలుసును. ఎవరైనను చెట్టు క్రింద కూర్చుని సూర్యకాంతి యొక్క కాంతిని అనుభవిస్తున్నట్లయితే అది నీడనిచ్చే చెట్టు అని ఎందుకు పిలుస్తారు. నీ యొక్క దయ, జాలి మాకు చల్లని నీడ వంటిది.

ఓ! సాయినాథా! మీరు ఎక్కడ నుంచి వచ్చారు. మీరు ఎక్కడ నివసిస్తున్నారు అనేది తెలియదు. మీ యొక్క రహస్యాన్ని కనుగొనలేకపోయాము. అది ఊహకు అందనిది.

రూపము లేని బ్రహ్మ (దేవుడు)ను ఎవరినైతే మనము సర్వశక్తివంతమైన భగవంతుడిగా పిలుస్తున్నామో వారే మీరు. మీరు తప్ప వేరొకరు లేరు. మీరు ఒక మానవరూపం కలిగినవారు. ఈ ప్రపంచములో అవతరించారు. ఋషులు మరియ విద్యావేత్తలు, పండితులకు కూడా మీ రహస్యం తెలియదు. భగవంతుని యొక్క రూపం గురించి వారు కీర్తించగలరు. కాని సాధువుల విషయము వచ్చేసరికి వారు నిశ్శబ్దముగా ఉంటారు. వారు చేతులు పైకి ఎత్తి వేస్తారు. మీ గురించి వర్ణించే శక్తి వారికి లేదు.

ఓ! శ్రీసాయినాథ! మీరు ఆధ్యాత్మిక గురువు (సద్గురువు). అత్యున్నతమైన సాధువు మీ యొక్క దయ, కరుణ అర్థం చేసుకోవడం చాలా కష్టం. వర్ణించలేము. మీరు ఈ భూమి మీద నివసించే జీవరాశులను అన్నింటిని శుద్ధి చేసే పవిత్రమైన నది వంటివారు.

మీరు ఆ భగవంతుని యొక్క నిజమైన ప్రతినిధివి ఎవరినైనను మీరు కోరినట్లు అయితే, వారికి, భగవంతుని గురించి అనుభవములోకి రావడం

చేస్తారు. ఈ కారణం వలన మీరు సచ్చిదానంద స్వరూపులు (నిజము, జ్ఞానము మరియు ఆనందరూపము).

నేను ఏమి ఎక్కువ చెప్పలేకపోతున్నాను. నాకు మాటలు చాలటం లేదు. ఎందుకంటే మీ కీర్తి అనంతమైనది. మీరు, మాకు తల్లి, తండ్రి వంటివారు. రెండు కూడాను. ఓ సాయినాథ! షిర్డిని, మీ నివాస స్థానముగా మార్చుకొన్నారు మరియు కర్మభూమిగా మార్చుకొన్నారు. (మీ చర్యల యొక్క స్థలము) ఎలాగంటే శ్రీకృష్ణుడు ద్వారకను తన కర్మభూమిగా మార్చుకున్నట్లు.

ఓ! శ్రీ సాయినాథ! నీ యొక్క లీలలు (నిజ జీవిత కథలు) అనంతమైనవి మరియు అంతము లేనివి. ఎవ్వరు కూడా దానిని గ్రహించలేరు. నేను వాటి అన్నింటి గురించి వ్రాయలేను. అందువలన మిమ్ముల గురించి వర్ణించలేను. అనంతమైన లీలలు గురించి వర్ణించడం అసాధ్యం. మాటలలో గాని, ఉపన్యాసములో గాని వర్ణించుటకు అసాధ్యం.

ఈ జీవుల యొక్క క్షేమము మరియు వారిని ప్రపంచములోని బాధల నుంచి రక్షించుటకు మీరు షిర్డీలో మూర్తీభవించిన అవతారము. మీరు మట్టి ప్రమిదలలో నీటిని పోసి, దీపాలను వెలిగించి మీ దైవ సంబంధమైన శక్తిని ప్రదర్శించారు. అందువలన, బీద ప్రజలు, అణగారిన వారు, ప్రాముఖ్యత లేనివారు మరియు అశక్తులు, అయిన అందరికి మీ యొక్క ఆశీర్వచనములు ఎందుకు లభించవు? తప్పకుండా ప్రతివాడికి మీ యొక్క దయ మరియు అంతులేని కరుణ నిస్సందేహంగా లభిస్తాయి.

మీరు చిన్నపరిమాణంలో కర్ర చెక్క తయారు చేసుకొని (ఒకటింపావు గజము పొడవు మరి ఒక అడుగుకంటే తక్కువ వెడల్పు) దానిని మీరు మంచముగా ఉపయోగించారు. మరి దానిని పైకప్పుకి చిందితో (చిరిగిపోయిన

గుడ్డలతో) కట్టి వేలాడదీశారు. ఈ యొక్క వింత యోగశక్తి వున్న దైవ సంబంధమైన యోగిరాజు వలన మాత్రమే అవుతుంది. మీరు మహోన్నతమైన వ్యక్తిత్వం గల భగవంతుని యొక్క దైవత్వము, అవతారము. భక్తులందరూ మీ యొక్క వైభవాన్ని చూడగలుగుతున్నారు. మీరు ఏమైనా చెయ్యగలరు. శ్రీ సాయినాథ! మీలో అంతర్గతమైన ఆధ్యాత్మిక మరియు దైవ సంబంధమైనశక్తి వుంది.

చాలామంది ఆడవారి యొక్క గొడ్రాలితనం మీరు పూర్తిగా పోగొట్టారు. మీరు ధునిలోని భస్మం ద్వారా చాలామందికి పూర్తిగా వ్యాధిని నయం చేశారు. దానినే పవిత్రమైన ఊది అని పిలుస్తాము. ఇది భగవంతుని లీల.

మీ యొక్క ఊదిలో, మీ ఆశీర్వాదములు ఉన్నాయి. అందువలన బాధలు ఆనందంగా మారుతాయి.

మీరు ప్రజలను ప్రాపంచిక బాధల నుంచి రక్షిస్తారు. మీకు అసాధ్యమైనది ఏమి లేదు. ఒక ఏనుగుకి చీమ యొక్క బరువు ఏమి కాదు. మీరు దైవికమైన ఏనుగు. దైవ సంబంధమైన ఏనుగు వంటి వారు. మరియు మాలాంటి కోట్ల కొద్ది చీమల యొక్క బరువును మోస్తున్నారు.

మీరు కొన్ని కోట్ల మంది హృదయపూర్వక విజ్ఞప్తులు వింటున్నారు తక్షణమే వారిని రక్షించడానికి మరియు వారికి సహాయము చెయ్యడానికి చర్యలు తీసుకుంటారు. మీకు ఇటువంటి పెద్ద పని చాలా సాధారణమైనది. మీరు చాలా శక్తివంతమైన, మహోన్నతమైన వ్యక్తిత్వము గల దేవాధిదేవుడవు.

నీకు ఎవరైనా సర్వస్య శరణాగతుడైనచో వారియందు దయ చూపిస్తావు. నేను నీ యొక్క పాదపద్మాలకు పూర్తిగా శరణాగతుడు అయినాను. దయచేసి నన్ను నిర్లక్ష్యం చెయ్యవద్దు మరియు నామీద కరుణ చూపించు. భగవంతుని

యొక్క వైభవము అది కూడా మీ వైభవం లాంటిది. మీరు చాలా దయామయులు మరియు మిమ్మల్ని శరణు కోరిన వారిని మీరు ఎప్పుడు నిర్లక్ష్యం చెయ్యరు వారి యొక్క కోరికలు తీర్చకుండా వెనక్కి పంపించరు.

మీరు రాజులకు రాజులు. అందువలన మిమ్మల్ని అందరు రాజాధిరాజ అని పిలుస్తారు. మీరు కుబేరులు (సంపదలకు దేవుడు). మీ కోశాధిగారము ఎంత పెద్దది అంటే అందరికి ఇచ్చినా కూడా అది నిండుగా వుంటుంది. అది ఎప్పుడూ కరిగిపోదు. మీరు వైద్యులలో గొప్పవారు (వేద్‌రాజ్). మీరు ఈ ప్రాపంచిక మరియు శరీరానికి సంబంధించిన అన్ని రుగ్మతలను నిర్మూలిస్తారు. ఓ! సాయినాథ! అనంతుడవు, శాశ్వతమైనవాడివి మరియు జ్ఞాన సంపన్నుడవు. మీరు అందరికంటే ఉన్నతులు. మీ కంటే గొప్పవారు వేరొకరు లేరు.

**శ్రీ సద్గురు సాయినాధార్పణమస్తు । శుభం భవతు**

# ఎనిమిదవ అధ్యాయము

## ఉపోద్ఘాతము

ప్రార్థన అనేది మానసిక కర్మ. భగవంతుని ఆరాధిస్తూ ఉద్దేశ్యపూర్వకమైన సంబంధము పెట్టుకొనుట. ఇది భక్తునికి మరియు భగవంతునికి మధ్య సంభాషణ వంటిది. భగవంతునితో పెట్టుకొనే సంబంధము – చింతన లేక ధ్యానము అనేది భగవంతుని నేరుగా ప్రార్థించటం.

ప్రార్థన అనేది భగవంతుని యొక్క మూల స్వరూపాన్ని అర్థం చేసుకొనుటకు ఉపయోగించే ప్రక్రియ. ఈ సృష్టిలో ప్రతి వస్తువు మీద భగవంతుని ఆధిపత్యము మనకు ఈ ప్రార్థన ద్వారా తెలుస్తుంది.

ప్రార్థన ఒక మనిషిలో, ధైర్యము, మరియు ఆశను తీసుకొస్తుంది. ప్రార్థన ద్వారా ఒక వ్యక్తి భగవంతునితో సంభాషిస్తాడు. భగవంతుని ప్రార్థన ద్వారా చేరుకో వచ్చును.

ఈ అధ్యాయంలో మనము మహోన్నతమైన వ్యక్తిత్వం గల ఆ దేవాధిదేవుడు అయిన శ్రీ సాయినాథుని ప్రార్థిద్దాము వారి అంతులేని కరుణ మరియు జాలి కొరకు.

ఓ! సాయినాథ! మమ్మల్ని ఆశీర్వదించండి. మరియు మమ్మల్ని రక్షించండి. మేము మిమ్మల్ని ఆరాధిస్తున్నాము మరియు మిమ్ము ప్రార్థిస్తున్నాము. మా యొక్క కోరికలను మరియు ఆశలను దయతో నెరవేర్చండి. మాకు మీరు మాత్రమే తెలుసును. మీ మీద నమ్మకం కలదు. మీ వద్ద శరణు పొందాము. మిమ్మల్ని అంతటా చూడాలని ఆశిస్తున్నాము. మిమ్ము ప్రతివారిలోను ప్రతి చోట ప్రతి వ్యక్తిలోను చూడాలని మా కోరిక.

**జై శ్రీసాయి**
**జ్ఞానేశ్వరి**

# ప్రార్థన మరియు ఆరాధన

## ఓమ్ శ్రీ సాయినాథాయ నమః

నా యొక్క పరిమితమైన మాటలతో మరియు ఉపన్యాసముతో మిమ్మల్ని ఎలా ప్రార్థించగలను, ఆరాధించగలను. మీ యొక్క పాదపద్మములకు నమస్కారములు. దయచేసి ఈ దాసుని యొక్క విధేయపూర్వకమైన, అంకిత భావంతో, అర్పిత భక్తిభావంతోను నిండిన ప్రార్థనను స్వీకరించండి.

నా కన్నీళ్ళతో, మీ యొక్క పాద పద్మములకు స్నానము చేయిస్తున్నాను. నిజమైన భక్తి చందనం మీకు రాస్తున్నాను. నేను మీకు దైవ సంబంధమైన భక్తితో కూడిన పదాలనే కఫ్నీతో మిమ్మల్ని కప్పుతున్నాను. (బిగుతైన చొక్కాలు). ప్రేమ మరియు ఆరాధనతో కూడిన దండ మీ మెడపై వేస్తున్నాను. నా హృదయం అనే సింహాసనంపై మిమ్మల్ని ఆసీనులు చేస్తున్నాను (విశ్వాసము). నా ప్రేమ మరియు భక్తితో కూడిన నైవేద్యము (పవిత్రమైన ఆహారము) నీకు సమర్పిస్తున్నాను. నా మనస్సు మీకు దక్షిణగా సమర్పిస్తున్నాను (దానము) అందువలన నా చర్యల వలన జరిగే గౌరవము, అగౌరవము అనేవి నావు కావు. అలాగే విజయము, అపజయము అనేవి నన్ను ఎప్పుడూ బాధ పెట్టవు.

ఇప్పుడు నేను చాలా విధేయతతో మరియు భక్తితో మీకు నమస్కరిస్తున్నాను. దయచేసి నా ప్రార్థనలు స్వీకరించండి. ఓ భగవత్ స్వరూపుడా! సాయినాథ! మీ వద్ద శాశ్వతమైన శాంతి మరియు మహోన్నతమైన జ్ఞానము కలదు. దానిని నాకు ప్రసాదించండి.

ఓ సాయినాథ! జాలి, దయ స్వభావము కలవాడా! మీరు దయ అనే నిజమైన మహాసముద్రము లాంటివారు మరియు సంపూర్ణ నిజమునకు నిదర్శనం మరియు అజ్ఞానము అనే చీకటిని పారద్రోలేవారు.

ఈ కలియుగం యొక్క ఋషివి, మీరు మతము, కులము అనే వాటికి అతీతమైనవాడివి. ఓ జాలి దయ గల అవతారమూర్తి నన్ను రక్షించు.. రక్షించు.

ఓ శ్రీ షిర్డిలో నివసించే శ్రీ సాయినాథ! మీరు దైవ సంబంధమైన జ్ఞానములో సూర్యునివంటివారు. మేము కోరుకొనే, మాకు కావాల్సిన ఆశీర్వాదములు ఇచ్చేవాడివి. ఓ ప్రసిద్ధమైన స్వామీ! మీరు ఒక రాజు వలె భక్తుల హృదయాలలో నివసిస్తారు. నీ పాద పద్మములకు ఎవరు శరణాగతులు అవుతారో వారిని రక్షిస్తారు.

మీరు ప్రపంచాన్ని సృష్టించినవారు. మీరు బ్రహ్మ (దేవుడు), విష్ణువు, మహేశ్వర స్వరూపులు (రుద్ర).

మీరు లేని ప్రదేశము అంటూ లేదు. మీరు సర్వ వ్యాపకులు. ఎవరైతే మీ ముందు పశ్చాత్తాపం పడతారో వారు చేసే తప్పులను మరియు పాపాలను వెంటనే క్షమించేవారు. మీరు భక్తులతో పాటు భక్తులు కాని వారు వారి మనస్సులో వుండే అనుమానపు పొరలు, మాయను తొలగిస్తారు.

## ఓ శ్రీ సాయినాథ!

నువ్వు ఒక తల్లి గోవు వంటివాడివి మరియు మేము లేగ దూడలము. మమ్మల్ని మీ యొక్క భక్తిపాలతో పోషించండి.

మీరు భగవంతుని యొక్క 16 వైభోగాలను కలిగియున్నారు. నేను మీ యొక్క దాసుడను మరియు గౌరవంగా మీ యొక్క పాదాల చెంత ఉన్నాను. నా శిరస్సు మీద ఆశీర్వాదము అనే హస్తాన్ని వుంచండి. ఓ భగవంతుడా! అందువలన నా యొక్క బాధలు, దుఃఖాలు మరియు ఆందోళనలు తొలగిస్తాయి. ఈ విశ్వము యొక్క క్షేమము అంతా మీ చేతుల్లో వుంది.

## ఓ సాయి భగవాన్ !

మీరు మాల్యగిరి అరణ్యానికి చెందిన గంధము చెట్టు వంటి వారు. ఆ వాసన అంతటా పరిమళాలను వెదజల్లుతుంది మరియు చుట్టూరా ఆనందము వెదజల్లుతుంది. నేను ఒక ముళ్ళపొదను, నా దగ్గరికి ఎవరైనా వస్తే గాయపడతారు. నా ఉనికి వల్ల ఇతరులకు బాధలు మరి దుఃఖాలు కలుగుతాయి. నేను ఒక గొప్ప పాపాత్ముడను మరియు నా మనస్సు నిండా మాలిన్యాలు వున్నాయి. మీరు గోదావరి నీరు వంటి వారు. ఈ పవిత్రజలాన్ని తాకితే స్వచ్ఛత, పవిత్రత వస్తుంది. మీ దర్శనం తరువాత కూడా ఈ మలినాలతో, దుర్మార్గపు ఆలోచనలతో కూడిన, మనస్సు మారకపోతే మిమ్మల్ని గంధం చెక్క అని ఎవరు పిలుస్తారు మరియు పవిత్రమైన జలాలు కలిగిన గోదావరి అని ఎవరు పిలుస్తారు.

కస్తూరి సామీప్యం వలన, సామాన్యమైన మట్టికి కూడా విలువ వస్తుంది. పువ్వుల పరిమళము దండ యొక్క దారానికి వ్యాపించడం వలన దండలోని దారానికి కూడా విలువ వస్తుంది.

మీ దగ్గరకు రావడం వలన పెద్ద తప్పులు చేసిన పాపి కూడా, అనుకోకుండా పరిశుద్ధుడు అవుతాడు. అతనిలోని మానవత్వం మేల్కొంటుంది. బూడిదకు పవిత్రత చేకూరుతుంది. (నంది) ఎద్దుకి పవిత్రత చేకూరుతుంది. వారి శరీరము చుట్టూ ధరించిన జింక చర్మము చాలా విలువైన ఆభరణముగా మారుతుంది. భగవంతుడైన శివుని చేరువుగా చేరినప్పుడు ఈ యొక్క లాంఛనాలు అన్ని కూడా చాలా విలువైనవిగాను, ముఖ్యమైనవిగాను మారుతాయి. ఓ దయగల సాయీ! నేను ఒక పాపిని. అయినా కూడా నేను భయపడను. ఎందుకంటే నేను నీ యొక్క ఆశ్రయము మరియు మీ రక్షణ

పొందిన వాడిని. మీరు నా యొక్క పాపాల నుండి నన్ను విముక్తుడిని చెయ్యారా!, నాకు బాగా తెలుసు మీరు నా ప్రార్థనలు వింటారని, మీరు నా వైపు చూస్తారని మరియు నన్ను ఆశీర్వదిస్తారని.

ఓ సాయినాథ! నా భౌతిక ప్రపంచము యొక్క కోరికలు మరియు ఆధ్యాత్మిక కోరికలు తీర్చండి. నేను ఏ వస్తువుల నుంచి ఆనందము పొందుతున్నానో, అవి నాకు మీరు ప్రసాదించండి. మీ మీద పూర్తి నమ్మకము ఉంది. మీరు సిద్ధపురుషులు.

మీ కరుణ మరియు ఆశీర్వాదములతో నాలోని దురాలోచన మరియు విలువలేని గుణాలు మారునుగాక. మీరు నా ప్రార్థనలను జాలితో మన్నించి, ఆశీర్వదించండి. నేను ఇంతకన్నా ఏమి మాట్లాడ గలను. మీరు మాత్రమే మాకు ఆశ్రయ మిచ్చువారు.

ఒక తల్లి ఒడిలోని పిల్లలాంటివాడిని అందువలన నాకు సహజంగా భయం లేదు మరియు బెదిరిపోను.

**శ్రీ సద్గురు సాయినాథార్పణమస్తు । శుభం భవతు**

# తొమ్మిదవ అధ్యాయము

## ఉపోద్ఘాతము

శ్రీసాయి జ్ఞానేశ్వరి అనేది పవిత్రమైన పుస్తకము మరియు భక్తితో చదవడము ఈ పుస్తకాన్ని ఎవరైతే విశ్వాసము మరియు నమ్మకముతో పారాయణము చేస్తారో, అది వారికి తప్పక ఆనందము మరియు శ్రేయస్సును తీసుకువస్తుంది. ఈ పారాయణము జీవితంలోని అడ్డంకులను మరియు సమస్యలను తొలగిస్తుంది. మరియు భక్తులు పూర్తి విజ్ఞానముతోను, సరియైన తెలివితేటలతోను ఆశీర్వదింపబడతారు.

ఈ యొక్క గ్రంథము చదవడం, వినడం ఎటువంటి శంక మరియు భ్రమలు లేకుండా, శ్రీసాయినాథుని యొక్క సూచనలు, ఉపదేశాలు ఎవరు పాటిస్తారో, వారికి చాలా లాభము, మంచి ఫలితాలు కలుగుతాయి. ఇది మన మనస్సును, హృదయాన్ని, ఆత్మని పరిశుద్ధము చేస్తుంది. మరియు భగవంతుని ఎడల నమ్మకం, దైవభక్తిని అభివృద్ధి చేస్తుంది. ఇది తప్పకుండా పాతకర్మల యొక్క పాపాన్ని నాశనము చేస్తుంది, కాల్చివేస్తుంది మరియు జీవితంలో ఆనందాన్ని తీసుకువస్తుంది.

ఆ పారాయణము వలన, ఒక సరియైన మార్గాన్ని ఎంచుకోవడానికి

ఉపయోగపడుతుంది. ఆ మార్గము ముక్తికి మరియు మోక్షము అనే ద్వారం యొక్క తలుపులు తెరుస్తుంది. శ్రీసాయినాథుని దయ, ఆశీర్వాదము వలన, పాఠకుని పరిశుద్ధమైన, నిజాయితీ అయిన కోరికలు తీర్చబడతాయి మరియు వారు ఎప్పటికీ ఆశీర్వదింపబడతారు.

**జై శ్రీసాయి**

**జ్ఞానేశ్వరి**

# పారాయణము యొక్క ప్రతిఫలము

ఎవరైతే ఈ గ్రంథాన్ని ప్రేమ మరియు భక్తితో చదువుతారో అతని యొక్క న్యాయమైన కోర్కెలు, ఆ సాయినాథుని ఆశీర్వాదముతో ఫలిస్తాయి.

ఎవరైతే పవిత్రమైన హృదయంతో ఈ గ్రంథ పారాయణము చేస్తారో వారు ఆశీర్వదించబడతారు, బహుకరింపబడతారు మరియు వారి హృదయం పవిత్రమైన శ్రీ సాయినాథుని పాద పద్మములకు అంకితము అవుతుంది. ఈ గ్రంథ పారాయణము ప్రతి గురువారము లేదా మరియు ఏదైనా పవిత్రమైన రోజు అంటే శ్రీరామనవమి, గురు పూర్ణిమ, దసరా, శివరాత్రి, నవరాత్రులు మరియు దత్తాత్రేయ జయంతి చేసినప్పుడు చాలా ఫలితము కలుగుతుంది, మరియు మన ఆధ్యాత్మిక ఎదుగుదలకు దోహదపడుతుంది. మనకు మంచి అదృష్టాన్ని తీసుకువస్తుంది.

ఈ గ్రంథము అనేకసార్లు పారాయణము చెయ్యటం వలన తెలివిలేని వారు కూడా తెలివైనవారుగా తయారు అవుతారు, మేధావిగా అవుతారు. అతడు గాని ఆమెగాని ఆకస్మిక మరణం నుంచి రక్షింపబడతారు. అతని యొక్క స్వల్పకాల జీవితము చాలా దీర్ఘకాలిక జీవితముగా మారుతుంది. ఎవరూ కూడా డబ్బులేని లోటు మరి శ్రేయస్సు లోటు వల్ల బాధపడరు. గొడ్రాళ్ళు పిల్లలతో ఆశీర్వదింపబడతారు. ఎవరైతే ప్రమాదకరమైన జబ్బులతో బాధపడ తారో, వారు త్వరలోనే నయమవుతారు. దీర్ఘ కాలంగా పరిష్కారము కాని సమస్యలు పరిష్కరింపబడతాయి మరియు ఆ వ్యక్తి శ్రీ సాయినాథుని ఆశీర్వాదముతో రక్షింపబడతాడు.

ప్రతివారము పారాయణము చెయ్యడం చాలా ఉపయోగకరంగా వుంటుంది. ఇది పుట్టుక, మరణం అనే జీవిత చక్రము, అనే భయాన్ని దూరము

చేస్తుంది. ఇది సమాజంలో గౌరవాన్ని, కీర్తిని, గొప్పదనాన్ని పెంపొందింప చేస్తుంది. ఆ దేవాదిదేవుని యొక్క దైవసంబంధమైన జ్ఞానముతో ఆశీర్వదింప బడతారు మరియు దాని ద్వారా ఈ భౌతిక ప్రపంచము అనే మహా సముద్రాన్ని సునాయాసంగా దాటగలడు.

ఓ జ్ఞానవంతులైన మిత్రులారా! పారాయణము చేస్తున్నపుడు, విశ్వాసము మరియు నమ్మకం కలిగియుండండి. అనుమానాలు వద్దు. అనవసరమైన ప్రసంగాలు వదు, వాదప్రతివాదలు వద్దు. మీరు షిర్డి యాత్రకి వెళ్ళి, శ్రీ సాయినాథుని పాదపద్మములకు మిమ్మల్ని మీరు అంకితము చేసుకోండి.

మీ క్షేమమునకు అభయము ఇవ్వబడుతుంది. ఇది వందశాతము నిజము మరియు సత్ఫలితం ఇవ్వబడుతుంది. ఎందుకంటే శ్రీ సాయినాథుడు ఈ భూమిపై వెలసిన సజీవదేవుడు, సిద్ధపురుషుడు. వారు సర్వజ్ఞులు, సర్వాంతర్యామి. మీ యొక్క స్వల్పమైన గుండె చప్పుడు కూడా వినగలరు. వారు చాలా దయామయులు, జాలి కలవారు మరియు భక్తుల విషయంలో కల్పవృక్షం వంటివారు. మీరు ఆలస్యం చెయ్యకండి. మీ ఆధ్యాత్మిక ప్రయాణాన్ని ప్రారంభించండి ఈరోజే. మరి శ్రీ సద్గురు సాయినాథుని యొక్క ఆశీర్వాదములు పొందండి. మీరు ఒక అడుగు ముందుకు వేస్తే ఆయన పది అడుగులు మీ వైపు వేస్తారు.

**శ్రీ సద్గురు సాయినాథార్పణమస్తు । శుభం భవతు**

# శ్రీ దాసగణు మహారాజు

## అంకితభావము, సంపూర్ణ భక్తి భావము మరియు స్ఫూర్తి ప్రదాత

మరాఠకవి, ముని, చాలా శ్రావ్యమైన భక్తిపాటలు కూర్చారు, మరియు ఆధ్యాత్మిక సాహిత్యము రాసారు. వారి జీవితాన్ని శ్రీసాయినాథుని కీర్తి, గౌరవము గూర్చిన స్తోత్రములు, కీర్తనలు పాడుతూ, కథలు చెబుతూ తమ జీవితాన్ని అంకితం చేసారు. ఆశ్చర్యకరమైన మరియు బాబా గారిచే ఆశీర్వదింపబడిన ఈ భక్తుని యొక్క అసలు పేరు గణపతిరావు దత్తాత్రేయ సహస్రబుద్ధి. వీరిని మనము చాలా సాధారణముగా దాసగణు మహారాజు అని పిలుస్తాము.

మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లాలో, అకోల్నేర్ అనే గ్రామంలో జనవరి 6, 1886లో ఒక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. వారు పుట్టినప్పుడు నారాయణ అనే పేరు పెట్టారు. కాని వారి శరీర నిర్మాణము వలన వారికి, వారి తాతగారు గణపతిరావు అని పెట్టారు. అతను 4వ తరగతి తరువాత తన చదువు వదిలి పెట్టాడు. 23వ సంవత్సరములో వివాహము జరిగింది. ఉద్యోగం గురించి తన ఇల్లు వదిలి పెట్టి వెళ్లాడు. వారు పోలీస్ డిపార్టుమెంట్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసారు.

ఆ సమయంలో నానాసాహెబ్ చందోర్కర్ డిప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తున్నారు. వారు గణపతిరావుని తనతో పాటు షిర్డీ 1890లో తీసుకువెళ్ళారు. కాని వారికి, శ్రీ సాయినాథుని దర్శనం ద్వారా లబ్ధి పొందే ఉద్దేశ్యం లేదు. వారికి తన ఉద్యోగంలో ప్రమోషను పొందాలనే కోరిక అధికంగా వుంది మరియు ప్రాపంచికంగా కీర్తి పేరు రావాలనే అభిలాష వుంది. అతడు ఒక నిజాయితీ పరుడు, పెద్దమనిషి, సౌమ్యుడు కావడం వలన అతని యొక్క అభివృద్ధి పోలీసు డిపార్టుమెంటులో చాలా కష్టంగా మారింది.

వారికి నాటకాలు మరియు నాటక ప్రదర్శనల మీద చాలా ఆసక్తి వుండేది. గ్రామంలోని గుంపు, జన సమూహం యొక్క ఆనందము మరియు చప్పట్లు కొట్టించుకొనుటకు, నాటకాలలో నటుడిగా నటించేవాడు. దాని ద్వారా చాలా ఆనందం పొందేవాడు. అతడు చాలా ప్రతిభావంతుడు మరియు మరాఠీ భాషలో పాటలు వ్రాయడం, స్వరపరచడం, అనర్గళంగా పాడటం, అలవోకగా యాదృచ్ఛికంగా, ఎటువంటి ముందస్తు సన్నాహాలు లేకుండా చేసెడి వారు ఈ ప్రతిభ అతనికి తర్వాత జీవితంలో చాలా విజయాలను తెచ్చి పెట్టింది.

సర్వాంతర్యామి అయిన శ్రీ సాయినాథునికి దాసగణు యొక్క ప్రతిభ తెలుసును. గణపతిరావు షిరిడి చేరిన తరువాత, బాబా వారిని సంగీత బృందము (భజన మండలి) మరియు పోలీసు సేవ వదిలి వేయడానికి ప్రోత్సాహించారు. అయినను గణపతిరావు కొంత చర్య మాత్రమే తీసుకున్నారు. ప్రాంతీయముగా జరిగే ప్రదర్శనలో పాల్గొనడం మానివేసాడు. కానీ పోలీసు ఉద్యోగం నుంచి తప్పుకోలేదు. ఎందుకంటే అందులో అతనికి మంచి ఆదాయము మరియు ఉన్నత పదవి పొందే అవకాశాలు ఉన్నాయి. వారిక సబ్ ఇన్‌స్పెక్టర్ అవ్వాలని కోరికగా వుంది. ఎందుకంటే దానికి చాలా అధికారాలు మరియు గౌరవము వుంటుంది.

చందోర్కర్‌తో పాటు తరచుగా గణపతిరావు షిర్డీ వచ్చేవారు. శ్రీ సాయి నాథుడు, వారిని తరచుగా ఆ పోలీసు ఉద్యోగం వదిలిపెట్టమని సలహో ఇచ్చేవారు. ఎందుకంటే అది అతనికి తగని ఉద్యోగము అని. కానీ గణపతిరావు మాత్రము ఆ ఉద్యోగం చేయాలని పట్టుదలతో ఉన్నాడు. ఎందుకంటే ఆ ఉద్యోగంలో అతను సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా ప్రమోషన్ పొందాలని ఆశిస్తున్నాడు. గణపతిరావుకి తీర్థయాత్రలు అన్నా, కొత్త ప్రదేశాలు చూడాలనే కోరిక అమితంగా ఉండేది, ఉత్సాహము ఉండేది. అందువలన కొన్నిసార్లు ఆయన

చాలా దూర ప్రదేశాలను సందర్శించేవాడు. ఉద్యోగానికి ఒకసారి రాకుండా పరారీలో ఉండేవాడు మరియు ఉన్నత అధికారులకు కూడా తెలియపరిచేవాడు కాదు. ఒకసారి నైజాము రాష్ట్రము నుంచి తన మిత్రులైన కానిస్టేబుల్స్‌తో తిరిగి వస్తున్నాడు. వారికి ఇతనంటే అసూయ. వారు తమ ఉన్నత అధికారులతో రహస్యంగా ఫిర్యాదు చేసారు, అతను విధులకు రాలేదని మరియు ఆ సమయంలో అతడు తన సరిహద్దులో కాకుండా, బయట సరిహద్దులో ఉన్నాడని ఫిర్యాదు చేసారు. అందువల అతని అవిధేయతను శిక్షించమని చెప్పారు.

గణపతిరావుకు ఈ విషయం తెలిసిన సమయానికి, గోదావరి నది ఒడ్డున వున్నారు. తన ఉద్యోగం పోతుందని భయం వేసింది. తను ఈ శిక్ష నుంచి తప్పించుకోలేనని అనుకున్నాడు. వెంటనే ఆయన గోదావరి నది నుంచి కొన్ని నీళ్ళు తన దోసిట్లోకి తీసుకుని, శ్రీ సాయినాథుని స్మరించారు. తన మీద దయ, కరుణ చూపించమని, తనను రక్షించమని వేడుకొన్నాడు మరియు తను ఈ పోలీసు ఉద్యోగం వెంటనే మానివేస్తానని ప్రతిజ్ఞ చేసాడు. శ్రీ సాయినాథుడు వారి యొక్క మొర ఆలకించారు. ఒక అదృష్టకరమైన సంఘటన చోటు చేసుకొంది.

ఒక పోలీసు ఇన్‌ఫార్మర్ (అపరాధ పరిశోధకుడు) ఇతనికి కొంతమంది దారి దోపిడి దొంగల గురించి సమాచారము ఇచ్చాడు. ఏమిటంటే వారు దొంగిలించిన వస్తువులు అన్ని వారిలో వారు పంచుకొంటున్నట్లు సమాచారము ఇచ్చాడు. గణపతిరావు వెంటనే ఆ స్థలం చేరుకొని ఆ దారిదోపిడిదొంగల్ని అకస్మాత్తుగా పట్టుకొని, వారిని పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చాడు.

తాను ఈ దొంగల్ని వెంటనే పట్టుకోవాలని బయటకు వెళ్ళే తొందరలో తమ పై అధికారులకు తెలియజేసే సమయం లేదని చెప్పాడు. వారి అనుమతి గురించి వేచి వుండినట్లయితే ఈ దొంగలు తప్పించుకొని పారిపోయేవారు

అని చెప్పాడు. ఇది అతడు భవిష్యత్తులో తీసుకోబోయే నిర్ణయాలకు ఒక సూచన మాత్రమే. అతడు తన చేతిలోకి గోదావరి నీరు తీసుకొని శ్రీ సాయినాథునికి ఇచ్చిన హామీని అతడు నెరవేర్చాలి.

ఆ దారిదోపిడి దొంగలు దొరికాక, తనకు మంచి ప్రశంసలు వస్తాయని మరియు ప్రమోషన్ (ఉన్నత ఉద్యోగము) వస్తుందని ఆలోచించాడు. ఈ అత్యాశ తను శ్రీ సాయినాథునికి ఇచ్చిన హామీ నెరవేర్చడంలో ఆలస్యం చేసింది. కొంతకాలము తరువాత అతడు గుర్రపుస్వారీ చేసుకొంటూ షిర్డీ ప్రక్కనుంచి వెళ్లాడు. సాయిబాబాను కలుసుకోకుండా ఆ సరిహద్దుల్ని దాటుతున్నాడు. అత్యంత ఆశ్చర్యకరంగా సాయిబాబా తన గురించి షిర్డి బయట నిల్చుని ఎదుట చూడడం కనిపించింది. అతడు వెంటనే గుర్రం దిగి సాయినాథునికి తన గౌరవము తెలియజేసారు. వందన సమర్పణ చేసారు. శ్రీ సాయినాథుడు, ఇతడు ఎవరు? గోదావరి నీరు చేతిలోకి తీసుకొని ప్రతిజ్ఞ చేసిన వ్యక్తేనా? విషయాలు తప్పక నెరవేరుస్తానని చెప్పిన వ్యక్తేనా? అని అడిగారు. గణపతిరావు చాలా సిగ్గుపడి తను ఈ ఉద్యోగాన్ని వెంటనే వదిలి వేస్తానని, తనకు ప్రమోషన్ వచ్చిన వెంటనే ఈ ఉద్యోగాన్ని వదిలేస్తానని చెప్పాడు.

కొన్ని రోజులు తర్వాత పోలీసు డిపార్టుమెంటు ఇతనికి కానాభిల్లు అనే పేరు పొందిన, దుర్మార్గుడైన బందిపోటును పట్టుకొనే బాధ్యత అప్పగించింది.

గ్రామస్తులే కాకుండా పోలీసువారు కూడా కానాభిల్లు అంటే భయపడేవారు. గణపతిరావుకు ఈ పనికి ముగ్గురు కానిస్టేబుల్స్‌ని తోడుగా ఇచ్చారు. కానాభిల్లు లోనివార్ని అనే దగ్గరలోని గ్రామంలోకి ప్రవేశించే ఆలోచనలో వున్నాడని గణపతిరావుకి తెలిసింది. వెంటనే అతడు ముగ్గురు కానిస్టేబుల్స్‌ని తీసుకొని వెళ్లాడు. అక్కడ చాలా భయంకరమైన యుద్ధము జరిగింది. ఆ పోట్లాటలో గణపతిరావుతో వచ్చిన కానిస్టేబుల్స్‌ని చంపివేశారు. గణపతిరావు ప్రక్కన

వున్న గ్రామంలోకి ఏదో విధంగా ప్రయత్నంచేసి అక్కడ నుంచి తప్పించుకొని పారిపోయాడు. అక్కడ అతడు రామదాసి వేషాలు వేసుకొని (సన్యాసి దుస్తులు) మారువేషంలోకి మారిపోయాడు. తన ఉనికిని ఆ బందిపోటు దొంగలు గుర్తించకుండా మారువేషాలు వేసుకున్నాడు. అతడు పోలీసు డిపార్టుమెంటుకి రహస్య ఏజెంటుగా పనిచేస్తూ తరచుగా ఆ బందిపోటు దొంగల యొక్క ఉనికిని వారికి చేరవేసేవాడు మరియు వారిని నిర్బంధించడానికి అకస్మాత్తుగా ఎదుర్కోవడానికి ప్రణాళిక వేశాడు.

కానాభిల్లు రామదాసు యొక్క రహస్య బృందము గురించి, మొత్తము మీద ఏదో విధంగా తెలుసుకున్నాడు.

ఒకరోజు గణపతిరావుని బందిపోటు దొంగలు నిర్బంధించి అతనిని చంపాలని చూసారు. తనను చంపేస్తారని చాలా భయపడి, బెదిరిన గణపతిరావు బాబాను గుర్తు చేసుకొని వారి యొక్క జాలి, దయ గురించి వేడుకొన్నాడు మరియు బాబా నువ్వు నన్ను ఈసారికి రక్షించమని వేడుకొన్నాడు. నేను తప్పకుండా పోలీసు వుద్యోగం వదిలి వేస్తానని చెప్పాడు. మరలా సాయినాథుడు అతనికి సహాయం చేసారు. కానాభిల్లు తన మనస్సుని అకస్మాత్తుగా మార్చుకున్నాడు. అతను చాలా దయగా మారాడు. అతనితో ఈ విధంగా అన్నాడు. నిన్ను ఈసారికి క్షమించి వదిలివేస్తున్నాను. ఇక మీదట నువ్వు నన్ను పట్టుకొనే ప్రయత్నం మానివెయ్యి, నా మాట విననట్లయితే, వచ్చేసారి తప్పకుండా నిన్ను చంపివేస్తానని చెప్పాడు.

బందిపోటు దొంగల నుంచి తప్పించుకున్నాక కూడా, గణపతిరావు ఆ ఉద్యోగాన్ని మరలా వదిలిపెట్టలేదు. అతడు పోలీసు డిపార్టుమెంటుకి రహస్యంగా ఆ బందిపోటు దొంగల యొక్క సమాచారం అందజేస్తున్నాడు. ఈ సమాచారంతో పోలీసువారు ఆ కొండలలో వున్న బందిపోటు దొంగలను

చుట్టుముట్టి పట్టుకున్నారు. కాని ఏదో విధంగా కానాభిల్లు మాత్రము ఆ భయంకరమైన ఆకస్మిక దాడి నుంచి తప్పించుకున్నాడు. ఇది గణపతిరావుని భయపెట్టింది.

ఈ బందిపోటు దొంగవలన అతనికి బాగా భయము ఏర్పడింది. కానాభిల్లు ఒకరోజు తనను కనుగొని తనను చంపేస్తాడని తెలుసును. ఒకరోజు గణపతి రావు, చందోర్కర్‌ని కలిసి తన యొక్క పరిస్థితిని గురించి చర్చించాడు. డిప్యూటీ కలెక్టరు, అతనికి రహస్యంగా పనిచేసే అపరాధ పరిశోధక ఉద్యోగము నుంచి ఉపశమనం ఇచ్చారు. అతడు అనారోగ్యకారణంగా ఉద్యోగము నుంచి అనారోగ్యకారణంతో సెలవు తీసుకొని దీర్ఘకాలిక సెలవు మీద వెళ్లాడు. కాని పోలీసు ఉద్యోగం నుంచి మాత్రము తప్పుకోలేదు.

శ్రీ సాయినాథుడు అతడు ఆధ్యాత్మికతకు సంబంధించిన మార్గంలో పురోగమించాలని కోరిక మరియు అతనిని చాలా ప్రమాదకరమైన పరిస్థితుల నుంచి కూడా తప్పించాడు బాబా. అతని యొక్క ప్రతిభ, ఈ సమాజంలో భక్తి పరమైన కార్యక్రమాలలో, ప్రచారము చేయుటకు ఉపయోగించాలని అనుకున్నారు. ఈ కారణంగానే శ్రీసాయినాథుడు అతనిని చాలా రకములైన ప్రమాదాల నుంచి మరియు చివరికి మరణము నుంచి కూడా రక్షించారు.

భగవత్సంబంధమైన దివ్యమైన శక్తులు అన్ని ఉన్న బాబాగారి దయవలన అతడు ఎన్నోసార్లు రక్షింపబడిన అనుభవం ఉన్నప్పటికీ, గణపతిరావు బాబాగారు ఆశించిన విధంగా లొంగి తను ఇచ్చిన హామీ నుంచి ప్రతిసారి తప్పించు కోవాలని చూసాడు. శ్రీ సాయినాథునికి అతని యొక్క చంచలమైన మనస్సు గురించి తెలుసు. అతని జీవితంలో వచ్చే అన్ని సమస్యల నుంచి రక్షించాలని మరియు ప్రమాదాల నుంచి రక్షించాలని నిర్ణయించుకొన్నారు. క్రమంగా

భగవంతుని కోరిక, అభ్యర్థనను అతడు అంగీకరించేటట్లు చెయ్యాలని బాబాగారి కోరిక.

దీర్ఘకాలిక సెలవు అనంతరము, తన విద్యుక్తధర్మాన్ని తిరిగి మొదలు పెట్టమని డిపార్టుమెంటు ఆదేశాలు ఇచ్చింది. బందిపోటు దొంగ భయం వలన తనను చంపి వేస్తారని భయంతో మరియు ఉన్నతపదవి వస్తుందనే ఆశ, వీటితో గణపతిరావు కొత్త వ్యూహానికి ప్రణాళిక చేసాడు. తనకు అప్పగించిన పోలీసు పనిని, తనకు బదులుగా ఆ పనిని చెయ్యడానికి వేరొక ఉద్యోగిని నియమించు కొన్నాడు. అతను పోలీసు స్టేషన్‌కు వెళ్ళడం మానుకొన్నాడు. ఈ లోపల ఒక గ్రామస్థుడు ముప్పై రెండు రూపాయలు తనకు విధించిన అపరాధ రుసుము సొమ్ము పోలీసు స్టేషనులో జమ చేశాడు. తనకు బదులుగా (సంరక్షకుడిగా) పెట్టిన వ్యక్తి ఈ విషయాన్ని గణపతిరావుకి చెప్పలేదు. మరియు ఆ డబ్బుని దొంగిలించాడు.

తరువాత పరిశోధనలో ఆ ధనము పోలీస్ స్టేషన్‌లో జమ చేశారని తేల్చారు. గణపతిరావు ఆ ప్రభుత్వము యొక్క దొంగతనానికి బాధ్యుడిగా నిర్ణయించారు. గణపతిరావుకి, ఈ నేరాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తారని తెలుసు. జైలులో పెడతారని భయపడ్డాడు. అది అతన్ని పూర్తిగా వణికించివేసింది.

ఏ మాత్రం సమయం వృధా చేయకుండా బాబా వద్దకు వెళ్లి ఈ విధంగా చెప్పాడు. ఈరోజు నేను చాలా పెద్ద కష్టంలో వున్నాను. నేను ఏ సమయంలోనైనా నిర్బందించబడి  అరెస్టు కావచ్చు మరియు జైలుకి వెళ్ళవచ్చు అని చెప్పాడు. నన్ను ఈ బాధల నుంచి దయచేసి రక్షించుము అని వేడుకొన్నాడు. శ్రీ సాయినాథుడు సహాయము చేసారు. 32 రూపాయలతోపాటు అతని రాజీనామా పత్రాన్ని పరిశోధనాధి కారికి పంపించి అతనిని పోలీసు ఉద్యోగం నుంచి విముక్తుడిని చేసి సహాయము  చేసారు.

గణపతిరావు 1903లో పోలీసు ఉద్యోగం వదిలిన తరువాత శ్రీ సాయినాథునితో కలిసి, పోలీసు ఉద్యోగం వదిలిపెట్టినందువలన, తనకు సంపాదన లేదని మరియు నివసించడానికి ఇల్లు కూడా లేదని చెప్పాడు. తను మరియు తన భార్య జీవించడానికి ఏ ఆధారము లేదని చెప్పాడు. నేను నిన్ను, నీ కుటుంబాన్ని రక్షిస్తాను, నువ్వు ఆందోళన పడవలసిన అవసరము లేదని సాయినాథుడు చెప్పారు.

శ్రీ సాయినాథుడు, వారిని వేదాలు మరియు శాస్త్రాలు చదవమని చెప్పారు. మరియు అతనిని హరికథలు మొదలుపెట్టమని చెప్పారు. దీనికి అతను చాలా ఇష్టపూర్వకంగా అంగీకరించాడు. బాబాగారి ఆశ్రయములోకి వచ్చాక గణపతిరావు, గణు నుంచి దాసగణుగా మారాడు. దాసగణులకు బట్టలకు గాని, డబ్బుకు గాని, ఆహారమునకు గాని ఎటువంటి కొరత లేదు. బాబా గారి దయ, కరుణ వలన వారికి ప్రతి వస్తువు కూడా చాలా పుష్కలంగా, చాలా పెద్ద పరిమాణంలో దొరికేది మరియు అతను నివసించడానికి సొంత ఇల్లు కూడా సమకూరింది. దాసగణు ఒక సమర్థవంతమైన కీర్తనాకారుడు (భక్తి పాటలు రాయడం, బాణీలు కట్టడం మరియు పాడే వ్యక్తి). ప్రజల కోరిక మీద కీర్తనల గురించి ఒక ప్రదేశం నుంచి ఇంకో ప్రదేశానికి వెళ్ళేవాడు. ఎక్కడికైనా వెళ్లే ముందు బాబా గారి ఆశీర్వాదము తీసుకునేవాడు. ముందుగా బాబాగారి పటం పెట్టేవాడు. తరువాత, నామ్‌దేవ్, తుకారాం లేక జ్ఞాన్‌దేవ్ గారి గురించి కథ, కీర్తన మొదలు పెట్టేవాడు. తను చెప్పే కీర్తనలు మధ్య శ్రీ సాయినాథుని యొక్క వైభవాలు మరియు లీలలు గురించి ఉదాహరణలుగా చెప్పేవాడు.

అతని యొక్క శ్రావ్యమైన కంఠ ధ్వని మరియు భక్తి పాటలు చాలా ఆకర్షణీయంగా ఉండేవి. వీరి యొక్క ప్రదర్శనలకు చాలా బాగా ఆకర్షితులై

కనీసం 2 నుంచి 3 వేల మంది ప్రజలు భారీగా గుంపుగా వచ్చేవారు మరియు 6 నుంచి 8 గంటల వరకు ఆగకుండా వినేవారు. ఇది వారిలో భక్తి భావము పెంపొందింపచేసేది. వారిలో సాయినాథుని దర్శనం చెయ్యాలనే ఆసక్తి మరియు భక్తిభావము పెంపొందింపజేసేది. శ్రీ సాయిబాబా యొక్క కీర్తి, ప్రాభవం, ప్రజాదరణ విస్తృతంగా పెరగడానికి ఈ కీర్తనలు చాలా దోహదపడ్డాయి మరియు చాలామంది ప్రజలు షిర్డి రావడం మొదలుపెట్టారు.

బొంబాయిలోని కోపినేశ్వర్ గుడిలో దాసగణు కీర్తనకు ఆకర్షితుడైన చోల్కర్ అనే ప్రభుత్వ ఉద్యోగి, షిర్డి వెళ్ళడానికి నిశ్చయించుకున్నాడు. అనుకోని విధంగా చివరకు బాబా గారి యొక్క ఆశీర్వాదము చోల్కర్‌కి లభించింది. ఇదే విధంగా వందలు మరియు వేలమంది ప్రజలు దాసగణు వల్ల ఆకర్షితులయ్యారు. మోహితులై ఆశ్చర్యకరమైన శ్రీసాయినాథుని యొక్క భక్తికి ప్రేరేపింపబడ్డారు.

1962 వరకు శ్రీ సాయినాథుని యొక్క భక్తి సేవను కొనసాగించాడు. దాసగణు, శ్రీ సాయినాథుని యొక్క భక్తిని ప్రచారము చేసి జయప్రదం చేసిన మొదటి ఉపదేశకుడు దాసగణు. మరియు మనము ఈ రోజు కొన్ని లక్షల మంది భక్తులు శ్రీసాయినాథుని దర్శనం కొరకు షిర్డి సందర్శించడం చూస్తున్నాము. సాయిభక్తులు అందరు దాసగణు చేసిన సేవలు ప్రేమగా గుర్తుచేసుకుంటారు.

ఒకరోజు కీర్తన నిమిత్తము దాసగణు షిర్డి గ్రామము వెళ్ళవలసి వచ్చింది. అతను చాలా చురుకుగా అందంగా డ్రస్సు వేసుకొని కనిపించాడు. తల మీద తలపాగా ధరించాడు మరియు శాలువా వేసుకొని బాబాగారి వద్దకు వారి ఆశీర్వాదములు మరియు అనుమతి కోసము వచ్చాడు. బాబావారిని నఖశిఖ పర్యంతము చూసాడు. ఓవ్! నువ్వు ఒక రాచరికపు పెళ్లికొడుకులాగా తయారు

అయ్యావు అని అన్నారు. తాను కీర్తనలు పాడటానికి వెళుతున్నానని, అందువలన బాబాగారి ఆశీర్వాదములు తీసుకోవడానికి వచ్చానని చెప్పాడు.

బాబా అన్నారు, ఈ అలంకరణలు, దుస్తులు మనకు ఉద్దేశించినవి కావు. నువ్వు తక్షణం ఈ తలపాగా తీసివెయ్యి మరియు మెరిసే ఆడంబరపు దుస్తులు నా ముందు తీసివెయ్యి. ఇంత అమిత వ్యయమైన బరువైన వస్తువులు మోయవలసిన అవసరం లేదు. దాసగణు వెంటనే తన వస్త్రధారణ తీసివేశాడు. శాలువా మరియు తలపాగాను సాయినాథుని పాదాల చెంత పెట్టాడు. దాని తరువాత అతడు చాలా సాధారణమైన ధోతీ కట్టుకొనేవాడు. చేతిలో చిడతలు (చేతితో తయారు చేసిన కంచు తాళాలు) అనే సంగీత పరికరము తీసుకొని, మెడలో ఒక పూలదండ ధరించి కీర్తనలు మరియు కథలకు వెళ్ళే ముందు ఇవన్నీ ధరించేవాడు (నారదీయపద్ధతిలో).

సాయి, దాసుగణుని ప్రోత్సహించేవారు. నారదుని దారిలో కీర్తనలు చెప్పటం మరియు హరిదాసు యొక్క సంప్రదాయము అతను అనుసరించాలని, శ్రీ సాయినాథుడు అతనిలో ఆసక్తిని ప్రోత్సహించేవారు. దాసుగణు శ్రీ సాయినాథుని యొక్క సూచనలు తన జీవితాంతం పాటిస్తూ వచ్చారు మరియు తనకు తాను సాయి యొక్క బృందంగా ప్రదర్శించుకున్నాడు. ఈ సేవా కార్యక్రమంలో అతను ఏ విధమైన డబ్బులు తీసుకోవడం కాని ఆశించడం కాని జరగలేదు. అతని యొక్క ఖ్యాతి స్వల్ప కాలంలోనే బాగా పెరిగింది.

శ్రీసాయినాథుని భక్తిసేవలలో తనకు తాను పూర్తిగా సమర్పించుకొన్నాక బాబా నాందేర్ అనే గ్రామానికి వెళ్లి అతని శేష జీవితం అక్కడ గడపాలని ఆదేశించారు. దాసగణు ప్రత్యేకమైన పండుగ దినాలలో అంటే శ్రీరామనవమి రోజులలో షిర్డీ వెళ్ళి అద్భుతమైన శ్రావ్యమైన కీర్తనలు వినిపించెడి వారు.

బాబా సమాధి అనంతరము కూడా తన జీవితాంతము వరకు షిర్డి వెళ్ళి కథా – కీర్తనలు కొనసాగించెడివారు.

ఒకసారి, శ్రీ సాయినాథుడు దాసుగణుని నామ సప్తాహం అంటే ఒక వారము భక్తితో కూడిన సేవ మరియు ఉత్సవము మొదలుపెట్టమని చెప్పారు. అప్పుడు దాసగణు వినమ్రంగా ఇలా అన్నాడు. ఓ సాయిదేవా నీ యొక్క ఆజ్ఞను తప్పకుండా పాటిస్తాను. కాని మీరు నాకు విఠల దేవుడు కనిపిస్తాడని హామీ ఇవ్వాలి అని వినమ్రంగా అడిగాడు.

శ్రీ సాయినాథుడు తిరిగి జవాబిచ్చారు. అవును తప్పకుండా అతను కనిపిస్తాడు. కాని ఖచ్చితంగా ప్రతివారు కూడా ప్రేమ మరియు భగవంతుని భక్తిలో మునిగిపోయేటట్లు చెయ్యాలి అని అన్నారు. ఎప్పుడైతే ప్రేమనే కెరటం లేస్తుందో భక్తి, ఆరాధన అనేవి ప్రవహిస్తాయో అప్పుడు భగవంతుడు తనంతట తాను దర్శనమిస్తాడు. దాకూర్‌కి చెందిన దనకాపురి, పండరీపురంలోని విఠలుడు, ద్వారకలోని కృష్ణుడు షిర్డిలోనే ఉన్నారు, నువ్వు ఎక్కడికి వెళ్ళవలసిన అవసరం లేదు, విఠలుడు ఇక్కడే ఉన్నాడు అని అన్నారు.

వారం చివరలో దాసగణుకి విఠలుని దర్శనం అయింది. అతని కోరిక నెరవేరింది. ఎక్కడైతే ప్రేమ, భక్తి మరియు అంకితం ఉంటాయో అక్కడ భగవంతుడు ఏదో ఒక రూపంలో తప్పకుండా దర్శనమిస్తాడు.

దాసగణులోని విశ్వాసము పెంపొందించుటకు మరియు అది అతనిలో నిర్మితమవడానికి, శ్రీ సాయినాథుడు తన దైవసంబంధమైన లీలలు, అద్భుతాలు అతనికి చూపిస్తూ వచ్చారు. మహాశివరాత్రి రోజున దాసగణు, సింగావ అనే స్థలానికి వెళ్ళి పవిత్రమైన గోదావరిలో స్నానము చేస్తానని బాబా యొక్క అనుమతి అడిగాడు. బాబా ఈ విధంగా సమాధానమిచ్చారు. అక్కడికి వెళ్ళవలసిన

అవసరం ఏముంది? ఇది విని దాసగణు చింతాక్రాంతుడయ్యాడు. అప్పుడు సాయినాథుడు అన్నారు, గంగానది నా పాదాల చెంత వుంది. అంతదూరం వెళ్ళడం ఎందుకు? దాసగణు ఈ యొక్క సమాధానంతో తృప్తి చెందలేదు. అప్పుడు సాయినాథుడు తన వద్దకు వచ్చి తన పాదాలను ముట్టుకోమని చెప్పారు. అతను బాబాగారి పాదాలను ముట్టుకొనిన వెంటనే భూమిలోంచి ఒక చిన్న నీటి తుంపర ఒకేసారి ప్రవాహంలా బయటకు వచ్చి అతని చేతులను నింపాయి. దాసగణు ఆ నీళ్ళను శ్రీ సాయినాథుని ఎడల అత్యంత గురుభావంతో, భక్తిశ్రద్ధలతో తన శరీరమంతా చల్లుకొన్నాడు (ప్రోక్షించుకొన్నాడు).

పండుగలప్పుడు, దాసగణు షిర్డి వెళ్ళేవాడు. మరియు అక్కడ కొన్నివారాలు ఉండేవాడు. బాబా తరచుగా అతనిని విష్ణు సహస్రనామము చదవమని మరియు నేర్చుకోమని (ఆ దేవాదిదేవుడు అసలు రూపము అయిన విష్ణు భగవంతుని యొక్క 1000 నామాలు) దాని ద్వారా అతను పరిశుద్ధుడు అవ్వవచ్చని మరియు ఆధ్యాత్మిక ఎదుగుదల గురించి చెప్పేవారు. అతను పెద్దగా చదువుకోలేక పోయినను శ్రీ సాయినాథుని యొక్క ఆశీర్వాదముతో అతను సంస్కృతము చదవడం మరియు అర్థం చేసుకోవడం వచ్చింది. అదృశ్యంగా శ్రీ సాయినాథుడు అతడు చాలా పరిపూర్ణుడు అవడానికి సహాయం చేసారు.

సంత్ జ్ఞాన్‌దేవ్ వ్రాసిన అమృతానుభవ అను పద్యరూపాన్ని రాయాలని దాసగణుకి ప్రేరణ కలిగింది. ఈ యొక్క కార్యక్రమము చాలా కష్టమైంది. అది ఇప్పటిదాకా ఎవరూ చెయ్యలేదు. అతను ఆ పుస్తకం చదివాడు కాని అది అతనికి అర్థం కాలేదు. అతడు బాబా వద్దకు వచ్చి, ఆ పద్యాలు అర్థము చేసుకోవడానికి మరియు వ్రాయడానికి వారి యొక్క ఆశీర్వాదాలు కోరాడు. చాలా కొద్దికాలంలోనే అతను ఆ పుస్తకాన్ని అర్థం చేసుకోగలనని మరియు

అందులోని పద్యాలను విజయవంతంగా బాణీలు కూర్చగలనని గ్రహించాడు.

అతని యొక్క ఈ పనిని చాలా మంది పండితులు మరియు మేధా సంపన్నులు ఆరాధించారు మరియు అభినందించారు. బాబా నిర్విరామంగా వారికి సహాయము చేస్తూనే ఉన్నారు. అందువలన అతను చాలా విషయాలు తెలుసుకొన్నాడు. ఒకరోజు అతను చాలా అరుదైన మరియు ప్రత్యేకమైన సాహిత్యాన్ని సమర్థవంతంగా వ్రాయగలిగారు.

దాసగణు ఈశోపనిషత్‌ని క్లుప్తంగా రాయాలని నిర్ణయించుకొన్నాడు. దాన్ని టీక అని అంటారు (తనకు తాను అంచనా వేసుకోవడం). ఉపనిషత్తుల యొక్క మొత్తము సారాంశము ఈశోపనిషత్తు. వేదాలు మరియు ఇతర మత గ్రంథాలు అదృశ్యమైనను హిందూమతము మొత్తాన్ని ఉపనిషత్తుల ఆధారంగా తిరిగి నిర్మింపచేయవచ్చును అని అంటారు.

అతను శ్రీ సాయినాథుని యొక్క ఆశీర్వాదము తీసుకున్నాడు మరియు ఈ గ్రంథాన్ని అమూలాగ్రం చదివాడు. అతను టీకా వ్రాసాడు కానీ, ఆ గ్రంథము యొక్క సారాంశాన్ని అర్థము చేసుకోలేకపోయాడు. అందువలన తిరిగి బాబా వద్దకు వెళ్ళి ఈశోపనిషత్తు యొక్క అసలు మూల అర్థం తను అర్థం చేసుకోలేక పోతున్నానని చెప్పాడు. నీవు బొంబాయి వెళ్ళినప్పుడు విల్లేపార్లేలో వున్న కాకా సాహెబ్ ఇంటికి వెళ్ళు, అక్కడ పనిచేసే పనిపిల్ల నీ యొక్క సందేహాలను తీరుస్తుందని చెప్పారు.

బాబాయందు దాసగణుకి అమిత విశ్వాసం ఉంది. అతడు బొంబాయి వెళ్ళి కాకాదీక్షిత్ ఇంటికి వెళ్లాడు. అతడికి ఆ పనిపిల్లని కలుసుకోవాలని చాలా ఆత్రంగా వుంది. మరుసటి రోజు ఉదయము ఒక శ్రావ్యమైన గొంతుతో

పాడుతున్న పాటతో నిద్ర లేచాడు. చిరిగిపోయిన బట్టలు వేసుకొని పాత్రలు కడుగుతూ, పాడుతున్న అమ్మాయిని చూసాడు.

ఆమె పాటలోని చరణాలు ఎర్రని చీరని గురించి వర్ణిస్తున్నాయి. ఆమె చాలా బీదరాలు అని, తన కుటుంబానికి బట్టలు మరియు ఆహారము సమకూర్చడానికి చాలా కష్టపడుతుందని గ్రహించాడు. కాని అప్పటికి ఆమె మాత్రము, చాలా ఆనందంగా పని చేసుకుంటూ పాటలు పాడుతుంది.

దాసగణు వెంటనే మోరేశ్వర్ అనే భక్తుడిని ఒక జత చీరలు ఆ పనిపిల్లకు కొనమని చెప్పాడు, వెంటనే ఆమెకు ఇచ్చాడు. ఆ మరుసటి రోజు ఉదయము ఆమె కొత్త చీర కట్టుకొంది, తన మిత్రులతో ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ వుంది, మరియు ఆ పాత్రలను ఎప్పటిలాగ శుభ్రపరుస్తుంది.

ఆశ్చర్యకరంగా 3వ రోజు ఆమె ఆ కొత్త చీరను తన పెట్టెలో పెట్టుకొని, పనికి తన పాత చిరిగిపోయిన దుస్తులతో వచ్చింది మరియు అదే విధంగా పాడుతూ, పనిచేస్తూ రోజు మాదిరిగానే కనిపించింది. ఆమె ముఖంలో ఆ పాత చిరిగిపోయిన బట్టలను ధరిస్తున్నందుకు ఏ మాత్రము బాధలేదు. అమె ప్రతికూల పరిస్థితులలో చాలా ఆనందంగా కనిపించింది. కొత్తబట్టలు తొడుక్కునే శక్తి లేక మరియు చిరిగిపోయిన బట్టలు స్వీకరించినందుకు ఆమె బీదరికాన్ని చాలా హుందాగా స్వీకరిస్తున్నట్లుగా చిహ్నాలు.

ఆనందము గాని బాధ గాని మన మనస్సు యొక్క స్థితి మీద ఆధారపడి వుంటుంది, మరియు అన్ని పరిస్థితుల లోను మనస్సును ఆధీనంలో పెట్టుకోవడం చాలా ముఖ్యం అనేది సరియైన దారి. దాసగణుకి తన సమస్యకి పరిష్కారం లభించింది. బాబాగారు చెప్పినది నిజము అయ్యింది. ఈశోపనిషత్తులోని ముఖ్యమైన సందేశాన్ని కాకా వద్ద పనిచేసే పనిపిల్ల అతనికి అర్థము అయ్యేటట్లు

తెలియజేసి సహాయము చేసింది.

ఈశోపనిషత్తు యొక్క ముఖ్య ఉపదేశము, ఏమిటంటే భగవంతుడు అందరిలోను మరియు సర్వత్రా ఉన్నాడని చెప్పడమే. ఈ యొక్క విశ్వాసాన్ని ఆయన కలిగించారు మరియు ప్రతి విషయం వారి యొక్క కోరిక మరియు వారు ఆశించిన ప్రకారము నడుస్తుంది. శ్రీ సాయినాథుడు ఈ సంఘటన ద్వారా భగవంతుడు పనిపిల్లలో కూడా ఉన్నాడని నిరూపించారు. ప్రతి వారికి ఆత్మ వుంటుంది. మరియు భగవంతుడు ఆ ఆత్మ రూపంలో వుంటారు. ఒక వ్యక్తి ఖరీదైన మరియు చిరిగిపోయిన బట్టలు ధరించవచ్చును. కానీ లోపల ఉన్న ఆత్మ ఏ పరిస్థితులలోను ఒక్కటే.

ఆ పనిపిల్ల ఆత్మకు ప్రతినిధిగా వుంది. ఆ ఆత్మ భూమి మీద రకరకాల పనులు చేయడానికి వస్తుంది. అంటే పనిపిల్ల అంట్లు తోముతున్నట్లు లేక పాటలు పాడుతున్నట్లు లేక నృత్యం చేస్తున్నట్లు లేక ఆడుతున్నట్లు. ఇలా రకరకాల పనులు చేస్తున్నది. అంట్లు తోమడం అనేది జీవితంలో కష్టపడుతున్నట్లు గుర్తు. ఈ యొక్క కష్టపడడంలో ఒక మంచి కాని, చెడుకాని పరిస్థితులు ఎదుర్కొంటారు మరియు మంచికాని, చెడుకాని బట్టలు వేసుకొంటారు. అది ఒక వ్యక్తి యొక్క విధి మీద ఆధారపడి వుంటుంది. ఏ పరిస్థితులలోను ఎవరైనను ఆనందముగాను మరియు తృప్తిగాను వుండాలి. మంచిగాని, చెడుగాని ఈ రెండు కూడా భగవంతుని ఆశీర్వాదము వల్ల వచ్చినవే. దీని యొక్క మూల అర్థం ఏమిటంటే ఒక వ్యక్తి ఏ పరిస్థితులలోనైనా సంతృప్తిగా వుండాలని.

కాకాదీక్షిత్ ఇంట్లోని పనిపిల్లద్వారా దాసగణుకి ముఖ్యమైన జ్ఞానము, పరిజ్ఞానము తెలిసింది. శ్రీ సాయినాథుని యొక్క సహాయానికి చాలా ఆనంద పడ్డాడు. దీని ద్వారా ఈ ప్రయోగాత్మకమైన పద్ధతి ద్వారా అతను అన్ని

నేర్చుకొన్నాడు. ఇది అతని ఈశోపనిషత్తు అనే పుస్తకం రాయడానికి ఎంతో సహాయపడింది.

దాసగణులో ఒక ప్రత్యేకమైన లక్షణం వుంది. అతను ఎక్కడికి వెళ్ళినను అక్కడ వుండే భక్తులను, సాధువులను, సిద్ధపురుషులను, ఋషులను, సన్యాసులను, మునులను కలిసెడివాడు మరియు వారి గురించి చాలా వివరంగా వ్రాసెడివాడు. అతడు ఆ కాలంలో ఉన్న గొప్ప గొప్ప మునుల గురించి, 100 పైగా పుస్తకాలను వ్రాసాడు మరియు వారి గురించి చాలా అత్యుత్తమంగా తన పుస్తకాలలో వ్రాసాడు. అతడు ఆ ఆకాలంలో వున్న గొప్ప పవిత్రమైన వ్యక్తి, ముని అయిన గజానన్ మహారాజ్ మీద శ్రీ సచ్చరిత్ర పేరుతో కూడా ఒక గ్రంథం రాసారు.

శ్రీ సంత్‌కథామృతము, భక్తి లీలామృతము మరియు శ్రీ భక్తి సారామృతము అనే గొప్ప గ్రంథాలు కూడా పద్యరూపంలో మరాఠీ భాషలో రచన చేసారు. ఇందులో వున్న సాహిత్యంలో ఆ కాలంలో నివసించిన గొప్ప ఋషులు నుంచి సంపాదించిన విజ్ఞానం ఉంది. ఈ పుస్తకాలలో చాలా ఆధ్యాత్మికమైన విజ్ఞానము ఉంది.

ఈ పుస్తకాలలో 7 అధ్యాయాలు శ్రీ సాయినాథునికి సంబంధించినవి వున్నాయి. అందులో శ్రీ సాయినాథునికి, చందోర్కర్‌కి మరియు ఇతర భక్తులకు సంబంధించిన సంభాషణలు వున్నాయి. అవి ఇప్పుడు ఈ కొత్త గ్రంథం శ్రీ సాయి జ్ఞానేశ్వరి అనే గ్రంథానికి ఆధారం అయ్యాయి.

దాసగణుకి వున్న విస్తారమైన జ్ఞానము మరియు కఠోర పరిశ్రమ, శ్రీ సాయినాథుని యొక్క వేదాంత తత్వం మరియు ఆధ్యాత్మిక జ్ఞానము, కొత్త మార్గంలో అర్థం చేసుకోవడానికి మనకు అందించారు.

దాసగణు బాబా గారిని ఒక భగవంతునిగా అంగీకరించారు మరియు ఆరాధించారు. మహారాష్ట్ర అంతటా సాయినాథుని యొక్క పేరుని అత్యున్నతమైన స్థానానికి తీసుకువెళ్ళి ప్రచారం చేసారు. వారు చాలా ప్రార్థనలు మరియు స్తోత్రాలు రాసారు. వారు స్తవన మంజరి అనే పుస్తకాన్ని వ్రాసారు మరియు దానిని వారు పూర్తి చేసి బాబాగారు మహాసమాధి స్థితికి చెందే 37 రోజుల ముందు, వారికి అంకితము చేసారు.

ఈ పుస్తకాలు మనకు ఏమి చెబుతున్నాయంటే బాబాగారికి శరణాగతుడు అయ్యాక అతడు ఎంత విజ్ఞానవంతుడు అయ్యాడో తెలుస్తుంది మరియు అతనికి ఎంతో పేరు ప్రఖ్యాతులు వచ్చాయో తెలియపరుస్తుంది. అతడు ఉద్యోగంలో వుంటే, ఇంతటి పేరు వచ్చి ఉండేది కాదు. బాబాగారి కోరిక మరియు ఇచ్ఛ ప్రకారము అతడు జీవించాడు మరియు ఈ భూమి మీద అత్యధికమైన గౌరవము పొందాడు. ఆధ్యాత్మిక ప్రపంచంలో కూడా అత్యున్నతమైన పేరు, గౌరవం సంపాదించాడు.

పాఠకులకు కొన్ని ముఖ్యమైన ఆసక్తికరమైన సంఘటనలు తెలియవలసి ఉన్నాయి. శ్రీ సాయినాథుడు తన అవతారము అనే ప్రత్యేకమైన పనిని ఈ భూమి మీద అక్టోబరు 15, 1918వ సంవత్సరంలో ముగించారు. చాలామంది భక్తులకు శ్రీసాయినాథుడు తమకు పూర్వము మాదిరిగానే సహాయము అదృశ్యంగా ఉండి కూడా చేస్తున్నారనే అనుభవాలు కలిగాయి.

దాసగణు ఆశీర్వదింపబడిన మొదటి భక్తుడు. తన శరీరం వదలిన మరుసటి రోజు దాసగణుకు కలలో కనిపించి బాబా ఇలా అన్నారు. మసీదు కాలిపోయింది. షిర్డిలోని వ్యాపారస్తులు నాకు నూనె ఇవ్వకుండా చాలా బాధలుపెట్టారు. నువ్వు వెంటనే వచ్చి నా శరీరాన్ని పూలతో కప్పు, అన్నారు.

దాసగణు వెంటనే షిర్డి చేరుకొని హరికీర్తన మరియు నామజపము మొదలుపెట్టాడు. 3 రోజులు నిరంతరంగా అలాగే నిలబడి కీర్తనలు చేసాడు మరియు హరినామము అనే దండను బాబా గారికి సమర్పించాడు.

శ్రీ సాయినాథుని మహాసమాధి అయిన సంవత్సరము తరువాత దాసగణు భార్య స్వర్గము అనే నివాసానికి చేరుకుంది. అతనికి పిల్లలు లేనందువలన ఎటువంటి బాధ్యతలు లేవు. అందువలన అతను తన శేషజీవితాన్ని శ్రీ సాయినాథుని భక్తికి సంబంధించిన కార్యక్రమములకు వెచ్చించాడు. ఆ విధంగా 44 సంవత్సరాలు కొనసాగించాడు. అతను 94 సంవత్సరాల దీర్ఘ ఆయుష్షుతో ఆశీర్వదింపబడ్డాడు మరియు తన జీవితము చివరి వరకు తన సద్గురువు యొక్క సేవలను కొనసాగించాడు. ప్రపంచంలో వున్న సాయిభక్తులు అందరిచేత దాసగణు గౌరవింపబడతాడు. ఇతర మతస్తులు కూడా అతనిని ప్రేమిస్తారు మరియు అతనికి గౌరవము కూడా ఇస్తారు. కోయంబత్తూరులో 1948లో జరిగిన సాయిభక్తుల యొక్క సమావేశంలో అధ్యక్షపదవిలో గౌరవించ బడ్డాడు. దాసగణు యొక్క భక్తితో కూడిన పాటలు చాలా హృద్యముగా వుంటాయి / ఆకర్షణీయంగా వుంటాయి. మరియు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. ఎందుకంటే వాటిని వారు ఒక పద్యరూపంలో సృష్టించారు మరియు దానికి బాణీ కట్టారు. అందువలన ఆ పాటలు చాలా మనోహరంగా, శ్రావ్యంగా పాడడానికి బాగుంటాయి. అతని యొక్క సేవ నిస్వార్థమైనది. మరియు చాలా భక్తిపూరితమైనది. మహారాజు ఛత్రపతి శివాజీ మీద కూడా భక్తి పాటలను రచించారు. అవి వారి యొక్క ప్రార్థనలో ఒక భాగము కూడా. ఈ పాటలలో ప్రేమ మరియు దేశమంటే గౌరవము కనిపిస్తాయి.

అతను బీదవారన్నా, అణగారిన వారన్నా, హరిజనులన్నా చాలా దయ

చూపేవారు మరియు వారిని ముఖ్యమైన ప్రధానమైన భక్తిమార్గంలోకి తీసుకు రావడానికి చాలా శ్రమపడేవారు, మరియు ప్రయత్నం చేసెడివారు. అతను ఛాందస భావంతో కూడిన మతపరమైన సిద్ధాంతాలను పగలకొట్టటానికి ప్రయత్నించే వారు. ఆ విధంగా భక్తిని ఆచరించే మార్గము సులభతరం చేసేవారు.

శ్రీ సాయినాథుని యొక్క ఆశీర్వచనములు వారికి ఎప్పుడు ప్రోత్సాహ కరంగా వుండేవి. ఈ భూమి మీద నివసిస్తూ స్వర్గమునకు సంబంధించిన పనులు చాలా విలువైన ఆధ్యాత్మికమైన పనులు, కార్యక్రమాలు నిర్వహించారు. వారు రాసిన పద్య కవితలు మరియు పాటలు చాలా ఆనందంగా ఉండేవి మరియు మన హృదయాన్ని తాకేవి. మన జీవితానికి నిర్దేశము చూపిస్తూ, గురువు మరియు భగవంతుడు అనే పదానికి అర్థాన్ని చాలా లోతుగా నిర్వచించారు.

వారి యొక్క భజనలు మరియు పాటలలో కొన్ని ఉత్తమ రచనలు, ఆణిముత్యాలు ఉన్నాయి. అవి సాయినాథ్ గురు మాంజే ఆయీ, సాయి రహమ్ నజర్ కర్నా, రహమ్ కరో అబ్ మోరే సాయి, మరియు షిర్డి మాజే పండరిపుర్, ఇవి అన్ని సాయిబాబా హారతులలో ఒక భాగమై వున్నాయి. మరి అవి చాలా హృద్యంగాను, అర్థవంతంగాను, ఓదార్పుగాను, ఆకట్టుకునేటట్టుగాను మరియు భక్తిగాను వుంటాయి.

అతను సాయి భక్తికి చేసిన గొప్ప పనులు మనము మరిచిపోలేము.

1962, నవంబర్ 25న పండరిపురంలో శ్రీదాసగణు తన శరీరాన్ని సాయి దివ్యత్వంలో అంకితం చేసి ఒకటైనారు. వారి సమాధి ఉమరి తాలుకా నాందేడ్ దగ్గర గొర్తె అనే గ్రామము నందు కలదు. అతను గొప్ప భక్తుడు

మరియు సాయినాథుని యొక్క ఆశీర్వాదము పొందినవానిగా ఒక సజీవ ఉదాహరణ. అతను సబ్‌ఇన్‌స్పెక్టరు కావాలని అనుకున్నాడు. కాని సాయినాథుడు అతనిని అనంతమైన జ్ఞానము మరియు విజ్ఞానంతో ఆశీర్వదించారు.

సాయినాథుని యొక్క సాహిత్యాన్ని వ్రాసిన గొప్ప రచయిత మరియు గ్రంథకర్త. భక్తిపరమైన పాటలు పాడేవారు, మరియు సాయిచేత అభిమానించ బడిన భక్తుడు.

సాయిబాబా ఆరతి, భజనలు మరియు ప్రార్థనలు వారి చేత వ్రాయబడి, బాణీలు కట్టబడ్డాయి. అవి ఇప్పుడు ప్రపంచమంతటా సాయి భక్తులచే పాడబడుతున్నాయి. ఇప్పుడు ఒక గొప్ప విజయము ఏమిటంటే ఈ యొక్క కొత్త గ్రంథము, శ్రీసాయి జ్ఞానేశ్వరి, వారి యొక్క ఆధ్యాత్మిక సాహిత్యము మీద ఆధారపడింది. తర్జుమా చేయబడింది మరియు శ్రీసాయి భక్తులు రాకేష్ జునేజా గారిచే వ్యాఖ్యానించబడింది. మహాసమాధి అయ్యి వంద సంవత్స రములు అయిన తరువాత ఇంచుమించుగా ఈ పుస్తకం బయటకు వచ్చింది.

ఒక ప్రత్యేకమైన సందర్భంగా శ్రీ సాయినాథుని వందవ సంవత్సర ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో ఈ పుస్తకం రావడం జరిగింది.

ఈ సాహిత్య రచన తప్పకుండా ప్రతి కుటుంబానికి సాయినాథుని యొక్క ఆశీర్వాదములు తీసుకు వస్తుంది మరియు ఈ పారాణయము చదివిన వారికి, విన్నవారికి మనస్సులను పరిశుద్ధులను చేస్తుంది. ఈ పుస్తకంలో ఆధ్యాత్మిక పరమైన ఉపదేశము వుంది. కర్మకు మరియు భక్తికి సంబంధించిన విజ్ఞానము కలుగజేస్తుంది. ఈ మూడు మార్గాల ద్వారా ఆ మహెూన్నతమైన భగవంతుని తెలుసుకోవడం, వారిలో ఐక్యం కావడం గూర్చిన విజ్ఞానము ఇది కలుగజేస్తుంది.

దాసగణు మహారాజును ఎల్లప్పుడు మనము గుర్తు పెట్టుకుంటాము.

ఎందుకంటే అతని వెలకట్టలేని విజయాలు, విజ్ఞానము అనే సంపదను మానవ జాతికి ప్రసాదించినందుకు. అతడు తన యొక్క సాహిత్య రచనలో, బాబా వారి యొక్క ఆశీర్వాదములతో అమరుడయ్యాడు. భక్తులు, శ్రీ సాయినాథుని హారతి ఇస్తున్నంత కాలము మరియు శ్రీసాయి జ్ఞానేశ్వరి చదువుతున్నంత కాలము వారి యొక్క పేరును గొప్ప భక్తితోను, గౌరవంతోను గుర్తు పెట్టుకుంటారు.

## అదనపు సమాచారము :

శ్రీ దాసగణు మహరాజ్ యొక్క జన్మస్థానము అహ్మద్‌నగర్ జిల్లాలోని అకొల్నేర్‌లో వుంది. దీనిని శ్రీ సంత్‌దాస్‌గణ్ మహరాజ్ జన్మస్థలే పరిసార్ వికాస్ సమితి అకొల్నేర్ వారిచే నిర్వహింపబడుతున్నది.

http//www.shridasguru.in/home.html.

అకొల్నేర్, అహ్మద్‌నగర్ – 414001, మహారాష్ట్ర, ఇండియా.

వీరి సమాధి మందిరము, నాందేడ్ జిల్లా, ఉమారి తాలూకా, గొర్తెలో వున్నది. శ్రీ దాసగణు మహరాజ్ ప్రతిష్ఠాన్ గొర్తె ఆధ్వర్యంలో నిర్వహింప బడుతున్నది. దీనికి అధ్యక్షులు శ్రీ స్వామి వందనందభర్తి మహరాజ్.

**సంప్రదింవలసినవారు :** ఉమారిమార్గ్ – 431807,
ఉమారి తాలూకా, నాందేడ్ జిల్లా, మహారాష్ట్ర.

**ఇతరులు :** కుమారి గార్గి, దేశ్‌పాండే (వసుమతి)

**సంప్రదించవలసిన నెంబర్లు :** 912467202514, 919421901098

**జై శ్రీసాయి**

**జ్ఞానేశ్వరి**

# పద ద్విపదలు

## శ్రీసాయి జ్ఞానేశ్వరి (అష్టోత్తర శతి)

గణనాయక గణరాజ తుమ్, కహతే తుమ్హే గణేశ ।
ప్రథమ వందనా ఆప్‌కో, క్రిపా కరో అశేష్ ॥

లిఖతే హై జబ్ గ్రంథ్ కో, కర్‌కే తుమ్‌కో యాద్ ।
మంగళ్ సరితా కావ్య్ కీ, కరతీ కల్-కల్ నాద్ ॥

మా! తేరే అశీష్ సే, వీణా మే ఝుంకార్ ।
వాణీ కా వరదాన్ దో, గూంజే స్వర్ కే తార్ ॥

బస్‌కర్ మానస్ మే కరో, శబ్దోం కా సంచార్ ।
ముఖరిత్ కర్ సంసార్ కో, భరో జ్ఞాన్-భండార్ ॥

భరతీ హియ్ మే భారతీ, మంగల్ భావ్ అపార్ ।
కరతీ కవితా ఆరతీ, బహతీ సరితా ధార్ ॥

సద్గురు బ్రహ్మా హెూతా హై, సద్గురు విష్ణు మహేశ్ ।
సద్గురు సాయినాథ్ హై, పార-బ్రహ్మ-పరమేశ్ ॥

సాయీ సిరజనహార్ హై, సాయీ పాలనహార్ ।
సబ్‌కా మాలిక్ హై వహీ, వందన్ బారంబార్ ॥

సద్గురు సాయీ దీజియే, బస్ ఇతనా అవదాన్ ।
అపనే ముఖ్ నే కర్ సకూ, జ్ఞానేశ్వరీ గుణ్‌గాన్ ॥

విఘ్న హరో, మంగల్ కరో, జగ్ మే తేరా నామ్ ।
ఆప్ సంవారో కాజ్ సబ్, సద్గురు సాయీ రామ్ ॥

సాయీ జ్ఞాన్ కా పుంజ్ హై, సాయీ సూర్య మహాన్ ।
సాయీ కే ఆలోక్ సే, జగ్‌మగ్ సకల జహాన్ ॥

సాయీ క్రిపా హోతా హై, కరుణా కీ బర్‌సాత్ ।
బహతీ ధారా జ్ఞాన్ కీ, మన్ - ఉపవన్ ఖిల్ జాత ॥

అపనే హియ్‌మే జ్ఞాన్ కీ, కిరణేం శీఘ్ర ఉతార్ ।
సఘన్ అంధేరా దూర్ కర్, మానవ్ జనమ్ సుధార్ ॥

జగ్ ఖుశియోం కా బాగ్ హై, జగ్ హీ గహరా కూప్ ।
సుఖ్-దుఖ్ దోనోం ఆయేంగే, జైసే ఛాయా-ధూప్ ॥

ఛాయే హై ఆకాశ్ మే, దుఖ్ బాదల్ వికరాల్ ।
ఇంద్రధనుష్-సా దీఖతా, సుఖ్ కా మాయా-జాల్ ॥

జీవన్ నైయా డోలతీ, ఝూటా యహ్ సంసార్ ।
సాగర్ పార్ ఉతారతీ, సాయీ కీ పత్‌వార్ ॥

జో ఆయా వహ్ జాయెగా, యహ జీవన్ కా సార్ ।
ఆఖిర్ కబ్‌తక్ ఢోయెగా, ఇన్ కర్మోంకా భార్ ॥

సుఖ్-దుఃఖ్ పల్ కీ లహర్ హై, మన్ కో రఖనా దూర్ ।
సాయీ సహజ్ దిఖాయేంగే, ముక్తి మార్గ్ జరూర్ ॥

కర్మ్ జగత్ కా ధర్మ్ హై, కర్మ్ బడా బల్‌వాన్ ।
కర్మోంకా ఫల్ పాయెగా, కరమ్ గతీ పహచాన్ ॥

సత్కర్మోంమే పుణ్య్ హై, దుష్కర్మోంమే పాప్ ।
సత్కర్మోంసే సుఖ్ మిలే, దూజే సే సంతాప్ ॥

కర్మ్ హసాతా జీవ్ కో, దేతా యహ ముస్కాన్ ।
యహీ రులాయె జీవ్ కో, కరే యహీ నుక్సాన్ ॥

కర్మ్ లకీరే ఖీంచతా, లిఖతా యహ్ తక్దీర్ ।
కర్మోం సే హీ బనతే హైం, రాజా రంక్ ఫకీర్ ॥

మన్ పంఛీ ఉడతా ఫిరే, నబ్ కా వోర్ న ఛోర్ ।
కామ్, క్రోధ్, మద్, మోహ్ కీ, క్షణ్-క్షణ్ ఖీంచో డోర్ ॥

జనమ్-మరణ్ కీ శృంఖలా, జనమ్-జనమ్ కా ఫేర్ ।
సద్గురు బంధన్ తోడతా, లగే న పల్ భర్ దేర్ ॥

ఈశ్వర్ కీ ఆరాధనా, లబ్ పర్ హరి కా నామ్ ।
సద్గురు కే ఆశీష్ సే, మిల్తా ముక్తి-ధామ్ ॥

భవ్సాగర్ కీ ధార్ హైం, హెూ జా నావ్ సవార్ ।
సాయీ కీ పత్వార్ సే, కర్ లే సాగర్ పార్ ॥

జడ్-చేతన్ మే వ్యాప్త్ జో, జల్, థల్, నభ్ మే వాస్ ।
ముఝ్మే తుఝ్మే సబ్ మే హైం, ఈశ్వర్ కా ఆవాస్ ॥

రంగ్-రూప్ ఆకార్ నహీ, నహీ ఠావ్ నహీ నామ్ ।
ఫిర్ భీ సబ్ కుచ్ ఈశ్ హైం, ఉస్మే శక్తి తమామ్ ॥

అతులిత్ తాకత్ ఈశ్ కీ, రచతా వహీ బ్రహ్మాండ్ ।
బల్, యశ్, తప్, సౌందర్య్ వహీ, వైభవ్ జ్ఞాన్ ప్రకాండ్ ॥

ఈశ్వర్ శాశ్వత్ నిత్య్ హైం, జగ్ కో మిథ్యా మాన్ ।
దివ్య జ్ఞాన్ కో జాన్ తూ, మాలిక్ కో పహచాన్ ॥

మందిర్ మస్జిద్ ఘూమతా, దర్–దర్ ఢూంఢే ఈశ్ ।
అంతర్ మన్ మే ఝూంక్ తూ, భీతర్ హై జగదీశ్ ॥

ఈశ్వర్ దిఖతా హై నహీ, దేతా వహ్ ఆభాస్ ।
దేఖ్ సకో తో దేఖ్ లో, ఉస్కా దివ్య ప్రకాశ్ ॥

ఈశ్వర్ నే మాయా రచీ, మోహక్ ఇస్కా జాల్ ।
మాయా సే నా బచ్ సకే, సుర్ నర్ ముని గోపాల్ ॥

తమస్–బీజ్ సే ఊపజా, మాయా వృక్ష్ విశాల్ ।
అంధకార్ కో దూర్ కరే, సాయీ జ్ఞాన్ మశాల్ ॥

జంగల్–జంగల్ ధూమ్కర్, కర్ పాయా న తలాశ్ ।
ఖోయీ ఘోడీ నా మిలీ, చాంద్ ఉదాస్ నిరాశ్ ॥

ఆమ్ర్ – వృక్ష్ కీ ఛావ్ మే, బైఠా యువా ఫకీర్ ।
చిమ్టా చీలమ్ హాత్ మే, ధీర్ వీర్ గంభీర్ ॥

కహా యువక్ నే చాంద్ సే, జా ఘాటీ కే పాస్ ।
ఘోడీ చరతీ ఘాస్ వహా, అబ్ క్యూం హెూత ఉదాస్ ॥

సంసారీ ఇంసాన్ తుమ్, హర్దమ్ తుమ్హే అభావ్ ।
కర్జే కీ జల్ధార్ పర్, తేరే సుఖ్ కీ నావ్ ॥

మాయా పీఛే భాగతే, థక్తే కభీ న పావ్ ।
ఇతనీ మెహనాత్ సే తుఝే, మిలతీ ప్రభు కీ ఛావ్ ॥

ధూప్ఖేడా ప్రకట్ హుయె, సుందర్ తరుణ్ ఫకీర్ ।
పారస్–పారస్ సే ఖిల్ గయీ, శిరడీ కీ తక్దీర్ ॥

ముస్లిమ్ జైసా సాయీ కా, లగతా సూరత్ వేశ్ ।
యహ దేవాలయ్ హిందూ కా, కర్ సకతే న ప్రవేశ్ ॥

పూజన్, అర్చన్, వందనా, హై సబ్‌కో అధికార్ ।
శ్రద్ధా-భక్తి ఆస్థా, ఈశ్వర్ కో స్వీకార్ ॥

మస్‌జిద్ జర్జర్ ఖండహర్, కోటర్ మకడీ జాల్ ।
సాయీ భీ అబ్ జమ్ గయే, అప్‌నా బిస్తర్ డాల్ ॥

సాయీ సచ్చే సంత్ హై, గంగా-నీర్ సమాన్ ।
హర్ పౌధోంకో సీంచతే, సద్గురు కో పహచాన్ ॥

గంగా ఆ గయీ ద్వార్ పర్, క్యా ఢూంఢే జల్-తాల్ ।
అమృత్-రస్ కా పాన్ కర్, ఇస్‌కా దేక్ కమాల్ ॥

సాయీ సుమేరూ జ్ఞాన్ కే, బోలే గంగాగిర్ ।
శీశే కా టుక్‌డా నహీ, యహ కోహి-నూర్ హీర్ ॥

సాయీ కీ అవహేలనా, నా కర్‌నా నాదాన్ ।
సాయీ దీనానాథ్ హై, సాయీ ఈశ్ సమాన్ ॥

కరతే జగ్ కే ఆదమీ, మన్ మరజీ కే కామ్ ।
ఇమరత్-రస్ కో ఛోడ్‌కర్, పీతే శిందీ జామ్ ॥

సాగర్ పార్ ఉతారనే, ఆతే సంత్ మహాన్ ।
సాయీ తుఝే కరాయేంగే, అమృత్ రస్ కా పాన్ ॥

సాయీ భాయీ హై బడే, బంధూ సఖా లలామ్ ।
ఉన్‌కో చరణోం మే బసే, చారోం తీరథ్ ధామ్ ॥

అర్పిత్ కర్‌నా నారియల్, కర్ సాదర్ ప్రణామ్ ।
హెూ జాయె న దేర్ కహీ, జల్దీ కరనా కామ్ ॥

కహా-కహా క్యా హెూ రహా, ఇస్‌కా కిస్‌కో జ్ఞాన్ ।
సాయీ సబ్ కుఛ్ జానతే, సాయీ సంత్ మహాన్ ॥

ఘర్-ఘర్ భిక్షా మాంగతే, సద్గురు సాయీ ఫకీర్ ।
వహీ బదలతే జ్ఞాన్ సే, ఇస్ జగ్ కీ తక్‌దీర్ ॥

క్షణ్-క్షణ్ పల్-పల్ కీ ఖబర్, ఉన్‌కో రహతీ జ్ఞాత్ ।
హిత్-చింతా మే హై మగన్, సుబహ్-శామ్ దిన్-రాత్ ॥

చార్ బజే హై భోర్ కే, మన్ ప్రభు చరణన్ లీన్ ।
ప్రకట్ హుయీ ఛవి విట్ఠల్ కీ, దీక్షిత్ దరసన్ కీన్ ॥

భక్తి-భావ్ కీ బేల్ మే, లగే ముక్తి కే ఫూల్ ।
సౌరభ్ ఈశ్వర్ కీ మిలే, ఉడతీ భవ్ కీ ధూల్ ॥

జబ్ దేఖూ మై ఆప్‌కో, దిఖతే ముఝ్‌కో ఈశ్ ।
కేవల్ దేఖూ ఆప్‌కో, ఐసా దే ఆశీష్ ॥

ఆతా జాతా మీల్ దస్, ప్రతిదిన్ గోదా తీర్ ।
సాయీ కో శివ్ మాన్‌కర్, అర్పిత్ కర్‌తా నీర్ ॥

జిస్‌కీ జైసీ ఆస్థా, జిస్‌కా జైసా ప్యార్ ।
సాయీ సబ్ కీ భావనా, కరతే హై స్వీకార్ ॥

సాయీ మస్తక్ కే తలే, హర్‌దమ్ రహతీ ఈంట్ ।
ప్యారీ జ్యాదా ప్రాణ్ సే, థీ బాబా కో ఈంట్ ॥

సద్గురు అపనే హాథ్ సే, దేతా జో ఉపహార్ ।
ఉస్‌కే ఆగే తుచ్ఛ్ హై, హీరక్–మోతీ హార్ ॥

సద్గురు చరణోం మే సదా, రఖో టికాకర్ శీష్ ।
బాల్ న బాంకా కర్ సకే, కాల్‌జయీ ఆశీష్ ॥

మౌలీ సాహబ్ నే కహా, రతన్ సునో యహ బాత్ ।
సాయీ సా దూజా నహీ, బహీ జగత్ కా నాథ్ ॥

తుమ్ శిరడీ కో జా రహే, హోగా శీఘ్ర ప్రభాత్ ।
సాయీ కే ఆశీష్ సే, ఢల్ జాయేగీ రాత్ ॥

సద్గురు సంత్ ఉపాసనా, ఆదర్ యా సత్కార్ ।
సత్కర్మోం మే భక్తి హై, సాయీ కరే స్వీకార్ ॥

ఘర్ కహా ఔర్ దర్ కహా, కహా నివాస్‌స్థాన్ ।
సబ్‌కే హృదయ్ వహ బసా, ఉస్‌మే సబ్‌కో జాన్ ॥

ఉస్‌కా ఘర్ బ్రహ్మాండ్ హై, దునియా హై పరివార్ ।
హర్ ప్రాణీ హై బంధు సఖా, సబ్‌కా వహ ఆధార్ ॥

జాతి ధర్మ్ ఆచార్ పర్, హోతా వికట్ ప్రహార్ ।
ఆతే తబ్ ఉద్ధార్ కో, లేకర్ ప్రభు అవతార్ ॥

బ్రహ్మ జగత్ కా నాథ్ హై, బ్రహ్మ హై నిరాకార్ ।
ధర్‌తా జబ్ సాకార్ రూప్, లేతా వహ్ అవతార్ ॥

మిలీ న భిక్షా తేల్ కీ, లౌటే ఖాలీ హాథ్ ।
జల్ సే దీపక్ జల్ ఉఠే, జయ్ హో సాయీనాథ్ ॥

సత్య వచన్ సత్కర్మ్ హై, హరి కో సత్య్ పసంద్ ।
సత్య్ పుణ్య్ కా స్రోత్ హై, సత్య్ హీ బ్రహ్మానంద్ ॥

నిష్ఠా హెూ యది సత్య్ మే, ఈశ్వర్ దేతా సాథ్ ।
కరతా తేరా హిత్ వహీ, రఖతా సర్ పర్ హాథ్ ॥

భూత్ భవిష్య్ వర్తమాన్, కబ్ క్యా హెూగీ బాత్ ।
సాయీ తో సర్వజ్ఞ హై, సబ్ సాయీ కో జ్ఞాత్ ॥

స్నేహ్–డోర్ సే ఖీంచతే, జిసకో సాయీనాథ్ ।
శిరడీ తీరథ్ యాత్రా, కేవల్ ఉస్‌కే హాథ్ ॥

సాయీ ఆజ్ఞా సే కరే, శిరడీ సే ప్రస్థాన్ ।
విఘ్న హటే, సంకట్ కటే, బాబా రఖతే ధ్యాన్ ॥

ఘోర్ విపదా ఆతీ హై, జీవన్ హై సంగ్రామ్ ।
సంకట్ మే రక్షా కరో, బాబా ఆఠోం యామ్ ॥

ఆయే జబ్ కఠినాయియా, లో సాయీ కా నామ్ ।
కరుణామయ్ క్రిపా కరే, సంకట్ కా క్యా కామ్ ॥

జిస్‌కే దిల్ శ్రద్ధా బసీ, వహ బాబా కో జ్ఞాత్ ।
జిస్ దిల్ మే శ్రద్ధా నహీ, వహ భీ ఉన్‌కో జ్ఞాత్ ॥

జిస్ మన్ మే ఆస్థా నహీ, భర్‌తే భక్తి భావ్ ।
బజర్ భూమి గుల్ ఖిలే, సాయీ దరస్ ప్రభావ్ ॥

జగ్ మే జన్మా జీవ్ జో, కాల్ గాల్ మే జాయ్ ।
యహ తన్ పుత్‌లా మిట్టీ కా, మిట్టీ కర్జ్ చుకాయ్ ॥

ఫట్ జాతే ప్రాచీన్ పట్, తన్ కే బిఖరే తార్ ।
పట్ పరివర్తన్ ఆత్మా, కరతీ హై హర్ బార్ ॥

దో దిన్ కా మెహమాన్ హై, ఆతే-జాతే ప్రాణ్ ।
మరతీ నహీ హై ఆత్మా, ఇసే అనశ్వర్ జాన్ ॥

క్షితి జల్ వాయు అగన్ గగన్, బన్‌తే జబ్ వికరాల్ ।
త్రాహి మచ్‌తీ ధ్వంశ్ కీ, ఛా జాతా హై కాల్ ॥

పంచభూత్ పర్ ఈశ్ కా, హెూతా హై అధికార్ ।
వహీ బచాతా నాశ్ సే, కరతా వహీ ఉద్ధార్ ॥

ప్రభు కీ సారీ సంపదా, రహనా సదా సచేత్ ।
ఏక్ హాథ్ సే దేత్ హై, దూజే సే హర్ లేత్ ॥

అన్‌హెూనీ కుఛ్ భీ నహీ, సాయీ హాథ్ త్రిశూల్ ।
పత్‌ఝుడ్ కా మౌసమ్ మగర్, ఖిలే బసంతీ ఫూల్ ॥

ఠూంఠ్ వృక్ష్ కీ డాల్ మే, లగతే నూతన్ పాత్ ।
సాయీ కే ఆశీష్ సే, బదలే హర్ హాలాత్ ॥

నిర్ధన్ కే ఘర్ ధన్ బఢే, భరే బాంఝ్ కీ గోద్ ।
పంగూ పర్వత్ పర్ చఢే, దుఖియోం కే మన్ మోద్ ॥

ఏక్ కదమ్ కోయీ బఢే, శ్రీ సాయీ కీ ఓర్ ।
సాయీ ఆతే దస్ కదమ్, చల్‌కర్ ఉస్‌కీ ఓర్ ॥

దీన్-హీన్ కే నాథ్ తుమ్, హరతే జగ్ కే తాప్ ।
ఠుక్‌రాయా జగ్ నే జిసే, గలే లగాతే ఆప్ ॥

సత్–ఇచ్ఛా లేకర్ కోయీ, ఆయే సాయీ–ద్వార్ ।
కల్పవృక్ష్ కీ ఛావ్ తో, కరతీ బేడా పార్ ॥

సాయీ సుధా–రస్ పాన్ కో, హెూ జావో తైయార్ ।
కామధేను కే పాస్ హై, అమృత్ రస్ కీ ధార్ ॥

సాయీ హర్ సంతాప్ హరే, రఖతే సదా ఖయాల్ ।
చింతామణి అన్‌మోల్ రతన్, హియ్ మే రఖో సంభాల్ ॥

సాయీ చందన్ వృక్ష్ హై, జగ్ మే సురభి సువాస్ ।
సాయీ పూనమ్ చంద్రమా, శీతల్ సుఖద్ ప్రకాశ్ ॥

సాయీ కరుణా–సింధూ హై, వైభవ్ కా ఆగార్ ।
నారాయణ్ నర్ మే బసే, కలియుగ్ కే అవతార్ ॥

జ్ఞాన్–గగన్ కే సూర్య్ తుమ్, పావన్ గంగా–ధార్ ।
శరణాగత్ జో హెూ గయా, ఉస్‌కీ నైయా పార్ ॥

సాయీ కోష్ కుబేర్ కే, క్రిపా కే భండార్ ।
సాయీ ప్రభుతా కే ప్రభు, సాయీ లఖదాతార్ ॥

జైసా వైభవ్ ఈశ్ కా, వైసే సాయీనాథ్ ।
ఆయా ఖాలీ హాథ్ జో, గయా న ఖాలీ హాథ్ ॥

ఆసూం పావ్ పఖారతే, భక్తి తిలక్ లగాయ ।
వాణీ సే కరూం వందనా, మంగల్ మంత్ర్ సునాయ ॥

ప్రేమ్ భావ్ కే పుష్ప్ కా, మై పహనాఊం హార్ ।
అర్చన్–పూజన్ దక్షిణా, సాయీ కరో స్వీకార్ ॥

మాత–పితా తుమ్ బంధు సఖా, తుమ్ హెూ సబ్‌కే సాథ్ ।
జ్ఞాన్ భరో, అజ్ఞాన్ హరో, మన్–మందిర్ మే నాథ్ ॥

సన్మతి కా అవదాన్ దో, ముఝ్‌కో సాయీ రామ్ ।
ఆర్జ్ కరూం, వినతీ కరూం, ఝుక్–ఝుక్ కరూం ప్రణామ్ ॥

శ్రీ సాయీ జ్ఞానేశ్వరీ, సాయీ రచనాకార్ ।
పారాయణ్ సే హెూత హై, భక్తి కా సంచార్ ॥

జ్ఞాన్ భక్తి ఔర కర్మ్ హ, ముక్తి కే పథ్ తీన్ ।
జ్ఞానేశ్వరీ మే భక్త్ కా, రహే సదా మన్ లీన్ ॥

ఖాలీ ఝోలీ నా రహే, సిద్ధ్ హెూయ్ సబ్ కామ్ ।
పూరణ్ హెూ హర్ కామ్‌నా, మిలే ముక్తి కా ధామ్ ॥

దీన్ దుఖీ సంసార్ కే, పాలక్ సాయీనాథ్ ।
యాద్ కరే జో ప్రేమ్ సే, సాయీ ఉస్‌కే సాథ్ ॥

సాయీ అష్టోత్తర్ శతీ, జ్ఞానేశ్వరీ కా సార్ ।
సాయీ కే ఉపదేశ్ కా, శాశ్వత్ యహ భండార్ ॥

సాయీ పావన్ జ్ఞాన్ కో, హియ్ మే సహజ్ ఉతార్ ।
అప్‌నా జనమ్ సుధార్ కర్, కర్ భవసాగర్ పార్ ॥

అష్టోత్తర్ శతీ కా కరో, శుద్ధ్ భావ్ సే గాన్ ।
భవ–భవ సే ముక్తి మిలే, హెూ జాయే కల్యాణ్ ॥

**శ్రీ సద్గురు సాయినాధార్పణమస్తు । శుభం భవతు**

**శ్రీ సద్గురు సాయినాథ్ మహారాజ్‌కీ జై**